# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-11-2025 సంపుటి -3 నవంబర్ & డిసెంబర్ సంచిక-9 రూ.25/-






# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.



# సుమతి పరివారం


## సుమతి
మాసపత్రిక

సంపుటి :3 సంచిక:8

అక్టోబర్ 2025

సంపాదకురాలు
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
జి .జ్ఞానిక

ముఖచిత్రం
మోక్ష

గ్రాఫిక్స్
జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

సుమతి

## సుమతి – సుభాషితాలు

లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

## ఫీచర్స్ అందరి కోసం


12 ముఖచిత్ర కథ
14 ఈ నెల కవిత
15 నడుస్తున్న చరిత్ర
20 అంతర్నేత్రం
30 ధారావాహిక
51 నాలుగో కోతి
53 సెటైర్
56 యాత్ర
55 ఒకే ఒక తప్పు
61 జీవన చిత్రాలు
63 వ్యక్తి నుంచి వ్యవస్థ దాక
73 నమ్మకాలూ –నిజాలు
77 కరెంట్ అఫైర్స్
79 అవగాహన
83 యువతా తెలుసుకో
84 భేతాళ భారతం
87 మన కథానాయకులు
90 కార్టూన్స్ పేజి
91 వార్తల్లో వ్యక్తి
99 చదవాల్సిన పుస్తకం
101 చూడాల్సిన సినిమా
104 క్రాస్ రోడ్స్ కబుర్లు
108 మన పురాణాలు
113 వాల్ పోస్టర్
115 వెబ్ పోస్టర్
128 ధర్మసందేహాలు
129 సైన్స్ కథలు
132 సృజన
133 పిల్లలు పిడుగులు
134 రాశి ఫలాలు


## సీరియల్స్


22 పంచవటి( కామెడి సీరియల్ )
39 రక్షకుడు (క్రైం సీరియల్ )
46 ఓడిన గెలుపు
93 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
1164 పది లేచిన కెరటం


## కథలు


27 అమో బామ్మ
32 ఎటు చుసిన నవ్వుల పువ్వులే
67 ఆ రాత్రి ఎం జరిగింది
71 పేస్ బుక్ మర్డర్స్
122 వాస్తవ కథలు


## కవితలు


26 లోపలిమనిషి


★★★

# దీపావళి
# కథల పోటి ఫలితాలు

## చారిత్రకం :

మొదటి బహుమతి :ఉత్తమ కథలకు  రూ500

1. కళింగ-పాట్నీడి  వీర వెంకట సత్యనారాయణ
2. సర్దార్ పాపన్న గౌడ్ -అయ్యలసోమయాజుల సుబ్రహ్మణ్యము
3. వీరగున్నమ్మ -పాణ్యం దత్త శర్మ
4. చందన గంధి - రాయప్రోలు సుజాత ప్రసాద్
5. దేశ సేవిక - ఉప్పలూరి మధుపత్ర శైలజ
6. ఇళావని - ప్రతాప్ రాజుల పల్లి

రెండవ  బహుమతి :ఉత్తమ కథలకు  రూ250

1.వటవృక్ష న్యాయం - ఎం .ప్రణతి

2.రాయలవారి బహుమతి - అవధానుల విజయలక్ష్మి

3. ఖడ్గ వీరుడు -తుపాకుల వెంకటేశ్వరరావు

# దీపావళి
# కథల పోటి ఫలితాలు

## క్రైం :

మొదటి బహుమతి :ఉత్తమ కథలకు రూ500

1. అనూహ్యం - పి .వి .వి .సత్యనారాయణ
2. భయం నీడ - ఆచంట సుధాకల్యాణి
3. దెయ్యాలున్నాయి -కె .హనుమంత రావు
4. నా అందమే నా శత్రువు - సి.యస్.జి.కృష్ణమాచార్యులు.
5. టార్గెట్ - ఎస్ .శ్రీనివాస రావు
6. అడవిలో ఆర్త నాదం - పి .అజయ్ కుమార్

రెండవ బహుమతి :ఉత్తమ కథలకు రూ250

1.నిలువెత్తు సాక్ష్యమ్ - అప్సర వలీష
2.డిటెక్టివ్ వెంకటరావు - ఎ .విజయలక్ష్మి
3. వినాశ కాలే విపరీత బుద్ధి - ఆదోని భాష
4.హార్ట్ యటాక్ - నామాని సుజనదేవి
5. శవం ఎవరిది - ఓట్ర ప్రకాష్ రావు
6.రెయిన్ బో లో నల్ల రంగు - మూలా వీరేశ్వర రావు

# దీపావళి
# కథల పోటి ఫలితాలు

## హాస్యం :

మొదటి బహుమతి :ఉత్తమ కథలకు  రూ500

1. షాపింగ్ సుందరి- యం. రమేష్ కుమార్
2. అంత్య నిష్ఠూరం కంటే - మద్దూరి నరసింహమూర్తి
3. అమెరికాకు ఆహ్వానం - ఎం.వి.చంద్రశేఖరరావు
4. మూడు పువ్వులు, ఆరు కాయలు - ఎమ్ సుగుణ రావు
5. నాకు(నా) డాక్టరు చెప్పాడు - బి .నాగేశ్వర రావు
6. విజను విస్తరాకుల కట్ట - ఇ .అలేఖ్య

రెండవ  బహుమతి :ఉత్తమ కథలకు  రూ250

1. ఇష్టం నష్టమైన వేళ -ఎన్ రాఘవేంద్ర రావు
2. పేరుతో తికమకలు  - చిలకమర్రి రాజేశ్వరి
3. కుదిరిన రోగం - నామాని సుజనా దేవి
4. లౌక్యం  - కట్టా రాంబాబు
5. సంసారంలో రుస రుసలు - ఎన్ .విజయలక్ష్మి
6. గుబ్బం ఎగరా వచ్చు - జి ఎల్ ఎం శాస్త్రి

# దీపావళి
# కథల పోటి ఫలితాలు

## శృంగారం :

మొదటి బహుమతి :ఉత్తమ కథలకు రూ500

1. ప్రియే చారుసీలే - జి.కావ్య
2. ఈ రేయి తీయనిదీ - తెన్నేటి శ్యామకృష్ణ
3. ప్రేమ కావ్యం - వై .మునీంద్ర
4. అందమైన ఆల్చిప్పలు - దండు ఆంజనేయ రాజు
5. అనగనగా ఓ వెన్నెల రాత్రి - టి.వెంకటేశ్వర రావు

రెండవ బహుమతి :ఉత్తమ కథలకు రూ250

1. కామమే మోక్ష పథం - సి.యస్.జి.కృష్ణమాచార్యులు
2. హేమంత తుషారం -పి .వి వి. సత్యనారయణ

# దీపావళి
# కథల పోటీ ఫలితాలు

## సామాజికం :

మొదటి బహుమతి :ఉత్తమ కథలకు రూ500

**1. పరివర్తన - వీరేశ్వర రావు మూల**

**2. శ్రావణ గీతం - వి. పూర్ణ కామేశ్వరి**

**3. నిమజ్జనం - ఎం .కారుణ్య కుమార్**

**4. అపోహ - ఏ. ఉషారాణి**

**5. అవ్యక్త గాయం - పి సీతారామ రాజు**

**6. పాన్ ఇండియా - పి .నాగేశ్వర రావు**

రెండవ బహుమతి :ఉత్తమ కథలకు రూ250

**1. పోరాటం - ఎస్ శ్రీనివాస రావు**

**2. నోము పండింది - బి రోహిణి**

**3. ఇందుకు - కౌండిన్య తిలక్**

**4.నాన్న మనసు - ఎం వి రత్న శర్మ**

**5.అనుచితం - పి .మంగారత్నం**

# దీపావళి
# కథల పోటీ ఫలితాలు

## సాధారణ ప్రచురణకు ఎంపికైన కథలు

1.దుష్ట శిక్షణ - సి ఎన్ చంద్ర శేఖర్

2. కిల్ బిల్ - పి .వి .వి .సత్యనారాయణ

3.రక్తాక్షి - అయ్యలసోమయాజుల సుబ్రహ్మణ్యము

4. భార్యలూ, బివేర్! - .వి .వి .సత్యనారాయణ

5. కార్యేషు - వై వి రెడ్డి

6. మన్మధ @y2k - పి .వి .వి .సత్యనారాయణ

7. సుబ్బారావు - టూ వీలర్ - మూలా వీరేశ్వర రావు

8. కొత్త సెల ఫోన్ కావాలి -బి .నాగేశ్వర రావు

9.ఓటమి భయపడాలి -ఎస్ శ్రీనివాస రావు

10. క్రికెట్ రహస్యం - ఓ. ప్రకాశ రావు

11.పూజకు వేళాయరా - మురళీధర శర్మ

## సాధారణ ప్రచురణకు ఎంపికైన కవితలు

1.ఉల్లిపొర - పి .నాగేశ్వర రావు

2.కుతూహల హేల - ఎం .శ్రీనివాస రెడ్డి

3.బస్సంటుకుంది - జి ఎల్ ఎన్ శాస్త్రి

4. బొబ్బిలి యుదం - కె.విశాలాక్షి

5.నేటి పరిస్థితి - ఎన్ .విజయలక్ష్మి

6.నేటి జీవన శైలి - సిహెచ్ .రాజేశ్వరి

7.వికసించిన పువ్వు - సి హెచ్ మానసా రెడ్డి

8.ప్రమాద ఘంటికలు - ఎం .రాఘవేంద్ర రావు

9. మహారాజు వయ్యా - టి .వెంకటేష్

# దీపావళి
# కవితల పోటీ ఫలితాలు

## మొదటి బహుమతి :ఉత్తమ కవితలకు రూ116

1.సప్త స్వరాల సత్యగీతిక -ఎం .ప్రణతి

2. పేగులు అరుస్తున్నాయి పూర్ణ కామేశ్వరి

3. కలుషిత లోగిలి -ఎం .రామకృష్ణ

4. చిరుగు బతుకులు - టి వెంకటేష్

5. సిగ్గు చేటు - ఎన్ .రాఘవేంద్ర రావు

6.ఆసల దుప్పటి - అప్సర వలీష

7. మానవ ధర్మం - గోపీనాథ్ .వై

8. మంచి ముహూర్తం కోసం - కె .హనుమంత రావు

9. ఆఖరి నవ్వు - ఎస్ .శ్రీనివాస రావు

10. నిత్యత్వ నియమం - అతున్ కుమార్

## రెండవ బహుమతి :ఉత్తమ కవితలకు రూ58

1.మాటంటే - జి .కావ్య

2.. నగర జీవి - టి. శ్యాం

3.కొంచెం విరామం - ఎ .సుధా కల్యాణి

4.నా గది కిటికీ - బి .నాగేశ్వర రావు

5.అంతర్గాత్ యుద్ధం - ఎ .విజయలక్ష్మి

6.;శ్రామిక జీవన్ సౌందర్యం - కౌండిన్య తిలక్

7. కనీటి చుక్కల సిరాతో -పి .సీతారామరాజు

8. గైరు హాజరు - వి .రంగాచారి

9. నా మెడలో ఉరి -పి .శివ కృష్ణ

# "క్రికెట్ పండగ"




ట్రోఫీ కోసం దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది.. ఎన్నో ఏళ్ల శ్రమకు ఫలితం దక్కింది.. ప్రపంచ క్రికెట్‌లో భారత మహిళల జట్టు సువర్ణాధ్యాయం లిఖించింది. ఎన్నో ఏళ్లుగా అందని ద్రాక్షగా మారిన కలల కప్పును భారత మహిళల క్రికెట్ జట్టు కైవసం చేసుకుంది. టోర్నీలో పడుతూ లేస్తూ ఫైనల్ వరకు చేరిన భారత్.. తుది పోరులో అదిరే ఆటతీరుతో దక్షిణాఫ్రికాను ఓడించింది. రెండుసార్లు తృటిలో చేజారిన వన్డే ప్రపంచకప్ టైటిల్‌ను మూడోసారి ఒడిసిపట్టింది. 140 కోట్ల మంది భారతీయుల సంబురానికి కారణమైంది. భారత మహిళల క్రికెట్ జట్టు చిరస్మరణీయ విజయం సాధించి ప్రపంచ కప్ గెలుచుకుంది.దక్షిణాఫ్రికాతో నవీముంబయి వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంతకుముందు రెండు సార్లు ప్రపంచ కప్‌లో ఫైనల్‌కు చేరినప్పటికీ విజయం సాధించలేకపోయిన భారత జట్టు ఈసారి ఎలాంటి తడబాటు లేకుండా కప్ గెలిచింది.

భారత జట్టులో షెఫాలీ వర్మ 87 పరుగులు చేయడంతో పాటు రెండు వికెట్లు తీసి ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. దీప్తి శర్మ 58 పరుగులు చేయడంతో పాటు బంతితోనూ రాణించి 5 వికెట్లు పడగొట్టింది. దక్షిణాఫ్రికా బ్యాటర్ లారా వోల్వార్డ్ట్ 101 పరుగులు చేసినప్పటికీ ఆమె అవుటైన తరువాత వరుసగా వికెట్లు పడడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు లభించింది.

భారత్ విధించిన 299 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఆచితూచి ఆడారు. సింగిల్స్, అప్పుడప్పుడూ బౌండరీలతో స్కోరు బోర్డును పెంచుకుంటూ పోయారు.అయితే, 51 పరుగుల వద్ద భారత్‌కు బ్రేక్ వచ్చింది. తజ్మిన్ బ్రిట్స్‌ను అమంజోత్ రనౌట్ చేసింది. ఆ తర్వాత, కొద్దిసేపటికే ఆనికేను ఖాతా తెరవకుండానే

# ముఖచిత్ర కథ

శ్రీచరణి ఔట్ చేసింది., సూనేతో కలిసి కెప్టెన్ లారా వోల్వార్ట్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 52 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ జోడీని షెఫాలీ వర్మ విడగొట్టింది. రిటర్న్ క్యాచ్‌తో సూనే లూస్(25)ను ఔట్ చేసింది. ఆ తర్వాత వచ్చిన మారిజాన్ కాప్(4) కూడా ఎక్కువసేపు క్రీజులో లేదు. ఆమెను కూడా షెఫాలీనే పెవిలియన్ పంపింది. ఇలా ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్న మరో ఎండ్‌లో కెప్టెన్ లారా (98 బంతుల్లో 101 పరుగులు) పోరాడింది. అయితే, భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు.సెంచరీ అనంతరం లారా కూడా ఔట్ అవడంతో మ్యాచ్‌పై భారత్ పూర్తిగా పట్టు సాధించింది. ఆ తర్వాత వచ్చిన వారు పెద్దగా ప్రతిఘటించకలేకపోయారు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. అంతకుముందు, వర్షం అంతరాయం కలిగించడంతో రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా టాస్ గెలిచి, ఫీల్డింగ్ ఎంచుకుంది.

భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. షెఫాలి వర్మ, స్మృతీ మంధానల జోడీ తొలి వికెట్‌కు 104 పరుగులు జోడించారు.అయితే, 45 పరుగులు చేసిన స్మృతీ మంధాన, క్లోయ్ ట్రయాన్ బౌలింగ్‌లో ఔటయ్యారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జెమిమాతో షెఫాలీ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 62 పరుగులు జోడించారు.సెంచరీకి చేరువైన షెఫాలీ (78 బంతుల్లో 87 పరుగులు)ని అయాబోంగా ఔట్ చేశారు. ఆ తర్వాత కొద్దిసేపటికే జెమిమా(24) కూడా పెవిలియన్ చేరడంతో స్కోరు వేగం మందగించింది.

అయితే, దీప్తి శర్మ, కెప్టెన్ హర్మన్ ప్రీత్(20 పరుగులు) జోడి హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో భారత్ కోలుకుంది. చివర్లో రిచా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 50 ఓవర్లలో 298 పరుగులు సాధించింది.దక్షిణాఫ్రికా బౌలర్లలో అయాబోంగా మూడు వికెట్లు తీసింది.ఆ తర్వాత 299 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా జట్టు, విజయానికి 52 పరుగుల దూరంలో ఆగిపోయింది. ఫైనల్‌లో భారత యువ ఓపెనర్ షెఫాలీ వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడింది.

ఆమె కేవలం 49 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. వందకుపైగా స్ట్రైక్‌రేట్‌తో సెంచరీకి చేరువలో 87 పరుగుల వద్ద ఔట్ అయింది.స్మృతి మంధాన పెవిలియన్ చేరడంతో షెఫాలీ ఇన్నింగ్స్ భారత జట్టుకు మంచి స్కోర్ చేయడంలో సాయపడింది.ఆ తర్వాత బౌలింగ్‌లోనూ కీలక వికెట్లు తీసింది షెఫాలీ. వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి, భారత్‌ను మ్యాచ్‌లోకి గ్సెలిపించింది .

2025 వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత్ రెండుసార్లు ఫైనల్‌కు చేరుకుంది. 2005లో ఆస్ట్రేలియా చేతిలో.. 2017లో ఇంగ్లాండ్ చేతిలో పరాజయం పాలైంది. కానీ ముచ్చటగా మూడోసారి మాత్రం కప్పును వదల్లేదు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఓడించి.. మహిళల వన్డే ప్రపంచకప్ ట్రోఫీని తొలిసారి ముద్దాడింది.

★★★

# ఈ నెల కవిత

## "నగ్న ముని "

## సుఖ రోగి

డీయర్ స్కాండ్రల్ :
నాలుగు గోడలమధ్య మంచితనం పాతేసి
కన్నీళ్ళు గులాబీ రేకులకి ఎరుపుగా వాడి
పచ్చని పసితనం వెచ్చని యవ్వనం
ప్రమాదాల్లో పారేసుకుని విషాదాంత నాయకుడిలా
ఎత్తని తెరవెనక వెక్కివెక్కి నవ్వుతున్న నిన్ను చూస్తే నాకు జాలి
పెద్దమనిషిగా చారలపై జామా కోర్కెలకింద
నిన్ను నువ్వు 24 గంటలూ దాచుకుంటూ
అవమానాల్ని పూలహారాలుగా ధరిస్తూ
వెధవా అని ప్రపంచమంటే వెకిలిగా పళ్ళికిలిస్తూ
నీలో పొంచున్న అవకాశం బెబ్బులికి కొత్తరంగు
వేసుకుంటూ
కప్పలా బెక బెక మంటున్న
మేకలా మే మే అంటున్న
నీ అసహాయపు కీచురాయి గొంతువింటే
నువ్వెవరో నీకే తెలీని యీ సంతలో నువ్వంటే
నాకు జాలి
అయినా ఎందుకు ద్వేషం
నిజాన్ని చెప్పలేక నిర్మలంగా బతకలేక
ముసుగుని ముఖం నిండా కప్పుకున్న
బురదని భాషనిండా పులుముకున్న
నిన్ను చూస్తే నా కెందుకు ద్వేషం
నీ చుట్టూ విషకీటకాలు నిర్జనారణ్యాలు సంచరిస్తున్నా
నీ ఒంటినిండా పలుకుబడి రసి కారుతున్నా
నిన్ను ప్రేమిస్తాను
నిన్ను మంచితనంతో భయపెడతాను
నీ బొమికల్ని హడల గొడతాను
నీ కలల్లో కల్లోలం రేపుతాను
ముసుగు తొలగించు
ఈ కంపుకొట్టే బట్టల్ని విప్పి
ఆత్మముందు నిలబడి నిన్ను నువ్వు చూసుకో
మనిషిలా మంచిగా ఆకాశంలా అవనిలా
బతుకు
తెరిచిన కళ్ళు యింక మూయకు
చెప్పడానికి నువ్వెవరని గొంతు నొక్కడానికి ప్రయత్నించకు
మనిద్దరి మధ్య బలమైన బంధం
ముందు మనం మనుషులం
ఇంక శాసించు మనమధ్య స్నేహం సూర్యుణ్ణి



# భారత్, బంగ్లాదేశ్ సంబంధాలకు పరీక్ష!

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు దీర్ఘకాలంగా మద్దతు అనేది భారత్‌కు వ్యూహాత్మకంగా విలువైనదే అయినా, రాజకీయంగా భారమైన విషయం.హసీనా తన 15 ఏళ్ల పాలనాకాలంలో భారత్ తన పొరుగుదేశాల నుంచి ఆశించే ప్రయోజనాలను అందించారు. ప్రాంతీయ స్థిరత్వం, రవాణా వసతుల పెంపుతోపాటు చైనా కంటే భారత్‌తో మెరుగైన సంబంధాలకు మొగ్గుచూపారు.బంగ్లాదేశ్‌లో విద్యార్థుల నిరసనల వల్ల హసీనా ప్రభుత్వం కూలిపోయింది. దానివల్ల ఆమె తన పదవి కోల్పోయారు. బంగ్లా సరిహద్దులు దాటి వచ్చి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ ప్రత్యేక న్యాయస్థానం మానవహక్కుల ఉల్లంఘనల కేసులో ఆమెకు మరణదండన విధించింది.

హసీనా 2024 అల్లర్ల కారణంగా దేశాన్ని వీడటంతో నోబెల్ బహుమతి గ్రహీత మొహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా బాధ్యతలు చేపట్టారు. వచ్చే ఏడాది ప్రారంభంలో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి.
ఇప్పుడీ మొత్తం వ్యవహారం భారత్‌కు దౌత్యపరమైన సంకటంగా మారింది. ఢాకా ప్రభుత్వం హసీనా అప్పగింతను కోరుకుంటోంది. కానీ అలా చేస్తే హసీనాకు మరణదండన అమలయ్యే ప్రమాదం ఉండటంతో దిల్లీ ఢాకా కోరికపై ఆసక్తి చూపడం లేదు.భారత్ మానవతా ఆశ్రయంగా భావించినది ఇప్పుడు దేశానికి సుదీర్ఘమైన, అసౌకర్య పరీక్షగా మారుతోంది. తన పాత మిత్రురాలిని రక్షించడానికి భారత్ ఎంత దూరం వెళుతుంది, ఎంత దౌత్యపరమైన ఒత్తిడిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది?.

బంగ్లాదేశ్ దక్షిణాసియాలో భారత్‌కు అతిపెద్ద వాణిజ్యభాగస్వామి. అలాగే ఆసియాలో బంగ్లాదేశ్ ఎగుమతులకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గానూ ఉంది. గత ఏడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యం దాదాపు రూ.1.15 లక్షల కోట్లు. అయితే ముడిపదార్థాలు, ఇంధనం, రవాణా మార్గాల కోసం బంగ్లాదేశ్ భారత్ ఎక్కువగా ఆధారపడటం వల్ల ఆ దేశానికి వాణిజ్య లోటు ఎక్కువగా ఉంది.

గత 10 సంవత్సరాలలో, బంగ్లాదేశ్‌కు భారత్ చౌకైన రుణాల రూపంలో దాదాపు రూ. 70 వేల కోట్ల నుంచి 88 వేల కోట్ల వరకు ఇచ్చింది. కొన్ని వస్తువులను సుంకం లేకుండా ప్రవేశించడానికి అనుమతించింది. రెండు దేశాల మధ్య రైలు సంబంధాలను నిర్మించింది. విద్యుత్, చమురు, ఎల్ఎన్‌జీని సరఫరా చేసింది. ఇది సులభంగా తెగిపోయే బంధం కాదు.

భారత్‌కు ఇప్పుడు నాలుగు దారులున్నాయి .హసీనాను అప్పగించడం ఒక ఆప్షన్ – కానీ భారత్ నిజంగా అలా చేయాలనుకోవడం లేదు. మరొకటి ఆమెను భారతదేశంలోనే ఉంచడం. కానీ, బంగ్లాదేశ్‌లో వచ్చే ఏడాది కొత్త ప్రభుత్వం కొలువుదీరాక అది ప్రమాదకరంగా మారవచ్చు. భారతదేశం హసీనాను నిశ్శబ్దంగా ఉండమని, బహిరంగంగా మాట్లాడకుండా ఉండమని కూడా కోరవచ్చు. కానీ, ఆమె ఇప్పటికీ తన అవామీ లీగ్ పార్టీకి నాయకత్వం వహిస్తున్నందున ఆమె అంగీకరించకపోవచ్చు. ఈ విషయంలో భారత్ ఆమెను బలవంతం చేసే అవకాశం లేదు.

ఆమెను మరొక దేశానికి పంపడం చివరి ఆప్షన్. కానీ, ఇది కూడా అంత సులువైనది కాదు. ఎందుకంటే, ఇలా చట్టపరమైన సమస్యలు, తీవ్రమైన భద్రతా అవసరాలు ఉన్న వారిని చాలా తక్కువ దేశాలే స్వాగతిస్తాయి.

ఇక హసీనాను అప్పగించడం కష్టమే. ఎందుకంటే భారత ప్రభుత్వం, ప్రతిపక్షం రెండూ ఆమెను సన్నిహిత స్నేహితురాలిగా చూస్తాయి.

భారతదేశానికి, సవాలు ఏమిటంటే, బహిష్కృత మిత్రదేశంతో వ్యవహరించడమే కాదు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం, సరిహద్దు నియంత్రణ, ఈశాన్య రాష్ట్రాలకు చేరుకోవడానికి సహా భద్రతకు కీలకమైన పొరుగువారితో సంబంధాలను కొనసాగించడం. ఇక, భారత్, బంగ్లాదేశ్ 4,096 కి.మీ. పొడవైన సరిహద్దును పంచుకుంటున్నాయి. బంగ్లాదేశ్‌లో ఏదైనా రాజకీయ అశాంతి శరణార్థుల ప్రవాహాలకు లేదా ఉగ్రవాద కార్యకలాపాలకు దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ పరిస్థితుల్లో భారత్ తొందరపడకూడదు . బంగ్లాదేశ్‌లోని ముఖ్యమైన రాజకీయ గ్రూపులతో, ముఖ్యంగా సైన్యంతో, నెమ్మదిగా దౌత్య చర్చల ద్వారా ముందుకు సాగాలని ఆయన సూచించారు. దౌత్యం మరింత సమయం ఇవ్వడానికి సహాయపడుతుంది భారత్ – బంగ్లాదేశ్ సంబంధం రాబోయే 12–18 నెలల పాటు అస్థిరంగా ఉండొచ్చు . ఎంత కష్టతరం అవుతుందనేది వచ్చే ఏడాది ఎన్నికల తర్వాత బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందనే దానిపై ఆధారపడి ఉంటుంది .

★★★

# నడుస్తున్న చరిత్ర




."దయచేసి రండి, సపోర్ట్ చేయండి. చూడండి, ప్రోత్సహించండి, తిట్టండి, విమర్శించండి. ఇండియన్ ఫుట్‌బాల్‌కు మీరు అవసరం" అని భారతీయులకు భారత మాజీ ఫుట్‌బాల్ ఆటగాడు సునీల్ ఛెత్రీ 2018లో చేసిన విజ్ఞప్తి మీకు గుర్తుండే ఉంటుంది.ఎందుకంటే, దేశంలో పురుషుల క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియాలకు వచ్చిన అభిమానుల్లో పది శాతం కూడా మిగతా ఆటలు చూడటానికి రాని పరిస్థితి ఉందనేది అనేకమంది చెప్పే మాట. అంతకుముందు భారత మహిళా క్రికెట్ జట్టు పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాంటిదే. చాలా సంవత్సరాలుగా, భారత మహిళా క్రికెట్ జట్టుపై అంచనాలు ఉండకపోయేవి. మీడియా దృష్టి తక్కువగా ఉండేది, తక్కువ వనరులు ఉండేవి, జట్టులో రోల్-మోడల్స్ కూడా తక్కువే.కానీ, కొందరు ప్లేయర్లు అంతా మార్చేశారు.వారి ఆట, నాయకత్వం, దృఢ సంకల్పంమహిళల క్రికెట్ భవిష్యత్తును మార్చడమే కాకుండా అంచనాలను పెంచాయి.టీవీల్లో లైవ్ వచ్చినా పట్టించుకోని అభిమానులను స్టేడియాలకు రప్పించారు.గల్లీకో మహిళా క్రికెటర్ తయారయ్యేలా భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి వారిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన పేర్లు అయిదు..హర్మన్ ప్రీత్ కౌర్ ,స్మృతీ మంధాన,మిథాలీ రాజ్,ఝులన్ గోస్వామి,అంజుమ్ చోప్రా

'కఠినమైన పరిస్థితుల్లో' మహిళల క్రికెట్ ఉనికిని కాపాడేందుకు, పురుషుల క్రికెట్ మాత్రమే చూసే అభిమానులకు తమ ఆటనూ చూసేలా చేయడంలో ఈ అయిదుగురిది కీలకపాత్ర.కఠినమైన సవాళ్లు అంటే అదేదో మహిళా క్రికెటర్లు సరిగ్గా ఆడలేక కాదు. స్వతంత్రంగా అడ్మినిస్ట్రేషన్ లేకపోవడం, తక్కువ వనరులు ఉండటం, క్రికెట్ బోర్డు

**నిర్వహణ పురుషుల చేతుల్లో ఉండటం వల్ల మహిళల క్రికెట్ గతంలో పెద్దగా వెలుగులోకి రాలేదు.**

★★★

భారత మహిళా క్రికెట్ జట్టు ఆడింది మైదానంలో — కానీ గెలిచింది మన అవచేతనంలో.ఇది కేవలం World Cup గెలవడం కాదు. ఇది మనసు మార్పు. ఒక mind-set revolution.ఇన్నాళ్లుగా మన సమాజం పిల్లలకి ఒకే స్క్రిప్ట్ నేర్పింది — "అబ్బాయిలు ఆడాలి, అమ్మాయిలు చూడాలి." "మగాళ్లు కలలు కనాలి, మహిళలు క్రమంగా ఉండాలి."ఈ లైన్లు మన మెదళ్లలో ప్రోగ్రామ్ అయ్యాయి. క్రికెట్ అంటే power, aggres-sion, dominance — ఇవన్నీ masculine images.కానీ భారత మహిళా జట్టు ఆ condition-ingను సైలెంట్‌గా హ్యాక్ చేసింది.

తనలాంటి అమ్మాయిలు ప్రపంచ కప్ ను గెలిచిన దృశ్యాన్ని టీవీ లో చూసిన చిన్నారి మెదడులో కొత్త న్యూరల్ పాథ్ ఏర్పడుతుంది. That's neuroplasticity in action."I wish I could" అనే అనుమానం, "I will" అనే నమ్మకంగా మారుతుంది. అక్కడే genius belief పుడుతుంది.

ఇదే మా Genius Matrix principle.మనసు "possibil-ity"ని చూసినప్పుడు — అది reprogram అవుతుంది. వాళ్లు గెలిచింది క్రికెట్‌లో కాదు — belief systems లో.మన సమాజం అమ్మాయిలను "soft", "fragile", "dependent" అని ట్యాగ్ చేసింది. కానీ వీళ్లు — Resilience అంటే muscles కాదు, mindset. Strength అంటే roar కాదు, endure చేయడం – అని చూపించారు.

ఇది women empowerment కాదు — human evolution. ఎందుకంటే empowerment అంటే "permission to act" కాదు.ఇది "freedom to imag-ine differently." ఈ అమ్మాయిలు అదే చేశారు — తమ కల్పనని తిరిగి స్వంతం చేసుకున్నారు.

ప్రతి stereotype ఒక mental prison.దాన్ని parents, teach-ers, society కలిపి కట్టారు. Girls grow up inside it, mistaking it for safety. కానీ కొన్ని సార్లు safety అంటే disguised limitation. ఈ విజయం ఆ జైలు గోడలో మొదటి చీలిక.ఆ చీలిక నుంచి వెలుగు లోపలికి వచ్చింది. ఆ వెలుగే awareness.

ఇది parents కు ఒక mir-ror moment."నా కూతురు చేయలేదు" అని మీరు అంటున్నారంటే — మీరు ఆమెను కాపాడటం కాదు,మీ భయాన్ని ఆమెకు అందిస్తున్నారు. దానిని "caution" అనొద్దు — అది conditioning.

ఈ రోజు trophy చూడొద్దు — transformation చూడండి. ప్రతి సారి ఒక అమ్మాయి మైదానంలోకి అడుగు పెడితే, ఆమె తనకోసం కాదు, మనందరికోసం కొత్త స్క్రిప్ట్ రాస్తుంది. ఇప్పుడు క్రికెట్ gender game కాదు — ఇది mirror of mindset.

మన సమాజం ఇప్పుడు ఒక collective identity shift లో ఉంది.ఇది క్రీడల విజయం కాదు — cultural cogni-tion upgrade.మనం evolve అవుతున్నాం —from permis-sion to participation,from tolerance to celebration.

They didn't escape reality — they redesigned it. That's Break. Build. Be-yond.Break old mental patterns.Build new inner power.Go beyond every label.

వాళ్లు మైదానంలో గెలిచారు, కానీ నిజంగా గెలిచింది belief, visi-bility, permission. ఇది body win కాదు — col-lective mind win.

When one girl breaks a boundary,
a nation rewires

# నడుస్తున్న చరిత్ర

వందేళ్లకు ముందు లేచి నిలబడిన భారతీయ మహిళ, ఈ ఆధిపత్య ప్రపంచంలో తన స్థానం కోసం పరుగు తీసిన మన మహిళ... తన విజయాలను ఇవాళ మహిళా క్రికెటరల లో చూసుకుంటోంది. అవకాశాలను ఒడిసిపట్టుకోవడం తెలిస్తే, అవమానాలను దిగమింగి స్థిర సంకల్పంతో ముందుకు





## మన తెలుగు అమ్మాయి

భారత్‌లో యువ టాలెంట్లలో శ్రీ చరణి ఒకరు. మహిళల ఈ ప్రపంచ కప్ 2025లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లలో ఒకరిగా శ్రీ చరణి నిలిచింది.

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో ఆమె ఆడిన మొత్తం 9 మ్యాచ్‌లలో 14 వికెట్లు తీయడంతో ఈ జాబితాలో శ్రీ చరణి నాలుగో స్థానంలో నిలిచినట్లు ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో వెబ్‌సైట్ పేర్కొంది. పూర్తి పేరు నల్లపురెడ్డి శ్రీ చరణి. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాకు చెందిన క్రీడాకారిణి ఈమె. 2004 ఆగస్టు 4న జన్మించింది.

లెఫ్ట్–ఆర్మ్ స్పిన్నర్‌గా శ్రీ చరణికి పేరుంది. ఎడమచేతి వాటం బ్యాటర్ కూడా.తన చిన్నతనంలో ఆమె చాలా ఆటల్లో పాల్గొన్నా.. క్రికెట్‌పై అమితమైన అభిమానం పెంచుకుంది. తన మావయ్య నుంచి మంచి సపోర్టు లభించిందని ఆమె పలు సందర్భాల్లో చెప్పింది.భారత అండర్–19 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో ఆమె చోటు దక్కించుకోలేకపోయింది. అయితే, ఆ తర్వాత అండర్–23 స్థాయిలో తనదైన ప్రతిభ చూపింది.విమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2025 వేలంలో తన కోసం ముంబై ఇండియన్స్, దిల్లీ క్యాపిటల్స్ పోటీ పడ్డాయి. చివరికి శ్రీ చరణిని దిల్లీ క్యాపిటల్స్ రూ.55 లక్షలకు దక్కించుకుంది.రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో ఆమె డబ్ల్యూపీఎల్ లీగ్‌లో అరంగేట్రం చేసింది. ఈ మ్యాచ్‌లో కీలకమైన వికెట్లు తీసింది. ఈ లీగ్‌లో దిల్లీ క్యాపిటల్స్ రన్నరప్‌గా నిలిచింది.ఇదే ఏడాది శ్రీ చరణి పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లలో కూడా ఎంట్రీ ఇచ్చింది.



# అంతర్నేత్రం





## మనసే రథ సారధి ?

ప్రతి మనిషి జీవిత ప్రయాణంలో ఎదురయ్యే అతి పెద్ద సవాలు బయట ప్రపంచంతో కాదు, తన అంత రంగంలోనే ఉంది. మనం అనుక్షణం తీసుకునే వేల కొలది నిర్ణయాలు, మన స్పందనల పరంపర.. ఇవన్నీ మన భావోద్వేగాల ప్రవాహంలోనే జన్మి స్తాయి. జీవితమనే రథానికి మనసు రథసారథి ఆ రథం ఎటు వెళ్ళాలో మనసు నిర్ణయిస్తుంది. అయితే, ఆ మనసును నడిపించాల్సిన పరమసా రథ్యం కేవలం మన స్వీయ నియంత్రణలోనే ఉంది. భావోద్వేగాలనే గుర్రాలను అదుపులో ఉంచుకుంటేనే మన జీవిత ప్రయాణం సవ్యంగా, నిర్దేశిత గమ్యం వైపు సాగుతుంది. ఒకవేళ ఈ పగ్గాలు వదిలేస్తే, అవి మనల్ని అదుపుతప్పి, పదేపదే నిరాశ, దుఃఖం అనే లోయల్లో పడ స్తాయి. మనసు మన అధీనంలో లేకపోతే, జీవితం ఒక నిరంతర పోరాటంలా మారి, శాశ్వత ఆనందాన్ని దూరం చేస్తుంది. మన అంతర్గత ప్రశాంతతకు ఇదీ పునాది.

# పరిణితి

సాధారణంగా మన భావోద్వేగాలు సముద్రంలో ఉప్పొంగే శక్తిమంతమైన అలల మాదిరిగా ఉంటాయి. కోపం, దుఃఖం, భయం, అసూయ వంటివి. మనల్ని క్షణాల్లో ఉక్కిరిబిక్కిరి చేసి, అనాలోచిత నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. కానీ, సనాతన ధర్మం బోధించినట్టుగా, మనం కేవలం మన భావోద్వే గాలకు బానిసలం కాదు; వాటిని శాసించ గలిగే అపారమైన శక్తి కేంద్రం మనలోనే దాగి ఉంది. మనసును నిగ్రహించుకోవడానికి కర్మ, జ్ఞాన, భక్తి మార్గాలు అత్యంత సులువైన, అద్భుత మైన మార్గాలుగా పనిచేస్తాయి.

కర్మ మార్గం–ఫలితాల ఆశ లేకుండా, కేవలం ఉన్నత లక్ష్యాల కోసం నిస్వార్థ నిబద్ధతతో మన కర్తవ్యాన్ని నిర్వహించాలని నిర్దే శిస్తుంది. చివరగా, భక్తి మార్గం–జీవితానికి అంతిమ లక్ష్యం ఆత్మ సాక్షాత్కారమే అని నిశ్చయంగా నమ్మి..

కర్మ మార్గం–ఫలితాల ఆశ లేకుండా, కేవలం ఉన్నత లక్ష్యాల కోసం నిస్వార్థ నిబద్ధతతో మన కర్తవ్యాన్ని నిర్వహించాలని నిర్దే శిస్తుంది. చివరగా, భక్తి మార్గం–జీవితానికి అంతిమ లక్ష్యం ఆత్మ సాక్షాత్కారమే

విశ్వశక్తిలో లీనమవడమే. ఈ త్రికరణ శుద్ధి కలయిక మనసుకు తిరుగులేని స్థైర్యాన్ని, అఖండమైన అంతర్గత బలాన్ని ప్రసాదిస్తుంది.. నిజమైన ఆత్మనిగ్రహం ద్వారానే మనం అంతరంగ శాంతికి శాశ్వత వారధిని నిర్మించగలం. ఈ వార ధిని నిర్మించిన మహనీ యుల జీవితాలు మనకు శాశ్వత ప్రేరణ ఉదాహరణకు, సింహాసనం కళ్లముందే కరిగిపో ఉవ్వెత్తున ఎగిసిన కోపా గ్నిని కేవలం అణచివేయలేదు. ఆయన వ్యక్తిగత ఆశను, ఆవేశాన్ని త్యజించి, ధర్మానికి శిరసు వంచారు.

★★★

కామెడి సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

వర్లుగారికి కుడా హోమం లోనుంచి వస్తున్న పొగ వల్ల వచ్చే పరిమళం తగలటం మొదలు పెట్టింది .

ఆ వాసన పీలుస్తుంటే ఎదో అవుతున్నాట్టు ఉంది వార్లు గారికి ..వర్లు గారికి కుడా తన శరీరం త అధీనం లో నుంచి వెళ్లి పోతున్నట్లు అనిపిస్తోంది ...ఒక్కసారి తలను గట్టిగా విదిలించారు ...మళ్ళీ ఈ లోకం లోకి వచ్చినట్లు అనిపించింది

ఇంకా అక్కడే కూర్చుంటూ తను కుడా వాళ్ళ ఆధీనం లోకి వెళ్ళిపోవటం ఖాయం అనిపించి నెమ్మదిగా లేచారు

“ఎదురుగ ఉన్న ఇందాకటి స్వామి ..ఎక్కడికి వెళుతున్నావు కుర్చొ అన్నట్టు సైగ చేసాదు

## కామెడి సీరియల్

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .స్వామిజి హోమం జరిగే ప్రదేశం లోకి దొంగ చాటుగా ప్రవేశిస్తారు వర్ల ,తాతారావు లు .శంకరం కుడా వెనక నుంచి ప్రవేసిస్తాడు ..
**ఇక చదవండి**

చేసేది ఏమి లేక అక్కడ కూర్చున్నాడు ముక్కుకి గుడ్డ అడ్డం పెట్టుకుని
...

హోమం పుర్తవుతున్నాదని సంకేతంగా గణ గణ మని గంటలు మోగిస్తున్నారు స్వామీజీలు ...

అందరు లేచి నిలబడ్డారు ...హోమగుండంలో మిగిలిన వస్తువులన్నీ వేసి ..నమస్కారం చేసుకున్నారు .

హోమ పూర్తయ్యింది ..మహా ప్రసాదం పూజ్య స్వామిజి ప్రభుజి మహారాజ్ అందిస్తారు ...హోమం చేసిన వాళ్ళందరూ తమ తమ తోకేర్న్లు తీసుకుని ప్రధాన మందిరం దగ్గరకు రావాలి . స్వమిజీలు ఇందుకు సహాయం చెయ్యాలి అంటూ అనౌన్సు మెంట్ వచ్చింది .

అది విన్న అక్కడి స్వామీజీ లు హోమం చేసిన వాళ్ళందరిని తోడ్కొని ప్రధాన మందిరం వైపు నడవ సాగారు .

వారలు గారు మాత్రం మత్తులో అక్కడే కూర్చున్నారు . ఇంతలో తాతారవ్వ దగ్గర కొచ్చి ..''ఏమిట్రా అందరు లేచి వెళుతుంటే నువ్వు ఇక్కడే కూర్చున్నావు ..'' అంటూ వారలు గారిని కదిపారు

వారలు గారి నుంచి ఏ సమాధానం రాక పోవటం తో , తథా రావు కిఒ ఏమి చెయ్యాలో పాలు పోలా .కొంప దీసి వీడు కాని పోయాడా ? మనకు వద్దురా ఈ ముదనస్టపు గోలల అంటే విన్నాడు కాదు ..అని మనసులో బాధపడి పోతు " అయినా ఇలా ఆసనం వేసుకుని కుర్చున్నదంటే మన లోకం లోనే ఉన్నాడు " అని తనలో థానే సర్ది చెప్పుకుని అక్కడ ఉన్న ఓ కొబ్బరికాయ పగల కొట్టి ఆ నీళ్ళను వారలు గారి మొఖాన చల్లాదు "నీళ్ళు మొఖాన తగలడం తో వారలు గారు మైక్కం లోనుంచి బయట పడి ,ఎదురుగా ఉన్నా తాతారవుని చూసి " ఏమిట్రా ఏమయ్యింది ..'' అన్నారు

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
# కడుపుబ్బా నవ్వించే
# కామెడి సీరియల్

" ఆ ఏమయ్యింది ,
హోమం పూర్తయ్యింది
అదిగో అందరు
వెళుతున్నారు .." అంటూ
అందరు వెళుతున్న వైపు
చూపించాడు

" అయితే మనము వెళ్దాం
పదా " అన్నారు వారలు
గారు

ఎక్కడికి వెళ్ళేది ..వాళ్ళ
దగ్గర టోకెన్లు ఉన్నాయి
..మన దగ్గర ఏమి ఉన్నాయి
." కుదరదు అన్నట్టు
అన్నాడు

★★

శంకరం .. ఎలా లోపలి
వెళ్ళటం అని ఆలోచిస్తుంటే
..కాగల కార్యము
గంధర్వులే తీర్చారు
అన్నట్టు ..
ఓ స్వామిజి వచ్చి ..లోపల
కరెంటు లేదు ...అర్జంటుగా
చూడు అన్నాడు "

శంకరం మారు
మాట్లాడకుండా ..అలాగే
అంటూ అక్కడ ఉన్న
యంత్రాలను కాసేపు అటు
ఇటు పరిశీలించి , ఇక్కడ
అంతా బాగానే ఉంది
..అక్కడే ఏదన్న అయ్యి
ఉంటుంది "అన్నాడు

ఏమనుకున్నాడో ఏమో
అతను ఎవరికో ఫోనే
చేస్తాడు .ఓ నిమిషం
తరువాత

సరే నాతో రా ..అంటూ
శంకరాన్ని బయలుదేరా
తీసాడు

బహూశా ఎలక్ట్రిసియన్
అనుకున్నారో ఏమో
..శంకరం మారు
మాట్లాడకుండా ఒక్క
నిమిషం అంటూ అక్కడ
ఉన్న కొన్ని పరికరాలు
తీసుకుని అతన్ని
అనుసరించాడు

నేరుగా పెద్ద స్వామిజి
ఉన్న మందిరం లోనికి
తీసుకెళ్ళాడు

అంతా చీకటి గా ఉంది
.. ఎవరో దీపాలను
వెలిగిస్తున్నారు

ఆ వెలుగులో కనపడి
కనపడ నట్లు స్వామిజి
..అయన వెనుక హోం
మినిస్టర్ భాస్కరరావు
,భానుజి , హరీష్ ..మసక
మసక గా కనపడ్డారు

అదిగో అక్కడ మెయిన్
ఉంది అని అతను అంతం
తో ...మెయిన్ దగ్గరకు
వెళ్లి చూసాడు ..అక్కడ
లోడు ఎక్కువయ్యి ఎం సి బి
పడిపోయింది అంతే ...
ఎం సి బి ని ఎత్తితే కరెంటు
వస్తుంది ..కానీ తన పని
అయిపోయిందని పంపిచే
స్తారు ..ఇప్పుడు ఏమిటి
చెయ్యటం అని ఆలోచనలో
పడ్డాడు

ఏమిటి ఏమయ్యింది
..ఎవరిదో గొంతు

# కామెడి సీరియల్

సరే ఏదైతే అది అవుతుందని
ఎం సి బి ని పైకి లేపాడు

కరెంటు వచ్చి నట్టే వచ్చి మల్లి
పోయింది

చూస్తే మల్లి ఎం సి బి పది
పోయింది

ఏమయ్యింది ..మల్లి అదే
గొంతు
లోడు ఎక్కువయ్యింది
ఏ సి లు ఆపండి  అన్నాడు

అక్కడే ఉంటుంది ఎ సి స్విచ్
..అదే గొంతు

ఒకే ...అంటూ శంకరం ఎసి
స్విచ్ కోసం వెతికాడు ..అది
కనపడటం తో దాని ఆపేసి
మల్లి ఎం సి బి లేపాడు
ఈ సారి కరెంటు వచ్చింది
కాని పోలేదు

 ఇప్పుడు కరెంటు రావటం
తో ఆ వెలుగులో అందరు
స్పష్టంగా కనపడుతున్నారు
శంక రానికి
★★
" ఏదైతే అది అవుతుంది
..మనం కుడా లోపలి
వెళ్దాం పదా .. "అంటూ
తాతారావుని తీసుకుని
ముందుకు సాగారు వర్లు
గారు

కరెక్టుగా వర్లుగారు
తాతారావు ప్రధ్వాన
ప్రాంగణం దగ్గరకు
రాగానే కరెంటు పోయింది
ఇదే స్నాడని ఆ చీకట్లో
లోపలికి దూరిపోయారు
వారలు గారు ..తాతారావు

లోపల అంతా చీకటిగా
ఉంది ..కనపడి
కనపడకుండా ఉంది
చినగా ఓ మూలా పక్కకి
జరిగి నిలబడ్డారు

కరెంటు ఒకటికి రెండు
సార్లు వచ్చి పోయింది
..ఆ వెలుతురులో ఏమి
జరుగుతుంది చూడాలని
ప్రయత్నం చేసారు  వారలు
గారు

అక్కడ ఇందాక హోమం
చేయించిన వాళ్ళు వరసలో
ఉన్నారు .ఒక్కొక్కరుగా
ముందుకు వ్లెఉథున్నారు
.స్వామిజు పాదాలమీద పది
మొక్కుతున్నారు స్వామిజి
వాళ్ళ మొఖాన ఎదో రాసి
చెవి లో ఎదో చెపుతున్నారు

వాళ్ళు అందరు మర
బొమ్మల్లా తలకాయలు
ఆడిస్తూ పక్కకు వెళ్లి ఏవో
కాగితాల మీద సంతకాలు
పెడుతున్నారు

(ఇంకా ఉంది )

# "లోపలి మనిషి "

ఈ శ్రీనివాస రెడ్డి


నీ నీడ నీలా కనిపించకపోతే
అప్పుడప్పుడు లోపలి తొంగి చూడు
నీలో మరొకడు కనపడతాడు
వాడు అంతరాత్మేలే అని సరిపెట్టుకోకు
ఇప్పుడది బాహ్య ప్రపంచానికి ప్రతీకాత్మ
నిన్ను కట్టు బానిసగా మార్చే ప్రేతాత్మ

వేరొకరి లోచానాల్లో నుంచి ఆలోచిస్తూ
పొరాలు పొరలుగా నిన్ను పోగొట్టుకున్నున్నావు
ఇకనైనా పరకాయ ప్రవేశాలు పక్కన పెట్టు
బహు పాత్రాభినయాలకి స్వస్తి పలుకు
ఒక్కసారి అద్దం లో నిన్ను నీవు చూసుకో
సగం రాలి పోయిన నిన్ను నీవే గుర్తు పట్టలేవు

పరువు మర్యాదలంటూ వగలు వయ్యారాలు మానుకో
మాసిపోయిన మనసు కంపు కొడుతోంది
ఇప్పుడైనా మొఖానికి పూసుకున్న రంగులు కడుక్కో
చిలుం పట్టిన లోపలి ఆత్మను తోముకో
నగ్నంగా కనపడుతున్నావని నవ్వుకున్నా ఫర్లేదు
ఇంకొకరి నీడను మాత్రం నీ దరి చేరనీయకు

కథలు

# అమ్మో – బామ్మ



**గౌతమి.సి.హెచ్**

"ఏంటో ఈ కాలం పిల్లలు చెప్తే వినరు కొడితే ఏడుస్తారు అన్నట్లు తయారయ్యారు.

ఏదైనా పెద్దవాళ్ళు చెప్తే వినాలి అని ఊరికే అనరు. ఆ విషయం అర్ధమైతేగా ఈ కాలం బడుద్దాయలకి.

ఏమి చెప్పినా చాదస్తం చట్టుబండలు అని కొట్టిపారేస్తారు." అంటూ ఉదయమే సుప్రభాతం మొదలెట్టింది అనసూయమ్మ.

ఇది ప్రతిరోజు ఆ ఇంట్లో ఉండే బాగోతమే అయినప్పటికీ ఆరోజుకి ఒక ప్రత్యేకత ఉంది.

★★★★★★★★

ఆ రోజు తెల్లవారి చాలా సేపు అయింది. కానీ ఎవ్వరు ఉన్న చోటు నుండి కదలట్లేదు. గడియారం లో నిముషాలు, గంటల ముళ్ళు తిరిగి తిరిగి అలసిపోయి కూర్చున్నాయి అయినా ఎవరూ కదలట్లేదు.
ఆవిడ వాగ్దాటికి ఎదురెళ్లే సాహసం చేయలేక కాదు వెళ్తే అందులో కొట్టుకుపోయి తిరిగి

రాలేమేమో అన్న భయం.

అసలు దీనంతటికీ కారణమైన వ్యక్తి మాత్రం ప్రపంచంతో నాకేం పనిలేదు అన్నట్లుగా ఫోన్ చూసుకుంటున్నాడు. వాడే ఆ ఇంటి వారసుడు వాసు.

ఆ ఇంట్లో ఎవరైనా ఆవిడకి ఎదురుచెప్పగలరంటే అది వాసు మాత్రమే. దానికి ఒక మార్గాన్ని ఎంచుకున్నాడు.

అసలు వాళ్లంతా అలా ఉండడానికి గల కారణం సరోజ. ఆ ఇంటి ఒక్కగానొక్క ఆడపిల్ల. దానికి పెళ్లి చేయాలని నిర్ణయించుకుని సంబంధం మాట్లాడుకున్నారు. అంతా బాగా జరిగిపోతుంది. నిశ్చితార్థం చేసుకోవడానికి అందరూ బయల్దేరి మండపానికి వెళ్ళాలి.

సరిగ్గా అప్పుడే మొదలైంది గొడవ. అందరూ హడావిడిగా తయారయ్యి అలా బయటకి అడుగుపెట్టబోయారో లేదో హాచ్ మని తుమ్మాడు వాసు.

ఇంకేముంది ఎక్కడి వాళ్ళని అక్కడే ఆపేసింది అనసూయమ్మ. కాసేపు మనవడి మీద నాలుగు అక్షింతలు వేసి అందరిచేతా కాసిన్ని నీళ్లు తాగించి బయల్దేరే సరికి రాహుకాలం కాస్తా వచ్చేసింది. ఇక చేసేదేమీ లేక ఎక్కడి వాళ్ళు అక్కడే గడియారం కేసి చూస్తూ ఉండిపోయారు.

రాహుకాలం పోయిన తర్వాత తిరిగి అంతా బయల్దేరారు. అప్పటికే మగపెళ్లి వారు మండపానికి చేరుకుని వీళ్ళ కోసం ఎదురుచూస్తున్నారన్న కబురు రావడంతో...

ముందుగా కార్ తీసి సిద్ధంగా ఉండమన్న తండ్రి ఆదేశం ప్రకారం ముందెల్లి కార్ స్టార్ట్ చేయడానికి డోర్ తీసి లోపలికి అడుగుపెట్టాడు వాసు. అంతలోనే మళ్ళీ దండకం మొదలుపెట్టింది అనసూయమ్మ.

"వీడు నా పాలిటి శని దేవుడిలా తయారయ్యాడు. అన్నింటికీ ఎడ్డం అంటే తెడ్డం అంటాడు. వీడికి ఈ పెళ్లి జరగడం అసలు ఇష్టం లేదు. కావాలని అన్నింటికీ అడ్డు పుల్లలు వేస్తున్నాడు." అని మొదలుపెట్టింది.

అసలు ఇప్పుడు వాసు చేసిన తప్పేంటో అర్థం కాక అందరూ కాసేపు జుట్టు పీక్కున్నారు. ఇంకా ఆలస్యం చేస్తే అక్కడ ముహూర్త సమయం కూడా దాటి పోతుందని భయపడి తప్పక నోరుతెరిచాడు శ్రీనివాస్.

"అమ్మా అవతల యమగండం కూడా వచ్చేలా ఉంది త్వరగా ఆ తిట్లు ఆపి కార్ ఎక్కమ్మా" అన్నాడు.

అప్పటివరకు వాసుని తిట్టిన అనసూయమ్మ ఇప్పుడు మనవడితో పాటు కొడుకుని కూడా కలిపి తిట్టడం మొదలుపెట్టింది. "వాడికి బుద్ధి లేకపోతే కనీసం నీకు లేదా? వాడికి బుద్ధి చెప్పాల్సింది పోయి నాకే నీతులు చెప్తావా? అసలు వాడిలా తయారవ్వడానికి నువ్వే కారణం." అంటూ మొదలుపెట్టి ఒక అరగంట పాటు రాగం తీసింది.

అప్పటి వరకు సహనంతో చూస్తూ ఉన్న వాసు ఇక తట్టుకోలేక పరుగుపరుగున వచ్చి అనసూయమ్మ ముందు నించున్నాడు.

నోటిదాకా వచ్చిన కోపాన్ని పెదాల వెనకే దాచేసి నవ్వుతూ "అసలు ఏమి జరిగినదని అంతలా చింతించుచుంటిరి బామ్మ గారు. నేనిప్పుడు ఏ నేరం చేసితినని అంతలా ఆవేశపడిపోతున్నారు." అని మెల్లిగా అడిగాడు.

వాసుకి కోపం వచ్చిన ప్రతిసారి దాన్ని అదుపు చేసుకోవడం కోసం ఇలా భాష మారుస్తూనో లేక లేని వినయాన్ని నటిస్తూనో మాట్లాడుతూ ఉంటాడు.

"ఇంత కన్నా ఏమి చేయాలి రా... శుభమా అంటూ నిశ్చితార్థానికి వెళ్తుంటే ముందు ఎడమకాలు పెట్టి ఎక్కావు." అంది కార్ వంక చూపిస్తూ.

ఆ మాటకి అదిరిపోయాడు వాసు.
"బామ్మా.... అంటూ పళ్ళు పట పటా కొరుకుతూ కోపాన్ని అదుపు చేసుకుంటూ.
"అది కార్....దానిలో మొదట కుడికాలు మోపడం అసాధ్యం. ఆ వాహనాన్ని అటులనే ఎక్కవలెను" అని అతి మర్యాదని ప్రదర్శించాడు.

"ఓహ్...తెగ చెప్పొచ్చావులే మాకు తెలియదా కార్ ఎలా ఎక్కాలో.... ఎన్ని కార్ లల్లో ఎక్కలేదు....

ఎప్పుడూ కుడి కాలే పెడతాను. తాతకి దగ్గులు నేర్పిస్తున్నాడు కుర్రకుంక....” అంటూ నవ్వింది అనసూయమ్మ.

ఈసారి వాసు చేతులు రెండూ బిగబట్టి నవ్వుతూ “ తమరు ఎక్కిన వాహనం వెనుక భాగమున, నేను ఎక్కినది ముందు భాగమున అనగా వాహణమును నడుపు రధచోదకుడిని. నేను అలా ఎక్కడం సాధ్యం కాదు. ఇక తమరి ఉపన్యాసం ముగిసిన యెడల త్వరగా బయల్దేరి మండపమునకు చేరుకోగలము” అని చెప్పి కోపంగా వెళ్లి కార్ దగ్గర నించున్నాడు.

“అత్తయ్యా వాసు చెప్పాడుగా కార్ లో డ్రైవర్ సీట్ లో అలా కూర్చోవడం కుదరదు అని. ఈ ఒక్కసారికి కాస్త సర్దుకుపోతే కనీసం ముహూర్తం సమయానికన్నా అక్కడకి చేరుకోవచ్చు” అంది యశోద ఈవిడ గారి వల్ల ఎక్కడ కూతురి నిశ్చితార్థం ఆగిపోతుందో అన్న భయంతో.

“అదేంటమ్మాయ్...నువ్వూ అలానే మాట్లాడుతున్నావ్. నాకు మాత్రం తొందరగా వెళ్లాలని లేదంటావా? నేను ఎవరికోసం ఇదంతా చేస్తున్నాను. నా బంగారు తల్లి సుఖంగా ఉండాలనే కదా. అన్నీ సవ్యంగా జరిగితే రేపు అత్తగారింట్లో అది సుఖంగా ఉంటుందనే కదా నా తాపత్రయం. ఇవన్నీ మన పెద్దవాళ్ళు పెట్టిన పద్ధతులు అవన్నీ పాటిస్తూ వచ్చాము కాబట్టే ఇన్నేళ్లైనా సుఖంగా ఉండగలుగుతున్నాం.” అంది అనసూయమ్మ.

ఆ మాట విన్న వాసు బామ్మ వైపు కొరకొరా చూస్తూ ‘ఇక్కడ ఎవరు సుఖంగా ఉన్నారు. ఒక్క నువ్వు తప్ప.’ అనుకున్నాడు.

“అయితే ఇప్పుడేమంటారు” అని అడిగింది యశోద.

“వాడు కుడి కాలు పెట్టి ఎక్కితేనే మనం ఈరోజు ఇల్లు కదిలేది” అంటూ తిష్ఠ వేసుకు కూర్చుంది అనసూయమ్మ.

ఇక చేసేదేమీ లేక కొడుకువైపు జాలిగా చూసింది యశోద.

సర్రున డ్రైవర్ పక్క సీట్ వైపు డోర్ ఓపెన్ చేసి కుడికాలు పెట్టి ఎక్కి ఎలాగో ఆపసోపాలు పడుతూ డ్రైవర్ సీట్ కి చేరుకున్నాడు.

అప్పుడు శాంతించిన అనసూయమ్మ నవ్వుకుంటూ వచ్చి కార్ ఎక్కింది.

అప్పటికే అబ్బాయి వాళ్ల నుండి ఓ పది మిస్డ్ కాల్స్.

బామ్మ మీద కోపాన్నంతా ఎక్సలెటర్ మీద పెట్టి క్షణాల్లో కార్ని మండపంకి పోనిచ్చాడు వాసు. అప్పటికే వీళ్ళకోసం ఎదురుచూసి అలసిపోయిన మగపెళ్లి వారు ఉసూరుమంటూ కూర్చున్నారు.

ఆలస్యానికి కారణం చెప్పుకోలేక ఏదో కుంటి సాకులు చెప్పి తప్పించుకునే సరికి వాళ్ళ తల ప్రాణం తోకకి వచ్చింది.

ఆ నిశ్చితార్థపు తతంగం అయ్యేవరకు అనసూయమ్మ నోరు మెదపకుండా ఉంటే చాలు అని దేవుడికి దణ్ణం పెట్టుకుని పీటల మీద కూర్చున్నారు.

ఎలాగో అప్పటికి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేసుకుని ఇంటికి చేరుకున్నారు. ఓ పది గ్యాస్ సిలిండర్లు లీక్ అయినట్లుగా అందరూ ఉస్సూ...అంటూ ఊపిరి తీసుకున్నారు.

★★★★★★★★★

రోజూ లాగే ఆరోజు కూడా ఉదయమే మడి కట్టుకుని దేవుడి పూజకి అన్ని సిద్ధం చేసుకుంటుంది అనసూయమ్మ. అనసూయమ్మ సంగతి తెలిసిన ఇంట్లో వాళ్ళెవ్వరు ఆ సమయంలో ఆమె దరి దాపుల్లో వుండరు. ఆవిడ పూజా కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత కానీ గదిలో నుండి బయటకు రారు.

“అమ్మాయ్ నాకు పూజకి వేలైంది” అంది అనసూయమ్మ.

ఆ మాట వినగానే ఎక్కడి వాళ్ళు అక్కడే ఉండిపోయారు. ఆ సమయంలో తుమ్మినా , దగ్గినా, కనీసం మాట్లాడినా ఆవిడకి నచ్చదు. ఫోన్లు అన్ని సైలెంట్ లో పెట్టుకుని యోగ నిద్రలో ఉన్నట్లుగా ఉంటారు.

ముందురోజు ఆఫీస్ లో వర్క్ ఎక్కువగా ఉండడంతో రాత్రి ఆలస్యం గా ఇంటికొచ్చిన వాసు తన స్నేహితుడిని కూడా వెంటబెట్టుకొచ్చాడు. పాపం అనసూయమ్మ సంగతి తెలియని

వాసు ఫ్రెండ్ ఫోన్ సైలెంట్ లో పెట్టడం మరచిపోయి అలానే పడుకుండిపోయాడు.

కరెక్టు గా ఆమె పూజ చేసుకునే సమయానికి అది మోగింది. వెంటనే పరుగున వచ్చి దాన్ని ఆపేద్దాం అనుకున్నాడు శ్రీనివాస్ కానీ అప్పటికే ఆలస్యం అయిపోయింది వాసు ఫ్రెండ్ ఫోన్ రింగ్ అవ్వడం ఆగిపోయింది.

'హమ్మయ్యా....అమ్మ బయట పూలు కోస్తున్నట్లు ఉంది వినపడినట్లు లేదు' అనుకుని ఊపిరి పీల్చుకున్నాడు.

అంతలో ఫోన్ చెవిలో పెట్టుకుని ఆవలించుకుంటు బయటకి వచ్చాడు వాసు ఫ్రెండ్.

అది చూసిన శ్రీనివాస్ పరిగెత్తుకుంటూ వెళ్లి అతడిని ఆపేలోపు అతడు అనసూయమ్మ కంటపడ్డాడు.

ఒక్కసారికా కాలికామాత లా మారిపోయింది అనసూయమ్మ. బట్టలు బండకేసి బాధినట్లుగా బాదడం మొదలుపెట్టింది. ఆవిడ వేసే అక్షింతలు తట్టుకోలేక బలవంతంగా ఆమె నుండి విడిపించుకుని వెనక్కి తిరిగి చూడకుండా పరుగుతీసాడు వాసు ఫ్రెండ్.

అతను అలా వెళ్ళగానే అలాంటి వాళ్ళని ఇంట్లో కి రానిచ్చినందుకు వాసుని ఇంట్లో వాళ్ళని కలిపి జాడించి వదిలిపెట్టింది అనసూయమ్మ.

అదంతా తెలియని వాసు తీరిగ్గా నిద్ర లేచేసరికి పక్కన ఫ్రెండ్ కనిపించలేదు. వెంటనే వెళ్లి తల్లిని అడిగాడు.

తల్లి చెప్పినదంతా విన్న వాసు కి కోపం నషాలాని కంటింది. ఆవేశంగా వెళ్లి అనసూయమ్మ ముందు నిలబడ్డాడు.

"చూడండి...బామ్మ గారు...మీరు అలా ఇంటికి వచ్చిన అతిథుల్ని దూషించడం, దండించడం మంచి పద్ధతి కాదు. వారు నా స్నేహితులు వాళ్ళ ముందు నా పరువు తీయడం మీకు భావ్యం కాదు" అని నవ్వుతూ అన్నాడు వాసు.

"ఎవడ్రా...అతిధి వాడా? వాడు వాడి వాలకం. దొంగ కోళ్లు పట్టె వాడిలా ఉన్నాడు. వాడొక అతిధి వాడి ముందు నీ పరువు తీయడం. నా వయసులో సగం కూడా లేదు నీకప్పుడే పరువు కూడా ఏడ్చిందా దొంగ సన్నాసి. ఏడ్చావులే... పో...పొయ్యి తయారవ్వు." అంటూ బుగ్గ మీద తట్టింది అనసూయమ్మ.

★★★★★★

"యశోదా! రేపు ఉదయం ఫారెన్ నుండి ఆఫీసర్స్ వస్తున్నారు మీటింగ్ ఉంది త్వరగా వెళ్ళాలి" అన్నాడు శ్రీనివాస్.

"ఎన్నింటికి అండి మీటింగ్ మీరు ఎన్నింటికి వెళ్ళాలి" అని అడిగింది యశోద.

"9 కి మీటింగ్ కనీసం ఒక గంట ముందు అంటే 8 గంటలకి ఇక్కడ బయల్దేరాలి లేకుంటే ఆలస్యం అయిపోతుంది." సమాధానంగా అన్నాడు శ్రీనివాస్.
"అయ్యో! కొంప మునిగింది" అంటూ అరిచింది యశోద.

"ఎందుకు అలా అన్నావు..." అని అడిగాడు శ్రీనివాస్.

"రేపు సోమవారం కదా , ఉదయం 7:30 – 9:00 రాహుకాలం కదా ఆ టైం లో ఏ పని చేయడానికి మీ అమ్మ గారు ఒప్పుకోరు కదా. ఇక మీరు బయటకి వెళ్ళడానికి ఒప్పుకుంటారా?" అని అడిగింది యశోద.

"అయ్యో...ఆ విషయమే మరచిపోయాను. మరిప్పుడు ఎలా వెళ్ళాలి. ఈ మీటింగ్ కి అట్టెండ్ అవ్వడం నాకు చాలా ఇంపార్టెంట్." అని ఏమి చేయాలో అర్థంకాక ఆలోచనలో పడ్డాడు శ్రీనివాస్.

"పోనీ..ఆవిడకి తెలియకుండా వెళ్తే?" అని సలహా ఇచ్చింది యశోద.

"అలా ఒకసారి అయిందిగా... అప్పుడు ఏమి జరిగిందో మరచిపోయావా?" భార్య వంక చూస్తూ అన్నాడు శ్రీనివాస్.

"అదెలా మరచిపోతాను అండి. మీరు ఇంట్లో లేరని తెలియగానే అగ్గిమీద గుగ్గిలమైపోయారు. ఇంట్లో అందర్నీ తిట్టిపోసి నిమిషం కూడా ఆలస్యం చేయకుండా ఆఫీస్ కి బయల్దేరారు. అక్కడ మీ మేనేజర్ ముందే మీ పరువు తీశారుగా" అని గతాన్ని గుర్తుచేడుకుంది యశోద.

"మరిప్పుడు ఏం చేయాలి" అంటూ

తల పట్టుకుని కూర్చున్నారు ఇద్దరూ.

అప్పుడే అక్కడికి వచ్చిన వాసు "ఏంటమ్మా ఇద్దరు అలా కూర్చున్నారు. ఏమైనా ఇబ్బందా?" అని అడిగాడు.

జరిగినదంతా వివరించాడు శ్రీనివాస్.

"అందులో ఏముంది నాన్న. రాహుకాలం లో పోతేనే కదా ఇబ్బంది. అంతకన్నా ముందే వెళ్ళొచ్చుగా"

"ఆ ఆలోచన నాకు కూడా వచ్చింది కానీ అది అమ్మ పూజ చేసుకునే సమయం కదా. ఆ సమయంలో ఎవరినైనా బయటకి కదలనిస్తుందా?"

"అవును కదా. అయితే ఇప్పుడేం చేయాలి. అని కాసేపు ఆలోచించి "మీరు ఉదయం టైం కి ఇంటి నుండి బయల్దేరుతున్నారు అదికూడా బామ్మ కి చెప్పి మరీ వెళ్తారు నాది పూచి. ఇక ప్రశాంతంగా నిద్రపోండి" అనేసి నవ్వుతూ బయటకి వెళ్ళాడు వాసు.

★★★★★★

కొడుకు చెప్పినట్లుగా అనుకున్న టైం కి తల్లికి చెప్పి ఇంట్లో నుండి బయటపడి...గట్టిగా ఊపిరి తీసుకున్నాడు శ్రీనివాస్.

'హమ్మయ్యా....ఎలాగోలా బయటపడ్డాను' అనుకుని ఆనందం తట్టుకోలేక వెంటనే కొడుక్కి ఫోన్ చేసి "థాంక్స్ రా వాసు ఈరోజు నువ్వే లేకుంటే నేను టైం కి మీటింగ్ కి వెళ్లగలిగే వాడ్ని కాదు. అయినా సమయానికి గడియారం లో బ్యాటరీ స్ తీసేసి మంచి పని చేసావు" అంటూ నవ్వాడు.

వెనక ఎవరో వస్తున్న సెబ్దం వినపడి తల తిప్పి చూసాడు. ఎదురుగా నిలబడుకుని ఉంది అనసూయమ్మ.

★★★




శశి

# ఎటు చూసినా నవ్వుల పువ్వులే

పెట్రోల్ బంక్ కి వెళ్ళిన దినేష్ తన కార్ ముందు ఇంకా రెండు కార్లు ఉండడంతో, ఎదురుచూస్తూ ఒక సారి వాచీ చూసుకున్నాడు. ఇవ్వాళ ఆఫీసు కి పది నిమిషాలు ముందు వెళ్లి ఎవరెవరు అలస్యం గా వస్తున్నారో చూడాలనుకున్నాడు . కానీ ఇవ్వాళ కూడా రోజూ లాగే అలస్యం అయింది. పెట్రోల్ కొట్టే కుర్రాడు , ఒక కార్ కి, తర్వాత రెండు బైక్ లకి, మళ్ళీ ఒక కార్ కి, అలా పెట్రోల్ కొడుతున్నాడు.

దినేష్ ముందున్న రెండు కార్లలో ఒక కార్ పెట్రోల్ కొట్టించుకుని వెళ్లిపోయింది. బైక్ కి పెట్రోల్ కొడుతున్నాడా కుర్రాడు.యథాలాపంగా అటు, ఇటూ చూస్తున్న దినేష్ కి, తన కార్ పక్కన బైక్ ల వరసలో ఉన్న వెంకట్ కనిపించాడు . పాత షర్టు ప్యాంటు, డొక్కు స్కూటరు. 'ఇతను బాగా కష్టపడి చదువుకున్నాడని, మంచి ఉద్యోగం సంపాదించాడు అని రామాపురం లో పక్క వీధిలో ఉండే ఉష వదిన చెప్పింది. ఏమయ్యిందో పాపం ఇలా ఉన్నాడు. అయినా చదివే వాళ్లు ఎక్కువైపోవటంతో , చాలా మందికి సరైన ఉద్యోగాలు లేక కుటుంబ పోషణ కోసం చాలా కష్టపడుతున్నారు . దేవుడి దయ వలన నాకు మంచి కంపెనీ లో మేనేజర్ ఉద్యోగం వచ్చింది. మంచి జీతం. కాబట్టే భార్యా పిల్లలను ఏ లోటూ లేకుండా చూసుకోగలుగుతున్నా'అని అనుకుని ఒక నిట్టూర్పు వదిలి టై సరిచేసుకుని , తన వంతు రావటం తో పెట్రోల్ కొట్టించుకొని, ఆఫీసు వైపుగా కార్ ని పోనిచ్చాడు దినేష్.

సరిగ్గా వారం తర్వాత సూపర్ మార్కెట్ లో మళ్ళీ వెంకట్ కనిపించాడు అదే వాలకం తో. ' మనకేందుకొచ్చిందిలే మళ్ళీ ఏ ఉద్యోగం అన్నా అడిగితే ఇబ్బంది ' అనుకుని వెంకట్ ను చూసీ చూడనట్లు అక్కడి నుండి వెళ్ళిపోయాడు దినేష్ .

ఇంటికి వెళ్ళిన దినేష్ తో భార్య ప్రమీల "ఏవండీ! చిన్నదాని పుట్టినరోజు వస్తోంది. పోయిన సంవత్సరం వంటలు చాలలేదు, కానీ చాలారుచిగా ఉన్నాయి అందరూ బాగున్నాయి అన్నారు. వాళ్ళకే ఆర్డర్ చెప్పేయనా?, పెద్ద దాని

పుట్టిన రోజు న వంటలు మిగిలాయి కానీ, అంత రుచి అనిపించలేదు. ఏంచేద్దాం?"అని అడిగింది.
ఆ మాటలకి దినేష్" వాళ్ళకే చెప్పేయ్. పోయిన సంవత్సరంవంటలు చాలలేదు అని కూడా చెప్పు. సేవింగ్స్ ఏమి లేవు. పోయిన నెలలో మీ ఫ్రెండ్ కూతురు పెళ్లి షాపింగ్ అని వాళ్ళతో వెళ్లి , నువ్వు ఒక డైమండ్ నక్లెస్ కొని, క్రెడిట్ కార్డ్ లో కూడా 5లక్షలు వాడావు. అవే ఈ నెలాఖరు లోగా ఎలా కట్టాలా ?అని ఆలోచిస్తున్నాను. చిన్నదాని పుట్టినరోజు కు ఇంకా ఇరువై రోజులు ఉన్నాయిగా, ఏదో ఒకటి ఏర్పాటు చేస్తాలే. అన్ని ఏర్పాట్లు బాగా జరిగేలా చూడు. లేదంటే చిన్నది బాధపడుతుంది. చుట్టాలు ఫ్రెండ్స్ లో బాగోదు కూడా అంటాడు " ఆ మాటలకు ప్రమీల" బాగుంది నాకేదో నచ్చి ఒక్క నక్లెస్ కొనుక్కుంటే లెక్కలు చెబుతారేంటి? పుట్టినరోజు చెయ్యలేకపోతే మానేయండి. పేరుకి పెద్ద మేనేజర్ కానీ, చిన్న చిన్న ఖర్చులకి కూడా తెగ బాధపడిపోతారు. మా ఫ్రెండ్ లత వాళ్ళాయనకు మీకంటే చిన్న జీతం కానీ అదెప్పుడు షాపింగ్ కి వచ్చినా బంగారు నగలు ఏవోవకటి కొంటూనే ఉంటుంది." అంటుంది అక్కసుగా.
దినేష్"ప్రమీ! నేను నిన్నేమీ అనటం లేదు. పరిస్థితి చెబుతున్నా అంతే. పిల్ల పుట్టినరోజు చెయ్యకపోతే , నాకు మాత్రం చిన్నతనం కాదా? నువ్వు ఏర్పాట్లు చెయ్ " అన్నాడు.
తర్వాత భార్యాభర్తలిద్దరూ , పుట్టినరోజు నాడు భోజనం లోకి ఏమి పెట్టాలి? అలంకరణ ఎలా చేయిస్తే బాగుటుంది? ఏం బహుమతులు ఇవ్వాలి? చిన్నదానికి సర్ప్రైజ్ గా ఏమిస్తే బాగుంటుంది? అన్నీ మాట్లాడుకున్నారు .
ఆ ఏర్పాట్లలో పడింది ప్రమీల. ఇంటికి అలంకరణ చేయించింది. అందరినీ పిలిచింది. పిల్లలకి తనకీ, దినేష్ కి బట్టలు కొంది. చిన్న కూతురు కోసం' ఐ ఫోన్' కొత్త వర్షన్ తెచ్చి సర్ప్రైజ్ గా ఇవ్వాలని దాచి పెట్టింది.
ఈ ఖర్చులన్నిటి కోసం దినేష్ తెలిసిన వారి దగ్గర 6 లక్షలు అప్పు చేశాడు.
పుట్టిన రోజు నాడు చిన్నది ప్రణతి ఫ్రెండ్స్, పెద్దది లాస్య ఫ్రెండ్స్, దినేష్ ఫ్రెండ్స్, ప్రమీల ఫ్రెండ్స్ చుట్టాలు,ఇరుగుపొరుగు వాళ్లు అందరూ కలిసి దగ్గర దగ్గర 400 మంది అయ్యారు. దినేష్, ప్రమీల అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, అందరికీ అన్నీ అందుతున్నాయో లేదో దగ్గరుండి చూసుకోసాగాడు.
కేక్ కట్ చేశాక దినేష్ ప్రమీల, ప్రణతికి ఐ ఫోన్ గిఫ్ట్ గా ఇచ్చారు. అది చూసి ప్రణతి గంతులేసి అమ్మానాన్నలను ముద్దులతో ముంచేసి, తన కాలేజీ స్నేహితులకి చూపించి తెగ మురిసిపోయింది . పుట్టినరోజు చాలా బాగా జరిగింది.
మర్నాడు బద్ధకంగా ఆఫీస్ కి వెళ్ళిన దినేష్ కు హెడ్ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది. ఇన్స్పెక్షన్ నిమిత్తమై అధికారి మర్నాడే రాబోతున్నారని తగిన ఏర్పాట్లు చేసుకోమని, కంగారుపడిన దినేష్ దానికి కావాల్సిన ఏర్పాట్లలో తలమునకలవుతూ ఆఫీస్ ఎకౌంట్ ఫైల్స్, కస్టమర్ డేటా అంతా కంగారుగా పరిశీలించసాగాడు. వాటిలో చాలా మటుకు తప్పులు సరి చేశాడు. ఇంకా పరిశీలించాల్సిన డేటా చాలా ఉండిపోయింది.
తెల్లవారింది. కంగారు పడుతూనే హెడ్ ఆఫీస్ నుండి వచ్చే అధికారి కోసం దండ మొదలైన ఏర్పాట్లతో అరగంట ముందే ఆఫీస్ కి వెళ్లి తన స్టాఫ్ తో సహా బయట ఎదురు చూడ సాగాడు. హెడ్ ఆఫీస్ కి సంబంధించిన కారు వచ్చి ఆగింది. అందులోనుండి హుందాగా దిగి బొకే అందుకుంటున్న వ్యక్తిని చూసి దినేష్ ఆశ్చర్యపోయాడు.
అతను ఎవరో కాదు వెంకటేష్. దినేష్ ఊరివాడైన వెంకటేష్. అయితే ఇప్పుడు అతని బట్టలు మాసిలేవు. శుభ్రంగా ఉతికిన మామూలు బట్టలు. బ్రాండెడ్ బట్టలు కావు. ఒక్కసారి తన బ్రాండెడ్ బట్టలు వైపు చూసుకున్నాడు దినేష్. వెంకటేష్ వెంట ఓ ముగ్గురు అధికారులు చెకింగ్ కోసం వచ్చారు. వాళ్లని మర్యాదపూర్వకంగా ఆఫీసులోకి తీసుకువెళ్లి డేటా చూపించ సాగాడు దినేష్.
డేటా అంతా పరిశీలన చేసి అందరి ముందు కాకుండా క్యాబిన్లోకి ఒంటరిగా దినేష్ ని పిలిచి"అకౌంట్ ఫైల్స్ లో చాలా

తప్పులున్నాయి కస్టమర్ డేటా కూడా బాలేదు. ఈ బ్రాంచ్ సరిగ్గా లేదని, ఎండి గారు చాలా కోపంగా ఉన్నారు నిన్ను తీసి మరొకరును మీ స్థానంలో నియమించడానికి, ఏ మార్పులైనా చేయటానికి, నాకు అన్ని అధికారాలు ఇచ్చారు. ఇక్కడ పరిస్థితి అంతా చూస్తుంటే ఇదంతా మీ నిర్లక్ష్యమే అనిపిస్తోంది మనం కరెక్ట్ గా ఉంటేనే మన కింద పని చేసేవారు కరెక్ట్ గా పనిచేస్తారు.

మనం నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ క్రింది వాళ్లు బాగా పని చేయాలనుకోవడం అవివేకం హాస్యాస్పదం. ఎండి గారు నాకు చెప్పిందాని ప్రకారం మిమ్మల్ని సస్పెండ్ చేయాలి. కానీ మీకు భార్య పిల్లలు ఉన్నారు ఇలా అకస్మాత్తుగా ఉద్యోగం పోతే చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది . పైగా మీరు మా ఊరి వారు మీ నాన్నగారు చాలా మంచివారు వీలైనంతగా అందరికీ సహాయం చేసే మనస్తత్వం కలవారు. ఆయన ముఖం చూసి నా పూచీ కత్తు మీద, మీకు ఇంకో అవకాశం ఎండి గారి అడిగి ఇప్పిస్తాను.

మీకు 40 రోజులు సమయం ఇస్తున్నాను. ఈ 40 రోజుల్లోపు ఇక్కడ అవకతవకలన్నీ సరిచేసి మీరు బాధ్యతగా పనిచేయటమే కాకుండా ఆఫీసులో పనిచేసే వారందరూ చేత కూడా సక్రమంగా  పని చేయించాల్సిన బాధ్యత మీదే. అప్పటికి మీరు మారకపోతే నేను కూడా ఏం చేయలేను. సస్పెన్షన్ తప్పదు.”అని వెంకటేష్ చెప్పి కారెక్కి వెళ్ళిపోయాడు.

ఆ మాటలు విన్న దినేష్ కి ఒక్కసారి తల తిరిగినట్టు అయింది. తల పట్టుకుని కుర్చీలో కూలబడ్డాడు. దినేష్ కళ్ళ ముందు క్రెడిట్ కార్డు అప్పు, కూతురు పుట్టిన రోజు పనిచేసిన అప్పు, పిల్లలు ఫీజులు, ఇంట్లో అవసరాలు, పని వాళ్ళ జీతాలు, అన్ని ఒక్కసారి కళ్ళముందు కదిలాయి. వెన్నులో వణుకు పుట్టుకొచ్చింది. మంచి జీతం చక్కటి హోదా ఎంతోమంది చిన్నచిన్న ఉద్యోగాలు కూడా దొరక్కుండా నానా అవస్థలు పడుతున్నారు. ఈరోజుల్లో ఇంకో ఉద్యోగం దొరకటం చాలా కష్టం. బాధ్యతగా పనిచేసి ఉద్యోగాన్ని నిలబెట్టుకోవాలి అని నిర్ణయించుకుని, అప్పటికప్పుడు’ హెచ్ ఆర్’ లని ‘టీం మేనేజర్ల’నీ పిలిచి కార్యాచరణ రూపొందించి ఆ కార్యాచరణని ఉద్యోగులందరికీ ఆపూటే చెప్పేసాడు. అందరూ సమయానికి రావాలని బాధ్యతగా పనిచేయాలని గట్టిగా చెప్పాడు.

ఇంటికి వెళ్లి భార్యా పిల్లలకు కూడా విషయంచెప్పి, తీర్చాల్సిన అప్పు గురించి చెప్పి ఖర్చులు తగ్గించాలని గట్టిగా చెప్పాడు.

ప్రమీల లాస్య ప్రణతి కూడా ఉద్యోగం పోతే ఎలా అని కంగారుపడి ఖర్చులు తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నారు.

దినేష్ బాధ్యతగా పనిచేసే ఇచ్చిన గడువు కంటే ముందే అవకతవకలన్నీ సరి చేసే పనిలో తల మునకలై ఉండగా, ఒకరోజు ఇంటికి ఉషా వదిన వచ్చింది. ఆమెను చూసేసరికి వెంకటేష్ గుర్తొచ్చి  “వదిన వెంకటేష్ ఏం చేస్తున్నాడు? మనం ఆఫీస్ కి ఇన్స్పెక్షన్కు ఆఫీసర్గా వచ్చాడు. పెద్ద ఉద్యోగం నాకన్నా ఎక్కువ జీతం. కానీ ఎందుకు హుందాగా ఉండడు? మంచి బట్టలు వేసుకోడు? మంచి కారు, బండో కొనుక్కోడు ఎందుకలా?”అని అడిగాడు.

ఆ మాటలకు ఉషా వదిన”వెంకటేష్ కటిక దరిద్రంలో పెరిగాడు. అతను చిన్నప్పుడు తినటానికి సరిగ్గా తిండి కూడా ఉండేది కాదు. పొద్దుటే లేచి పాల ప్యాకెట్లు పేపర్లు వేసి స్కూల్ కి వెళ్లేవాడు. సాయంత్రం వచ్చి మెకానిక్ షాప్ లో పనిచేసేవాడు. సెలవు వస్తే పొలం పని సిమెంట్ పని అనుకోకుండా ఏ పని దొరికితే ఆ పనికి వెళ్లేవాడు. చాలా కష్టపడి చదువుకునేవాడు. వెంకటేష్ తెలివితేటలు చూసి స్కూల్ మాస్టర్లు పుస్తకాలు పెన్నులు కొనిచ్చేవారు. మీ నాన్న కూడా అతనికి అప్పుడప్పుడు బట్టలు కొనివ్వటం పుస్తకాలకి ఫీజులకి డబ్బులు ఇవ్వటం లాంటివి చేస్తూ ఉండేవాడు. మీ నాన్నే కాదు మా మామగారు కూడా ఇస్తూ ఉండేవారు. వాళ్ల నాన్న వైద్యానికి డబ్బులు సరిపోక చనిపోయాడు. డబ్బులు విషయం ఊరి వాళ్ళకి తెలిసే సరికే అలస్యం అయిపోయింది.చాలా కష్టాలు పడ్డాడు.కాబట్టే వెంకటేష్ కి డబ్బు విలువ కష్టం విలువ బాగా తెలుసు.

70 మంది అనాధలను చేరదీసి వారి కోసం ఆశ్రమం కట్టించి వారి బాగోగులన్నీ తనే చూసుకుంటున్నాడు. తనకంటూ సొంత ఇల్లు కట్టుకోకుండా

తను కూడా తల్లి, భార్య పిల్లలతో ఆశ్రమంలోనే రెండు గదుల్లో ఉంటున్నాడు.
వెంకటేష్ భార్య కూడా చాలా మంచి అమ్మాయి. లేని కుటుంబం నుండి వచ్చింది. తను అత్తగారు కలిసి అందరికీ వంట చేస్తారు. ఒకే ఒక పని అమ్మాయిని పెట్టుకుని ఆశ్రమం పనులన్నీ చేసేస్తారు. వెంకటేష్ మంచి ఉద్యోగం సంపాదించుకున్న తనకంటూ ఒక చిన్న సొంతిల్లు కూడా లేదు. అతని అల్మరాలో 4 జతలు మించి బట్టలు కూడా ఉండవు. అదేంటని ఎవరైనా అడిగితే"నేను ఒక బ్రాండెడ్ షర్టు కోసం పెట్టే ఖర్చు నలుగురు పిల్లలకి 10 రోజులకి ఆహారంకి సరిపోతుంది. కారుకో, మరొక ఆనందానికి పెట్టే ఖర్చు బదులుగా అనాధ పిల్లల కడుపు నిండుతుంది కదా! నాకు ఈ హంగులు ఆర్భాటాలు అలవాటు లేదు. వాటికోసం ఖర్చు పెట్టడం కన్నా పిల్లల తిండి కోసం ఖర్చు పెట్టడం మనసుకు చాలా తృప్తిగా ఉంటుంది. అదే నాకు చాలా ఇష్టం కూడా"అంటాడు. అలాంటి మంచి మనసున్న వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు."అని ఉష వదిన చెప్పి, ప్రమీలతో మాటల్లో పడింది.
ఆ మాటలు విన్న దినేష్ ఆశ్చర్యపోయాడు. ఆ సమయంలో వెంకటేష్ ఎంత ఎత్తులో ఉన్నట్టుగా అనిపించింది. అతని ముందు తన్ని ఊహించుకుని సిగ్గుపడ్డాడు . వెంకటేష్ మీద గౌరవభావం అభిమానం కూడా పెరిగింది. తను కూడా ఏదైనా సమాజానికి ఉపయోగపడే పని చేయాలనిపించింది.
అంతకుముందు తను అనవసరంగా ఆడంబరాల కోసం, హోదా చూపించుకోవడం కోసం పెట్టిన ఖర్చుల్ని తలుచుకుని చాలా బాధనిపించింది. ఇకనుండి, అనవసర ఆడంబరాలు తగ్గించుకుని వెంకటేష్ లాగా ఏదైనా మంచి పని చేయాలి అని గట్టిగా నిశ్చయించుకున్నాడు దినేష్.
వెంకటేష్ ఇచ్చిన గడువులోపే ఆఫీసులోనే అవకతవకలన్నింటినీ సరిచేసి ఆ రిపోర్టులన్నీ కూడా వెంకటేష్ కి మెయిల్ చేశాడు.
రిపోర్ట్ లు చూసిన వెంకటేష్ దినేష్ కి కాల్ చేసి,"చాలా తక్కువ సమయంలోనే అవకతవకలన్నీ సరి చేయడమే కాకుండా చాలా బాధ్యతగా పనిచేశారు. తప్పులు అందరూ చేస్తారు.కానీ తెలుసుకుని సరిచేసుకునే వారే సమర్థులు మీలాంటి సమర్థులు సమాజానికి చాలా అవసరం"అంటూ పొగుడుతూ ఉంటే, దినేష్ కి సిగ్గనిపించి"అయ్యో మీ గురించి నేను చాలా విన్నాను ఉషా వదిన చెప్పింది. మీలాగా నేను కూడా సమాజానికి ఉపయోగపడేలా కాలనుకుంటున్నాను. నాకు చేతనైనంతగా నేను కూడా ఏదో ఒక మంచి పని చేస్తాను. దానిలో కూడా మీ సలహా, సహకారాలు నాకు కావాలి"అంటాడు.
ఆ మాటలు విన్న వెంకటేష్ చాలా సంతోషించి, చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు. మనలాగా మంచి హోదాలో ఉన్నవాళ్లు సమాజం గురించి ఆలోచించగలిగితే, ఎటు చూసినా నవ్వుల పువ్వులే. మీకే సలహా సహకారం కావాల్సిన తప్పకుండా నేను అందిస్తాను"అని ఫోన్ పెట్టేసాడు వెంకటేష్.
ఎంతో సంతృప్తిగా ఫోన్ పెట్టేసిన దినేష్ సమాజానికి ఏం చేయాలా అని ఆలోచించసాగాడు.

సమాప్తం.

# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక



## ఎపిసోడ్ –9 :" అడ్డ దారిలో అమెరికాకు "

అమెరికా అధ్యక్షుల వారు ట్రంపు మహాశయుడి పుణ్యమా అని, మన ఆంజ నేయులి ఉద్యోగం కాస్త ఊడిపోయింది.సరైన వీసాలు, ఉద్యోగ నియామక పత్రాలు లేని వారందరినీ చారబాటు దారులుగా గుర్తించి, వారందరినీ వారి వారి దేశాలకు వెనక్కి తిప్పి పంపటం మొదలు పెట్టాడు ట్రంపుగారు.

ఆ పంపటం కూడా అలా ఇలా క్కాదు దొరికిన వాడిని దొరికి నట్టు వెతికి మరీ పట్టుకుని చేతికి కాళ్ళకు సంకెళ్ళు వేసిమరీ విమానాల్లో వెనక్కి పంపుతున్నారు . చూసే వాళ్లకు ఏదో చెయ్య కూడని నేరం చేసినట్టు, అందుకే అంత పెద్ద శిక్ష వేశాబు అనుకునేట్టు వుంటుంది ఆ అదృశ్యం.

ఇంతకీ ఈ గోలకి, మనవాడి ఉద్యోగం ఊడి పోవటానికి సంబంధం ఏమిటను కుంటు న్నార? అయితే ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్ళాల్సిందే.

మన వాడు ఏదోతన అద్భుతమైన ప్రతిభతో, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడగలిగే సత్తాతో అమెరికాలోకి ప్రవేశించాడంటే, మీరు ఏ పప్పులోనో , ఉప్పులోనో కాలేసినట్లే.

# ధారావాహిక

మరి అమెరికా ఎలా వచ్చాడంటారా ?

ఓ పదేళ్ళ క్రితం అమెరికా లో టెక్నాలజీ మొత్తం మారిపోయి, కొత్త టెక్నాలజి వచ్చిన వాళ్ళ అవసరం పెద్ద ఎత్తున ఏర్పడింది,

ఇప్పుడు కృత్రిమ మేధస్సుకు ఏర్పడి నట్టు. ప్రపంచంలో ఏ టెక్నాలజీ కొత్తగా వచ్చినా దాన్నిమన హైద్రాబాదులోని అమీరుపేటలో ఆరు రోజుల్లో నేర్పించి అమెరికా విమానం ఎక్కించే బోల్డన్ని సంస్థలు ఉన్నాయని అందరికి తెలిసిందే కదా .

ఆ మాయ సంస్థల్లో ఒకదాంట్లో మనవాడుకుడా అర్జంటుగా ఆ టెక్నాలజీ ఆరు రోజుల్లో ఎదో నేర్చెసుకుని గుంపులో గోవిందా అంటూ అమెరికా విమానం ఎక్కేసాడు .

అక్కడి కెళ్ళిన తరువాత వాళ్ళ కాళ్ళు వీళ్ళ కాళ్ళు పట్టుకుని ఎదో ఓ చిన్న ఉద్యోగం సంపాదించి అటు తర్వాత చిన్నాగా స్థిమిత పడ్డాడు .ఇన్నాళ్ళు మనవాడి వ్యవహారం ఎవ్వరికి తెలియక పోవటం తో ఎలాగో అలా బండి నెట్టుకు వచ్చేసాడు .

మనవాడు బుద్ధిగా ఉద్యోగం చేసుకుంటే ఏ గూడవ ఉండేది కాదు . డబ్బు సంపాదించాలి అనే అత్యాసతో అమెరికా రావాల్లనుకునే కుర్రల్లను అడ్డదారుల్లో తీసుకురావటం మొదలెట్టాడు .

మన దేశం లో, కోతి ముక లోని ఓ కొండ ముచ్చు చేత ఓ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ పెట్టించి , అందులో చేరిన వాళ్ళ దగ్గర లక్షలకు లక్షలు తీసుకుని అమెరికా లో దింపటం మొదలు పెట్టాడు .

లేని కంపెనీలు ఉన్నట్టు చూపించి , నకిలీ నీయమక పత్రాలు సృష్టించి వీసాలు ఇప్పించి , మన దేశం నుండి కుర్రాళ్ళను అమెరికా తీసుకురావటం మొదలు పెట్టాడు .

వాళ్ళందరూ అమెరికాలో కాలు మోపితే చాలు అని కళలు కన్న అమాయకులు .అమెరికా లో దిగగానే ఏ ఉద్యోగం దొరకక పెట్రోలు బంకుల్లో , హోటళ్ళలో రోజు కూలి చేసుకుంటూ కాలం గడుపుతూ , ఎప్పటికైనా మంచి ఉద్యోగం రాకపోదా అని ఎదురు చూస్తూ గడిపే వాళ్ళే . వీళ్ళ కలలే మన ఆంజనేయులు లాంటి వాళ్ళకు పెట్టుబడి .

కాని త్రంపు తీసుకున్న నిర్ణయం తో ఒక్కసారిగా వాళ్ళ కళలు కల్లలయ్యాయి , ఆసలు ఆవిరయ్యాయి .వాళ్ళందరిని వెతికి పట్టుకుని మరీ వెనక్కి పంపటం మొదలు పెట్టాడు త్రంపు . పనిలో పనిగా వాళ్ళందరూ మనవాడి భాగోతం

# ధారావాహిక

మొత్తం చెప్పటం తో , మన
వాడి కోసం వేట మొదలు
పెట్టారు . ఈ సంగతి తెలిసి
మనవాడు ఉద్యోగానికి
ఎగనామం పెట్టి పట్టా లేకుండా
పోయాడు . దానితో ఉద్యోగం
కాస్తా ఉడి పోయింది .

పై పెచ్చు మనవాడు కనపడితే
, కాలు చేతులకు బేడీలు వేసి
మరి జైల్లోకి తోసేటట్టు ఉన్నారు
అక్కడి అధికారులు .

ఇంత బతుకు బతుఇకి
చేతులకు కాళ్ళకు బెదిలతో
మన దేశం లోకి అడుగు పెరితే
ఇంకేమన్నా ఉందా ? మన
వాడి పరువు మర్యాద అన్ని
మన ఉరి మురుగు కాలవలో
కలిసి పోవు !

అందుకనే ఎవ్వరికి కనపడ
కుండా , ఫోన్ స్విచ్ ఆఫ్
చేసి అండర్ గ్రౌండ్ కి వెళ్లి
పోయాడో .

ఫోన్ కాల్ లు లేక పోవటం
తో అంజానేయులు ఏమయి
పోయాడా అని ఇక్కడ కోతి
ముఇక దిగులేసుకిని డీలా
పడిపోయింది .

మీకేవరికన్నా ఆంజ నేయులి
ఆచూకి తెలిస్తే చెప్పండి
..అంత దాక శెలవు
★★★

క్రైం సీరియల్

సీరియల్




# రక్షకుడు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

.

అకార్డ్ హోటల్ రెస్టారంటులో, మాధవ్ ముందే రిజర్వు చేసిన బల్ల దగ్గర కుర్చీలో కూర్చున్నాడు.

"ట్రాఫిక్ ఎక్కువగా వుంది, కొద్ది సేపటిలో హోటల్లో వుంటాము" అని కల్యాణి ఫోన్ చేసి చెప్పింది.

ఎదుగుతున్న నగరం పుదుచ్చేరి. ఒక్క వంద అడుగుల రోడ్డు ప్రధాన రహదారిగా వున్నా, అది పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను తీర్చలేకపోతోంది. ముఖ్యంగా రాజీవ్ గాంధి, మరియు ఇందిరా గాంధి కూడళ్ళ దగ్గర కనీసం అయిదు నిమిషాల నిరీక్షణ తప్పడంలేదు. ప్రభుత్వం సరైన చర్యలు ఆరంభించకపోతే, ముమ్ముందు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి తలెత్తే ప్రమాదముంది. సమయమంతా ట్రాఫిక్ జాముల్లో గడిచిపోతే పర్యాటకులు తగ్గిపోయే సమస్యలు తల యెత్తవచ్చు. ప్రస్తుతానికి, ఈ సముద్ర తీర పట్టణం, ఉత్తరాన గోవాలా, దక్షిణ భారతలో పర్యాటకులకు, అభిమాన కేంద్రం. శని ఆదివారాలలో, చెన్నై, బెంగళూరు నుంచి అధిక సంఖ్యలో యువతీ యువకులు ఇక్కడకు వచ్చి సేదతీరుతూంటారు. ఆర్డర్ కోసం వచ్చిన వెయిటరుతో, మాధవ్ ఆ రోజు ప్రత్యేక వంటకాల గురించి ఆ హోటలు వచ్చిపోయే ప్రఖ్యాత చెఫ్ రమాస్వామి గురించి మాట్లాడుతుండగా, నీహారిక బృందం వచ్చారు. వారు కొద్ది

# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

దూరంలో వుండగానే వారు వుపయోగించే సుగంధం వాసన మాధవ్ నాసికా పుటాలను తాకింది. దాంతో మాధవ్ తల త్రిప్పి వారిని చూసి, మాటలు ఆపి, వారికి ఎదురు వెళ్ళి స్వాగతం పలికాడు.

మాధవ్ అలా రావడం, సవినయంగా ఆహ్వానించడం, ఆ మహిళల హృదయాలను తాకింది. అతనిస్తున్న గౌరవానికి వారి స్వాభిమానం సంతృప్తి చెందింది. వారికి భిన్నంగా నీహారిక ఇవన్నీ "ఆషాడ భూతి నక్క వినయాలు" అని మనసులో అనుకుంది. రెండు రోజుల క్రితం ఆమెకు రమణి ఫోన్ చేసి,ఆమె మనసులో విష బీజాలు నాటింది.

"నీ ఇంటి నుంచి నిన్ను మాధవ్ ఎందుకు పంపించి వేసాడు? ఒక అనాధలా హాస్టల్లో వుండాల్సిన అవసరమేముంది? నీ తండ్రి పెన్షన్, పియఫ్, ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరన్స్, ఇవన్నీ యేమయ్యాయి? బాంకుల్లో డబ్బులు, లాకర్లలో నగలు, ఇవన్నీ నీవు చూసుకున్నావా? నీకు చెప్పకుండా అతనే మాయం చేస్తున్నాడా? శశికళ గురించి, ఆ తోటలో రాణి కిరణ్మయి గురించి తెలుసుకో?"

ఆమె మాటలు విన్న నీహారికకు ఒళ్ళు మండి పోయింది. మాధవ్ తో అమీ తుమీ తేల్చుకోవాలని ఆమె నిశ్చయించుకుంది.

నీహారిక వదనంలో ద్యోతకమవుతున్న క్రోధ ఛాయలు మాధవ్ దృష్టిని దాటిపోలేదు. ఈ అమాయకురాలి మనసులో, ఆమె మేనత్త, లేని పోని అనుమానాలు రేకెత్తించి వుంటుంది. కాస్త తెలివిగా వ్యవహరించాలి. లేకుంటే, ఆమె అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతుంది. అలా అనుకున్న మాధవ్ తన సంభాషణా వ్యూహానికి పదును పెట్టాడు.

కుశలప్రశ్నలు, ట్రాఫిక్ సమస్యలపై చర్చ, వెయిటరుకు ఆర్డరివ్వడం, పూర్తయ్యాక మాధవ్ వారిని వుద్దేశించి కాస్త గంభీరంగా యిలా అన్నాడు.

" వారం రోజులుగా నీహారిక హాస్టల్లో వుంది. కల్యాణికి నా ధన్య వాదాలు. ఈ వారం రోజుల్లో, ఆ

యింటికి చేయవలసిన రిపేర్లు పూర్తి చేసాను. అంత పెద్ద యిల్లు ఇప్పుడు అవసరం లేదు. ఆ యింటిని అద్దె కిస్తే, నెలకు ముప్పై వేలు వస్తాయి. చాలామంది ఆరు నెలల అద్దె డిపాజిట్ గా ఇస్తామంటున్నారు. ఆ డబ్బు నీహారిక అకౌంటులో వేస్తే, ఆమె ఖర్చులకు వుంటాయి. ఏం చేద్దాం? రమణి పిన్నికి యిల్లు అద్దె కివ్వడం సుతరామూ యిష్టం లేదు. నీహారిక తన తండ్రి యింట్లో వుండాలి అని అంటున్నారు." మాధవ్ సమస్యను వారి ముందుంచి, ఇప్పుడే వస్తానని చెప్పి, వెళ్ళిపోయాడు. రమణి ఫోన్ చేసిందని అబద్ధం చెప్పాడతను. ఆ అబద్ధం ప్రభావంతో నీహారిక కోపం కొంత చల్లబడుతుందని అతడు విశ్వ సించాడు. అతని మాటలు కల్యాణికి ఎంతో నచ్చాయి.ఆమె యిలా అంది." ఆస్తులున్నది ఆదాయం ఇవ్వడానికేగదా." ఇందిరకి మాధవ్ యేం చేసినా నచ్చుతుంది. ఆమె " మాధవ్ చెప్పినట్లు నీహారిక నడుచుకుంటే, మంచిది. మాధవ్ యేం చేసినా ఆలోచించి చేస్తాడు. " అని అంది.

మైత్రేయి సాలోచనగా యిలా అంది. " మాధవ్ తెలివైన వాడే. అద్దెకివ్వడం అన్నది చిన్న సమస్య. అసలు మాధవ్ మనసులో వున్నది. నీహారిక ఎక్కడ వుంటుంది? అన్నసమస్య.

ఆప్షన్ 1 తండ్రి ఇంట్లో. అంత పెద్ద ఇంట్లో వుంటే, ఆమె యెక్కడుందో, ఏం జరుగుతుందో తెలియదు. పైగా నెలసరి ఆదాయం వుండదు.

ఆప్షన్ 2 హాస్టల్, హాస్టల్లో వుంటే, పెళ్ళైన అమ్మాయికి , హాస్టలెందుకు? ఆమె భర్త మాధవ్, యూనివర్సిటీకి దగ్గరే వున్న కాలనీలో వుంటున్నాడు కదా అని జనం ప్రశ్నిస్తారు.

ఆప్షన్ 3. భర్త ఇంటికి వెళ్ళడం. చిన్న యిల్లు, నీహారికను, కంటి రెప్పల్లో మాధవ్ దాచుకోవడానికి వీలైన యిల్లు. వీటికి తోడు అద్దె ఆదాయం.

నీహా! విన్నావుగా మా అభిప్రాయాలు. నువ్వే నిర్ణయించుకోవాలి."

నీహారిక ఆలోచనలో పడింది. నెల నెలాడబ్బు అకౌంటులో పడుతుందన్న మాట ఆకర్షణీయంగా వుంది. తన ఖర్చులకు మాధవ్ ముందు చేయి చాపనవసరం లేదు. పైగా అంత యిల్లు శుభ్రంగా వుంచడం తన వల్ల కాదు. పిన్నిదేముంది, సవాలక్షచెబుతుంది. అక్షయ్ వచ్చేవరకు మాధవ్ రక్షణలో వుండాలన్నది నాన్న కోరిక. అందుకే పెళ్ళి చేసాడు. ఆయన మాట గౌరవించి మాధవ్ దగ్గరికి వెళ్ళిపోతానని తీర్మానించుకుంది. అలా అనుకున్నాక ఆమె మనసు ప్రశాంతమైంది. అక్కడకు వచ్చినప్పుడున్న క్రోధం అడ్రెస్ లేకుండా పోయింది. ఆమె పెదవుల మీదకు చిరునవ్వు వచ్చింది. ఆమె ఇలా అంది

" తాత్కాలికంగానైనా, మాధవ్ మొగుడే కదా! భార్యగా అతని ఇంట్లోనే నాటకం నడుపుతాను."

నాటకం అన్న మాట

ఇందిరకు రుచించలేదు. 'పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా' అని అనుకుంది. దూరం నుంచి వీరిని గమనిస్తున్న మాధవ్ కి వారి ముఖ కవళికలను బట్టి,వారొక నిర్ణయానికి వచ్చారని అర్ధమైంది. అతడు మెల్లగా వారి దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. ఇంతలో వెయిటరు వచ్చి, సూప్ కప్పులను అందరి ముందుంచాడు. మాధవ్ మాట్లాడితే, జవాబిద్దామని నీహారిక స్నేహితులు యెదురు చూస్తున్నారు. అంతలో నీహారిక మాధవ్ నిలా అడిగింది.

" నేను యెక్కడ వుండాలని నీ ఆలోచన?"

" నా దగ్గర, నా యింట్లో"

"అలా నువ్వు నిర్ణయించుకుని, యేదో పెద్ద ఫేవర్ చేసే వాడిలా ఇక్కడ చర్చ పెట్టడమెందుకు? ఇల్లు రిపేర్ చేస్తున్న సంగతి దాచి పెట్టడమెందుకు? డబ్బు వృధాఖర్చులకు వాడుతున్నానని ఒక రోజు, ఆ రెంట్ నువ్వే తీసుకుంటావు. నేను కూడూ, గుడ్డా, యిల్లులేక నిన్నాశ్రయించాలన్నది నీ ఫాక్షన్ బుద్ధి చేసే ఆలోచన."

ఆమె మాటలకు, మాధవ్ కే గాదు ఆమె స్నేహితులకు దిమ్మ తిరిగిపోయింది. మాధవ్ కి కోపం వచ్చింది, కానీ నియంత్రించుకుని, మెల్లగా యిలా అన్నాడు.

"సరిగ్గానే వూహించావు. నువ్వింత తెలివైన దానివని నేను అనుకోలేదు. ఈ తెలివి చూపవలసిన చోట చూపిస్తే, రాణిలా శాసించగలుగుతావు. ఏదైనా, మన యింటికి నీకు స్వాగతం!"

" సంతోషం" అంది నీహారిక నిర్లక్ష్యంగా. నీహారికలో ఎక్కువగా ప్రదర్శితమయ్యే స్వభావం అమాయకత్వం. దానిస్థానంలో అహంకారం కనబడుతూంటే ఆమె అంటే తెలిసిన వారికి ఆశ్చర్యం కలుగుతోంది. సూపు త్రాగుతూ, మౌనంగా నీహారిక మనస్తత్వాన్ని విశ్లేషిస్తున్న మైత్రేయికి ఆ మార్పుకు కారణం బోధపడింది. ఇది నిస్సహాయతనుంచి పుట్టిన ఒక రక్షణ కవచం. ఆక్రమణ చర్యల ద్వారా అధికారాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం. ఆక్రమణని సమర్ధించుకోవడానికి పరనిందను వుపయోగించడం. ఆమెకు నవ్వు వచ్చింది. ఇది మనిషిలో వున్న శిశువు, తిరుగుబాటు శిశువు, ప్రతి చర్యగా మానసిక వేత్తలు పరిగణిస్తారు.

ఆమె వేడెక్కిన ఆ వాతావరణాన్ని చల్లబరిచేందుకు క్రొత్తగా విడుదలైన సినిమాల గురించి ప్రస్తావించింది. అంతే కాదు. ఒక ఆదివారం అందరం కలిసి సినిమా చూద్దామని ప్రతిపాదించింది. ఆమె యిచ్చిన అవకాశాన్ని ఆమె మిత్రులు వుపయోగించుకున్నారు. సినిమాలను విశ్లేషించారు. మళ్ళీ నవ్వులు విరిసాయి. అభిమాన నటుల గురించి వాదనలు చెలరేగాయి.

# క్రైం సీరియల్

వాదించింది చాలు తిండి వచ్చింది తినండి అని మైత్రేయి ప్రేమగా కసిరే వరకు వారి మాటలు సాగాయి. వారి చర్చల్లో మాధవ్ మర్యాద పూర్వకంగా అప్పుడప్పుడూ పాల్గొన్నాడు.
భోజనాలు ముగిసాక, మాధవ్ నీహారికతో," రేపు వుదయం ఎనిమిది గంటలకు హాస్టలుకు వస్తాను" అన్నాడు.
" రేపటి దాకా వాయిదా యెందుకు?" అంది నీహారిక నిరాసక్తంగా.
" అయితే ఇప్పుడే వస్తాను" అని మాధవ్ నిర్వికారంగా బదులిచ్చాడు.
రాత్రి పొద్దు పోవడంతో ట్రాఫిక్ సన్నగిల్లింది. పదిహేను నిమిషాల వ్యవధిలో వారు హాస్టల్ చేరారు, నీహారిక ఒక్క వుదుటన మైత్రేయి కారు దిగి, హాస్టల్ లోనికి వెళ్ళి, రెండే రెండు నిమిషాలలో తన పెట్టె, సంచీ తో తిరిగి వచ్చింది. ఆమె వేగానికి ఆశ్చర్య పడుతూ మాధవ్ పెట్టెను డిక్కీలో పెట్టాడు.
మైత్రేయి, మేము కూడా రామా?" అని సందేహంగా అడిగింది.
"ఎందుకు? తాత్కాలిక నివాసమే కదా?" అని బై చెబుతూ నీహారిక కారు వెనుక సీటులో కూర్చుంది. ఆమె ముఖం భావరహితంగా వుంది. మైత్రేయి ఆమెను కారు ముందు సీటులో కూర్చోమని చెప్పబోయి విరమించుకుంది. కల్యాణి సంతోషంగా బై చెప్పింది. ఇందిర మనసులో యేదో అలజడి. ఆమె మౌనంగా వుండిపోయింది. కారు మెత్తగా ముందుకు సాగిపోయింది.
అపార్టుమెంటు చేరే వరకు ఇద్దరి మధ్య మౌనం రాజ్యమేలింది. లిఫ్టులో పైకి వెడుతున్నప్పుడు మాధవ్ " నీకు సెంటిమెంటు వుంటే కుడి కాలు మొదట పెట్టు. ఎందుకంటే మంచి జరగాల్సింది నీకు." అన్నాడు. నీహారిక యేమీ బదులివ్వలేదు గానీ, కుడికాలు లోపల పెట్టి గృహప్రవేశం చేసింది. అతడు ఆమెకు కుడి వైపు వున్న గదిని చూపించి, "
ఇది స్నానాల గదితో వున్న పడక గది. నీకు విశాలంగా బాగుంటుంది" అని చెప్పి ఆమె పెట్టెను అందులో పెట్టాడు. గది బయటికి వచ్చేస్తూ, కిచెన్లో ఫ్రిజ్ వుంది. అందులో పళ్ళు వుంటాయి. నీకు ఆకలైతే, తీసుకుని తిను". అని చెప్పి, తన గదిలోకి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళాక, ఆమె ఆ గదిని పరిశీలనగా చూసింది.
డబుల్ కాట్ పైన లేత ఆకుపచ్చని రంగు క్రొత్త దుప్పటి. ఒక మూల వ్రాసుకునే బల్ల, దాని పైన విద్యుత్ దీపం. ఒక ప్రక్క గోడకు కళా చిత్రాలు తగిలించి వున్నాయి మరొక ప్రక్క గోడలో పెద్ద అలమారా వుంది. అందులో ఒక ప్రక్క పుస్తకాలు సర్దుకున్నా, మిగిలిన చోటులో ధారాళంగా అన్ని రకాల డ్రెస్సులు పెట్టుకోవచ్చు. ఒక ఫ్రెంచ్ కిటికీ. అందులోంచి చూస్తే పచ్చగా పంట పొలాలు. ప్రకృతిలో వున్న

# క్రైం సీరియల్

అనుభూతి కలగడంతో నీహారిక మనసులో నిర్వేదం తొలగిపోయి, ఉత్సాహం వురకలేసింది. ఆమె ప్రశాంతంగా నిద్రపోయింది.

@@@@

అదృష్టం ఎప్పుడో ఒక్క సారి వచ్చి తలుపు తడుతుంది. కాని కష్టం మన ప్రక్కనే వుండి అవకాశం కోసం యెదురు చూస్తూ వుంటుంది. అందుకే ఒక్క రోజు సుఖంగా వున్నామనుకునే సరికి, దుఖాలు ఒక దాని వెంట నొకటి తరుముకొస్తూంటాయి. సరిగ్గా యేడాది క్రితం అమెరికా వెళ్ళిన అక్షయ్ ఇదిగో వస్తున్నా, అదిగో వస్తున్నా అని వాయిదాలు వేయడం, అసహనంతో తండ్రి మాధవ్ తో వివాహం జరిపించడం, తండ్రి చనిపోవడం, ఇవన్నీ కష్టాల పరంపరలే. వీటికి తోడున్నా అని ఇప్పుడొక అనూహ్యమైన సమస్య, నీహారికకు యెదురైంది. ఈ సమస్యకు మూల కారకుడు అక్షయ్ కావడం ఆమెను మరింత బాధిస్తోంది. జరిగినదేమిటంటే, నీహారిక వ్రాసిన కవితకు అతడు బాణీ కట్టి, తన బృందంతో కలిసి ఆలపించి, యూ ట్యూబులో వుంచాడు. అది జరిగి చాలా కాలమైంది. ఇప్పుడది, ఆమె రిసెర్చ్ గైడ్ శర్వాణి దృష్టికి వచ్చింది. ఆమె నీహారికను కలవమని కబురు చేసింది. నీహారిక డిపార్టుమెంటుకు రాగానే, ఆమె తోటి స్కాలర్ ఆమెకు యెదురు వచ్చి, "మేడం, నిన్ను రమ్మన్నారు. లోపల సుకుమార్ అని ఒక అసిస్టెంట్ ప్రొఫెసరు వున్నాడు. అతనిది మీ ఆయన డిపార్టుమెంటే. పర్వాలేదు. వెళ్ళు"అని నవ్వుకుంటూ చెప్పింది. నీహారికకు ఒళ్ళు మండింది. ఎంత చదివినా వీళ్ళ బుద్ధులు మారవు."మీ ఆయన"అని భర్త ప్రసక్తి ఇక్కడ తీసుకుని రావడమెందుకు? అసలే జీవితం చికాకుగా మారింది. దానికి తోడు వీళ్ళ ఓవర్ యాక్షన్ ఒకటి అని తిట్టుకుంటూ ఆమె గైడ్ గదిలోకి వెళ్ళింది. నీహారికను చూస్తూనే, శర్వాణి ముఖం సంతోషంతో విప్పారింది. ఆమె మధురంగా నవ్వి, " రా నీహారికా, కూర్చో" అని మర్యాద చేసింది. నివ్వెరపోతూ నీహారిక కూర్చుంది. శర్వాణీ, మొబైల్ తెరిచి, యూ ట్యూబులో, ఆమె పాటను వినిపిస్తూ, " నీ కవిత, అతని బాణీ హృద్యంగా వున్నాయి. నువ్వు నాకో ఫేవర్ చెయ్యాలి." అని అంది. ఆమె అడిగే ఫేవర్ యేమిటో నీహారికకు తోచలేదు. ఆమె అమాయకంగా ముఖం పెట్టి," చెప్పండి మేడం" అని అంది.

"నా పెద్ద కూతురు జయ. ఇప్పుడు ఇంటరులో వుంది. అది కవితలు వ్రాస్తుంది. నువ్వొక సారి దాని కవితలు చూసి, ఒకటో రెండో పాటలుగా మార్చి, యూ ట్యూబ్ లో పెట్టాలి.

# క్రైం సీరియల్

నువ్వు నా స్కాలరు వని తెలిసినప్పటినుంచి గొడవ పెడుతోంది. తనే వస్తానంది. నువ్వు చదువుకో, అక్క మనింటికి వచ్చి నీ కవితలు చూస్తుందని నచ్చచెప్పాను. ఈ రోజు సాయంత్రం వస్తావా?"

"నేను వస్తాను. కానీ దాన్ని పాడి యూ ట్యూబులో పెట్టిన అక్షయ్ ఇప్పుడు అమెరికాలో వున్నాడు. అతనికి కుదరదేమో?"

"అతను నీ ప్రేమికుడే కదా! నువ్వు చెబితే వింటాడు. ముందు నువ్వు వచ్చి, నా కూతురుతో మాట్లాడు. లేకుంటే చదువును అటకెక్కిస్తుంది."

ప్రేమికుడు అన్న మాట శర్వాణి అనడం, నీహారికకు నచ్చలేదు. తోటి ప్రొఫెసర్ భార్యనని తెలిసి కూడా, మాధవ్ సహోద్యోగి అక్కడే వుండగా ఆమె అలా అనడం కుసంస్కారం కాదా? ఏదైనా తప్పు అక్షయ్ ది, ఇద్దరు ప్రేమికుల మధ్య వున్న బంధాన్ని బయటి ప్రపంచానికి చాటి చెప్పాడు. ఆ వీడియోలో అక్షయ్, "నా ప్రియతమ నీహాకు ప్రేమతో" అని అంటూ గాలిలో ముద్దులు పెట్టడం, ఆనాడు గర్వకారణమైంది. ఇప్పుడదే, ఒక శిరోవేదనగా మారింది. మాధవ్ తో వున్న బంధం తాత్కాలికం కాకపోతే, ఆ వీడియో మాధవ్ కి కంటగింపుగా వుండేది. ఆ రోజే మైత్రేయి, హెచ్చరించింది.

"నాగరికత ఎంతగా అధునికతను సంతరించుకున్నా, స్త్రీ ప్రాధమిక కష్టాలనుంచి విముక్తి పొందలేదు. ఆమె స్త్రీత్వం, మాతృత్వం ఆమెకు సమస్యలను తెచ్చి పెడుతూనే వుంటాయి."

"నేటి సమాజంలో వున్నత వర్గంలో వున్న స్వేచ్ఛ, మధ్య తరగతి యువతికి లేదు. యువకులతో స్నేహసంబంధాల విషయంలో, మధ్య తరగతి యువతి జాగ్రత్త గా వుండక తప్పదు. ఆంక్షలతో కూడిన స్వేచ్ఛను మాత్రమే ఆమె ఆస్వాదించాలి. లేకుంటే కష్టాలు తప్పవు" అని అమ్మ, మేనత్తా, ఇద్దరూ చెప్పారు. వారి మాటలకు గౌరవమిచ్చి, తను యువకులతో పార్టీలు, పిక్నిక్కులు, వంటి వాటికి దూరం జరిగింది. అయినా అక్షయ్, తన పరిమిత ప్రపంచంలోకి దూసుకొచ్చాడు. చైతన్యానికి, వుల్లాసానికి ప్రతీక అక్షయ్. తీయని మాటలకు, కమ్మని పాటలకు చిరునామా అజయ్. స్నేహానికీ, ప్రేమకీ నిధానం అక్షయ్. పాడుతూ, గిటారు వాయిస్తూ అతను తన బృందంతో స్టేజి మీద మెరిసిపోయినప్పుడల్లా, ఆడపిల్లలు మురిసిపోయి, అతని సాన్నిహిత్యాన్ని కోరుకునే వారు. స్వేచ్ఛా జీవనాన్ని ఇష్టపడే అక్షయ్, తనని ఇష్టపడే ఆడపిల్లల మధ్య, గోపికల మధ్య శ్రీకృష్ణునిలా విహరించే వాడు.

(ఇంకా ఉంది )

# ఓడిన గెలుపు





**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

"అత్తయ్యా, ఇది ఈ చేత్తో పట్టుకోండి. ఇలా ఇలా రెండు చేతులతోనూ రెండూ ఇరవై సార్లు లెక్కపెడుతూ నొక్కాలి. ఆ తరువాత, ఇదిగో, ఇలా" రెండు చేతుల్లో రెండు సాఫ్ట్ బాల్స్ పెట్టి కుర్చీలో కూర్చున్న ఆమె ఎదుట మోకాళ్ళపై కూర్చుని సుశీలమ్మతో ఎక్సర్సైజులు చేయించింది.

హిమ పరిచర్యలతో సుశీలమ్మ త్వరగా కోలుకుంటోంది. పిల్లలిద్దరూ స్కూళ్ళకు వెళ్ళడం ప్రారంభించారు.

"నేను కోలుకుంటూనే నువ్వు ఉద్యోగాలకు అప్లికేషన్లు పెట్టుకోమ్మా. ఇల్లూ పిల్లలను నేను చూసుకుంటాను" చమర్చిన కనులతో హిమను మనసారా ఆశీర్వదిస్తూ అంది సుశీలమ్మ.

"అలాగే అత్తయ్యా, మీరు ముందూ పూర్తిగా కోలుకోండి. అలాగే తప్పకుండా చూసుకుంటాను" ఆనందపడిపోతూ అంది హిమ

గోవర్ధన్ కొత్త బ్రాంచి బాధ్యతలు చేపట్టి ఆరునెలలు దాటింది.

"ఆరు నెలల పెర్ఫార్మెన్సును పరిశీలిస్తూ మీటింగ్ పెట్టారు. ఆరు నెలలు అన్నది ఆ బ్రాంచి ఖాతాలను చూస్తూ వ్యాపారాన్ని సమీక్షించడానికి పట్టే సమయం. అలాంటిది, ఆ అతి తక్కువ వ్యవధిలోనే ఆ బ్రాంచి వ్యాపారాన్ని చాలా మెరుగు పరిచారు గోవర్ధన్.

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

ఐతే చెయ్య వలసింది కూడా ఇంకా ఎంతో వుంది” రెవ్యూ మీటింగులో చెప్పి, గోవర్ధన్ సాఫల్యాన్ని కొనియాడారు ఎమ్.డీ.కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్టు గోవర్ధన్ కష్టానికి తగ్గ ఫలితమూ వస్తూనే వుంది. సరిగ్గా ఏడాది తిరిగేసరికల్లా బ్రాంచి మునపటి విజయం మెట్టును చేరింది. మూడేళ్ళ వెనుకంజ ఇప్పుడు మళ్ళా ముందుకు అడుగులు వేయడం సాగింది. మూసి వేయాలనుకున్న బ్రాంచిని మళ్ళీ పునరుద్ధరించిన కీర్తి గోవర్ధన్ కి దక్కింది.

“అత్తయ్యా, చూస్తూనే వున్నాను. మీరు మెల్లిగా పెరట్లోకి వెళ్లి బట్టలు తెస్తున్నారు. ఊరుకోండి అంటే నా మాట వినరు కదా. పట్టు మని రెండు నెలలైనా ఇంకా దాట లేదు. ఎక్సర్సైసులు చేసి తేరుకున్నారు కానీ అప్పుడే ఇంకా పనులు చేసుకునేంత తేరుకోలేదు మీరు.

ఎంలాంటి పనులూ ఇంగా చేయ కూడదు. సరేనా?” ప్రేమగా మందలిస్తోంది హిమ.

“హిమా, నాకు బాగానే వుంది తల్లీ. ఇలా చిన్న –చిన్న పనులు కూడా చేసుకోక పోతే ఎలాగమ్మా. ఊరికే కూర్చోవడం నావల్ల కావట్లేదు సుమీ. అన్ని పనులూ నువ్వే చేసుకుంటుంటే చూడలేక పోతున్నానుకో” కళ్ళ నీళ్ల పర్యంతమైయ్యింది సుశీలమ్మకి.

“మా పిచ్చి అత్తయ్యా, మీరు పూర్తిగా కోలుకున్నాక అన్ని మీరే చేద్దురుగాని. అప్పుడు ఒక్క పని కూడా నేను ముట్టుకోను. అమ్మాయి ఏమీ చెయ్యట్లేదని అప్పుడు మీరూ అనకూడదుసుమా” చెమర్చిన అత్తయ్య కంటిని తుడుస్తూ అంది హిమ.

“పిల్లలను బడి నుంచి తీసుకు వచ్చాక నేను మడత పెడతాను అత్తయ్యా. మీరు విశ్రాంతి తీసుకోండి. ఇదిగో మీకు కాలక్షేపానికి టీవీ పెడుతున్నాను. పాత సినిమా వస్తోంది. చూస్తూ వుండండి. పావుగంటలో వచ్చేస్తాగా” బుజ్జగింపుగా అంది.

“బిందూ, ఈ రోజు మన పదేళ్ల పెళ్లి రోజు, ఎప్పుడూ

నోరు తెరిచి ఏది కోరని
నీకు ఇది నా చిరు కనుక"
మేడలో గొలుసును
అలంకరిస్తూ అన్నాడు
గోవర్ధన్.
ఇష్టం. ఊరంతా హిమా
అని పిలిచే ఆమెను గోవర్ధన్
మాత్రం బిందూ అని
పిలుస్తాడు. ఆ పేరంటే
తనకెంతో
"అదేంటండీ, ఇంత
డబ్బు ఎక్కడిదీ.
అత్తయ్య మందులు,
ఇల్లు గడవడానికి
సరిగ్గా సరిపోతున్న
సమయంలో ఈ బంగారు
గొలుసు ఎందుకండీ"
మొహమాటంగా అంది
హిమ.

"లేదు బిందూ, ఈ బ్రాంచ్
కి వచ్చినప్పటి నుంచీ
పెరిగిన జీతంలో నెలకు ఒక
వెయ్యి రూపాయల చప్పున
పక్కన పెడుతున్నాను.
పాత బ్రాంచిలో వున్నప్పుడు
కస్టమర్ల వద్దకు నేను నా
స్కూటర్లోనే వెళ్ళేవాడిని.
పెట్రోలు ఖర్చులు విడిగా
వచ్చేవి కాదు. ఇప్పుడు
నెలకు వెయ్యి రూపాయలు
కన్వేయన్సు అలవెన్సు
అదనంగా ఇస్తున్నారు.
అదనంగా వస్తున్న ఆ డబ్బు
నేను అసలు ఖర్చు పెట్టడం
లేదు. అలా మిగిల్చిన
మొత్తంతోనే నీకు ఈ
కానుక కొన్నాను" మేడలో
మెరుస్తున్న కొత్త గొలుసుపై
ముద్దు పెడుతూ అన్నాడు.
"నిలువెత్తు సిరి మీరుండగా
నాకీ సిరులు ఎందుకండీ.
ఐనా మీరు ఇంత ప్రేమగా
అలంకరించాక నాకూ దీని
మీద మక్కువ పుడుతోంది"
మురిసిపోతూ అంది హిమ.
ఆశగా అలంకరించిన
దాన్ని ఆనందంగా
స్వీకరించకపోతే కలిగే బాధ
తనకు తెలుసు.

హిమ చిన్నతనంలో
అమ్మమ్మ ఇంట్లో
తానున్న రోజుల్లో, నాన్న
వారం రోజులకొక సారే
వస్తారని, అప్పుడప్పుడే
వంట నేర్చుకుంటున్న
తను కొత్త రకాలన్నీ చేసి
వడ్డించినప్పుడు, ఆ రోజు
నాన్న "నీకెందుకు రా
తల్లీ ఈ శ్రమ. నాకివన్నీ
అక్కర్లేదురా. నీ నవ్వుతోనే
నా కడుపు నిండిపోతుంది"
అన్నప్పుడు బుంగ మూతి
పెట్టుకుని..
హిమకు. "నీ కోసమే
చేసాను నాన్నా. ఇంకొంచం
వేసుకోండి" అంటూ
వడ్డించడం సంఘటన
జ్ఞాపకం వచ్చింది
కనుక భర్త నొచ్చు కోకుండా
ఎప్పుడూ భర్త ఆలోచనలకు
అనుగుణంగానే
నడచుకునేది.

"నేను బతికుండగానే
మీరు ఆ ఇల్లు కాస్తా
భాగాలు చేసేసుకుంటే
గుంటుందనిపింస్తోందిరా
గోవర్ధనా.
రేపు నేను కన్ను మూసాక నీ
పట్ల అన్యాయం చేశానన్న
దిగులు లేకుండా పోతాను"
అంది సుశీలమ్మ.
తన ఆపరేషను ఎలా
జరిపించారో సుశీలమ్మకు
తెలియకపోయినా, ఏమి
జరిగి వుంటుందో ఊహించ
గలిగే తెలివి లేకపోలేదు.
ఊహించగలిగినందు
వల్లనే ఆ మాట అంది.

అప్పటికప్పుడు అంత డబ్బు ఎలా సమకూరిందో జీవితానుభవం ఎంతగానో వున్న ఆమెకు పెద్ద కష్టమేంకాదు. పసుపుతాడుతో వున్న కోడలి మెడను రోజూ చూస్తున్న సుశీలమ్మకు వాళ్ళు చెపితేగానీ తెలియనంత అవివేకమేమీ లేదు.

"అవేమి మాటలమ్మా. ఇప్పుడు ఆస్తుల పంపకాలు ఎందుకు. మనకున్నవి ఏ౦వంత పెద్ద ఆస్తులనీ" అన్నాడు గోవర్ధన్. స్వరం. "అవును. పెద్ద ఆస్తులు కావు. అందుకే పంపకాలు మరీ ముఖ్యం" అంతే గుంభనంగా పలికింది ఆమె "అలా కాదు రా. నా చేతుల మీదుగా ఆడపిల్లలకు చేయ వలసినవన్నీ చేసేసాను. వాళ్ళూ తృప్తిగానే వున్నారు. ఏ పండక్కో పబ్బానికో వచ్చినప్పుడు వాళ్ళకి పసుపు కుంకాలు పెట్టడం చేస్తూనే వున్నాము. రాఘవ ఆ ఇంట్లోనే ఎప్పుడూ ఉంటున్నాడు. నేను కూడా ఏళ్ళ తరబడి నీ దగ్గరే ఉంటున్నాను. మంచికి చెడుకి హాజరు వేయించుకుని వెళ్లడమే తప్ప పెద్ద కొడుకుగా ఏ నాడు ఎలాంటి బాధ్యతా నిర్వర్తించ లేదు. చుట్టపు చూపుగా తప్ప తన బొందో అంటూ దేనికీ నిలబడలేదు. నేను వాడిని అడగా లేదు. నువ్వు ఏదీ ఆశించనూ లేదు.

ఎలాంటి అవసరమూ రానివ్వకుండా నువ్వు నన్ను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటున్నావు. అలాగని కళ్ళు మూసుకుని కూర్చుంటే నేను మంచి తల్లిని అనిపించుకోను. అలా చేయడం నా మనస్సాక్షికీ విరుద్ధమైనది. అందుకే పెద్దాడిని పిలిచాను. రేపు ఆదివారం నాడు వాళ్ళు వచ్చాక వాడితో మాట్లాడ దలచుకున్నాను. ఇన్నేళ్లూ పొలమూ ఇల్లూ రెంటి మీద ఆదాయమూ వాడే అనుభవించాడు. ఇప్పుడు అన్నీ లెక్కలు కట్టి, అన్నీ చెరి సగం చేసాననిపించుకుంటే ఆ పైన నేను కన్ను మూసినా నా మనసుకు శాంతిగా ఉంటుంది" అంది సుశీలమ్మ.

అమ్మ ఆలోచనలకు ఏనాడూ అడ్డు చెప్పలేదు గోవర్ధన్. ఈనాడూ అంతే. డబ్బు సంగతి పక్కన పెడితే, ఆపరేషను సమయంలో కనీసం అన్నయ్య వచ్చి నిలబడలేదు అన్న బాధ తన మనసులోనూ మెదులుతూనే వుంది. రక్త సంబంధం చిక్కనైనదంటారు. ఇంతేనా అని మాత్రం తన మనసు అస్తమానూ బాధ పడుతూనే వుంది. "రాఘవా, నీ తమ్ముడూ నువ్వూ, మీరిద్దరూ నాకు రెండు కళ్ళు. భగవంతుడి దయవల్ల, మీ ఇద్దరి కాపురాలు సుజవు గా సాగి పోతున్నాయి. మీ నాన్నగారు చేసిన పుణ్యం వల్ల మీరిద్దరూ దినదిన అభివృద్ధి చెందుతూ వస్తున్నారు.

"రాఘవా, నీ తమ్ముడూ నువ్వూ, మీరిద్దరూ నాకు రెండు కళ్ళు. భగవంతుడి దయవల్ల, మీ ఇద్దరి కాపురాలు సుజవు గా సాగి పోతున్నాయి. మీ నాన్నగారు చేసిన పుణ్యం వల్ల మీరిద్దరూ దినదిన అభివృద్ధి చెందుతూ వస్తున్నారు.

మీ నాన్నగారి స్వార్జితంతో కట్టుకున్న ఇల్లు అది. ప్రతీ ఇటుకలోను ఆయన ఊపిరి పోసి కట్టారు. ఇప్పుడు దాన్ని రెండు వాటాలు గా చేసి ఇద్దరికీ రాయాలని నిర్ణయించుకున్నాను. వీధి గుమ్మం వైపున్న వాటా నీకూ, పెరటి వైపు నుంచి వున్న వాటా తమ్ముడికి రాద్దామనుకుంటున్నాను.

ఇక మీద ఇల్లు మొత్తంగా నువ్వు వాడుకునే పక్షాన వాడికి దానికి గాను అద్దె జమ కట్టవలిసి వస్తుంది" అనునయంగా చెప్పింది.

"నా తమ్ముడికి నేను అద్దె కట్టాలా? అదేంటి? వల్ల కాదు" ఒంటికాలు మీద లేచాడు రాఘవ.

"వాడూ అద్దె ఇంట్లో వుంటూ ఏళ్ళ తరబడి నుండీ అద్దెలు కడుతూనే వున్నాడు. ఆ డబ్బు నీకు మిగలబట్టే కదా నీకంటూ విడిగా అపార్ట్మెంట్ కొనుక్కో గలిగావు. వాడికి ఇప్పటికీ ఇల్లూ–వాకిలీ అమర్చుకోవడం కుదరలేదు. ఇప్పుడు కూడా వాడు అడిగి కాదు, మనకీ న్యాయం అనేది ఒకటి ఉండాలిగా. తండ్రి ఆస్తి ఇద్దరికీ సరిసమంగా పంచాలని ఇది స్వయంగా నేను తీసుకున్న నిర్ణయం. వాడూ ఎన్నాళ్లని అద్దె ఇళ్ళల్లో కాలక్షేపం చేస్తాడు. వాడికంటూ ఒక ఇల్లు ఏర్పరుచుకుంటాడు. నీ లాగానే ఎక్కడో ఒక అపార్టుమెంటు కొనుక్కుంటాడు" వివరించింది సుశీలమ్మ.

"అమ్మా, నువ్వు చెప్పే దాంట్లో న్యాయం ఉండచ్చు కానీ. ఇప్పుడు ఇల్లు ఖాళీ చెయ్యనూ లేను. అద్దె కట్టనూ లేను. దానికి బదులు గా నేను పక్కనే కొనుక్కున్న స్థలం రాసి ఇచ్చేస్తాను. అందులో వాడిని కావాలంటే ఇల్లు కట్టుకోమను. అదీ ఒకప్పుడు నాన్నగారు కొనాలనుకున్న స్థలమే. దాన్ని కొనాలి, రెండిళ్ళూ కట్టి మాకివ్వాలి అనుకునే వారు. బజానా కూడా ఇచ్చారు కానీ బాధ్యతల బరువుతో అప్పట్లో అంతటి బరువు ఎత్తలేక వదిలేసారు. ఆయన వల్ల కాలేదు. మన స్థలం కంటే అది నూరు గజాలు ఎక్కువే కూడాను.

(ఇంకా ఉంది )



# నాలుగో కోతికి కోపం వచ్చింది !

యువతరం గాడి తప్పిపోతున్నదని.. యువతరం వ్యసనాల ఉచ్చులో చిక్కుకుంటున్నదని.. యువతరం సోషల్ మీడియా వంటి పెడపోకడల కౌగిలిలో నిర్వీర్యం అవుతున్నదని.. మీరు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. యువతరంలో చైతన్యం సజీవంగానే ఉంది. అగ్నిపర్వతం నెమ్మదిగా కనిపించనంత మాత్రాన దాని గర్భంలో జ్వాలలు రగులుకోవడం లేదని కాదు. యువతరం కూడా ఒక విస్ఫోటంలా ప్రపంచ సామాజిక గతిని మార్చి వేసే పరిణామాలకు హేతువు కాగలదని ఇటీవల మనకు అనేక దృష్టాంతాలు నిరూపిస్తున్నాయి.

సుమారుగా 15 ఏళ్ల కిందట టునీషియా కేంద్రంగా 'అరబ్ స్ప్రింగ్' అని అందరూ వ్యవహరించిన ఒక యువ విప్లవం వెలుగులోకి వచ్చింది. మధ్య ప్రాచ్య దేశాలు అన్నింటిని ఆ తిరుగుబాటు ఒక కుదుపు కుదిపేసింది. ఆ ప్రాంతంలో సోషల్ మీడియా మీద నిషేధాజ్ఞలు విధించడమే ఆ తిరుగుబాటుకు ప్రధానమైన కారణం. ఇవాళ నేపాల్లో వాట్సాప్, యూట్యూబ్ సహా సోషల్ మీడియా ప్లాట్ఫారంలు అన్నింటి మీద ప్రభుత్వం విధించిన నిషేధం యువతరంలో ఎలాంటి తిరుగుబాటుకు దారితీసిందో మనం గమనిస్తున్నాం.

కేవలం జెన్ జెడ్ యువతరం చేసిన తిరుగుబాటు ప్రభావంతో ఆ దేశ ప్రభుత్వమే కుప్పకూలిపోయింది. ప్రధానమంత్రి ప్రాణాలు అరచేతిలో బిగబట్టుకుని దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. నిరసన కారులే యావత్ దేశపు ప్రజల గొంతుకను ఏకగ్రీవంగా వినిపిస్తున్న తరహాలో.. వారు శాసించిన విధంగా, వారు సూచించిన వ్యక్తినే ఇప్పుడు తాత్కాలిక ప్రధాని పీఠంపై కూర్చోబెట్టవలసి వచ్చింది. ప్రపంచ చరిత్రలోనే

గుర్తుండిపోయే వ్యవహారం వంటి ఈ పరిణామాలు కేవలం యువతరంలో పెల్లుబికిన ఆగ్రహం, వారి తిరుగుబాటు కారణంగా మాత్రమే జరిగింది అని ఒప్పుకొని తీరాలి.

అయితే యువతరంలో ప్రభుత్వాన్ని కూల్చేసే స్థాయి తిరుగుబాటు కేవలం సోషల్ మీడియాను నిషేధించడం వల్ల మాత్రమే వచ్చిందా? యూట్యూబ్ చూసుకోలేకపోవడం వల్ల, వాట్ అప్ వంటి వేదికలు అందుబాటులో లేకుండా పోవడం వల్ల మాత్రమే జరిగిందా? వేలం వెర్రిగా యువతరం రీల్స్ చేసుకొని ఆనందిస్తూ ఉండే అవకాశం కోల్పోవడం వల్ల వారు ఏ స్థాయిలో ప్రాణాలకు తెగించి పోరాడారా తమ ప్రాణాలను బలి పెడుతూ ప్రభుత్వం పట్ల నిరసనలను వ్యక్తం చేశారా? అనే ప్రశ్నలు మనం వేసుకోవాల్సిన సమయం ఇది!

నేపాల్ లో జరిగిన అల్లర్లలో దాదాపుగా 19 మంది ప్రాణాలు కోల్పోయారు. అవి కేవలం సోషల్ మీడియా కోసం జరిగిన ఆత్మబలి దానాలుగా చులకన చేసే ముద్ర వేయడం ఏ రకంగానూ కరెక్ట్ కాదు. యువతరంలో కొన్ని దశాబ్దాలుగా లోన రగులుతూ ఉన్న అసంతృప్తి, అసహనం లను ఈ సోషల్ మీడియా పై నిషేధం అనేది కేవలం ట్రిగ్గర్ చేయగలిగింది. అంతకుమించి ఈ నిషేధం వలన మాత్రమే తిరుగుబాటు పుట్టింది– అనే దురభిప్రాయానికి ఎవరూ రాకుండా ఉంటే, కనీసం నేపాల్ యువతరం బలిదానాలను గౌరవించినట్లు అవుతుంది!

సోషల్ మీడియా నిషేధం కేవలం ఒక ట్రిగ్గరింగ్ ఎలిమెంట్ మాత్రమే! చాలా తరచుగా మనం ఇలాంటి వాక్యాలను వింటూనే ఉంటాం. 'ఒక మాధ్యమం అనేది మంచికి చెడుకు సమానంగా ఉపయోగపడుతూ ఉంటుంది. దానిని ఎవరు ఏ ప్రయోజనం కోసం వాడుతారు? అనేది వారి వ్యక్తిగత వ్యక్తిత్వ గుణ విశేషాల మీద ఆధారపడి ఉంటుంది'. ఒక కత్తి అందుబాటులో ఉంటే దానితో పండ్లు కోసుకొని తినేవాడు ఒకడుంటాడు. అదే కత్తి కనబడగానే పక్క వాడిని పొడిచి చంపేసి ఉన్నది దోచుకుని పారిపోవాలనుకునేవాడు మరొకడుంటాడు. ఒక హత్య జరిగినంత మాత్రాన తప్పు ఆ కత్తిది కాదు. అచ్చంగా సోషల్ మీడియా పరిస్థితి కూడా కత్తిలాంటిదే. ★★★★

## సెటైర్

నెట్టింటి రామాయణం



# బ్రహ్మ పదార్ధం !

ఈ. సాయి అలేఖ్య

ఈ మధ్య నా మిత్రుడు ఒకడికి ఎవరికీ రాని సందేహం వచ్చింది. ఆ సందేహం తీర్చమని వాడు కనపడిన ప్రతి ఒక్కరి పెంట పడటం మొదలు పెట్టాడు. ఆ సందేహం ఇంతై, అంతై వటుడింతై అన్నట్టు, మహావృక్షంలో పెరిగిపోయి, రాత్రిళ్ళు వాడి ని నిద్ర కూడా పోనివ్వటం లేదట.

ఒక రోజు నా దగ్గర కొచ్చి వాడి గోడంతో వెళ్ళ బోసుకున్నాడు.

' ఇంతకీ వాడి కొచ్చిన అంత పెద్ద సందేహం ఏమిటి అనేనా మీ సందేహం అసలు "బ్రహ్మపదార్ధం' అంటే ఏమిటి. ఇదండీ వాడికి వచ్చిన సందేహం .

మీకెవరికన్నా తెలిస్తే చెప్పండి. ' గాడిద గుడ్డేమీ కాదు ... "అంటారా

' గాడిద గుడ్డు ' ఎంత నిజమో ఈ బ్రహ్మ పదార్ధం కూడా అంతే నిజం.

ఇక మన రాజకీయ నాయకుల నోట్లో తరచూ వినపడె అర్ధం పర్ధం లేని మాటలు కూడా బ్రహ్మ పదార్థాలే. వీటికి అర్ధాలైతే వుంటాయిగాని, అంతు సొంతూ వుండదు.

# నెట్టింటి రామాయణం

ఒకోసారి సినిమాల్లో విలన్లు ఉపయోగించే ఊతపదాలకు కూడా అర్థం పర్థం వుండవు. కాని వాటిని అందరం వాడేస్తుంటాము

. ఒకప్పుడు "ఆమ్యామ్యా .." ", "అప్పం అప్పం" అనే ఊత పదాలు బాగా వాడుక లో వుండేవి. వాటి అర్థం ఏమిటో తెలియక పోయినా, కాచీగా వున్నాయని వాడేస్తుంటారు. 'అక్కుంబక్కుం' ఇది కూడా బహ్మ పదార్థాల కోవలోదే




ఈమధ్య మనదేశానికి పెద్ద దిక్కుగా భావించి ఓపెద్దాయన తరుచుగా, "అమృత్ కాల్ " అంటూ గత పదేళ్లుగా ఉదరగొడుతున్నాడు. అసలు ఆ ''అమృత్ కాలం ' ఎలావుంటుందో.. అది ఎప్పుడ్డు వస్తుందో ఎవ్వరికీ అంతుబట్టదు మరి. జనానికి ఆకలి కాలం తప్ప అమృత కాలం చవి చూసి ఎప్పుడు ఎరుగరు . జనాల సంగతి తరువాత ..అయన మంత్రి వర్గం లోని వాళ్ళను అడిగినా తెల్ల మొఖాలు వెయ్యటం తప్ప జవాబు రాదు ఎందుకంటే ఇదో బ్రహ్మ పదార్థం మరి.

మేమేమన్నా తక్కువ తిన్నామా అని తెలుగు రాష్ట్రాలకు పెద్ద దిక్కులుగా భావించే పెద్ద మనుషులు 'బంగారు తెలంగాణ". అని ఒకరంటే మరొకరు 'స్వర్ణాంధ) అంటూ పదే పదే ఊదరగొడుతూ జనాన్ని మాయ చేయటం నేర్చుకున్నారు. పదేపదే సందు దొరికితే చాలు వీటిమీద ప్రసంగాలు ఇవ్వటం నేర్చుకున్నారు . అసలు వీటిగురించి వాళ్ళ కన్నా తెలుసోలేదో మరి .

★★

పూర్ లోని జగన్నాథ స్వామి విగ్రహాన్ని ప్రతి 12 ఏళ్ళకు మారుస్తూవుంటారు. అలా మార్చేటప్పుడు పాత విగ) హాలనుండి, బ)హ్మ పదార్థాన్ని వెలికితీసి కొత్త విగ్రహాల్లో అమరుస్తారు. ఒక రకంగా చెప్పాలంటే శ్రీ కృష్ణుని గుండెకాయనే బృహ్మపదార్థం అంటారని. దానినే వెలికి తీసి కొత్త వాటికి అమరుస్తారట. మరి ఈ బ్రహ్మ పదార్థాన్ని ఎవరన్న చూసారా అంటే లేదనే సమాధానం వస్తుంది. అంటే వుత్తి నాటకం అన్నమాట.

అలాగే చిదంబరంలో నటరాజుస్వామి విగ్రహం పక్కన తెరతీసి చూడమంటారు, పూజారులు, నిజానికి

అక్కడేమి కనపడదు.
కనపడిన వాళ్ళు బొందితో
కైలాసం వెళతారట.
అందుకని అందరూ
కనపడింది, కనపడింది
అంటారు. ఏమి కనపడింది
అంటే మళ్లీ సమాధానం
వుండదు. రాజుగారి దేవతా
వస్త్రాల మాదిరి , కనపడని
వాళ్ళు పాపాత్ములు అని
అనుకుంటారని , కనపడింది
అని అసత్యం చెపుతారు
.ఇదో బొమ్మ పదార్ధంమరి

మన రాజకీయ నాయకులకు
మనకంటే బాగా ఈ
బ్రహ్మపదార్థం గురించి
తెలుసు. అందుకనే వాళ్ళు
మాట్లాడే పది మాటల్లో
తొమ్మిది ఎవరికీ అర్ధంకానివె

ఈ రాజకీయ నాయకులతో
మనకెందుకు అసలు బ్రహ్మ
పోఅదార్థం అంటే ఏమిటి
అని ఓ స్వామిజిని అడిగాను
, ఆయన గారు ““బ్రహ్మ
పదార్థం” అనేది విశ్వం
యొక్క అంతిమ సత్యం,
పరమాత్మ, లేదా అఖండ,
అద్వితీయ సచ్చిదానంద
పదార్థాన్ని సూచిస్తుంది. ఇది
మనస్సు, ఇంద్రియాలకు
అందనిది అని శెలవిచ్చారు.
అంటే ఆయనకు తెలియదన్న
మాట .

సరే ఇప్పుడు అందరు
దేనికైనా గుగులమ్మను
అడుగుతున్నారు కదా అని
, నేనుకూడా గుగులమ్మను
బ్రహ్మ పదార్థం అంటే
ఏమిటి అని అడిగా .దానికి
గూగులమ్మ ఇచ్చిన
జవాబు” బ్రహ్మ దేవతకు
సంబంధించిన పవిత్రమైన
పదార్థాము “ ఈ మాత్రం
జవాబు మనకు మాత్రం
తెలియదా చెప్పండి .
అందుకనే అన్నిటికి
గూగులమ్మ తలుపు కొత్త
కూడదు .

ఇంతకీ నేను చెపుతోంది
ఏమైనా అర్ధమవుతుందా
లేక ఇదో బ్రహ్మ పదార్థం
అనుకుంటున్నారా అయితే
వుంటా మరి...

★★★




# ఔషధీశ్వరస్వామి

భారతీయ సంప్రదాయం శాస్త్రవిజ్ఞానగని. చెన్నైలో తిరువాన్మియూర్ అని ఒక ప్రాంతం ఉంది. అక్కడ ఔషధీశ్వరస్వామి గుడి ఉంది. పేరే ఆశ్చర్యంగా ఉంది కదా.

దీని స్థలపురాణం ఏమిటంటే ఇక్కడ శివుడు అగస్త్యమహర్షికి మొక్కలు, మూలికల ఉపయోగాలు, అవి నయంచేసే వ్యాధుల గురించి విపులంగా తెలియచేసారుట. శివుడు ఔషధీశ్వరస్వామిగా వెలిసారుట అక్కడ.

ఈ స్వామిని వాల్మీకి మహర్షి పూజించడంతో ఈ ప్రదేశానికి తిరువాల్మీకియూర్ అని పేరు వచ్చిందిట. ఆపేరు మార్పులు చెంది తిరువాన్మియూర్ అయిందని తెలుస్తూంది.

చెట్లని పుట్టల్ని పూజిస్తారేమిటో భారతీయులు అంటూంటారు చాలామంది. మనం చేసేది పూజలు కాదు, కృతజ్ఞత. ఎవరయినా మనకు ఉపయోగపడే చిన్నవిషయం చెబితేనే " ధన్యవాదములు " అంటాము. మరి ఇన్ని ఇస్తూన్న ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం లేదా?. మనకు ఏది కావాలన్నా అన్నీ ప్రకృతే కదా ఇస్తూన్నది.

రామాయణం
యుద్ధకాండలో
ఇంద్రజిత్తు ప్రయోగించిన
బ్రహ్మాస్త్రానికి
రామలక్ష్మణులతో
సహా అందరూ
మూర్ఛపోతారు.
జాంబవంతుడు
హనుమని
కైలాసపర్వతం
అవతలనున్న ప్రదేశం
నుంచి మృతసంజీవని,
సువర్ణకరణి
వంటి 4 రకాల
మూలికలు వెంటనే
తీసుకురమ్మంటారు.
మూలికలు ఇక్కడా
ఉంటాయి కాని
ప్రస్తుత సమస్య అక్కడ
మూలికలతో కాని
తీరదు. అంటే రకరకాల
సమస్యలకు రకరకాల
మూలికలు. ఎంత
అద్భుత విషయం.

ప్రకృతిలో ఏదీ
నిరుపయోగమయినది
లేదు. కొన్నిటి
ఉపయోగాలు
మనకు తెలియవు అంతే.
ఇంకోలా ఆలోచిస్తే మనకు
తెలియకుండా చేసారు /
చేస్తున్నారు అనుకోవచ్చు.

మనం వేల సంవత్సరాల
క్రితం నుంచే ఉపయోగిస్తూన్న
పసుపు, అవిశగింజలు,
కలబంద, కుంకుడుగింజలు
మొ.గు వాటిని శరీరారోగ్యం
కోసం వాడడం ఇప్పుడిప్పుడే
మొదలు పెట్టారు ఇతరులు.

మిరపకాయలు మన
పంట కాదు. మిరియాలు
వాడేవారు మన పూర్వీకులు.
పంచదార మనది కాదు.
బెల్లం, తేనె వాడేవారు.
కాఫీ మనది కాదు. మజ్జిగ
త్రాగేవారు, అతిధులకు
ఇచ్చేవారు. మిరపకాయలు
అధికరక్తపోటును తెచ్చింది.
పంచదార మధుమేహాంని
తీసుకువచ్చింది. కాఫీ
మిగతా అన్ని రోగాలనూ
తీసుకువచ్చింది.

జాతిని రోగగ్రస్తులుగానూ,
నిర్వీర్యులుగానూ చేసేసారు
విదేశీపాలకులు.
మళ్ళీ మన ఆయుర్వేదానికి
పూర్వపు శోభ వైభవం
త్వరలో వస్తాయని
ఆశిద్దాం. మన వంతు కృషి
మనం చేద్దాం.

★★★

# ఒకే ఒక తప్పు






## బ్లాక్ బెర్రీ చేసిన **తప్పు**

'ఆలస్యం అమృతం విషం' అంటారు పెద్దలు. రీసెర్చ్ ఇన్ మోషన్(RIM) అలియాస్ బ్లాక్ బెర్రీ లిమిటెడ్ విషయంలో ఇదే జరిగింది. పోటీతత్వాన్ని తేలికగా తీసుకున్న బ్లాక్బెర్రీ.. రాంగ్ స్టెప్పులు వేసింది. నష్టాలను సైతం పట్టించుకోకుండా విలువల పేరుతో ఈ కెనెడియన్ టెలికాం కంపెనీ స్వీయ తప్పిదాలు చేసి పతనం వైపు అడుగు వేసింది. ఇంతకీ బ్లాక్బెర్రీ ది రైజ్ అండ్ ది ఫాల్ ఎలా సాగిందో చూద్దాం..

పేజర్లు, హ్యాండ్సెట్ల తయారీతో మొదలైన RIM (బ్లాక్బెర్రీ) ప్రస్థానం.. స్మార్ట్ఫోన్ రాకతో కొత్త పుంతలు తొక్కింది. పూర్తిగా ఐకానిక్ కీబోర్డుతో పదిహేనేళ్లపాటు కోట్ల మంది యూజర్లను అలరించింది. ఒకానొక టైంలో బ్లాక్బెర్రీ.. అమెరికాలో 50 శాతం స్మార్ట్ఫోన్ మార్కెట్ను, ప్రపంచం మొత్తం మీద 20 శాతం మార్కెట్ను శాసించింది. 2011, 2012లో ప్రపంచవ్యాప్తంగా రికార్డుస్థాయి హ్యాండ్సెట్ల అమ్మకాలతో సంచలనం సృష్టించిన బ్లాక్బెర్రీకి.. పోటీదారుల ఒరవడితో గడ్డుకాలం మొదలైంది. 2016 నుంచి ఏకంగా ఫోన్ల తయారీని నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన బ్లాక్బెర్రీ.. తాజాగా సొంత ఓఎస్ ఫోన్లు పని చేయవంటూ ప్రకటించింది. దీంతో కోట్ల ఫోన్లు మూగబోయాయి. ఇంతకీ ఏం జరిగింది?

# ఒకే ఒక తప్పు

1984లో మైక్ లాజరడీస్, డౌగ్లస్ ఫ్రాగ్ అనే కెనెడియన్ ఇంజీనీర్లు RIMను ప్రారంభించారు. మొదట్లో ఈ కంపెనీ ఐబీఎంకోసం ఎల్లీ సిస్టమ్, మోడెమ్స్ తో పాటు పేజెస్ వంటి లోకల్ నెట్ వర్కింగ్ కనెక్టివిటీ టెక్నాలజీ డెవలప్ చేసింది. అలాగే ఫిల్మింగ్ ఎడిటింగ్ సిస్టమ్ను డిజైన్ చేసింది. అందుకు గాను 1998లో ఆస్కార్ అవార్డు గెలుచుకుంది. ఆ తర్వాత 1989లో కెనడియన్ ఫోన్ కంపెనీ అయిన రోజెర్స్ ఫోన్ మెసేజింగ్ కోసం స్పెషల్ గా డిజైన్ చేయబడిన తన మొబైల్ నెట్వర్క్ పనిచేసేలా రిమ్(RIM) తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా పేజర్ల తయారీ మొదలుపెట్టింది. 1996లో వాటర్లూ(ఒంటారియో) వేదికగా రిమ్ నుంచి పేజర్లు కలర్ ఫీచర్లతో రిలీజ్ అయ్యాయి.

బ్లాక్ బెర్రీ డివైజ్ 850 1999 నుంచి అధికారికంగా రిలీజ్ అయ్యింది. 2000 సంవత్సరంలో ఫిజికల్ బోర్డుతో కూడిన 957 మోడల్ స్మార్ట్ఫోన్ రిలీజ్ అయ్యింది. 2006లో ట్రాక్ బాల్ను అమర్చింది. బిజినెస్ ప్రొఫెషనల్స్ కోసం తీసుకొచ్చిన ఫోన్లు.. సాధారణ జనాలకు సైతం కిక్కు ఇచ్చింది. బ్లాక్ బెర్రీ అంటే.. ముందుగా వచ్చిన అడ్వాన్స్డ్ స్మార్ట్ఫోన్ అనే ముద్ర పడింది. 2007లో కంపెనీ ఆదాయం అక్షరాల 3 బిలియన్ డాలర్లు దాటేసింది. బ్లాక్బెర్రీ సెల్ ఫోన్లు ఒకప్పుడు చాలా ప్రజాదరణ పొందిన వ్యక్తులు వాటిని "క్రాక్బెర్రీస్" అని పిలిచేవారు. కిమ్ కర్దాషియాన్, బరాక్ ఒబామా లాంటి ప్రముఖులు ఈ ఫోన్లనే వాడేవాళ్లు. పెద్ద కీబోర్డు, మధ్యలో ఐబాల్.. కీ సెటప్తో ప్రత్యేకంగా ఆకర్షించేవి ఫోన్లు. అందులో నెట్ ఇన్కమ్ 631 మిలియన్ డాలర్లు. ఈ లోపు బ్లాక్ బెర్రీ స్ఫూర్తితో యాపిల్ ఐఫోన్లను తీసుకొచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా స్టీవ్ జాబ్స్ అంగీకరించడం విశేషం. పైగా ఇకపై బ్లాక్ బెర్రీకి తాము గట్టి పోటీ ఇవ్వబోతున్నామంటూ ఆయన ప్రకటించాడు కూడా. కానీ, బ్లాక్ బెర్రీ మాత్రం ఏనాడూ యాపిల్ను పోటీగా చూడలేదు. అదే కొంప ముంచింది. 2008లో రిలీజ్ అయిన ఫ్లిఫ్ఫోన్ స్మార్ట్ఫోన్ మార్కెట్లో సంచలనం సృష్టించింది. అయితే ఆ వెంటనే వచ్చిన టచ్ మోడల్ మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అదే సమయంలో ఐఫోన్ అమ్మకాలు మొదలైనా ఖరీదు ఎక్కువ కావడంతో బ్లాక్ బెర్రీ హవానే నడిచింది. అలా 2011 వరకు బ్లాక్బెర్రీ ఫోన్ల డామినేషన్ కొనసాగింది. అయితే స్మార్ట్ఫోన్ మార్కెట్లో వస్తున్న మార్పును పసిగట్టడంలో బ్లాక్బెర్రీ ఘోరంగా విఫలమైంది. ఐఫోన్లో ప్రతీ ఏడాది ఓ అప్డేట్ రావడం, ఆపై మోటోరోలా అమ్మకాల సంచలనం కొనసాగడంతో బ్లాక్బెర్రీ పతనం చిన్నగా మొదలైంది. అదే సమయంలో టార్చ్, ప్లేబుక్ టాబ్లెట్ అంటూ ఇన్నోవేషన్లు చేసిందే తప్ప.. అప్డేటికి ప్రయత్నించలేదు. దీంతో ఆ తర్వాత వచ్చిన మోడల్స్ ఏవీ పెద్దగా అమ్ముడుపోలేదు. బోర్ కొట్టించాయి.

సొంత యాప్ స్టోర్ బ్లాక్ బెర్రీలో మరో ఫెయిల్యూర్ అంశం. యాపిల్, ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్లా మ్యాజిక్ చేయలేకపోయింది. ఎంత ప్రయత్నించినా.. చిన్న చిన్న ఫీచర్లు తీసుకొచ్చేందుకు బోలెడంత సమయం తీసుకునేది. ఇదంతా యూజర్లకు విసుగు తెప్పించింది. తోటి పోటీదారులు ఫ్రంట్ బ్యాక్ కెమెరాలంటూ అడ్వాన్స్డ్ ఫీచర్లు తెస్తుంటే.. బ్లాక్ బెర్రీ మాత్రం అక్కడే ఆగిపోయింది. దీంతో పతనం ఉధృతి పెరిగింది. 2009లో 20 శాతానికి పడిపోయిన బ్లాక్ బెర్రీ మార్కెట్.. మూడేళ్లలో 5 శాతానికి పడిపోయింది. అయితే 2013లో టచ్ మోడల్స్ స్పెసిఫికేషన్స్ వచ్చినప్పటికీ.. అప్పటికే చాలా ఆలస్యమైంది. అదే ఏడాది రిమ్ అధికారికంగా బ్లాక్బెర్రీ అనే పేరును ప్రమోట్ చేసుకుంది. కానీ, ఆ వ్యూహం కూడా బెడిసి కొట్టింది. కస్టమర్లు, యూజర్ల పట్ల నిజాయితీగా ఉందనుకునే తప్పా.. పతనాన్ని ఊహించలేదు. 2016 చివరి క్వార్టర్కు చేరుకునే సరికి.. 432 మిలియన్ల స్మార్ట్ఫోన్లో అమ్ముడుపోయినవి కొన్నే. దీంతో స్మార్ట్ఫోన్ మార్కెట్ షేర్ సున్నాకు చేరింది.

2015 నుంచి బ్లాక్ బెర్రీ ఆపరేటింగ్ సిస్టమ్ను నిలిపివేసి.. సొంత ఓఎస్ ప్లేస్లో ఆండ్రాయిడ్ భాగస్వామిగా సాగుతున్నాయి. స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణలో సంచలనాలకు నెలవైన బ్లాక్బెర్రీ లిమిటెడ్.. అనూహ్యంగా ఓనర్షిప్ నుంచి

# ఒకే ఒక తప్పు

పక్కకు జరిగింది. 2016లో చైనీస్ కన్జ్యూమర్ ఎలక్ట్రిక్ కంపెనీ టీసీఎల్.. బ్లాక్బెర్రీని కొనుగోలు చేసింది. బ్లాక్ బెర్రీ 10, బ్లాక్బెర్రీ వోఎస్లతో పని చేసింది. 1999 నుంచి కెనెడియన్ కంపెనీ బ్లాక్బెర్రీ లిమిటెడ్ (RIM) ఆధ్వర్యంలో పని చేసి.. 2016 నుంచి బీబీ మెరాహ్ పుతిహ్(ఇండోనేషియా), ఒప్టిమస్ ఇన్ఫ్రాకమ్(ఇండియా), టీసీఎల్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో నడిచింది. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టీసీఎల్ కార్పొరేషన్ మాత్రమే బ్లాక్బెర్రీ డెవలపర్గా ఉంది. కస్టమైజ్డ్ ఆప్షన్స్, సెక్యూరిటీ ఫీచర్స్.. ఇలా ఎన్నో.. 2018లో రిలీజ్ అయ్యింది.

BlackBerry KeyOne అండ్ Key2 వంటి స్మార్ట్ఫోన్లను పరిచయం చేసింది టీసీఎల్. ఇక జనవరి 4, 2022 తేదీ నుంచి బ్లాక్బెర్రీ మోడల్స్ ఫోన్లలో బ్లాక్బెర్రీ ఆపరేటింగ్ సిస్టమ్ను పూర్తిగా నిలిపివేశాయి. కానీ బ్లాక్బెర్రీ ఫోన్లలో ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ ఉన్న ఫోన్లపై ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపింది. 2021 నుంచి టెక్సాస్కు చెందిన స్టార్టప్ ఆన్వార్డ్మొబిలిటీ 5జీ బ్లాక్బెర్రీ స్మార్ట్ఫోన్ల లైసెన్స్ను చేజిక్కించుకుంది. స్మార్ట్ఫోన్ మార్కెట్ నుంచి బ్లాక్బెర్రీ ఫోన్లు ఇంకా పూర్తిగా కనుమరుగు కాకపోయి ఉండొచ్చు.. కానీ, క్లాసిక్ టచ్తో వచ్చిన ఫోన్లు, ఫీచర్లు, సొంత సాఫ్ట్వేర్ మాత్రం ఇక కనిపించవు. బహుశా.. రాబోయే రోజుల్లో ఆ పేరు కనుమరుగు అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అదే జరిగితే.. బ్లాక్ బెర్రీ నోస్టాల్జియా కేటగిరీలో చేరిపోవడం ఖాయం.

★★★



మహారాష్ట్ర బుల్డానా జిల్లాలో.. ఒక చిన్న కుగ్రామం. 65 ఏళ్ల లతమ్మ (లతా భగవాన్ ఖరే) తన భర్త, ముగ్గురు ఆడపిల్లలతో జీవనం సాగిస్తుంది. ఆ దంపతులు ముగ్గురి ఆడపిల్లకి పెళ్లిళ్లు చేశారు. ఆ పెళ్లిళ్ల కోసం చేసిన అప్పులు మిగిలాయి. కాయ కష్టం చేసి ఋణ విముక్తులు కావటానికి వారిరువు శ్రమిస్తున్నారు. ఇలాంటి కష్టకాలంలో భర్త అనారోగ్యం పాలయ్యాడు. స్థానికంగా అందుబాటులో ఉన్న మెడికల్ ప్రాక్టిషనర్ ఏదో ఇన్ఫెక్షన్ సోకిందని పట్టణంలోని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నాడు. లతమ్మ నెత్తిన పిడుగు పడ్డట్టు అయ్యింది. పెద్దాసుపత్రి అంటే డబ్బులు కావాలి. చేతిలో చిల్లిగవ్వ లేని స్థితి. లతమ్మకి ఏమి చెయ్యాలో పాలుపోలేదు. దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి భర్తను తీసుకువెళ్లింది. రెండు రోజులు అక్కడే ఉంచింది. భర్త నడవలేని స్థితికి వచ్చాడు. ప్రభుత్వ అసుపత్రిలో సరైన సదుపాయాలు లేవు. రోగ నిర్ధారణకి కీలకమయిన పరీక్షలు చేయాల్సి వచ్చింది. బారామతి లోని 'టెర్మినల్ హాస్పిటల్' కి వెళ్ళి కీలకమయిన టెస్టులు చేయించడం అత్యవసరం అని చెప్పారు.

లతమ్మకి దుఖం ఒక్కటే మిగిలింది. తన దౌర్భాగ్యానికి బాధ పడింది. భర్త పరిస్థితి పూట., పూటకి దిగజారి పోతూవుంది. తన భర్త తన చేతుల్లో చనిపోవటం.. అనే ఆలోచన ఆమెని కుదిపేసింది. నిస్సాహాయంగా రోదించింది.. మౌనంగా ఉండటానికి కానీ, మొహమాట పడటానికి కానీ.. ఇది సమయం కాదని ఆమె గ్రహించింది. వెంటనే చుట్టు పక్కల వారిని, బంధు మిత్రులని కొంగు చాచి సాయం అడిగింది. మనసున్న మారాజులు అందించిన కొద్దిపాటి సాయంతో భర్తని బారామతి హాస్పిటల్ కి తీసుకెళ్లింది.

అక్కడి డాక్టర్లు అతన్ని చెక్ అప్ కి రిఫర్ చేశారు. వరండాలో ఆమె దీనంగా కూర్చుని ఉంది. తన ఇంటి దీపాన్ని ఆర్పవద్దని.. కనబడని దేవుళ్లందరికి మొక్కుతూ ఉంది. కానీ తలచినది జరిగితే విధి గొప్పతనం ఏముంది? ఆ టెస్ట్ లు చాల్లేదు. MRI చేయించాలి. మరి కొన్ని ఖరీదైన పరీక్షలు చేయిస్తే కానీ.. జబ్బు నిర్ధారణ చెయ్యలేమని తేల్చి చెప్పేశారు. లతమ్మ ఏడుపు ఆపుకోలేకపోయింది. తన మాంగల్యం తన కళ్ల ముందే దూరం అవుతుందని ఏడ్చింది. చేతిలో పైసా లేదు. ఇంకా ఖరీదైన పరీక్షలు అంటూ.. రోధిస్తుంది. ఆమె కన్నీళ్లు.. ఆమె మాట వినడం లేదు. బోరున ఏడువ సాగింది. ఆ రాత్రి ఆసుపత్రి వరండాలో పడుకుండిపోయారు.

భర్త ఆకలిగా ఉందన్నాడు. ఆమె ఆసుపత్రి బయటకి వచ్చి.. రెండు సమోసాలు తీసుకొచ్చి.. భర్తకి ఇచ్చింది. నేను తిన్నాను.. నువ్వు తినేయ్ అంది. సమోసా చుట్టిన కాగితం పారవేస్తూ.. మరాఠీలో పెద్ద అక్షరాలతో ఉన్న ప్రకటన చూసింది. . "బారామతి మారథాన్ గెలవండి. 3000 వేలు నగదు పొందండి. అనే ప్రకటన చదివింది. ఆమె మనసులో అనేక ఆలోచనలు.. రాత్రంతా నిద్ర లేకుండా ఆలోచనలతో సతమతమయ్యింది. ఒక నిర్ణయానికి వచ్చింది.

19-12-2013న బారామతి మారథాన్ మొదలవబోతూ ఉంది. పోటీదారులందరూ స్పోర్ట్స్ బట్టలు, బూట్లు కట్టుకుని సిద్ధంగా ఉన్నారు. 9 గజాల నేత చీర కట్టుకుని.. కాళ్ళకి కనీసం చెప్పులు కూడా లేకుండా.. తడి కళ్లతో నిలబడ్డ 65 ఏళ్ల లతమ్మ పోటీలో పోల్గొనటానికి అనుమతి అడిగింది. అందరూ ఆమెని పిచ్చి దానిలా చూశారు . ఆమెని పోటీకి అంగీకరించలేదు. కానీ.. ఆమె పట్టు విడవలేదు. వాళ్ళతో వాదించింది. ప్రాదేయపడింది. బ్రతిమాలింది.

చివరికి బరిలో దిగింది. పోటీ మొదలయ్యింది. లతమ్మ చీర నుండి కాళ్ళు బయటకి లాగింది.. ఉడుములా పరిగెత్త సాగింది. ఆమెకి తన వయసుగాని.. కాళ్ళకి గుచ్చుకుంటున్న రాళ్ళు కానీ.. ఎర్రటి ఎండ కానీ.. తెలియలేదు. తనకు తెలిసిందల్లా.. గెలవాలి మూడు వేలు తీసుకోవాలి భర్తకి టెస్టులు చేయించాలి.. సరైన వైద్యం చేయించాలి. తన భర్త బతకాలి.. తనకి జీవితాంతం తోడు ఉండాలి.. అదే లక్షం.. అదే వేగం.. అదే పరుగు.. అదే విజయం. బారామతి మారథాన్ ఒక చరిత్ర .. బారామతి ప్రజలకి ఒక గొప్ప అదృష్టం. ప్రజలు చప్పట్లు మధ్య ఆమె మారథాన్ నెగ్గింది.

నిర్వాహకులు ఆమె కన్నీటి గాధ విని చలించిపోయారు. సీనియర్ సిటిజన్ విభాగంలో ప్రైజ్ మనీ ని రూ.5 వేలుగా చేసి అందించారు. ఆ డబ్బుతో ఆమె ఆసుపత్రికి పరిగెట్టింది.

ఆమె ప్రేమ ఊరికేపోలేదు. ఆమె లక్ష్యం ముందు సమస్య చిన్న బోయింది. భర్తకి మెరుగైన వైద్యం అందింది. అన్నీ పత్రికలు, ఛానల్స్ లతమ్మ గురించి గొప్పగా వ్రాసాయి.. చూపించాయి. దేశం నలుమూల నుండి ప్రశంశలు వెల్లువెత్తాయి. నెల తిరిగే సరికి ఆమె జీవితం మారిపోయింది.

ఎవరో తెలియని వ్యక్తుల నుండి ఆమె బాంకు ఖాతాకి 1,75,000 పైగా పోగయ్యాయి. ఆ కుటుంబం అన్నీ విధాలా గట్టెక్కింది. అసాధ్యాన్ని పట్టుదలతో సుసాధ్యం చేసిన 'లతా భగవాన్ ఖరే' ఎందరికో ఆదర్శమయ్యింది

.★★★



# "చుక్కా రామయ్య"

చదువుల చుక్కాని...ఈ IIT రామయ్య.!!నూరవ బడిలో "చదువుల తాత"!! వందేళ్ళకు చేరువగా జీవన సమరంలో అలుపు సొలుపు లేని అక్షరయోధుడు..!!

తెలుగు విద్యార్థులకు IIT బాట పట్టించిన లెక్కలు మేస్టారు..!! ఉద్యమాలే ఊపిరిగా బతుకుతున్న నిఖార్సైన ఉపాధ్యాయ నాయకుడు.!!

మాటలకీ,చేతకీ అంతరం లేని జీవితం ఆయనది..సామాజికం,వైయుక్తికం అన్ని తేడాల్లోని జీవితం..ఆయనది.ప్రశ్నించడం నేర్పిన జీవితం ఆయనది.. విద్యార్థులకీ, ఉపాధ్యాయులకీ ఆదర్శప్రాయంగా నిలిచిన జీవితం ఆయనది.

ఆయనే ఐఐటి రామయ్యగా ప్రసిద్ధిచెందిన ఉపాధ్యాయుడు..బోనాన్ని ప్రవృత్తిగా, ప్రవృత్తిగా మలుచుకున్న అధ్యాపకుడు.నిరంతరం పిల్లలకోసం పల్లవరించే చదువులు తాత.లెక్కలతో ప్రయోగాలు చేసిన వివక్షణ సృజనశీలి.ఆయన జీవితం ఉత్తేజపూరితమని..వ్యక్తిత్వ వికాస గ్రంథం.ఉపాధ్యాయునిగా ఆయన అనుభవ సారం విద్యారంగంలో వున్న ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం.ఆయన చెప్పే పాఠాలేకాదు..ఆయన జీవితమే ఒక పెద్ద బోధనాంశం.

ఆయన పేరు చెబితే IIT విద్య గుర్తొస్తుంది.ఆయన ఊసెత్తితే ఉపాధ్యాయ ఉద్యమాలు గుర్తొస్తాయి.

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

ఈయన కేవలం పుస్తకాలకో,విద్యాలయాలకో పరిమితం కాలేదు. సామాజికఉద్యమాల్లో కూడా అలుపెరుగని పోరాటం చేశారు. విద్యార్థి దశ నుంచేఉద్యమాలకు ఊపిరి పోశారు.ఓ నమాలు నేర్పారు. సాయుధపోరాటంలోనిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. శాసనమండలిలోఉపాధ్యాయ ప్రతినిధిగా ఎన్నికై ఎమ్మెల్సీ అయ్యారు.

ప్రస్తుతం ఆయన లేవలేని స్థితిలో కూడా ప్రగతిశీలఉద్యమాల తీరుతెన్నుల గురించి వాకబు చేస్తుంటా రు.అలాగేవిద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయసంఘనాయకులకు సలహాలు,సూచనలూ..ఇస్తుంటారు. భార్యావియోగం,అనారోగ్యం లాంటిఆటుపోట్లున్నా,నూరేళ్ళ పరిపూర్ణమైన జీవితంఆయనది.. రెండున్నర దశాబ్దాలకు పైగా రామయ్య IIT కోచింగ్ సెంటర్ ను విజయవంతంగానిర్వహించిన ఘనత ఆయనది.

కోచింగ్ సెంటర్ లోసీటు కోసం ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించి ప్రతిభగలవిద్యార్థులను మాత్రమేతీసుకు నేవారు.ఏటా 10వేలమంది విద్యార్థులు ఈ పరీక్ష రాస్తే,అందులో100మందిని ఎంపిక చేసుకునేవారు.ఇందులో 25 శాతం సీట్లుఎస్సి,ఎస్టీ,బిసి,పేదవిద్యా ర్థులకు కేటాయించే వారు. వారికిఉచితంగాకోచింగ్ఇచ్చేవారు. చాక్ పీస్ పట్టుకొని బ్లాక్ బోర్డుముందు నిల్చుంటే క్లిష్టమైన లెక్కలు సైతం తోకూపుకుంటూసలాం చేసేవి.అంతగా లెక్కల్ని సులువుగా,సూటిగా, సుత్తి లేకుండా ద్రాక్షపాకంలా చెప్పేవారు.ఈ ఇన్స్టిట్యూట్ లో ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ తీసుకుంటే..IIT లో సీటు ఖాయమన్న నమ్మకం వుండేది. ఫలితాలు కూడా అలానే వుండేవి. అలా చుక్కా రామయ్యఓ మేస్టారు గా కాకుండా IIT ఎంట్రన్స్ పరీక్ష కోచ్ గాఓ బ్రాండ్ అయ్యారు.. వందల కోట్లు సంపాదించు కునే అవకాశమున్నా..విలువలకు తలొగ్గిన రుషి,నిరాడంబరుడు రామయ్య గారు.

చుక్కా రామయ్య గారు 1928,నవంబర్ 20వ తేదీన వరంగల్ జిల్లాలోని గూడూరు గ్రామంలో జన్మించారు. వ్యవసాయ ప్రధానమైన ఉమ్మడి కుటుంబం వారిది.ఆర్ధికపరిస్థితులు నుకూలించకున్నా,తల్లి నర్సమ్మ గారు కష్టపడి చదివించారు. స్వగ్రామం గూడూరులోని దొరగారి చావిడిలోవున్న బళ్ళో అక్షరాలునేర్చుకున్నాడు. రామయ్యగారు శుద్ధ సాంప్రదాయ కుటుంబంలో పుట్టినా,మడి,ఆచారాలు కంటే.. మనిషికి,సమాజానికివిలువనిచ్చేవా రు.అన్యాయాలకు,అసమాన తలకు వ్యతిరేకంగా తిరగబడేవాడు. గూడూరులో మాదిగ ల్ని వెలేస్తే.. రాత్రిబళ్ళుపెట్టించి,రోజూ పత్రిక ల్లోని వార్తలు చదివి వినిపించే వాడు. అలా బాల్యంనుంచే అభ్యుదయ భావాలు మొలకెత్తాయి.

చదువుకు మూలం ప్రశ్నే.. అని ఆయన గుర్తించారు. గ్రామంలో దొరలు అరాచకాలను నిలదీసి,ప్రశ్నించేవాడు. జాతీయోద్యమం ముమ్మరంగా వున్న కాలంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు.1946 లోఅజంజా హి మిల్లు మైదానంలో జరిగే సభలో పాల్గొనటానికి గాంధీజీ వరంగల్ కు వచ్చారు.ఆరోజు విద్యార్థులం తా కాలేజీలను బహిష్కరించి ఆ సభకు వచ్చారు.వారిలో రామయ్యే ముందున్నాడు.

1948లో రజాకార్లకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రామయ్యా అరెస్ట్ అయ్యాడు. రామయ్యతోపాటుమరో నలుగురిని జైల్లో వేశారు.నల్గొండ,చంచల్.. గూడ జైళ్ళలో వేసి,చివరకు ఔరంగాబాద్ జైలుకు పంపారు. ఆరోజుల్లో జైళ్ళలో జరిగే చర్చలు,సంభాషణాలు భావం వికాసానికి దారితీశాయి.జైలు ఆయనకు జ్ఞానకేంద్రమైంది.జైల్లోనే ఆయన ఇంగ్లీషులో తర్ఫీ దయ్యారు.ధర్మభిక్షంవద్ద మార్క్సిజం పాఠాలు నేర్చు కున్నారు.రామయ్యలోని ప్రతిభను గుర్తించిన జైలు సూపరింటెండెంట్ పదో తరగతి చదువుతున్న తనకూతురికి లెక్కలు చెప్పమన్నాడు.అయితే జైలర్ నిజాం ఉద్యోగి కావటంవల్ల లెక్కలు చెప్పనని రామయ్య తిరస్కరించాడు.

ధర్మం భిక్షం చెప్పిన పాఠాలు ఊరికే పోలేదు.రామయ్య పూర్తిగా కమ్యూనిస్టు వైపు వెళ్ళాడు.కమ్యూ నిస్టు అయ్యాడు.అందరూ ఆయన్ను కమ్యూనిస్టురయ్య అని పిలిచేవారు. ఒకవైపు ఆంధ్రమహాసభ అభ్యుదయ కార్యక్రమాలు,మరోవైపు కమ్యూనిస్టు ఉద్యమం రామయ్యను

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

పూర్తిగా సంఘం జీవిగా
.మార్చేశాయి.

1949 లో జైలునుంచి
విడుదలయ్యాక కుటుంబ
పరిస్థితుల కారణంగా
1950, మార్చి 20 వ తేదీన
సంగారెడ్డి హైస్కూల్ లో
ఉపాధ్యాయుడిగా చేరాడు.
ఆతర్వాత భువనగిరి హైస్కూల్ కు
బదిలీచేయించుకున్నాడు.ఇక్కడే
పలువురు ఉపాధ్యాయులతో పరి
చయం కలిగింది.ఎస్ టి యు కు
సేవలందించాడు.

ఉద్యమనేతగా మారాడు.1969 లో
MSCలోర్యాంక్ సంపాదించాడు.
సిద్ధిపేట డిగ్రీ కళాశాలలో లెక్చరర్
అయ్యాడు.అక్కడే 12 సంవత్సరాలు
పనిచేశాడు..ఆతర్వాత నల్గొండ
లో 4 సం.చివరగా ఎపి రెసిడెన్షియల్
కళాశాలలో 4 సం.పనిచేశాడు.
అనంతరం..ఉద్యోగం వదులుకొని
యునిసెఫ్ తరపున ఎమ్మెల్సీ
గా పోటీ చేసి,ఓడిపోయాడు.
ఐఐటి విద్యార్థులకు..క్షణ ఇవ్వడం
మొదలుపెట్టాడు.వేలాదిమందివిద్యా
రుతువులు ఐఐటి లో
చేరేందుకు కారణమయ్యాడు.
కొంతకాలంతర్వాత
కాలమిస్టుగా,రచయితగా.వివిధ
పత్రికల్లో వ్యాసాలు వచ్చాయి.
వాటిని పుస్తకాలుగా తెచ్చాడు
జూలూరి గౌరీ శంకర్.అలాగే
కొన్నిపుస్తకాలను కూడా రచించారు.
విద్యాసంబంధితంగారాసిన ఇంటి
భాష, రామయ్యపాఠాలు,,అమెరికా
పాఠం,బాలకార్మికులు గురించి
రాసిన చిట్టి చేతులు,లెక్కలతో
నాప్రయోగాలు,మనచదువులు..
పాఠకాదరణను పొందాయి.

బాసర క్షేత్రం తో రామయ్యకు గట్టి
అనుబంధం వుంది.రామయ్యగారి
సూచనమేరకే నాటి ముఖ్య
మంత్రి బాసరలో ఐఐటి ని
ప్రారంభించారు.రాష్ట్రం
లో ఐఐటి ఏర్పాటుతో రామయ్య
కన్న కల సాకారమైంది..రామయ్య
కు ఐఐటి ఇంటి పేరుగా మారింది.

★★★.

# “ఆ రాత్రి జరిగింది ”

P.L.N. మంగారత్నం.

శ్రీ ఎన్నో ఉదయల్లాగే ఆ ఉదయమూ తెల్లవారింది జగన్నాధపురంలోని మూలాపేట కాలనీ వాసులకి.

అయితే, కాస్త గందరగోళంగా, ఏదో తెలియని అలజడిగా ..

ప్రకృతి వీచే చల్లగాలూ, పిల్ల తెమ్మెరాలూ దరిచేరకుండా.

ప్రొద్దుటే వాకింగులకనీ ..

పాలపెకెట్లకనీ, వచ్చిన వాళ్ళు నచ్చినట్లే నిలబడిపోయారు .. ఆ రెండు అంతస్తుల భవంతి ముందు. వార్త బయటకి ఎలా! పొక్కిందో గాని .. వచ్చిన జనం చోద్యం చూస్తున్నారు.

“ ఏమైంది? ఎలా జరిగింది?” ప్రతివాళ్ళలోనూ ఉన్న పాళంగా తెలిసేసుకోవలన్న ఆత్రం.

“ పురుషోత్తమరావు గారి భార్య పెద్దకొడుకుని చంపేసిందంట”‘ అన్నాడు ఇంటి ప్రక్కన ఉండే నానిబాబు.

“పురుషోత్తమరావు గారి భార్యా .. రామతులసమ్మ ఉత్తమ ఇల్లాలు, నెమ్మదస్తురాలు .. కొడుకుని చంపడం ఏమిటీ? ఆమెకి వాడంటే ఎంత ముద్దు” అన్నాడు బాగా తెలిసిన ఆనందరావు.

అది నమ్మలేని నిజంగా .. వింతగా చూసారు చుట్టూ జనాలు.

‘డబ్బు కోసం వేధిస్తూ .. కొట్టడానికి వస్తే, రోకలి బండతో మోది చంపేసిందట’ విషయం బయటకి వచ్చేసిన తరువాత అందరి నోళ్ళలోనూ నానుతుంది.

క్రింది అంతస్తు హాలులోనే ..

రాజబాబు శవం పడిఉంది. తలపగిలి అక్కడ రక్తం మడుగు ఏర్పడింది. కారిన రక్తానికి అదో రకమైన నీచు వాసన.

" ఉన్నది ఇద్దరూ కొడుకులే అన్న మాటే గానీ .. జల్సాలకు అలవాటు పడ్డారు. రోజూ, మందూ విందూ ఉండాలి " అన్నారెవరో.

రామతులసమ్మ కొడుకు శవానికి దగ్గరలో ..

హాల్లోనే ఓ మూలగా కూర్చుని ఉంది.

ఆమె తల మీద .. పాత చీరే ముక్క చింపి కట్టిన కట్టు. అప్పటి వరకూ ఏడ్చి ఏడ్చి అలసిపోయి ఇక ఏడవడానికి కన్నీళ్ళు మిగాలలేదన్నట్లు నిస్తేజంగా ఉండిపోయింది.

భర్త పురుషోత్తమరావు కూడా అలానే, ఉన్నా ..

ఎవరి కోసమో! ఎదురు చూస్తూ. ఇంకా ఎంతసేపు ఈ శవ జాగారం అన్నట్లు అస్థిమితంగా, అసహనంగా కనిపించాడు.

చిన్నవాడు అయోధ్య రాముడు బిక్కుబిక్కుమంటూ పిచ్చిచూపులు చూస్తున్నాడు. అతనికి జరిగినది అంతా కలో! మాయో! అన్నట్లు అనిపించసాగింది.

చూస్తుండగానే అన్నయ్య విగతజీవుడైపోయాడు. కన్నప్రేమను సైతం లెక్కచేయక రోకలిబండతో గట్టిగా మోదితే చనిపోయాడు.

ఆ క్షణం తను, అన్నకు వంత పాడలేదు కాబట్టి, సరిపోయింది. లేకపోతె, తన గతీ ఇంతే అయ్యుండేదేమో! ఇప్పుడు అన్న బ్రతికిలేదు. కాబట్టి, తండ్రి ఆస్తిలో ఇక భాగం అనే మాటకు తావులేదు. ఈ విషయంలో ఇక నిశ్చింతే.

అయితే తల్లి జైలు కెళ్ళిపోతుందన్న బాదే అతన్ని ఇబ్బంది పెట్టింది.

పురుషోత్తమరావు ఎదురు చూస్తున్నట్టుగానే పోలీసు జీపు వచ్చి ఆగింది.

పోలీసుల్ని చూడగానే జనం పలచబడ్డారు. వెంటనే ఇంట్లో పనులు గుర్తుకు వచ్చాయి.

వస్తూనే, " ఎలా జరిగింది? ఫోన్ చేసింది ఎవరు?" అడిగాడు ఎస్. ఐ. అక్కడే కుటుంబ పెద్దగా నిలబడి ఉన్న పురుషోత్తమ్ ను చూస్తూ.

" నేనే. సార్! ఆ పిల్లాడి తండ్రిని" శవాన్ని చూపిస్తూ కన్నీళ్ళు తుడుచుకుంటూ.

"మా అబ్బాయి రాజబాబు, డిగ్రీ చదివి ఉద్యోగం వెతుక్కోకపోగా, బిజినెస్ కోసం యాభై లక్షలు కావాలనీ, తిరగడానికి ఓ కారు కావాలనీ అస్తమానం అడుగుతుండేవాడు. ఏదో చిన్నతనం అనుకున్నాం. రాత్రి కూడా వాళ్ళ అమ్మను అలాగే అడిగాడట. ఆ టైముకి నేను ఇంట్లో లేను. తల్లి ఒక్కతే ఉండడంతో .. తల్లి మీద తిరగబడ్డాడట" ఇలా జరిగిపోయింది అన్నట్లు భార్య వైపు చూసాడు.

పోలీసుల్ని చూడగానే ఆమెకీ దుఃఖం పొంగుకు వచ్చింది.

అలా ఏడుస్తూనే " అంతే, బాబూ అంతే జరిగింది. వాడు అడిగిన డబ్బు లేదన్నానన్న కారణంగా .. గొడవకు దిగాడు. మూడునెలల క్రిందటే, మోకాళ్ళకు ఆపరేషను చేయించుకున్నాను. సరిగ్గా నడవలేను. చాలా డబ్బు ఖర్చు అయ్యింది. వాడు డబ్బుకోసం గొడవ పడుతుంటే, 'ఇప్పుడు అంత డబ్బు ఎక్కడిదిరా? అన్నానని .. ఆపరేషను మనిషిని అని కూడా చూడకుండా, గట్టిగా వెనక్కి నెట్టేసాడు. నేను అమాంతం .. వెల్లకిలా వంటగదిలో ఉన్న రోటి మీద పడిపోయాను. ఒక్క నిముషం పాటు ఏం జరిగిందో తెలీలేదు. తెలిసిన తరువాత చూసుకుంటే ఈ దెబ్బ" తల మీద దెబ్బను చూపించింది.

"అప్పటికీ వాడి దూకుడు తగ్గలేదు. ఇంకా ఊరుకుంటే, నన్నే చంపేస్తాడనిపించింది. వెంటనే రోకలి బండ తీసుకున్నాను" ఇక మాట్లాడలేక పోయింది.

మాట్లాడ లేనంతగా దుఃఖం కమ్మేసింది.

చనిపోయిన కొడుకు చూస్తే మాంచి ఒడ్డూ పొడుగ్గా బలంగా ఉన్నాడు. ఈమె ఏమో సన్నగా,

పీలగా గాలివేస్తే ఎగిరిపోయేలా ఉంది. అలాంటి ఆమె కొడుకుని చంపిందటే, ఎంత కసి పెంచుకుందో కదా! వాడి మీద అనుకున్నాడు.

ఎస్.ఐ వచ్చిన కాస్సేపటికే ..

రెడ్ క్రాస్ వారి వేన్ కూడా రావడంతో .. అన్ని కోణాల్లోనూ శవాన్ని పరిశీలించి, వీడియో తీయించి వెంటనే గవర్నమెంటు హాస్పిటల్కి తరలించాడు. 'తల పగలడం' వల్లనే చనిపోయాడు. చనిపోయి కూడా ఎంతో సేపు కాలేదు. కాబట్టి, శవం శరీరంలో 'పార్టు'లు మరెవరికైనా ఉపయోగపడతాయి అన్న ఉద్దేశ్యంతో.

రామతులసమ్మను అరెస్టు చేసి, ఆమెను కూడా హాస్పిటల్ తరలించాడు పోలీసు జీపులో. కంటికీ, మంటికీ ఏకధారగా ఏడుస్తూనే ఉంది.

కొడుకు పోయిన దుఃఖమో .. తన జీవితం జైలు పాలు అవుతున్న బాధో!

★★★

హంతకురాలు అంత తేలికగా దొరికిపోయినా ..

అందులో ఏదో! మిస్టరీ ఉందనిపింది ఎస్.ఐ కి. ఎంత క్రూరుడైనా తల్లి కొడుకుని చంపుకుంటుందా! యాభై ఏళ్ల రామతులసమ్మకు అంత ఆవేశం ఎలా! వచ్చింది? అంత బలం ఎలా వచ్చింది? ఇల్లా రాజభవనంలా ఉంది. ఖరీదైన ఫర్నిచరు.

లేని వాళ్ళా కాదు. ఈ విషయం మరోసారి పరిశీలించాలనుకున్నాడు.

ముందుగా .. చుట్టుప్రక్కల వాళ్ళను ప్రశ్నించాడు.

" ఆ పెద్ద ఇంట్లో .. ఆ రాత్రి, ఏం జరిగేదీ మాకు తెలీదు. ఆ ఉదయం అందరూ గుమిగూడితే చూసాం. రాజబాబు మాత్రం మా అందరితోనూ కలివిడిగా ఉండేవాడు" అంటూ చెప్పుకొచ్చారు.

ఏ చిన్న తడబాటు జరిగినా పోలీసు ఇంటరాగేషన్ వేరుగా ఉంటుందనీ .. ఇచ్చిన స్టేటుమెంటు పట్టుకుని స్టేషను చుట్టూ తిరగాలని, అందరూ కూడబలుక్కున్నట్టు అదే మాట చెప్పారు.

ఇది ఇలా ఉంటే ..

ఆరోజు భార్యతో పాటు పోలీసు స్టేషనుకి వెళ్ళిన పురుషోత్తమరావు మళ్ళీ ఆ చాయలకు తొంగి చూడలేదు. అలాగే, చిన్న కొడుకూ.

అదే అనుమానాలకు తావిచ్చింది.

రెండురోజుల తరువాత ..

మళ్ళీ వచ్చిన ఎస్.ఐ ని చూస్తే నోట మాట రాలేదు పురుషోత్తమరావుకు.

" ఆ సంఘటన జరిగినపుడు నేను ఇంట్లో లేను సార్! ఫోన్లో కూడా అదే చెప్పాను ఆరోజు. జరిగింది ఏమిటో కూడా నాకూ బాగా తెలీదు. మా బంధువుల ఇంటికి వెళ్ళి, ఆ తెల్లవారుజామునే వచ్చాను. వచ్చేసరికి అలా జరిగిపోయింది. ఇంటికి పెద్ద కొడుకు లేకుండా పోయాడు" కళ్ళు వత్తుకున్నాడు.

ఏడ్చే మగాడ్ని నమ్మకూడదంటారు. అలాంటి కంటి తుడుపులు ఎన్నో చూసాడు.

" ఎవరింటికి వెళ్ళావ్"

ఖంగుతిన్నాడు పురుషోత్తమరావు గొంతు తడారిపోయింది.

"వాళ్ళకి ఫోన్ కలిపి ఇవ్వు మాట్లాడతాను" అడిగాడు ఎస్.ఐ.

పురుషోత్తమరావు మాట్లాడలేకపోయాడు. ఏం చెప్పాలో తోచనట్లు నిలబడిపోయాడు. అతని వాలకం చూసి, ఇల్లంతా కలియ చూస్తూ ..

"ఏడీ, నీ రెండో కొడుకు? పిలువ్ ఎక్కడున్నాడో? " గద్దించాడు.

పోలీసు జీపుని చూడగానే ప్రక్కకు వెళ్లి పోవాలనుకున్న అయోధ్య రాముడు బయటకి రాక తప్పలేదు.

అయోధ్య రాముడికి ఇరవై మూడేళ్ళ వయస్సుంది. చనిపోయిన రాజబాబు కన్నా రెండేళ్ళు చిన్న. ఇతనూ అన్నకేం తీసిపోడు. అన్నదమ్ములు ఇద్దరూ తల్లితండ్రులుల్నిడబ్బు కోసం వేధించే వాళ్ళే.

తాత తండ్రులు ఇచ్చిన ఆస్తి ..

పాతిక ఎకరాలు అయితే, వాటి మీద ఆదాయంతో దేనికీ లోటు లేనట్లుగానే ఉంది. దాంతో పిల్లలకి భాధ్యతలు కన్నా అవసరాలే ఎక్కువ గుర్తుండేవి. తల్లిని డబ్బు అడిగి జల్సాలకు ఖర్చు పెట్టేవారు. అందులో భాగంగానే పెద్దవాడు రాజబాబు వ్యాపారం పేరుతో డబ్బుకోసం తల్లినీ, తండ్రినీ తరచూ వేధించేవాడు.

పుత్రులు లేకపోతే పున్నమ నరకం తప్పదంటారు గానీ .. ఇక్కడ మాత్రం ఉన్న పుత్రులు తల్లిదండ్రులకు అదే చూపిస్తున్నారు.

ఎస్.ఐ ని చూడగానే వణకడం మొదలుపెట్టాడు అయోధ్య రాముడు.

పోయినవాడు బాగానే పోయాడు. అస్తమానం ఈ కష్టం ఏమిటీ? అనుకుంటూ.

" నువ్వయినా చెప్పరా! ఆ రోజు మీ నాన్న ఎక్కడికి వెళ్ళాడు"

"నాకు తెల్వదు సార్"

" ఎందుకు? తెల్వదు రా! మీ అమ్మ నాకు అన్నీ చెప్పింది. నిజం చెప్పు. లేకపోతే నిన్నూ, మీ నాయననీ ఇద్దర్నీ కలిపి బొక్కలోకి తోస్తా " లాఠీ ఝుళిపించాడు గాల్లోకి.

దానికే అయోధ్య రాముడు బెదిరిపోయాడు. వంటి మీద దెబ్బ పడకుండా తప్పించుకున్నాడు. కన్నీళ్ళు ఒక్కటే తక్కువ.

అమ్మ అన్నీ చెప్పేసినప్పుడు ఇక దాచడానికి ఏముంది?

ఈ విషయంలో తల్లి త్యాగం .. అతన్ని కలచివేస్తుంది. రెండురోజులుగా తల్లి రూపమే కళ్ళ ముందు కదులుతుంది.

ఎంతైనా అమ్మ .. అమ్మే.

కుటుంబం కోసం .. నేరాన్ని నెత్తిన వేసుకుని జైలుకు వెళ్ళింది.

అన్న చావుతో కుటుంబం పరువు ఎలాగూ పోయింది. నిజాన్ని అయినా బ్రతికిస్తే కొంత మనఃశాంతిగా అయినా ఉంటుంది. ఇప్పుడూ తను నోరు విప్పకపోతే అంతరాత్మ ముందు ఓడిపోవడం ఏమో! గాని ఈ ఎస్.ఐ ముందు ఓడిపోవడం ఖాయం అనుకుని, తండ్రి వంక చూసాడు భయం భయంగా.

పురుషోత్తమరావు కూడా పరిస్తితుల ముందు ఓడిపోయిన వాడిలా ఉన్నాడు.

★★★

అయోధ్య రాముడు నోరు విప్పాడు.

" సార్! ఆరోజు .. రాత్రి నేను నా గదిలో చదువుకుంటుండగా, అన్నయ్య బాగా పొద్దుపోయిన తరువాత వచ్చాడు. 'ఇంతసేపు ఎక్కడికి వెళ్ళవు రా! ఎక్కడికి తిరిగి వచ్చావు ' అని అమ్మ అడిగింది.

" చెయ్యడానికి పనేం ఉంది? ఫ్రెండ్స్ తో సినిమాకు వెళ్ళాను. ఏదైనా బిజినెస్ చేద్దాం అన్నా 'పెట్టుబడి' కావాలి. మీరా కలిసిరారు" అన్నాడు నిర్లక్ష్యంగా.

కొడుక్కి నచ్చచెప్పేలా పురుషోత్తమరావు కల్పించుకుని " నీకు జల్సాలు అలవాటు అయ్యాయి. డబ్బు కనిపిస్తే తగలేస్తావు. ఎవరి దగ్గరో ఉద్యోగానికి చేరు. అంతేగానీ .. నీ అంతట నీవుగా బిజినెస్ చెయ్యలేవు. మనకి బిజినెస్ అలవాటు లేని పని. కాదనుకుంటే .. మన వ్యవసాయమే చూసుకో " అన్నాడు నాన్న.

తను వ్యవసాయం చెయ్యనని, బిజినెస్ చేసుకోవడం కోసం డబ్బే కావాలని పట్టుబట్టాడు అన్నయ్య. నాన్నలాగే .. అమ్మ కూడా ఉద్యోగం వెతుక్కోమని .. నచ్చ చెప్పడంతో

కోపం పట్టలేక అన్నయ్య .. ' ఫో నువ్వు ఇక్కడనుంచి' అన్నట్లు అమ్మ గుండెల మీద చెయ్యేసి .. వెనక్కి తోసేసాడట. గట్టిగా అరుస్తూ రోటి మీద పడిపోయింది.

అమ్మ అరుపులకి నేను గదిలోంచి బయటికి వచ్చాను. నాన్న, నేనూ అమ్మను పైకి లేపి కూర్చోబెట్టాం. తలకి గాయం అయి రక్తం కారుతుంది.

"అమ్మనే నెట్టేస్తావు రా! మనిషిని చంపెయ్యదలుచుకున్నావా" అంటూ నాన్న కేకలు వేసాడు. మాటా మాటా పెరిగి .. చాలాసేపు గొడవ జరిగింది. నేను వారించబోయినా అన్నయ్య ఆగలేదు. నన్నూ విసిరి కొట్టాడు.

# కథలు

" త్రాగి వచ్చిన అన్నయ్య .. నాన్న మాటలకు రెచ్చిపోయి .. నాన్ననీ బండబూతులు తిట్టాడు.

ఇంకా ఆవేశం చల్లారక జుట్టు దొరకబుచ్చుకుని వీపు మీద రెండు గుద్దులు కూడా గుద్దాడు. అన్నయ్య పట్టు నుంచి .. విడిపించుకున్న నాన్న .. మరి ఊరుకోలేదు.

ఎప్పుడూ లేనిది కొడుకు చేతిలో తన్నులు తినవలసి వచ్చిందన్న అవమానంతో ..

అక్కడే ఉన్న రోకలిబండ తీసుకుని అన్నయ్య తల మీద బలంగా కొట్టడంతో " అమ్మా" అంటూ తల పట్టుకుని క్రింద పడి పోయాడు.

వెంటనే .. తల నుంచి కారుతున్న రక్తాన్ని చూసుకుని రెచ్చిపోయిన అన్నయ్య " ఈరోజు నువ్వయినా .. ఉండాలి. నేనైనా ఉండాలి" అంటూ .. మరింతగా నాన్న మీదకు ఎగబడ్డాడు.

"అంతే, నాన్న .. అన్నయ్యకు అవకాశం ఇవ్వకుండా ఇంకో రెండుదెబ్బలు వేసాడు .. రోకలి బండతో. తల పగిలి .. చూస్తుండగానే చనిపోయాడు.

అలా జరుగుతుందని ఎవ్వరం అనుకోలేదు.

కుటుంబ పెద్ద జైలులో ఉంటే ఇంటి 'ఆర్థిక వ్యవహారాలు' దెబ్బ తింటాయని .. అమ్మ నేరం నెత్తిన వేసుకుంది" ముగించాడు.

నిజమే! అన్నట్లు అపరాధభావనతో తల దించుకున్నాడు పురుషోత్తమరావు.

★★★




# ప్రియుడ్ని.. కిరాతకంగా హత్యచేసింది! ...

రోజు రోజుకూ మానవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చురేపుతున్నాయి. పరాయి వ్యక్తుల మోజులో పడి జీవిత భాగస్వాములను కడతేర్చడానికి కూడా వెనుకాడటం లేదు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న ఈ విపరీత పోకడలు ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి.

వివాహేతర సంబంధాలతో పచ్చని కాపురాలు కూలిపోతున్నాయి. కట్టుకున్నవాళ్లను అతి కిరాతకంగా కడతేర్చిన భార్యలు కొందరతై.. ఇల్లాలిని నిర్దాక్షిణ్యంగా చంపిన భర్తలు ఎందరో. అయితే, ఓ మహిళ తన భర్తతో కలిసి ప్రియుడ్ని హత్య చేసిన సంఘటన ఇది. ప్రియుడ్ని ఇంటికి రప్పించి... అతడ్ని చిత్రహింసలు పెట్టి భార్యభర్తలు ఇద్దరూ కలిసి ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ షాకింగ్ ఘటన ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ కేసులో దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఫేస్ బుక్ మర్డర్స్

పోలీసులు, బాధిత కుటుంబం వెల్లడించిన వివరాల ప్రకారం.. అనీశ్ (45) కొన్నేళ్ల కిందట వారి పక్కింటిలో ఉండే రయీస్ అహ్మద్, అతడి భార్య సితారలు రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఇటీవలే అనీశ్‌కు పెళ్లి కుదిరిందని, తన డబ్బులు ఇవ్వాలని అడిగేందుకు రయీస్ ఇంటికి వెళ్లాడని అతడి తండ్రి ముస్తకీమ్ తెలిపాడు. ఈ సమయంలో అహ్మద్, సితారలు తన కుమారుడ్ని బంధించి, స్క్రూడ్రైవర్, కటింగ్ ప్లేయర్‌తో పొడిచి, చిత్రహింసలకు గురిచేసి ప్రాణాలు తీశాడని ఆరోపించారు. ఇంటికి పిలిచి మరీ కాళ్లుచేతులు విరిచి, ఒంటిపై బట్టలు విప్పదీసి కిరాతకంగా హత్య చేశారని ఆరోపణలు చేశాడు.

అయితే, పోలీసులు మాత్రం ఈ హత్యకు వివాహేతర సంబంధం కారణమని తెలిపారు. అడిషినల్ ఎస్పీ రాజేశ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ... శనివారం రాత్రి అనీశ్ చనిపోయాడని చెప్పారు. కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదుచేశామని అన్నారు. అనీశ్ పక్కంటిలో ఉండే రయీస్ అహ్మద్, అతడి భార్య సితారలు దారుణంగా హత్యచేసినట్టు ప్రాథమిక విచారణలో వెల్లడయ్యిందన్నారు. 'అనీశ్, సితార మధ్య వివాహేతర సంబంధం ఉందనే విషయం విచారణలో గుర్తించాం.. అనీశ్ హత్య కోసం దంపతులు ఇద్దరూ కలిసి ప్లాన్ చేశారు.. అతడ్ని ఇంటికి రప్పించి మరీ అతి కిరాతకంగా హత్య చేశారు.. కానీ, ఈ హత్యలో సితార ఎందుకు భాగస్వామి అయ్యిందనేది స్పష్టంగా తెలియదు' అని పేర్కొన్నారు.

అనీశ్ కుటుంబసభ్యులు మాత్రం డబ్బుల విషయంలో తన కుమారుడ్ని చంపేశారని వాపోయారు. తన కొడుకును చిత్రహింసలు పెట్టి చెప్పుకోడానికి కూడా వీల్లేని విధంగా అత్యంత క్రూరంగా హత్య చేశారన్నారు. వారి చెర నుంచి తప్పించుకుని ఇంటికొచ్చి ప్రాణాలు విడిచాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దంపతులను అరెస్ట్ చేశామని, దర్యాప్తులో ఎందుకు హత్య చేశారనేది తెలుస్తుందని చెప్పారు. దీని వెనుక ఎంకెవరైనా ఉన్నారా? అనే కోణంలోనూ విచారణ సాగుతోందని తెలిపారు.

★★★

# నమ్మకాలు- నిజాలు



## అక్బర్ జ్యోతిష్యాన్ని నమ్మేవారా?

. ఇప్పటికీ అనేకమంది పేపర్లలో వచ్చే రాశిఫలాలు, గ్రహాలు, నక్షత్రాల వంటి జ్యోతిష్యాలను తెలుసుకున్నాకే తమ రోజువారీ కార్యక్రమాలను మొదలుపెడతారు. అదే సమయంలో జ్యోతిష్యాన్ని నమ్మనివాళ్లు కూడా చాలా మంది ఉన్నారు.చంద్రుడు, నక్షత్రాల కదలికలను అర్థం చేసుకునేందుకు ప్రజలు చాలా కాలంగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రాచీన గ్రీస్ నుంచి ఆధునిక భారత్ వరకు ఖగోళ శాస్త్ర అన్వేషణ కొనసాగుతోంది.

మధ్య యుగంనాటికి గ్రహాలు, నక్షత్రాల కదలికల సాయంతో భవిష్యత్‌ను అంచనా వేయడం మొదలైంది. భారతదేశాన్ని దీర్ఘకాలం పాలించిన మొఘలులు కూడా జ్యోతిష్య శాస్త్రాన్ని నమ్మారు. ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించేటప్పుడు జ్యోతిష్యుల సలహాలు తీసుకునేవారు.

ఇస్లాం, క్రైస్తవం జ్యోతిష్యాన్ని తంత్ర విద్యగా భావిస్తాయి. దాన్ని నమ్మవద్దని చెబుతాయి. కేవలం అల్లా మాత్రమే భవిష్యత్‌ను ముందు చెప్పగలరని ఇస్లాం నమ్ముతుంది.

హుమయూన్, అక్బర్, జహంగీర్, ఔరంగజేబుకు జ్యోతిష్యశాస్త్రంపై నమ్మకం ఉంది. అక్బర్ కాలంలో ఆస్ట్రాలజర్లు ఆస్థానంలో ఒక భాగంగా ఉండేవారు. ఔరంగజేబు కూడా కీలకమైన అంశాల విషయంలో తప్పనిసరిగా జ్యోతిష్యులను సంప్రదించేవారు. మత ఆధారిత తిరుగుబాట్లు రాజకీయ స్థిరత్వానికి హానికరమని మొఘల్ చక్రవర్తులు నమ్మారు. చరిత్రకారుడు, రచయిత బెన్సన్ బోబ్రిక్ 'ఖలీఫాస్ స్ప్లెండర్' అనే పుస్తకంలో "బాగ్దాద్ నగర నిర్మాణానికి క్రీస్తు శకం 762 జులై 31న మధ్యాహ్నం 2.40 గంటలకు అబు జాఫర్ అల్ మన్సూర్ పునాది రాయి వేశారు. ఎందుకంటే అది మంచి మహూర్తం" అని రాశారు. మరో చరిత్రకారుడు, ప్రొఫెసర్ మొహమ్మద్ ముజీబ్ తన 'ది ఇండియన్ ముస్లిం' అనే పుస్తకంలో "భారతదేశంలో ముస్లిం పాలనకు ముందు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు అద్భుతాలను, విలువైన రాళ్లను, శకునాలను నమ్మడం ప్రారంభించారు. భారతదేశంలో జ్యోతిష్యం కూడా సైన్స్‌గా భావించేవారు. ముస్లింలు కూడా దాన్ని విశ్వసించేవారు" అని రాశారు.

మధ్యయుగ చరిత్రకారుడు జియాఉద్దీన్ బరానీ కూడా 'తారిఖ్-ఇ-ఫిరోజ్‌షాహి'లో "జ్యోతిష్యుడి సలహా లేకుండా పెద్ద కుటుంబాల్లో ఏ ఆచారం లేదా ముఖ్యమైన పని చేయరు. ఫలితంగా ప్రతి వీధిలోనూ హిందూ, ముస్లిం జ్యోతిష్యులు కనిపించారు" అని రాశారు.

1542 అక్టోబర్ 15న అర్ధరాత్రి 1.06 గంటలకు మొఘల్ చక్రవర్తి అక్బర్ జననానికి సంబంధించిన కథనం, మొఘల్ చక్రవర్తులకు జ్యోతిష్యం మీద ఎంత నమ్మకం ఉందో చెబుతుంది. మొఘల్ చక్రవర్తి హుమాయూన్, షేర్‌షా చేతిలో ఓడిపోయి సింధ్ ఎడారి వైపు పారిపోయారు. ఆ సమయంలో ఆయనకు రాజపుత్రులు ఉమర్‌కోట్ కోటలో ఆశ్రయం కల్పించారు.ఆ సమయంలో హుమాయూన్ భార్య హమీదా బేగం గర్భవతి. హమీదాకు నొప్పులు ప్రారంభమైనప్పుడు హుమాయూన్ ఆమె ఉన్న ప్రాంతం నుంచి 30 మైళ్ల అవతల తట్టాలో ఉన్నారు. ఆయన తన వ్యక్తిగత జ్యోతిష్యుడు మౌలానా చాంద్‌ను హమీదా వద్ద ఉంచారు. హమీదా బిడ్డకు జన్మనిచ్చినప్పుడు కచ్చితమైన సమయం నమోదు చేస్తే, దాని ద్వారా అతని జాతకాన్ని రూపొందించవచ్చని హుమాయూన్ భావించారు. అక్టోబర్ 14 రాత్రి హమీదాబానోకు నొప్పులు మొదలయ్యి ఆమె

బిడ్డకు జన్మనిచ్చేందుకు సిద్ధమయ్యారు. మౌలానా చాంద్ చెప్పింది విని మంత్రసానులు ఆశ్చర్యపోయారు. బిడ్డ ఎప్పుడు పుట్టాలనేది దైవ సంకల్పమని, ఈ విషయంలో మనుషులు ఏమీ చేయలేరని వాళ్లు ఆయనతో చెప్పారు.అక్బర్ పుట్టుక విషయంలో ఏం జరిగిందో రచయిత అబుల్ ఫజల్ 'అక్బర్‌నామా'లో వివరించారు.

"మౌలానాచాంద్‌కు అకస్మాత్తుగా ఒక వింత ఆలోచన వచ్చింది. ఆయన ఓ సన్నని తెర చాటున తన మొహాన్ని భయంకరంగా పెట్టి హమీదాబానో వద్దకు వెళ్లారు. చీకట్లో ఆ భయంకరమైన మొహాన్ని చూసిన ఆమెకు నొప్పులు ఆగిపోయాయి. తర్వాత ఆమె నిద్రపోయారు"

"అద్భుతమైన మహూర్తం వచ్చినప్పుడు కూడా హమీదా బానో నిద్రలోనే ఉంటే ఎలా అని మౌలానా చాంద్‌లో ఆందోళన మొదలైంది. శుభ ముహూర్తం దగ్గరపడటంతో అతను మంత్రసానుల్ని పిలిచి ఆమెను నిద్ర లేపాలని చెప్పారు. అయితే మంత్రసానులు రాణిని నిద్ర లేపేందుకు భయపడ్డారు. అయితే అదే సమయంలో ఆమె ఎవరో లేపినట్లుగా నిద్ర లేచారు. ఆ తర్వాత ఆమెకు నొప్పులు రావడం, అక్బర్ జన్మించడం జరిగిపోయాయి" అని అక్బర్‌నామాలో వివరించారు.

అక్బర్ జాతకాన్ని సిద్ధం చేసిన మౌలానా చాంద్, ఈ బాలుడు చాలాకాలం పాటు రాజ్యాన్ని ఏలతాడని రాసిన సందేశాన్ని హుమాయూన్‌కు పంపించారు. జ్యోతిష్యులు నిర్ణయించిన ప్రకారం 1542 నవంబర్ 22న హమీదా బేగం హుమాయూన్‌ను కలిశారు. అక్బర్ పుట్టిన 35 రోజుల తర్వాత హుమాయూన్ తొలిసారి అక్బర్‌ను చూశారు. అక్బర్ జీవితంలో ప్రతీ నిర్ణయం జ్యోతిష్యుల సూచనల ప్రకారమే జరిగింది.

"తనచుట్టూ అన్నివైపులా విషాదం ఉన్నా, తన కుమారుడు దైవ రక్షణలో ఉన్నాడు కాబట్టి అతనికి ఏమీ జరగదని హుమాయూన్ భావించారు. అతని విశ్వాసం నిజమని తేలింది. హుమాయూన్ వెళ్లిపోయిన తర్వాత శత్రుత్వం ఉన్నప్పటికీ అక్బర్‌ను జాగ్రత్తగా చూసుకున్నారు హుమాయూన్ సోదరుడు అస్కారి. అక్బర్ ఉండేందుకు కాందహార్ కోట పై భాగంలో ఒక గది ఇచ్చారు. అస్కారి భార్య సుల్తాన్ బేగం 14 నెలల వయసున్న అక్బర్‌ను ప్రేమగా చూసుకున్నారు" అని అబుల్ ఫజల్ రాశారు.

కోల్పోయిన ఢిల్లీ సింహాసనాన్ని తిరిగి పొందేందుకు 1545 మార్చి 14న సరైన సమయమని జ్యోతిష్యులు

# మేలుకొలుపు

హుమాయూన్‌కు సలహా ఇచ్చారు. 1545 సెప్టెంబర్ 3న అస్కారి లొంగిపోయారు. అస్కారి మెడపై కత్తి పెట్టి మరీ బైరాంఖాన్ ఆయనను హుమాయూన్ వద్దకు తీసుకొచ్చారు. కుటుంబం కోరిక మేరకు అస్కారికి ప్రాణభిక్ష పెట్టారు హుమాయూన్. అక్బర్‌కు నాలుగేళ్ల 4 నెలల 4 రోజుల వయసు ఉన్నప్పుడు ఆయన విద్యాభ్యాసం ముల్లా ఇస్లాముద్దీన్ ఇబ్రహీం పర్యవేక్షణలో ప్రారంభమైంది.

జ్యోతిష్కుల సలహా మేరకు, అక్బర్ విద్యాభ్యాసాన్ని 1547 నవంబర్ 20న ప్రారంభించాలని హుమాయూన్ నిర్ణయించుకున్నారు. అయితే ఈ మహూర్తం సరిగా పని చేయలేదు. అక్బర్‌కు చదవడం, రాయడం రాదని అనేక మంది చరిత్రకారులు నమ్ముతారు. జ్యోతిష్కుల అంచనాలన్నీ నిజం కాలేదు. జాతకాలు తప్పిన సంఘటనలను నమోదు చేయలేదు లేదా పట్టించుకోలేదు.బాబర్ కుమార్తె గుల్‌బదన్ బేగంకు సంబంధించిన జోస్యంలో లెక్కలు తప్పాయి. "నక్షత్రాలు అనుకూలంగా లేవని కాణ్వా యుద్ధానికి వెళ్లకపోవడమే మంచిదని బాబర్‌కు జ్యోతిష్కుడు మొహమ్మద్ షరీఫ్ సూచించారు. ఇది విన్న సైన్యంలో ఆందోళన, నిరాశ ఏర్పడ్డాయి. అయితే బాబర్ వీటిని పట్టించుకోలేదు. యుద్ధం విషయంలో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు" అని హుమాయూన్ నామాలో రాశారు.

★★★

కాలజ్ఞానంలో ఉందో లేదో తెలీదు..!కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో వరుసగా కురుస్తున్న వర్షాలకు జగద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కూలిపోయింది. బ్రహ్మంగారి నివాస గృహం కూలిపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు అలసత్వం వహించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పీఠాధిపతి కోసం పోటీ పడుతున్న వారసులు ఆయన నివాస గృహాన్ని కాపాడుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠం అభివృద్ధి చేస్తున్నామన్న అధికారులు, ఆయన నివాస గృహం పట్ల అలసత్వం వహించడంతోనే ఇలా జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న నివాస గృహం కూలిపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని భక్తులు ఆరోపిస్తున్నారు.



# "భిక్షాటన రూపుమాపటం సాధ్యమేనా ?"

ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం– 2025' ను అమల్లోకి తెచ్చింది.అక్టోబర్ నెల 15న ఈ చట్టానికి రాష్ట్ర గవర్నర్ ఆమోద ముద్ర వేయగా, అదే నెల 27న జీవోను విడుదల చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి పేరిట గెజిట్‌లో ప్రచురితమైన జీవో ఎంఎస్ నంబర్ 58 ప్రకారం,ఇకపై రాష్ట్రంలో ఎవరూ భిక్షాటన చేయకూడదు.

ఈ చట్టం ద్వారా యాచనను తీవ్ర నేరంగా పరిగణిస్తూ కనీసం కడుపు నిండా తిండి తినలేని నిరు పేదలకు ఉపాధి, పునరావాసం కల్పించి, వ్యవస్థీకృత భిక్షాటనను నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఆ బ్రహ్మం గారి ఇల్లు కూలిపోయింది..

భిక్షాటన మాఫియాలా మారుతోంది. గతంలో యాచకులు ఎక్కడో గానీ కనపడేవారు కాదు.. ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నారు. కొంతమంది యాచకులు మాదకద్రవ్యాలకు, మద్యానికి బానిసలువుతున్నారు. ఫలితంగా వ్యవస్థీకృత నేరాలూ పెరుగుతున్నాయి. అందుకే ఈ నిర్ణయం. ఏపీలో ఇప్పటికే అమల్లో ఉన్న భిక్షాటన నియంత్రణ చట్టం (1977) లోని కొన్ని పదాల్లో తాజాగా ప్రభుత్వం మార్పులు చేసింది.

# కరెంట్ అఫైర్స్

1977 చట్టంలో ఉన్న 'లెప్పర్', 'ల్యూనాటిక్' అనే పదాలు కుష్టు వ్యాధిగ్రస్తులు, మానసిక సమస్యలు ఉన్నవారిని కించపరిచేలా ఉన్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ గతంలో సూచించింది.

ఈ నేపథ్యంలో ఆయా పదాలను తొలగించి లెప్పర్ బదులుగా కుష్టు వ్యాధి సోకిన వ్యక్తి. లూనాటిక్ బదులుగా మానసిక వ్యాధిగ్రస్తుడు అనే పదాలను చేర్చింది.

రాష్ట్రంలో యాచకులు, కేవలం భిక్షాటనపైనే జీవించే వాళ్లు మొత్తంగా ఎంతమంది ఉన్నారనే లెక్క రాష్ట్ర ప్రభుత్వ వర్గాల వద్ద కూడా లేదు. అయితే దేశంలోని ప్రధాన నగరాల్లో భిక్షాటనను నిరోధించేందుకు కృషి చేసే కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన 'స్మైల్ ప్రాజెక్ట్' అధికారులు మాత్రం ఏపీలో దాదాపు 10 వేల మంది వరకు యాచకులు ఉన్నారని అంచనా వేస్తున్నారు.ఆడ, మగ వారు కాకుండా హిజ్రాలను కూడా కలుపుకొంటే ఈ సంఖ్య మరో రెండు వేలకు పెరుగుతుంది. యాచకులను సీజనల్, అకేషనల్, ట్రెడిషనల్ అనే మూడు కేటగిరీలుగా చూడాలి. ఒకచోట పెద్ద పండుగలు, సంబరాలకు వేరే ఊళ్ల నుంచి వచ్చి యాచించుకునే వారు సీజనల్ బెగ్గర్స్. ఏదైనా పని ఉంటే చేసుకుంటూ, పనిలేని టైంలో పొట్టకూటి కోసం బెగ్గింగ్ చేసేవారు అకేషనల్ బెగ్గర్స్. ఇక ట్రెడిషనల్ బెగ్గర్స్ అంటే యాచించడమే వృత్తిగా జీవించే వాళ్లు. వీళ్ల సంఖ్యే ఎక్కువ. రాష్ట్రంలో సుమారు 6,700 మంది ట్రెడిషనల్ బెగ్గర్స్ ఉన్నట్టు అంచనా వేస్తున్నామని ఆయన వివరించారు.భిక్షాటనను నిరోధించేందుకు 2020లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ స్మైల్ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా యాచన విడిచిపెట్టే వారికి మూడు పూటలా ఉచిత భోజన సౌకర్యం, ఉచిత వసతి, వైద్య సౌకర్యంతో పాటు ఆసక్తి ఉన్న వారికి వివిధ ఉపాధి వృత్తుల్లో శిక్షణ ఇస్తామని అనిల్ వివరించారు.2023లో పైలట్ ప్రాజెక్ట్‌గా విజయవాడను ఎంపిక చేయగా, నగరంలో 1,860 మంది యాచకులు ఉన్నట్టు గుర్తించి ఇప్పటి వరకు 200 మందిని ఆ వృత్తి నుంచి మార్పించి, ఉపాధి అవకాశాలను కల్పించారు . ఏపీలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం– 2025' అమల్లోకి వచ్చి నెల దాటినా సంక్షేమ శాఖల అధికారుల వద్ద దానికి సంబంధించి కనీస సమాచారం లేదనట.మరి ఎంతవరకు ఈ చట్టం అమలౌతుందో చూడాలి .

★★★

# కడుపు నిండా తిన్నాక కూడా.. ఇంకా తినాలనిపిసోందా?



బరువు తగ్గాలనుకునే చాలామంది కొన్నిరోజులు 'డైట్' పాటిస్తారు.ఆకలి లేదా తినాలనే కోరిక కారణంగా దానిని బ్రేక్ చేస్తారు.డయాబెటిస్ లేదా ఇతర వ్యాధులున్నవారు ఆహారపు అలవాట్ల విషయంలో ఎదుర్కొంటున్న సమస్య కూడా ఈ ఆకలే.ఇంతకీ, ఈ ఆకలిని నియంత్రించడానికి ఏమైనా మార్గాలున్నాయా? దీనికోసం పోషకాహార నిపుణులు ఐదు మార్గాలు సూచిస్తున్నారు. ఆకలి అనేది శరీరం సహజ సంకేతం, కాబట్టి మనం దానిని ఎందుకు నియంత్రణలో ఉంచాలని కొంతమంది అనుకోవచ్చు. దీనికంటేముందు, మీరు రెండు రకాల ఆకలి గురించి తెలుసుకోవాలి.హోమియోస్టాటిక్ హంగర్, హెడోనిక్ ఎపిటైట్. హోమియోస్టాటిక్ హంగర్ అనేది మీ శరీరం నిజంగా ఆహారం లేదా కేలరీలు అవసరమైనప్పుడు సృష్టించే సహజ ఆకలి. ఉదాహరణకు, రాత్రంతా నిద్రపోయి దాదాపు 12 గంటలు తినకుండా ఉన్న తర్వాత, ఉదయం మీ కడుపులో ఖాళీగా అనిపించే అనుభూతి అది .

దీనికి విరుద్ధంగా, "హెడోనిక్ ఎపిటైట్ అంటే బాగా తిన్న తర్వాత లేదా తగినంత శక్తిని కలిగి ఉన్నప్పటికీ, రుచికరమైన ఆహారాన్ని తినాలనే కోరిక" అని అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనం తెలిపింది. హెడోనిక్ అంటే బిర్యానీ తిన్న తర్వాత ఐస్ క్రీం లేదా డెజర్ట్ తినాలని అనిపించడం. బరువు తగ్గాలనుకునే వారికి హోమియోస్టాటిక్, హెడోనిక్ ఆకలి రెండూ సమస్యే. ఈ ప్రక్రియలో కొన్ని హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కొన్ని హార్మోన్లు మీకు ఆకలిగా అనిపించేలా చేస్తాయి. మరికొన్ని మీరు తగినంత తిన్నప్పుడు, ఆపాల్సినప్పుడు మీకు తెలియజేస్తాయి.ఉదాహరణకు, గ్రెలిన్ అనేది మీరు ఆకలిగా ఉన్నప్పుడు మీ కడుపు ఉత్పత్తి చేసే హార్మోన్. మీ కడుపు ఖాళీగా ఉన్నప్పుడు, అది తినడానికి సమయం ఆసన్నమైందని మీ మెదడుకు సంకేతం ఇస్తుంది. అదేవిధంగా, లెప్టిన్ అనే హార్మోన్ ఆకలిని నియంత్రిస్తుంది, 'నిండిన అనుభూతి'ని ఇస్తుంది. అయితే, ఊబకాయంతో బాధపడుతున్నవారు లెప్టిన్ నిరోధకతను కలిగి ఉండవచ్చు. ఇది ఆకలిగా అనిపించడానికి, ఎక్కువగా తినడానికి దారితీస్తుంది. ఇంకో ఉదాహరణ ఇన్సులిన్. ఊబకాయం లేదా మధుమేహం ఉన్నవారికి ఆకలి పెరుగుతుంది. కారణం వారి ఇన్సులిన్ నిరోధకత. శరీరం తగినంత ఆహారం తీసుకున్నప్పటికీ, వారు కడుపు నిండిన అనుభూతి లేకుండా ఎక్కువగా తింటారు. అందుకే బరువు తగ్గడానికి ఆకలిని నియంత్రించడం చాలా ముఖ్యం. దీనికోసం నిపుణులు ఐదు మార్గాలను సూచించారు.

ఒక అధ్యయనం ప్రకారం, రాత్రిపూట తగినంత నిద్ర లేకపోతే(ఆరు గంటల కంటే తక్కువ), మీ ఆకలి, కేలరీలు తీసుకోవడం మరుసటి రోజు పెరుగుతుంది. 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల ఆరోగ్యానికి ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆధారాలు ఉన్నాయి. ముఖ్యంగా, తగినంత నిద్ర



## అవగాహన

లేకపోవడం స్థూలకాయానికి ఒక ప్రధాన కారణమని కూడా అధ్యయనం పేర్కొంది. అదేవిధంగా, రాత్రిపూట తక్కువ నిద్రపోయేవారు ఎక్కువ స్నాక్స్, జంక్ ఫుడ్ తీసుకుంటారని, ఇది అధిక కేలరీల వినియోగానికి దారితీస్తుందని మరొక అధ్యయనం సూచిస్తుంది. "తగినంత నిద్ర రాని వారి శరీరంలో గ్రెలిన్, లెప్టిన్ అనే హార్మోన్లలో అసమతుల్యత ఉంటుంది. ఇది ఆకలిని పెంచుతుంది. ముఖ్యంగా హెడోనిక్ ఆపిటైట్. రాత్రికి 7 నుంచి 8 గంటల మంచి నిద్ర పొందడం వల్ల మీ ఆకలిని కొంతవరకు నియంత్రించవచ్చు.

కొన్ని అధ్యయనాలు ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల 'సంతృప్తి' అనే భావన పెరుగుతుందని, తద్వారా కేలరీల తీసుకోవడం తగ్గుతుందని, ప్రోటీన్ ఆహారాలు శరీర కొవ్వు స్థాయిలు, బరువును తగ్గించడంలో కూడా సహాయపడతాయని సూచిస్తున్నాయి.

ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల హార్మోన్ల ఉత్పత్తి (జీఎల్పీ-1, పీవైవై, సీసీకే వంటివి) ప్రేరేపిస్తుందని కూడా ఒక అధ్యయనం పేర్కొంది. ఇవి 'సంతృప్తి' అనే భావనను అందిస్తాయి. మెదడు ఆకలిని తగ్గించమని సూచిస్తుంది. "గుడ్లు, చేపలు, పౌల్ట్రీ, చిక్కుళ్ళు, బాదం వంటి గింజలు వంటి ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ ఆకలిని తగ్గించడంలో మీకు సహాయపడతాయి. అదేవిధంగా, గుడ్లు, పాలు, పనీర్, కొబ్బరి, మాంసాహారాలలోని ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా 'సంతృప్తి' అనే భావనను అందిస్తాయి. బరువు తగ్గడంలో సహాయపడతాయి.

ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల ఊబకాయం, సంబంధిత దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. "దీనికి కారణం ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు ఆకలిని తగ్గిస్తాయి. ఉదాహరణకు, మీరు ఒకటి లేదా రెండు యాపిల్స్ తింటే మీ శరీరం 'నిండిన' అనుభూతి చెందుతారు. కానీ, మీరు 5 యాపిల్స్ పానీయాన్ని తాగితే, మీ కడుపులో భోజనం చేయడానికి స్థలం ఉంటుంది

కొన్ని అధ్యయనాలు తీవ్రమైన ఒత్తిడికి, పెరిగే గ్రెలిన్ స్థాయిలకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని చూపిస్తున్నాయి.

గ్రెలిన్ ఆకలిని, ఎక్కువ తినాలనే కోరికను పెంచుతుందని, ముఖ్యంగా ఊబకాయం ఉన్నవారిలో ఒత్తిడి అనేది గ్రెలిన్ స్థాయిలను మరింత వేగంగా పెంచుతుందని, దీనివల్ల బరువు పెరుగుతుంటారని ఒక అధ్యయనం సూచిస్తుంది.

ముఖ్యంగా మహిళల్లో ఒత్తిడి అనేది లెప్టిన్ హార్మోన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఒత్తిడితో బాధపడుతున్న మహిళలు కేలరీలు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, చక్కెర, సోడియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటారని, ఇది ఊబకాయానికి దారితీస్తుందని మరొక అధ్యయనం పేర్కొంది.

భోజనానికి ముందు నీరు తాగడం వల్ల మనం తినే ఆహారం పరిమాణం తగ్గుతుంది. మన ఆకలిని నియంత్రించవచ్చు. ఉదాహరణకు, తినడానికి 30 నిమిషాల ముందు 400-500 ఎంఎల్ నీరు తాగడం సహాయపడుతుందని ఒక అధ్యయనం సూచిస్తుంది.ఈ పద్ధతి ఊబకాయం లేనివారిలో ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుండగా, అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారిలో అస్పష్టంగా ఉందని అధ్యయనం పేర్కొంది.మీరు ప్రతిరోజూ సరిపడా నీరు తాగకపోతే, అధిక బరువును తగ్గించలేరు. అలా నీరు తాగడం వల్ల శరీరం నుంచి వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి, ఆకలి బాధలను నియంత్రిస్తాయి.

★★★

## యువత తెలుసుకో
## నిన్ను నువ్వు మలుచుకో



# మాటే మంత్రం ?

వాక్కు:

మాటల చేత దేవతలు మన్ననచేసి వరమ్ములీయరే

మాటల చేత భూపతులు మన్ననచేసి ధనమ్ములీయరే

మాటల చేత కామినులు మన్ననచేసి సుఖమ్ములీయరే

మాటలు నేర్వకున్న అవమానము న్యూనము మానభంగమున్

వ్యక్తిత్వ వికాసానికి మంచి వాక్కు దోహదపడుతుంది. మాట మనిషిని జంతుకోటి నుండి వేరుచేస్తుంది. మనిషికి దేవుడిచ్చిన వరం మాట. పశుపక్ష్యాదులకు, క్రిమికీటకాదులకు, మరేతర ప్రాణికి లేని వరం మాట. మన సారం మన మాటలేనని వేదం చెబుతుంది. కావున మాటలను బంగారంగా భావన చేయాలి.

వాగ్ధి సర్వస్య కారణం:

జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ జిహ్వాగ్రే మిత్ర బాంధవా:

జిహ్వాగ్రే బంధనం ప్రాప్తి: జిహ్వాగ్రే మరణం ధ్రువమ్

నాలుక అనగా మాట అని అర్థం. మాట్లాడే విధానం తెలియకపోతే ఎదుటివాళ్ళను బాధించినవాళ్ళమే అవుతాము. జీవితంలో ఒక మనిషి ఉత్థానపతనాలకు మాటలే కీలకం అవుతాయి.

# వ్యక్తిత వికాసం

చురుకైన నాలుక పదునైన కత్తిలాంటిది. మాటలు గాల్లో కలిసిపోవు. ఎదుటివారి గుండెల్లో బాకులై, శూలాలై గుచ్చుకుంటాయి. స్నేహాలు సెలవంటూ వీడిపోతాయి. రక్త సంబంధాలు తెలిపోతాయి. కాబట్టి ఆలోచించి మాట్లాడాలి. మూర్ఖుడు మాట్లాడి ఆలోచిస్తాడు. తెలివైనవాడు ఆలోచించి మాట్లాడతాడు. మాట్లాడి ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

తమ కాళ్ళ మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. మాటల మూలంగా మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు. మాట మనిషికి బానిస. నోటి నుండి బయటకు వెలువడనంత వరకు 9. బయటకు వచ్చిన తరువాత మాటకు మనము బానిసగా ఉండాలి. మాటను వెనక్కి తీసుకోలేం. అందుకే భగవంతుడు నాలుకకు రెండు తాళాలు వేశాడు. పెదవులతో బంధించడం, పళ్ళతో కట్టివేయడం. అయినా అది వాటిని ఛేదించుకుని తన పని తాను చేసి మనుషుల్ని హీనులను, అల్పులనుగా చేస్తుంది.

మాట మంగళకరంగా ఉండాలి. మాటలో ఎక్కడా అశ్లీలంగానీ, అమంగళం కానీ దొర్లకూడదని పెద్దలంటారు. అప్రాచ్యపు మాట దొర్లితే మూడుసార్లు నోరు కడుక్కోవాలని బౌద్ధం చెబుతుంది. ఉదయం లేస్తూనే మనిషి దంతధావనంతో నోటిని శుభ్రం చేసుకుంటాడు. నోటి దుర్వాసన పోగొట్టుకోవడం కోసం. ఇది బాహ్య శుభ్రత. మరి అదే నోటితో అసహ్యకరంగా ఇతరులను నిందించి నానా దుర్భాషలాడితే ఏం ప్రయోజనం?

పెదవి దాటితే పృథివి దాటుతుంది. సాధారణంగా జిహ్వకు వృధాగా మాట్లాడే అలవాటు ఎక్కువగా ఉంటుంది. ఆ సందర్భంలోనే అబద్ధం చెప్పే ప్రమాదం ఉంది. కాబట్టి వ్యర్థ సంభాషణ చేయరాదని పెద్దలంటారు. హితంగా, మితంగా మాట్లాడుతూ వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవాలి.

**త్రిదండాన్ని అలవర్చుకోవాలి. త్రిదండ మనగా 1. మృదు మధురంగా మాట్లాడడం, 2. వ్యర్థ సంభాషణల్ని త్యజించడం, 3. మన మాటలతో ఇతరుల్ని నొప్పించకపోవడం.**

హనుమంతుడు వాక్య కోవిదుడు:

హనుమంతుడు వాక్య కోవిదుడు. అతని మాటలు విని శ్రీరామచంద్రుడు ఆశ్చర్యపోతాడు. లక్ష్మణునితో ఇలా అంటాడు. ''ఈ మాటలను బట్టి ఈ వ్యక్తి వేదవేదాంగాలను క్షుణ్ణంగా చదివాడని, ఎన్నో విజ్ఞాన విజ్ఞాన విషయాలను గ్రహించాడని తెలుస్తుంది. ఇతని మాటల్లో ఎక్కడా అపశబ్దంగాని, నాన్చినాన్చి సాగదీయడంగాని లేదు. అలాగని అతిక్లుప్తత, అస్పష్టత లేదు. అనవసరాలు, అప్రస్తుతాలు లేవు. ఇలా మాట్లాడితే శత్రువైన లొంగిపోవాల్సిందే. ఇటువంటివానిని మంత్రిగా, దూతగా పొందిన పాలకుడు భాగ్యవంతుడు'' అని కొనియాడాడు. అంటే మాటలు విజ్ఞానదాయకంగా, ఉచ్చారణ దోషం లేకుండా, సాగదీయకుండా, అనవసరాలు అప్రస్తుతాలు లేకుండా ఉండాలని భావం.

వాగ్భూషణం భూషణం. దేవుడు వరంగా ఇచ్చిన వాక్కును 'నగ'లాగా ఉపయోగించాలే తప్ప, ఎదుటివారిలో 'సెగ' రేపే విధంగా ప్రయోగించకూడదు. యద్భావం తద్భవతి. మనం మనసులో ఏది కాంక్షిస్తామో అదే మాటల రూపంలో బహిర్గతమౌతుంది. ఎల్లప్పుడు శుభాన్నే కాంక్షిస్తే, మధురమైన వాక్కు మన నుంచి వెలువడుతుంది. దృష్టిని బట్టి సృష్టి. కొన్ని దైవసంబంధమైన సుగుణాలను అలవర్చుకుంటే వాక్కు మధురంగా రూపాంతరం చెందుతుంది. క్షమను పాటించిన మనిషి స్థితప్రజ్ఞుడుగా మారగలడు. సాత్వికత వలన మనసునందు ఓర్పు, ప్రేమ ఉదయించి వాక్కు మధురమవుతుంది. దైవత్వం అలవర్చుకున్న మనిషి పలుకులు శక్తిమంతంగాను, మధురంగాను ఉండి చిరస్థాయిగా చిలచిపోతాయి. జీసస్, గౌతమబుద్ధ వంటి ప్రవక్తలెందరో దీనికి నిదర్శనం. సత్సాంగత్యం, సద్గ్రంథ పఠనం ద్వారా సద్భావాలు ఏర్పడతాయి. విశ్లేషణాశక్తిని పెంచుకోవడం, కోర్కెలకు కళ్లెం వేయడం ద్వారా మాటలపై నిగ్రహం అలవర్చుకోవచ్చు.

మౌనం అలంకారం:కొన్ని సమయాల్లో మౌనాన్ని కలిగివుండడం కూడా అలంకారమే. మౌనమంటే మాట్లాడడానికి అవకాశం ఉన్నా మాట్లాడకుండా ఉండడం. దీనికి నిగ్రహం కావాలి. ★★★★

# ఊడలమర్రి ఉపన్యాసాలు

## తుఫాన్ను ఆపుతాం !



విక్రమార్కుడు ఉడల మరి) చేరుకునే సరికి, అక్కడ భేతాళుడు లేదని తెలిసి నీరసపడి పోయాడు

ఎక్కడికెళ్తుంటాడు అని ఆరాతీస్తే, సముద్రపు ఒడ్డు దగ్గరకెళ్ళాడని తెలిసింది

‘అసలే తుఫాను వస్తోందని అందరూ ఇళ్ళు వదిలి బయటకు రాకుండా బిక్కు బిక్క మని గడుపుతుంటే, సముద్రం దగ్గర ఈ భేతాళుడికి ఏం పని “అని మనసులో అనుకుంటు సముద్రం వైపు నడిచాడు విక్ర మార్కుడు

విక్రమార్కుడు సముద్రం దగ్గరు చేరుకునే సరికి, భేతాళుడు బస్కీలు తీస్తూ కనపడ్డాడు.

భేతాళా. ఏమిటి ఈ వేళప్పుడు ఈ బస్కీలు , వ్యాయామాలు.. నీకుగాని పిచ్చిగాని పట్టిందా “ అంటూ కసిరినంత పని చేసాడు విక్రమార్కుడు

‘ నీకు తెలియదు విక్రమార్క వాడిని ఆపాలంటే అమాత్రం వ్యాయామం చెయ్యాలి..! అంతూ మరో సరి భస్కీలు తియటం మొదలు పెట్టాడు

# భేతాళ భారతం

" వాడిని ఆపాలా? ఎవడు వాడు, అయినా ఈవేళ అప్పుడు ఎందుకు వస్తున్నాడు , అసలే తుఫాను వచ్చేటట్టు ఉంది ..అయినా నాకు .. చెపితే నేను సైన్యాన్ని పంపేవాడిని కదా.. "అంటూ తన ఒరలోని కత్తిని బయటకు తీసి, అటూ ఇటూ చూడసాగాడు, ఎవరన్నా శత్రువులు వస్తున్నారేమో అని

కనుచూపు మేరలో ఒక్క మనిషి కాదు కదా, ఒక్క పిట్ట కూడా కనపడ లేదు.

వర్షం మాత్రం చిన్నగా మొదలయ్యింది

విక్రమార్కుడికి ఏమి అర్ధం కాలా, "భేతళ ఇక్కడ ఎవ్వరు లేరు , వర్షం మొదలయ్యింది , పద పోదాం అన్నాడు

"అదే విక్రమార్క .. వర్షంతో పాటు వస్తుంది తూఫాను.. "

"వర్షం తో పాటు తుఫాను కాదు ..తుఫాను వల్ల వర్షం వస్తోంది " సరిచేసాడు విక్రమార్కుదు

" ఏదో ఒకటి ..దాన్నే నేను ఆపాలి.. వుండు ఓ క్షణం అంటూ సమాయుత్తం అయ్యాడు భేతాళుడు

'తుఫానునా నువ్వు ఆపబోయేది.." భేతాళుడి మాటలకు ఆశ్చర్య పోయాడు విక్రమార్కుడు

'ఆవును విక్రమార్కా .. "అంటూ సముద్రం" లోపలికి వెళ్ళబోయాడు భేతాళుడు

విక్ర మార్కుడు ఆశ్చర్యం లోనుంచి తేరుకుని " భేతాళ . అగు ఏమిటి పిచ్చిపని .. తుఫాన్ ని ఆపటమేమిటి.. నీకేమన్నా పిచ్చి పట్టిందా.." అంటూ భేతాళుడి వెంట పడ్డాడు.

" మీ మనుషులు తుఫానుని ఆపంగా లేనిది నేను ఆపలేనా.. 'నన్ను వారించకు విక్ర మార్కా " అంటూ మరింత ముందుకు పోబోయాడు భేతాళుడు

విక్రమార్కుడు ఒక్క ఉదుటన ముందుకెళ్ళి భేతాళుడి జబ్బ పట్టుకుని సముద్రం నుండి బయటకు ఈడ్చు కొచ్చాడు

" ఎందుకు విక్రమార్కా నన్ను అపుతున్నావు ..మీ మనుషులకన్నా నేను తీసి పోయానా .." అంటూ అరిచాడు భేతాళుడు

" భేతాళా నీకు పిచ్చి ముదిరింది ..మనుషులేమిట్ ..తుఫానుని ఆపటం ఏమిటి " ఎవరు చెప్పారు నీకు అంటూ అడిగాడు విక్రమార్కుడు

" ఒకరు చెప్పేదేమిటి ..నేనెన్ చూసాను మీ తెలుగు టి వి ఛానళ్లలో మీ మంత్రిగారు తుఫాను రాకుండా దాన్ని పాట్టుకుని గిర గిరా తిప్పి సముద్రం లోకి విసిరి కొట్టాడట

."ఎదో చెప్పుకుపోతున్నాడు భేతాళుడు

భేతాళుడు చెప్పేదేమిటో అర్ధం చేసుకోవటానికి ఓ నిమిషం పట్టింది విక్రమార్కుడికి .అర్ధం అయ్యిన తరువాత పగలబడి నవ్వటం మొదలు పెట్టాడు విక్రమార్కుడు

"ఎందుకలా నవ్వుతున్నావు .." నన్ను చూస్తే నవ్వొస్తోందా " అంటూ భేతాళుడు విసుక్కున్నాడు

" లేదు భేతాళ ..నీ అమాయకత్వం చూసి నవ్వొచ్చింది "

" అమాయకత్వమా .... నేది అమాయకత్వం ..నా శకతి ఏమిటో నీకు తెలుసు కద్దా .."

" తెలుసు తెలియకే .. కాకపోతే బుద్దే లేదు నీకు " అన్నాడు విక్రమార్కుడు చిరు కోపం ప్రదర్శిస్తూ

"నాకు బుద్ధి లేదా .."

" లేకపోతే ఏమిటి ఎవడో ఎదో టివి ఛానల్ లో ఎదో చెప్పాడట ..నువ్వు తాన అంటే తందానా అని తుఫానుని ఆపతానిఉకి బయలుదేరావు .."

" అంత ఎ అది నిజం కాదా..."

"ఓరి అమాయకుడా ..రాజకీయ నాయకులు వంద చెపుతారు ..అన్ని నిజాలేందుకు అవుతాయి "


" మరి ఇంత అబద్దమా "ఆశ్చర్య పోయాడు భేతాళుడు

" వినే వాడు వేదవ్ అయితే చెప్పేవాడువ్ ఎదంతి అన్నట్టు ...ప్రజలు అమాయకులయితే ఎన్నైనా చెపుతారు ..మొన్నటికి మొన్న ఎండా కలం లో ఎండలను తగ్గిస్తున్నాము అని చెప్పారు ...ఇప్పుడు తుఫానుని అపుతున్నారు "

"ఏమిటి విక్రమార్క ..మీ మనుషులు మరి ఇంత అమాయకులా "

" అమాయకులు ఏమికాదు ..విన్నట్టు నటిస్తారు ...విని విని క్షివరకు ఎన్నికల్లో ఓడిస్తారు ..అది తెలియక మేమే మేదావుక్లం అని ఏవేవో బూటకపు మాటలు చెపుతుంటారు రాజకీయ నాయకులు ...నిజానికి వాళ్ళు అమాయకులు ..సరే దానికేమి గాని ..వెళ్దాం పదా వర్షం ఎక్కువయ్యింది " అంటూ భేతాళుడి తో కలిసి విక్రమార్కుడి ఇంటి దారి పట్టాడు

★★★




# "పద్మావతి "

కథ మొత్తం రాధా (రాధాకృష్ణ) ఉత్తమ పురుషలో చెప్పడం జరిగింది. అతను, పద్మావతిల బాల్య స్నేహంతో నవల మొదలవుతుంది. రాధా తన బాల్యాన్ని ఎంతో హాయిగా, అల్లరిగా గడుపుతుంటాడు తన స్నేహితులతో కలిసి. వాళ్ల నాన్న ప్రభుత్వోద్యోగి. వారింటి పక్కనే కాలం చేసిన జమీందారు గారి బంగళా వుంటుంది. ఐతే ఆ కుటుంబం మద్రాసు పట్టణంలో పిల్లల చదువుల కోసం నివసిస్తూ, అప్పుడప్పుడూ సెలవుల కోసం ఈ ఊరు వస్తుంటారు. అలా వచ్చినప్పుడు రాధాకి పద్మావతితో, ఆమె ఇద్దరు అన్నలతో స్నేహం ఏర్పడుతుంది. పద్మావతి ఎంతో స్థైర్యమైన పిల్ల. తన మీద ఎవరి ఆధిపత్యాన్ని సహించదు. మగ పిల్లలతో సమానంగా దూకుడుని చూపిస్తుంటుంది. అప్పటి (వందేళ్ల క్రితం) ఆచారం ప్రకారం ఆ పసితనంలోనే పద్మావతికి న్యాయమూర్తి అనే పాతికేళ్ల ఆమె మేనమామకిచ్చి పెళ్లి చేస్తారు. అతను ఇంకా ఇంగ్లాండులో చదువుకుంటూ వుంటాడు. ఆ పెళ్లిని రాధా కూడా ఒక వేడుకగానే భావిస్తాడు. పెళ్లయ్యాక పద్మావతి కుటుంబం మద్రాసు వెళ్లిపోతారు.

లోయర్ సెకండరీ అనంతరం హయ్యర్ సెకండరీ చదువు కోసం రాధా ఆ ఊరు విడిచి ఏలూరు వెళ్లిన మూడు నెలల్లోనే కొత్త ఊరు, కొత్త స్కూలు, కొత్త స్నేహితుల హడవిడిలో పద్మావతి

విషయం మరిచిపోతాడు. ఆ తరువాత ఏడేళ్లల్లో అతను మద్రాసు వెళ్లి బీఏ పూర్తి చేస్తాడు. చదువు తరువాత అతనికి ఏదైనా నౌకరీ చేయడం బానిసత్వంగా అనిపిస్తుంది. ఆ నాటి స్వాతంత్రోద్యమ కాలంలోని ఉడుకు రక్తపు యువకుల్లానే అతను తిలక్, గోఖలే, బిపిన్ చంద్ర పాల్ వంటి నాయకుల్ని ఆదర్శంగా తీసుకున్నాడు. సమాజానికి ఏదైనా చేయాలనుకుంటాడు. ఆ తరుణంలో పద్మావతి మళ్లీ తన కుటుంబంతో సహా వస్తుంది. యుక్త వయస్కురాలైన పద్మావతి అసాధారాణ సౌందర్యంతో, ఆత్మ విశ్వాసంతో కనిపిస్తుంది. వారిద్ద రి మధ్య మళ్లీ ఒక గాఢమైన స్నేహం మొదలవుతుంది. ఒకరి పట్ల మరొకరికి అనురక్తి, ఆకర్షణ, ప్రేమ పెరుగుతుంటుంది. పద్మావతి మీద అతనికి విపరీతమైన మోహంతో సమానమైన గౌరవం ఏర్పడ్తుంది. ఆ సమయంలో వాళ్లిద్దరూ రోజూ కలిసి తమవైన అన్ని భావోద్వేగాల్ని పంచుకుంటారు.

దేశ సేవకి అంకితం కావాలనుకున్న రాధా పూనా వెళ్లి “సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ”లో చేరతాడు. (ఈ సొసైటీని 1905లో గోపాలకృష్ణ గోఖలే స్థాపించారు. నవలలోనీ ఈ సంఘటన నాటికి కాంగ్రెస్ ఇంకా బలపడలేదు. గాంధీగారు ఇంకా పిక్చర్లోకి రాలేదు) రెండేళ్లు అక్కడుండి తన తండ్రిగారి అనారోగ్యం కారణంగా తమ ఊరు వస్తాడు. అక్కడికి మళ్లీ పద్మావతి తన భర్త న్యాయమూర్తి తో సహా మొత్తం కుటుంబంతో వస్తుంది. పద్మావతి భర్త పట్ల చాలా శ్రద్ధాసక్తులతో కనిపిస్తుంది. న్యాయమూర్తి మద్రాసు వెళ్లాక వాళ్లిద్దరూ మాట్లాడుకుంటారు. రాధా ఆమెని తెగించి తనతో రమ్మంటాడు. ప్రేమసా హసాన్నిస్తుందనుకుం టాడతను. సంఘాన్ని ఎదిరిద్దామంటాడు. పద్మావతికి అతని పట్ల ప్రేమ వున్నా వైవాహిక బంధం విడిచి రానంటుంది. మొదట ప్రేమ వున్నా చీకటి గదుల్లోనూ, వంట ఇళ్లల్లోనూ ప్రేమ ఊపిరాడక చచ్చిపోతుందంటుంది. ఆమె తన భర్త న్యాయమూర్తితో కాపురానికి సిద్ధమైనందుకు రాధాకి కోపం వస్తుంది. అతను ఆమె పట్ల ఆగ్రహంతో, విరక్తి భావంతో, నిరాశలో వుండగా తండ్రి కుదిర్చిన పెళ్లి చేసుకొంటాడు. వెంటనే గోఖలేగారు అతన్ని ఇంగ్లాండుకి తీసుకెళ్లి పోతారు.

ఇంగ్లాండులో రాధా గోఖలేగారి నేతృత్వంలో దేశోపకారం కోసం పని చేస్తాడు. అక్కడ ఐదేళ్లు వుంటాడు. పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తాడు. తిరిగి ఇండియా వచ్చాక అతను మద్రాసులో మళ్లీ పద్మావతిని కలుస్తాడు. అతని భార్య శకుంతలని

# మన "కథా"నాయికలు


తీసుకొని మామగారు దిగుతాడు. తన కూతురిని కాపురానికి స్వీకరించమని ప్రాధేయపడతాడు. ఎలాగోలా రెండు నెలల వరకు సర్దుకోమని చెబుతాడు. పద్మావతికి అతనికి మళ్లీ పాత కథే మొదలవుతుంది. ఆమె భర్త న్యాయమూర్తి ఆమెని పూర్తిగా నమ్ముతాడు. అతను నిజానికి ఆమెని ఎంతగానో ప్రేమిస్తాడు. ఆమె కోరిక మీద భౌతిక దూరం పాటిస్తుంటాడు. అతను వీరిని ఏ మాత్రం అనుమానించడు. రాధా ఆమెని ఎంతగానో బతిమిలాడతాడు తనతో వచ్చేయమని. కానీ ఆమె రాధా భార్యకి అన్యాయం జరుగుతుందని, న్యాయమూర్తికి అసాధారణ పరపతి వున్నదని, అతను హాని చేయగలడని చెప్పి రానంటుంది.

ఒక పక్క రాధా మామగారు తన కూతురిని కాపురానికి తీసుకోమని వత్తిడి తెస్తుండగా రాధా, పద్మావతిల ప్రేమ వ్యవహారం న్యాయపతి ముందు బట్టబయలైపోతుంది. రాధా వెనక్కి తగ్గకుండా ఆమె తనని ప్రేమిస్తున్నందున తనతో పంపమని న్యాయమూర్తితో ఘర్షణ పడతాడు. కానీ పద్మావతి అతనితో రావడానికి తిరస్కరిస్తుంది. మళ్లీ ఎడబాటు. మూడేళ్లు దేశాటన చేసి వచ్చిన అనంతరం భార్యతో కాపురం మొదలుపెట్టిన రాధా ఇద్దరు పిల్లలకు తండ్రి అవుతాడు. పద్మావతిని బలవంతంగా న్యాయమూర్తి దూర దేశాలు తీసుకెళ్లి పోతాడు. ఆమె మీద ఎన్నో ఆంక్షలు పెడతాడు. పద్మావతి కూడా ఇద్దరు పిల్లల తల్లి అవుతుంది.

ఒకసారి అనుకోకుండా మలబారు ప్రాంతంలో వాళ్లిద్దరూ మళ్లీ కలుస్తారు. మాట్లాడుకుంటారు. విడిపోతారు. ఆ సంగతి న్యాయమూర్తికి తెలిసి రాధాని అరెస్టు చేయించడానికి ఏర్పాట్లు చేస్తాడు. రాధాని రక్షించడానికి ఆమె ప్రాణత్యాగం చేస్తుంది. “మనిద్దరం కలిసి ఆమెని చంపాము” అని న్యాయమూర్తి దుఃఖించడంతో నవల ముగుస్తుంది.

★’★★★

# నవ్వండి ప్లీజ్







శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**






## వార్తల్లో వ్యక్తి



# జోహ్రాన్ మమ్దానీ

న్యూయార్క్ నగర్ మేయర్‌గా భారత సంతతి వ్యక్తి, 34 ఏళ్ల జోహ్రాన్ క్వామే మమ్దాని ఎన్నికయ్యారు.1892 తర్వాత ఈ నగరానికి మేయర్ అయినవారిలో అతి పిన్నవయస్కుడిగానే కాక, తొలి ముస్లిం మేయర్ కూడా ఆయనే.అలాగే ఆఫ్రికాలో పుట్టి, న్యూయార్క్ మేయర్ పదవి చేపట్టిన తొలి వ్యక్తిగా కూడా మమ్దాని రికార్డులకెక్కారు.

న్యూయార్క్ సిటీ మేయర్ పదవికి పోటీ చేసేందుకు డెమొక్రటిక్ అభ్యర్థి కోసం జరిగిన ప్రాథమిక ఎన్నికల్లో ఆండ్రూ క్యువోమోను ఈ ఏడాది జూన్‌లో ఓడించారు మమ్దానీ. జోహ్రాన్ క్వామే మమ్దానీ (జననం అక్టోబర్ 18,1991) ఒక అమెరికన్ రాజకీయవేత్త, ఆయన 2021 నుండి క్వీన్స్‌లో ఉన్న 36వ జిల్లా నుండి న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యుడిగా పనిచేశాడు. 2024లో, 2025 మేయర్ ఎన్నికలలో న్యూయార్క్ నగర మేయర్ కోసం తన అభ్యర్థిత్వాన్ని మమ్దానీ ప్రకటించాడు. డెమొక్రాటిక్ పార్టీ, డెమొక్రాట్ సోషలిస్ట్స్ ఆఫ్ అమెరికా సభ్యుడు అయిన ఆయన 2025 ఎన్నికలలో న్యూయార్క్ నగర మేయర్ కోసం డెమొక్రాటికల్ నామినీగా భావిస్తున్నారు.

విద్యావేత్త మహమూద్ మమ్దానీ, చిత్రనిర్మాత మీరా నాయర్ కుమారుడు, మమ్దానీ ఉగాండా జన్మించి, కొంతకాలం దక్షిణాఫ్రికాలో నివసించాడు. అతను ఏడు సంవత్సరాల వయస్సులో యునైటెడ్ స్టేట్స్‌కు వలస వచ్చి న్యూయార్క్ నగరంలో స్థిరపడ్డాడు. బ్రోంక్స్

# వార్తల్లో వ్యక్తి



హై స్కూల్ ఆఫ్ సైన్స్ నుండి పట్టభద్రుడైన తరువాత, మమ్దానీ బౌడోయిన్ కళాశాల నుండి ఆఫ్రికానా స్టడీస్లో బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. రాజకీయాల్లోకి రాకముందు హౌసింగ్ కౌన్సిలర్, హిప్–హాప్ సంగీతకారుడిగా పనిచేశాడు. నాలుగు సార్లు న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన అరవెల్లా సిమోటాస్ను ఓడించిన తరువాత, 2020లో న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీకి మొదటిసారిగా ఎన్నికయ్యాడు, అప్పటి నుండి ఎటువంటి వ్యతిరేకత లేకుండా తిరిగి ఎన్నికయ్యాడు.

2024లో, 2025 మేయర్ ఎన్నికలలో న్యూయార్క్ నగర మేయర్ కోసం తన అభ్యర్థిత్వాన్ని మమ్దానీ ప్రకటించాడు. అతని ప్రచార వేదికలో ఉచిత బస్సు ప్రయాణం, ప్రజా పిల్లల సంరక్షణ, నగర యాజమాన్యంలోని కిరాణా దుకాణాలు, అద్దె–స్థిరీకరించిన ఇల్లులు, అద్దె ఫ్రీజ్, సరసమైన సామాజిక గృహ యూనిట్లను నిర్మించడం వంటివి ఉన్నాయి.అతను ఇజ్రాయెల్ యొక్క విమర్శకుడు. డెమొక్రాటిక్ ప్రాధమిక ప్రచారం సమయంలో, బెర్నీ సాండర్స్, అలెగ్జాండ్రియా ఒకాసియో–కోర్టెజ్ సహా ప్రముఖ ప్రగతిశీల రాజకీయ నాయకుల నుండి మమ్దానీ అనేక ఆమోదాలను అందుకున్నాడు. జూన్ 24, 2025 ప్రాధమిక ఎన్నికలలో, ఆండ్రూ క్యూమో ఓడిపోవడంతో మమ్దానీ డెమొక్రాటిక్ అభ్యర్థిగా ప్రతిపాదించబడ్డాడు.★★★

కొత్త సీరియల్

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?



కొండగుంట వెంకటేష్.

## జరిగిన కధ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను స్మిత ఓదారుస్తుంది .హోం మినిస్టరుచిదమబరం కూతురు తప్పిపోతుంది .ఆమె ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నం చేస్తుంటారు .ఆమెలాగే మేఘమాలా ఉండటం తో ఆశ్చర్యపోతారు .విశాల్ మేఘమాల విషయం కనుగొనాలని ప్రయత్నిస్తుంటాడు .మంత్రి పి ఏ ని చంపేస్తారు శత్రువులు .లండన్లో ఉన్న మేఘమాల హోం మినిస్టర్ కూతుర్ ఒక్కరేనా అని నిరుపించాతానికి బయలుదేరతాడు విశాల్

**ఇక చదవండి**

ఆ తరువాత వాళ్ళ ప్రయాణం నిరాటంకంగా సాగింది. అంతకుముందు అనుసరిస్తున్న కారు ఎక్కడ కనిపించలేదు. దాదాపు నాలుగు గంటలు ఏకదాటిగా ప్రయాణం చేశారు. సాయంత్రం ఆరుగంటలకు గ్వాలియర్ చేరుకున్నారు. అక్కడ నుంచి న్యూఢిల్లీ దాదాపు 339 కిలోమీటర్లు. ఆగకుండ వెళ్ళాలని ఉంది విశాల్ కు. కాని మేఘమాల బాగా అలసిపోయింది. మానసీకంగా శారీరకంగా అలసిపోయింది. కొంచంసేపు విశ్రాంతి తీసుకుంటే కాని ప్రయాణం చేసే పరిస్థితిలో లేదామే.

అందుకే ఒక హోటల్ లో రూమ్ తీసుకున్నాడు. ఆ రోజు రాత్రి పడుకుని మరుసటి రోజు ఉదయం బయలుదేరాలని నిశ్చయించుకున్నారు. రూమ్ లోకి వచ్చినవెంటనే పడుకుంది మేఘమాల. క్షణంలో గాఢనిద్రలోకి జారుకుంది. విశాల్ మాత్రం పడుకోలేదు. ఇంకా అతనికి నమ్మకం కలగటంలేదు. తమను ఫాలో అయిన కారు ఏమైందో అని అతను ఆలోచిస్తున్నాడు. ఒక వేళ రహస్యంగా తమ వెనుక వచ్చారా అని

అనుమానపడుతున్నాడు. అందుకే స్థిమితంగా ఉండలేకపోయాడు. కిటికి లోంచి బయటకు చూశాడు. హోటల్ ఎంట్రన్స్ కనిపిస్తోంది. లోపల పార్కింగ్ స్పేస్ లో చాల కార్లు పార్క్ చేసి ఉన్నాయి. వాటిలో అనుమానించే వాహనం కనిపించలేదు.

అయిన కుదుటపడలేదు అతను. రూమ్ సర్వీస్ కు కాల్ చేసి కాఫీ తెప్పించుకున్నాడు. విపరీతంగా ఆకలి వేస్తోంది. మేఘమాల లేచిన తరువాత ఇద్దరు కలిసి భోజనం చేద్దామని అనుకున్నాడు. తుపాకి పట్టుకుని తలుపు దగ్గరే కూర్చున్నాడు.

రెండు గంటలు గడిచాయి. మెల్లగా కళ్ళు తెరిచింది మేఘమాల. మొహం కడుక్కుని రిఫ్రెష్ అయింది.

“నువ్వు నిద్రపోలేదా”అంది.

“నిద్రరాలేదు. అందుకే ఇక్కడ కూర్చున్నాను.”

“మనం ఢిల్లీ చేరినవెంటనే నువ్వు ఒక సహాయం చెయ్యాలి.”

“ఏమిటి?

“ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చెయ్యాలి. ప్రింట్ మీడియా మాత్రం కాకుండ అన్ని టీవి చానల్స్ ను పిలవండి. కాన్ఫరెన్స్ లో నేను చెప్పబోయే విషయాలు లైవ్ లో రావాలి.”

“ఎక్సలెంట్ నేను అదే అనుకున్నాను. తప్పకుండ చేస్తాను”అని సెల్ తీసి మాట్లాడాడు. దాదాపు పదినిమిషాలు చాల మందికి కాల్ చేసి మాట్లాడాడు. విశాల్ ప్రెస్ కాన్ఫరెన్స్ అనటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. ఉత్సాహంతో సరే అన్నారు.

తరువాత ఇద్దరు భోజనం చేశారు.

“ఇంకో విషయం చెప్పటం మరిచిపోయాను”అంది మేఘమాల.

“ఏమిటి?

“పెస్ కాన్ఫరెన్స్ అయిన తరువాత నీతో మాట్లాడాలి”

“ఏ విషయం”అసక్తిగా అడిగాడు విశాల్.

“ఇప్పుడు చెప్పను”అంది మేఘమాల.

XXXX

మరుసటి రోజు కొంచం పెందళాడే బయలుదేరారు విశాల్ మేఘమాల. దీక్షగా డ్రైవ్ చేస్తూ అప్పడప్పుడు రివ్యూ మిర్రర్ లో చూస్తున్నాడు. కాని ఆ కారు కనిపించలేదు. ఒక వైపు సంతోషంగా ఉన్నా ఇంకో వైపు కొంచం ఆందోళనగానే ఉంది. తుఫాను వచ్చేముందు వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. ఇది కూడా అలా కాదు కదా అనుకున్నాడు.

మద్యదారిలో రెండు సార్లు కారు ఆపాడు విశాల్. టిఫిన్ చేసి కొంచం సేపు విశ్రాంతి తీసుకున్నారు. సరిగ్గా పదకొండుగంటలకు

ఢిల్లీ చేరుకున్నారు. మాములుగా అయితే తిన్నగా హోంమంత్రి చిదంబరం ఇంటికి వెళ్ళాలి. విశాల్ కూడా అదే అన్నాడు. కాని మేఘమాల ఒప్పుకోలేదు.

"ఇప్పుడు మనం అక్కడికి వెళ్ళవద్దు. ప్రేస్ కాన్ఫరెన్స్ అయిన తరువాత వెళదాం" అంది.

ఆమె ఉద్దేశం అతనికి అర్థమైంది. చిరునవ్వుతో సరే అన్నాడు.

కారు తిన్నగా అతని స్నేహితుడి ఇంటి ముందు ఆపాడు. అది ఒక ఫారమ్ హౌజ్. అక్కడే ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశాడు. సరిగ్గా ఒంటిగంటకు ప్రారంభం అవుతుంది కాన్ఫరెన్స్. ఈ సంగతి చివరిక్షణం వరకు ఎవరికి చెప్పవద్దని ప్రెస్ మిత్రులకు చెప్పాడు. కేవలం మీడియాకు మాత్రమే ఈ సంగతి తెలుసు.

సరిగ్గా ఒంటిగంటకు ప్రెస్ కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది.

దాదాపు అన్ని పత్రికలవాళ్ళు వచ్చారు. మీడియా చానల్స్ చెప్పవలసిన అవసరం లేదు. తప్పిపోయిన హోంమంత్రి కూతురు ఏర్పాటు చేసిన ప్రెస్ మీటింగ్ అది. అందుకే అందరు ఉత్సాహంతో స్పాట్ కు చేరుకున్నారు.

"ప్రెస్ మిత్రులారా చెప్పిన వెంటనే వచ్చినందుకు మీకు చాల ధ్యాంక్స్. మీకు విసుగురాకుండ వెంటనే అసలు విషయానికి వస్తాను."

"నా పేరు మేఘమాల. సెంట్రల్ హోంమంత్రి చిదంబరం కూతురిని"అని జరిగినదంతా వివరంగా చెప్పింది. తరువాత విశాల్ తనను కలుసుకోవటం తను అతని సహాయం తీసుకోవటం తిరిగి తన గతం గుర్తుకురావటం పూసగుచ్చినట్టు చెప్పింది."

"నా కన్నతండ్రి నాకు హాని చేసి ఉంటే క్షమించేదాన్ని. కాని ఆయన దేశద్రోహానికి పాల్పడ్డాడు. ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలదొయ్యాలని పథకం వేశాడు. తన డబ్బుతో అధికారబలంతో చాల మందిని లొంగదీసుకున్నాడు. ఆగస్ట్ 15న బైలాజికల్ వార్ ఫేర్ మొదలుపెట్టాలని పెద్ద ప్లాన్ వేశాడు. ఆ మందుకాని గాలిలోకి విడుదల చేస్తే చాల నష్టం జరుగుతుంది. గాలిలో తేలికగా కలిసిపోయే ఆ మందును పీల్చి చాల మంది చనిపోతారు. ఎక్కడ చూసిన శవాలగుట్టలు మాత్రమే కనిపిస్తాయి. దీన్ని అడ్డం పెట్టుకుని అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని దించాలని వీళ్ళ ప్రయత్నం. దానికి ప్రతిపక్షం కూడా తోడుఅవుతారు. అసలు విషయం ప్రజలకు తెలియదు కనుక వాళ్ళు కూడా దీనికి సహకరిస్తారు. కేవలం అధికారదాహం కోసం నా తండ్రి ఇంత పెద్ద మారణహోమానికి పథకం వేశాడు. ఈ దేశం అంటే నాకు ఎంతో ఇష్టం గౌరవం. అందుకే

# క్రైం సీరియల్

ఈ దేశపౌరురాలిగా ఇది సహించలేకపోయాను. ఈ విషయం ప్రజలకు ప్రభుత్వానికి తెలియాలని ఈ ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేశాను. ఇది లైవ్ టెలికాస్ట్ అవుతుంది కనుక ప్రజలందరికి ఈ పాటికి అన్ని విషయాలు తెలిసిఉంటాయి. "

"మా నాన్నగారికి కూడా తెలిసే ఉంటుంది. ఆయన తనకుతానుగా తాను చేసిన తప్పును ఒప్పుకుంటే గౌరవంగా ఉంటుంది. లేకపోతే ప్రభుత్వమే ఆయనను తగిన విధంగా శిక్షిస్తుంది. ఇంతకంటే చెప్పటానికి ఏం లేదు. జైహింద్ సెలవు"అని ముగించింది.

అందరు చప్పట్లు కొట్టారు. ఒక్కసారిగా హాలు చప్పట్లతో మార్మోగిపోయింది.

XXXX

పార్టీ మీటింగ్ పూర్తయింది. అందరు బయటకు వచ్చి తమ తమ కారులో కూర్చున్నారు. చివరగా హోంమంత్రి చిదంబరం బయలుదేరాడు. కొన్ని నిమిషాలకు ముందు తన కూతురు మేఘమాల ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసిన విషయం ఆయనకు తెలియదు. ఆయన సహచరులకు కూడా తెలియదు. వాళ్ళందరు మీటింగ్ హడావిడిలో ఉన్నారు. అందుకే టీవి చూడలేదు.

కారు ఇంటి ముందు ఆగింది. లోపలకు వెళ్ళబోతూ అప్రయత్నంగా గుమ్మం దగ్గర ఆగిపోయాడు. తలుపులు తెరిచి ఉన్నాయి. బయట రెండు జతల చెప్పులు కనిపించాయి. ఎవరు వచ్చారా అనుకుంటు లోపలికి వెళ్ళాడు. హాలులో మేఘమాల విశాల్ కనిపించారు.

"అమ్మా నువ్వా ఎలా ఉన్నావు తల్లి"అని ప్రేమగా కూతురి దగ్గరకు వెళ్ళబోయాడు.

"నటించటం ఆపు డాడీ. నాకు గతం గుర్తుకువచ్చింది. నువ్వు చేసిన ద్రోహం నయవంచన అన్ని తెలిశాయి. కన్నకూతురని కూడా చూడకుండ నాకు బ్రెయిన్ వాష్ చేశావు. నా గతం పూర్తిగా మరిచిపోయేలా చేశావు. నీకు ఉన్న అధికారదాహంతో రాక్షసుడిలా మారిపోయావు. కన్నకూతురని కూడా లెక్కచెయ్యకుండ ఎవరు చెయ్యని దారుణం చేశావు. పెద్ద దేశద్రోహానికి పాల్పడ్డావు. నీ నాటకాలు ఇక సాగవు. ప్రభుత్వానికి ప్రజలకు ఈ విషయం తెలిసిపోయింది"అంది మేఘమాల.

"ఎలా తెలుస్తుంది. నువ్వు గొంతుచించుకుని అరిచిన ఎవరు వినరు. నిన్ను ఒక్క పిచ్చిదానిలా చూస్తారు. మతితప్పిందనుకుంటారు. నేను ఈ దేశానికి హోంమంత్రిని. అందరు నా మాట నమ్ముతారు. నీ

మాటలు ఎవరు నమ్మరు. ఇదంతా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర అని గట్టిగా వాదిస్తాను. నా కూతురును అడ్డం పెట్టుకుని నా మీద బురద చల్లటానికి ప్రయత్నిస్తున్నారని బల్లగుద్ది మరిచెప్తాను. అందరు నా మాటలు నమ్ముతారు. నీ మాటలు ఎవరు పట్టించుకోరు"అన్నాడు.

"ఇలా మాట్లాడతావని నాకు తెలుసు. అందుకే ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి అంతా చెప్పాను. కావాలంటే టీవిఆన్ చెయ్యి"అంది మేఘమాల.

చిదంబరం వెంటనే టీవి ఆన్ చేశాడు. అందులో మేఘమాల కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న దృశ్యం టెలికాస్ట్ అవుతోంది. ఈ వార్త దేశంలో పెద్ద సంచలనం కలిగించింది. అందుకే ప్రతి చానల్ దాన్ని బ్రేకింగ్ న్యూస్ గా ప్రసారం చేస్తున్నాయి.

చిదంబరం మొహం సున్నం కొట్టినట్టు తెల్లగా పాలిపోయింది. కోపం అసహనం కలిసికట్టుగా అతన్ని కుదిపేశాయి. చప్పున డ్రాయర్ లోంచి తుపాకి తీశాడు.

"కాలుస్తావా డాడీ. కాల్చు. చావంటే నాకు భయం లేదు. నన్ను చంపిన నువ్వు మాత్రం తప్పించుకోలేవు. నువ్వు చేసిన తప్పుకు శిక్ష తప్పనిసరిగా అనుభవించాలి"అంది.

తుపాకిని మేఘమాల విశాల్ వైపు గురిపెట్టాడు చిదంబరం.

ఇద్దరు గట్టిగా కళ్ళు మూసుకున్నారు.

ఢాం అంటు పేలింది తుపాకి. కాని ఇద్దరికి ఏం కాలేదు. ఆశ్చర్యంతో కళ్ళు తెరిచిచూశారు.

చిదంబరం అచేతనంగా నేలమీద పడున్నాడు. అతని కణతలోంచి సన్నగా రక్తం కారుతోంది. ఎంతయిన కన్నతండ్రి. ఒక్కసారిగా కుప్పకూలిపోయింది మేఘమాల.

XXXX

నాలుగు రోజులు గడిచాయి. మేఘమాల ప్రెస్ కాన్ఫరెన్స్ దేశంలో దుమారం లేపింది. వెంటనే ప్రభుత్వం స్పందించింది. హోంమంత్రికి సహకరించిన అధికారులను రాజకీయనాయకులను అరెస్ట్ చేసి జైలుకు పంపించింది. మేఘమాల ఉన్న గెస్ట్ హవుస్ లో చాల డాక్యుమెంట్స్ ఫైల్స్ దొరికాయి. కొన్ని బ్యాంక్ స్టేట్ మెంట్స్ కూడా కనిపించాయి. తరువాత మేఘమాలను ఇంటరాగేట్ చేశారు.

ఈ తతంగం అంతా ముగిసి ఇంటికి చేరుకుంది మేఘమాల. కాఫీ తాగుతూ హాలులో కూర్చుంది. అప్పుడే విశాల్ అతని గరల్ ఫ్రెండ్ స్మిత వచ్చారు. మేఘమాల గురించి ముందే స్మితకు చెప్పాడు విశాల్.

"ఎలా ఉన్నారు మేడం"అడిగాడు విశాల్.

# క్రైం సీరియల్

“నేను బాగానే ఉన్నాను”అంది మేఘమాల.

“ఒక ముఖ్యమైన విషయం చెప్తానని అన్నారు. ఏమిటి?

“ఏం లేదులే. ఇప్పుడు ఆ అవసరం కూడా లేదు”అంది పలచగా నవ్వుతూ మేఘమాల.

ఆమె ఉద్దేశం అతనికి అర్థంకాలేదు. అయిన అర్థం అయినట్టు తనుకూడా నవ్వాడు.

స్మితకు మాత్రం ఏం అర్థంకాలేదు. ప్రశ్నార్థకంగా ఇద్దరి వైపు చూసింది.

సమాప్తం.

## చదవాల్సిన పుస్తకం



# సాయంకాలమయ్యింది

గొల్లపూడి మారుతీరావు గారంటే – ఒక నటుడిగా, చదువరిగా, సినీరచయితగా పరిచయం అక్కరలేని వ్యక్తి .కాని ఆయనలో ఓ మంచి నవలాకారుడు ఉన్నాడని తెలియచేస్తుంది “సాయంకాలం” నవల .నవల మొదలుపెట్టీ పెట్టగానే, చక్కటి తెలుగు భాష మంచి ఆనందాన్ని కలిగించింది. మొదటి కొన్ని పేజీల్లో చాలా పదాలకి అర్థాలు తడుముకోవాలి . దానికి తోడు వైష్ణవ సంప్రదాయాల తాలూకా పదజాలం అసలేమీ అర్థం కాలేదు (వీటికి కాస్త ఫుట్నోట్ల రూపేణా వివరణలు ఇచ్చి ఉంటే బాగుండేది!). అయినప్పటికీ, చదవడం బాగా ఎంజాయ్ చేస్తారు . ఈ రకమైన “పఠనానందం” ఈ పుస్తకం చివరిపేజీ దాకా అలాగే కొనసాగుతుంది .

ప్రతి అధ్యాయానికీ ముగింపులో ఒక సస్పెంసు ఎలిమెంట్ ఉంది. కథనం స్క్రీన్ ప్లే లా కళ్ళకి కట్టినట్లు ఉంది. భాషా, సంభాషణలూ అలా కట్టిపడేశాయి. పాత్రల చిత్రీకరణ గురించి కూడా చెప్పాలిక్కడ. కొన్ని బలమైన పాత్రలు సృష్టించారు. నిజజీవితంలో ఇలాంటి పాత్రలు ఉంటాయా? అన్న మీమాంసను పక్కన పెడితే, నవనీతం, సంజీవి,కనబడ్డది కాసేపే అయినా మనసులో నిలిచిపోయే రేచకుడు, కొన్ని సంఘటనల్లో కూర్మయ్య, వెంకటాచలం – అద్భుతంగా చిత్రీకరించారు గొల్లపూడి గారు. దాదాపు ప్రతి ప్రాత్రా ఏదో ఒక సందర్భంలో తనదంటూ ఒక ప్రత్యేక ముద్ర వేస్తుంది. అయితే, అన్నీ నవలా పాత్రలే అనిపించాయి. ఇందాక ప్రస్తావించిన మీమాంసలో పడితే, “ఉండవు” అనిపించిన సందర్భాలే ఎక్కువ నాకు. అయాన్ రాండ్ రోర్క్ పాత్రలాగా అన్నమాట! ఇంతకీ, నవలలో కథ నడిచిన కాలం ఎప్పటిదో అని ఒక నిర్ధారణకు రాలేము .

# చదవాల్సిన పుస్తకం

మూడు తరాల అంతరం సుస్పష్టంగా కనిపిస్తుంది. ఎక్కువ శాతం ఇళ్లల్లో ఉండే తండ్రి ఛాయలే సుభద్రాచార్యుల పాత్రలో కనపడుతుంది. ఎవడి మాట వినడు సుభద్రయ్య. జాలేస్తుంది, మన ఇంటి దగ్గర ఉండే తండ్రులు కూడా ఇంతే ఇబ్బంది పడ్డారా అనిపిస్తుంది. నిస్సహాయత కమ్మేస్తుంది. పిల్లలు వేరే ఊర్లకి వెళ్తే ఆ తండ్రి ఇంటి అవసరాలకి క్యూ లో నిలబడి సరుకులు కొనడం సర్వ సాధారణ పని, విడిగా ఎవరైనా చెప్తుంటే విన్నప్పుడు అందులో ఏముందిలే అని తీసిపడేసేలా ఉండచ్చు గాని, కథలో నిమగ్నమై చదువుతుంటే మన తల్లి తండ్రి పెద్ద వయసుకి వచ్చాక ఇంకా కష్టపడుతుంటే అది ఒకరంగా మన చేతకానితనమేన అనే ప్రశ్న మనల్ని ఛిన్నాభిన్నం చేస్తుంది. పిల్లల సుఖమే ఎల్లపుడూ కోరుకునే తల్లి వరదమ్మ ఆఖరి గడియలు కంట నీరు తెప్పిస్తుంది. బుల్లిరాజు లాంటి స్నేహితుల అవసరం ఎంతైనా ఉంటుంది, కడ దాకా పిలల్లు వెళ్తారో లేదో గాని చిరకాల స్నేహితులు తప్పకుండా తోడుంటారనడానికి బుల్లిరాజు లాంటి వారే ఆదర్శం.

మాటలు రాని కైకవశి, అనాధలా పెరిగిన సంజీవి, అన్నీ కోల్పోయిన నవనీతం, కళ్ళున్నా చూడలేని నారాయణ ఇలాంటి భిన్న వ్యక్తులు కలిసి ఒక అందమైన కుటుంబంగా ఏర్పడి తమకున్నదాంట్లో ఎంత సంతోషంగా బ్రతకచ్చో చూపిస్తుంటే ఆశ్చర్యమేస్తుంది.

కలియుగ దైవం వెంకటాచలపతి తిరుమలకి వెళ్లి ఆ ప్రాంత విశిష్టతని పెంచినట్లు, కథలో వెంకటాచలం కూడా చిన తిరుమల దగ్గరకి వెళ్లి అతని జీవితాన్ని మార్చేసి సముద్రాలూ ఖండాలు దాటించి శిఖరాల మీద నుంచోబెట్టాడు.

వెంకటాచలం భార్య జయవాని, కూతురు విక్టోరియా కలిసి రోగం భారిన పడిన అతన్ని చూసుకున్న తీరు ముచ్చటేస్తుంది. వాళ్లిదరు చూపిన ఆదరణ చదువుతుంటే మనల్ని ప్రేమించే వారుంటే రోగం రావడం కూడా అదృష్టమే కదా అనిపిస్తుంది. కష్టాన్ని సునాయాసంగా ఎదురుకునే ధైర్యాన్నిస్తుంది.

తిరుమల పాత్ర గురించి చెప్పడానికి ఏమిలేదు, మనల్ని మనం ఆ పాత్రలో చూసుకోవచ్చు, ఏమి చేయలేని స్థితి, ముందడుగు వేయలేని పరిస్థితి. తను తల్లి ఆఖరి చూపుకు పడిన ఇబ్బంది చదువుతుంటే నన్ను నేను చూసుకున్నాను, ఇదే కోరాలో రాసిన నా విమాన ప్రయాణ అనుభవం కళ్ళకి కట్టినట్లు ఇంకొకరి జీవితంలో జరిగితే ఎలా ఉంటుందో అలా వింతగా అనిపించింది. ఆ వింతకి కొంత కళ్ళెమ్మట నీరు తోడైంది.


ఏ తల్లితండ్రులు తమ కష్టాలని దూరంగా ఉండే పిల్లలకి చెప్పుకోరు, చెప్పినా వాళ్ళకి మనఃశాంతి లేకుండా చేయడం తప్ప మరింకే ఉపయోగం ఉండదని భావిస్తారు. తల్లి తండ్రుల ఆరోగ్యం గురించి పిల్లలు ఇతరులకి చెప్పాల్సింది పోయి, పిల్లలు ఇతరులని వాకబు చేసే దుస్థితి. పొరపాటున బతికే ఉన్నారనీ తెలిస్తే ఇంకొన్ని రోజులు ప్రయాణం వాయిదా వేసుకునే సాకు, మనలో కూడా ఇలాంటి వంకలు పెట్టి ప్రయాణాన్ని వాయిదా వేసుకునే కోణం ఉండే ఉంటుందా అనే ఆలోచన మనసుని మెలి పెట్టేస్తుంది.

చిన్నతిరుమలాచార్యుడి పాత్ర చిత్రీకరణలో కొంత వైరుధ్యం ఉన్నట్లు తోచింది. పుస్తకం మొదట్లో తండ్రి అంత్యక్రియలకోసం విదేశాల నుంచి వచ్చిన అతని గురించి చెబుతూ, అతనికి సంప్రదాయాల గురించి అవగాహనే లేదు అన్నట్లు భావన కలుగజేశారు. కానీ, చదివేకొద్దీ చూస్తే, అతనికి చిన్నప్పట్నుంచీ సంప్రదాయాలు వగైరాల గురించి చాలా తెలుసని తెలుస్తుంది. ఒకవేళ నిజంగా కాలగమనంలో, దశాబ్దాల విదేశీ జీవితంలో నిజంగానే అతను అన్నీ మర్చిపోయాడు అనుకున్నా, ఆ విషయాన్ని సరిగ్గా ఎస్టాబ్లిష్ చేయలేదు. చిన్నతిరుమల విదేశీయానం తరువాత ఆ పాత్ర కథాపరంగానే కాదు, రచయిత చిత్రీకరణ పరంగా కూడా బాగా బలహీనపడిందని నా అభిప్రాయం.

అమెరికాలో తెలుగువారి జీవితాలు ఎలా ఉంటాయో నాకు తెలియదు. కానీ, ఈ పుస్తకంలో చిత్రీకరించినంత దారుణంగా ఉండవేమో, ఎవరికో అలా ఉన్నంత మాత్రాన ఈ పుస్తకంలో పలు చోట్ల చేసినట్లు జనరలైజ్ చేసి రాయనక్కర్లేదేమో అనిపించింది.

★★★

ఆణిముత్యాలు




# మహర్షి



**ఈదర శ్రీవిద్య**

1993 ప్రాంతంలో ప్రిన్సిపాలుగా క్లాసుల్ని కాపలా కాస్తున్నాను . ఇంటర్ రెండో సంవత్సరం క్లాసులో ఓ కుర్రాడు పాఠం వినకుండా నోట్ పుస్తకంలో ఏదో వ్రాసుకుంటూ ఉన్నాడు . క్లాసులోకి వెళ్ళిపోయి ఆ పుస్తకాన్ని లాక్కొని చూస్తే ఎవరో ఒక అమ్మాయి పేరు రామకోటి లాగా వ్రాసుకుంటున్నాడు .

మేఘసందేశం సినిమాలో ఊరికే పెద్ద , కవి ఒక కళాకారిణి ఆకర్షణలో పడి , ఆ ప్రేమకు విఘాతం కలిగితే పిచ్చివాడై దేశదిమ్మరి అవుతాడు .మీడియాలో చూస్తుంటాం . తాను ప్రేమించిన స్త్రీ తనకు స్వంతం కాలేదని ఏసిడ్లు పోసేవారు , ఆత్మహత్యలు చేసుకునే వారు , సైకోలుగా తయారయ్యే వారు కోకొల్లలు . It's all possessiveness .

# చూడాల్సిన సినిమా

ప్రేమ మేజిక్ అది . ప్రేమ పిచ్చి , పిచ్చి ప్రేమ రకరకాలు . ఆ ప్రేమ చెరువులో మునిగినోడికే అర్థం అవుతుంది ఆ గోల . ఒడ్డున ఉన్నోడికి ఏందీ తిరణాల అనిపిస్తుంది . ప్రేమను కూడా వ్యాపారం చేసే కర్కశులకు దాని మాధుర్యం అర్థం కాదు .

ఇలాంటి అతి సున్నితమైన అంశం తోనే ఈ మహర్షి సినిమా కథను నేసారు వేమూరి సత్యనారాయణ . దానికి ముగ్గురు స్క్రీన్ ప్లేని తయారు చేసారు .వంశీ , తనికెళ్ళ భరణి , వేమూరి సత్యనారాయణ . దర్శకత్వం వంశీ . సంభాషణలను భరణి వ్రాసారు . అందరూ కలిసి ఓ classic ని తయారు చేసారు . సున్నిత హృదయులకు , ప్రేమ విహారులకు గొప్పగా నచ్చుతుంది .

ఓ బాగా డబ్బు చేసిన కుర్రాడు భయం భక్తి లేకుండా కాలేజీలో గోలగాడిగా , ఆడపిల్లల మీద క్రూయెల్ జోక్స్ వేసే సైకోగా పాపులర్ . అదే కాలేజీలో చదువుతున్న హీరోయిన్ అతన్ని అసహ్యించుకుంటుంది . మాటామాటా పెరిగి పంతంగా మారుతుంది . ఆ అమ్మాయి మీద పిచ్చి ప్రేమ కలుగుతుంది . ఆరాధకుడు అవుతాడు . పెళ్ళి చేసుకోవటానికి ప్రయత్నిస్తాడు . వచ్చే సంబంధాలను చెడగొడతాడు .

కానీ ఆ అమ్మాయి ఛీ కొడుతుంది . తన చిన్ననాటి స్నేహితుడు ఆ ఊరికే సబ్ ఇనస్పెక్టరుగా రావటం , అతనితో పెళ్లి జరిగిపోవటంతో హీరోకి తిక్క రేగుతుంది , కచ్చబోతు అవుతాడు . చివరకు సైకో అవుతాడు . చివరకు తనను ప్రేమించాల్సిందే అని బ్లాక్ మెయిల్ చేయటానికి ఆమె బిడ్డనే కిడ్నాప్ చేస్తాడు . క్లైమాక్సులో సబ్ ఇనస్పెక్టర్ షూట్ చేయవలసి వస్తుంది . హీరోయినుకి సానుభూతి కలగటంతో సినిమా ముగుస్తుంది . విధ్వంస ప్రేమికుడు చనిపోతాడు . ఇదీ ఈ పిచ్చోడి ప్రేమ కథ . ప్రపంచంలో నిఖార్సయిన ప్రేమలన్నీ పిచ్చివే . అందుకే ఓ సినిమా కవి ఎప్పుడో అన్నాడు . ప్రేమ పిచ్చి రెండూ ఒకటే అని .




సినిమా పేరే ఇంటిపేరు అయినవాళ్ళు మనకున్నారు . షావుకారు జానకి , ఆహుతి ప్రసాద్ . అలాగే మా గుంటూరు జిల్లా తెనాలి కుర్రాడు రాఘవ మహర్షి రాఘవ అయిపోయాడు . అతనే ఈ సినిమాకు హీరో . తూ.గో. జి నుండి వచ్చిన కృష్ణ భగవాన్ ఇందులో సబ్ ఇనస్పెక్టర్ . ఇద్దరికీ ఇదే మొదటి సినిమా . చాలామంది ఔత్సాహికులు నటించారు . శివాజీ రాజాకు సాంకేతికంగా రెండో సినిమా అయినా గుర్తింపు వచ్చింది ఈ సినిమా ద్వారానే . అలాగే సి వి యల్ నరసింహారావుకు మొదటి సినిమా .

ఇంక ప్రత్యేకంగా అభినందించవలసింది లేడి కళ్ళ శాంతిప్రియనే . భానుప్రియ చెల్లెలు . ముగ్ధమనోహరిగా అందంగా నటించింది . నృత్య సన్నివేశాలలో అక్క భానుప్రియ లాగానే అద్భుతంగా నృత్యించింది . సినిమా అంతా ఈ మూడు పాత్రల చుట్టే తిరుగుతుంది .

ఈ సినిమా విజయానికి కారణం ఇళయరాజా సంగీతం . అత్యంత శ్రావ్యమైన ట్యూన్లను అందించారు . ఓ పాటలో బాలసుబ్రమణ్యంతో పాటు తానూ పాడారు . మాట రాని మౌనమిది మౌన వీణ గానమిది . Most melodious song . వెన్నెలకంటి వ్రాసారు .మరో శ్రావ్యమైన పాట సుమం ప్రతి సుమం సుమం వనం ప్రతి వనం వనం . ఈ పాటలో


శాంతిప్రియ నృత్యం బాగుంటుంది . ఆసక్తికరంగా నృత్య దర్శకుల పేర్లు మనకూ అంతగా తెలిసినవి కూడా కాదు . యస్ పి ఆనంద్ , జి పద్మా సుబ్బారావులు నృత్య దర్శకులు . అద్భుతమైన చిత్రీకరణ . ఈ పాటను నాయని కృష్ణమూర్తి వ్రాసారు .

కాలేజి కుర్రాళ్ళు ఆడపిల్లల్ని అల్లరి చేస్తూ హుషారుగా పాడే రెండు పాటలు బాగుంటాయి . విశాఖపట్టణాన్ని దున్నేసారు . సాహసం నా పథం రాజసం నా రథం సాగితే ఆపడం సాధ్యమా పాటను సిరివెన్నెల వారు వ్రాసారు .

మరో పాటను ప్రత్యేకంగా చెప్పుకోవాలి . సంస్కృతంలో డిస్కో డాన్స్ పాట . సంస్కృత పద్యాలు చాలా వాటిల్లో ఉంటాయి . కానీ సంస్కృతంలో పాట ! ఈ ఒక్క సినిమాలోనే ఏమో ! సంస్కృతం క్లాసు అయ్యాక కుర్రాళ్ళందరూ పాడే పాటను జొన్నవిత్తుల వ్రాసారు . ఊర్వశి గ్లౌం భా ప్రేయసి హ్రీంమా పాట . వినాల్సిందే . ఈ పాటను బాలసుబ్రమణ్యం , ఇళయరాజాలు కలిసి పాడారు . కోనలో సన్న జాజి మల్లి పాట కూడా శ్రావ్యంగా ఉంటుంది . దీనినీ జొన్నవిత్తులే వ్రాసారు .

పాటల్ని బాలసుబ్రమణ్యం , జానకమ్మ , ఇళయరాజాలు పాడారు . వంశీ సినిమా అంటే ఫొటోగ్రఫీకి ప్రత్యేక స్థానం ఉంటుంది . ఈ సినిమాలో కూడా హరి అనుమోలు ఫొటోగ్రఫీ చాలా అందంగా ఉంటుంది .

★★★




అనగనగా ఓ కాకులు దూరిన కారడవి. చీమలు చేరిన చిట్టడివి. ఆ.అడవిలో ఓ చెట్టు కింద ఓ చీమల పుట్ట, ఆ పుట్ట చుట్టూ వందల మంది రాజగారి సైనికులు

ఓ చీమల పుట్ట చుట్టు అంత మంది రాజుగారి సైనికులకు ఏమీ పని? అనేనా మీ సందేహం.

ఆ చీమాల పుట్టలోని ఓ చీమను అర్జంటుగా బంధించి తీసుకు వెళ్ళటానికి వచ్చారత అంత మంది .

ఓ చిన్న చీమను బంధించటానికి అంతమంది సెనికులా అని మళ్ళి మీకు సందేహం వచ్చిందా ? రాదు మరి

ఆ చీమకు మద్దతుగా మిగిలిన చీమలన్నీ కూడబలుక్కుని యుద్ధానికి వస్తే ఆసైనికులు గతే మి కాను " అందుకని ముందు... జాగ్రత అన్న మాట

చిన్నపామునైనే పెద్ద కర్ర తో కొట్టుమన్నారు కదా ఓ కవి గారు

ఇంతకి ఆ చీమ చేసిన నేరమేమిటని అడిగారు కాదు.

'రాజుగారి ఏడుగురు కొడుకులు వేటకి వెళ్లి ఏడూ చేపలు తెచ్చారు .ఆ ఏడు చేపల్లో ఒకటి ఎండ లేదట"

# కబుర్లు... ఉత్తినే

'ఓస్ ఇంతేనా ఈ కథ
మాకు చిన్నప్పుడే తెలుసు
అనుకుంటున్నారా?

అయినా రాజుగారి
కొడుకులకి పనిపాటా ఏమి
లేదటండి , వేటకు వెళ్లి
చేపలు తేవటానికి ? సరే
వేటకు వెళ్ళారే అనుకుందాం
మరీ చీప్ గా చేపలు తేవటం
ఏమిటండి ..ఏ పులినో ,
సిమ్హాన్నో వేటాడి తేవాలికాని
...

సరే ఆ విషయం పక్కన
పెడదాం ..అయితే' ఆ ఎండని
చేపకి, ఈ పుట్టలోని చీమకు
సంబంధం ఏమిటో చెప్పండి.

అది తెలియక ఎవరో చెప్పరని
చీమను గొలుసులతో
బంధించి రాజుగారి ముందు
ప్రవేశపెట్టారు సైనికులు

రాజుగారి సభలో
మంత్రులు, సామంతులు,
దండనాయకులు అందరూ
చీమ వంక అదోలా
చూడసాగారు.

ఓ వంద హత్యలు చేసిన
నరరూప రాక్షసుడిని కూడా
అలా చూడరేమో!

వాళ్ళందరి భయంకర మైన
చూపులకి భయపడిన
చీముకు అసలు
జరుగుతున్నదేమి అర్థం
కాక అయోమయంతో
బిత్తర చూపులు చూడ
సాగింది.

ఇంతలో మహామంత్రి
పైకి లేచి , ఇంత ఘోరాతి
ఘోరమైన తప్పిదం చేసిన
ఈ పాపికి మరణశిక్ష
విధించ వలసిందిగా
ప్రభులవారికి విన్న వించు
కుంటున్నాము అన్నారు.

'మరణశిక్షా 'ఘోరమైన
తప్పిదమా? "అంత పెద్ద
తప్పు ఏం చేస్తాను "అని
చీమ తలబాదుకోసాగింది

"చివరిగా నువ్వు ఏవేమైనా
చెప్పుకో దలిచావా?"
అంటూ రాజు గారు చీమను
అడిగారు.

'రాజా, అసలు నేనేం తప్పు
చేసానో ముందు చెప్పండి
" అని అడిగింది చీమ
వినయంగా

"తప్పా తప్పున్నారా ,
చేసిందంతా చేసి పైపెచ్చు
, ఏ తప్పు చేసానో చెప్పా
మంటావా అంటూ
రాజుగారు సింహాసనంలో
నుండి అంతెత్తున ఎగిరి
మళ్ళీ కూలబడ్డారు

పసిబాలుడిని
అనవవసరంగా కుట్టావు
కదా .. ఇంతకు మించి
నేరం ఏమి చేయాలి'
అంటూ మంత్రి గారు చీమ
చేసిన నేరాన్ని వివరించారు

'ఓ అదా నే చేసిన నేరం
..మీ ఇంట్లోకి ఎవరన్న
దొంగతనంగా వస్తే ఏమీ
చేస్తారు. .. "అని చీమ
ఎదురు ప్రశ్నించింది

"అతన్ని పట్టుకుని శిక్షస్తాం.
'' మీసాలు దువ్వ కుంటూ
గర్వంగా జవాబు చెప్పారు
రాజుగారు

" అదే కదా నేను చేసింది.
నాపుట్ట లో నాకు
తెలియకుండా చేయి పెడితే
నీ కుట్ట కుండా ఉంటానా

# కబుర్లు ...ఉత్తినే

.. " అంటూ మ తెలివిగా సమాధానం ఇచ్చింది చీమ

చీమ చెప్పిన సమాధానం. విన్న మంత్రి గొంతులో ఎదో అడ్డం పడ్డట్టు మాట్లాడకుండా మిన్నకుండి పోయాడు.

"ఏం మంత్రి గారు జవాబు

చెప్పరే"అంటూ రాజుగారు అరిచినంత పని చేసాడు

" ఇందులో చీమదేమి తప్పు లేదు ప్రభూ, అంతా ఆ పిల్ల వాడీ తప్పు " అంటూ నసిగాడు మహా మంత్రి

" అయితే ఆ పిల్లవాడిని బంధించి తీసుకురండి" అంటూ రాజుగారు సైనికాలను ఆదేశించాడు

దానితో సైనికులు చీమను వదిలెసి ఆ పసి పిల్ల వాడిని బంధించి తీసుకు రావటానికి బయలు దేరారు.

ఆ తరువాత ఏమి జరిగిందో మీరు ఉహించుకోవచ్చు

ఇంతకి ఈ కథ ఇప్పడెందుకు చెప్పాల్సి వచ్చిందంటే ఈ మధ్య ఓ గుళ్ళో భక్తుల తొక్కి సలాటలో పది మంది మరణించారు.

భక్తుల మరణాలకు కారణం ప్రభత్వ వైఫల్యమే అని షరామామూలు గానే ప్రతి పక్షాలు గోడవ చెయ్యటం మొదలు పెట్టాయి.

అది ప్రభత్వ గుడి కాదు (దేవా దాయ శాఖ పరిధిలోకి వచ్చే గుడి )ప్రైవేటు వ్యక్తుల చే నడప బడుతున్న గుడి కాబట్టి ఇందుతో ప్రభుత్వానికి ఎటు వంటి బాధ్యత లేదని చెప్పి చేతులు దులుపుకోవాలని చూసింది.

వాస్తవానికి గుళ్ళు గోపురాలు చాలా వరకు ప్రైవేటు వ్యక్తులు నిర్మించి నవే , కాక పోతే కాలక్ర మేనా వాటి వారసులు లేక ఇతరత్ర కారణాల వల్ల వాటి మీద ప్రభుత్వం ఆజమాయిషీ చేస్తుంది. చేస్తుంది. ఓ అయిదేళ్ళ పోది దుర్ఘటన జరిగిన గుడిని కూడా ప్రభుత్వము స్వాధీనం చేసుకుంటుంది.

ప్రతిపక్షాలు మరీ గొడవ ఎక్కువ చేస్తుంటే ,దుర్ఘటనను విచారించటానికి ఓ కమిటిని వేసి విచారణకు ఆదేశించింది ప్రభుత్వం.

దానితో షరామామూలుగానే ప్రభుత్వం దుర్ఘ టనకు కారణమైన వారు ఎవ్వరో కను గొనటానికి ఆ కమితీ విచారణ ప్రారంబించింది .

కమిటీ వారు ముందుగా గుడి కట్టిన పెద్దాయన్ని పిలిచి "గుడికి ఇంత మంది భక్తులు వస్తుంటే, బందోబస్తు కోసం పోలీసులను పిలవాలి కదా " అని అడిగారు

'ఎప్పుడూ అంత మంది రాలేదు. ఈ రోజే ఎందుకో అంత మంది వచ్చారు. అంత మంది వస్తారని నేను కలగలను కదా ? అంటూ అమాయకంగా జవ్వబిచ్చాడు

చావుకు కాళ్ళు చాపిన ఆపెద్దయాన్ని అడిగి ఇక లాభం లేదని పోలీసుల్ని పిలిచి అడిగారు కమిఒతే

వాళ్ళు

" మీరు ముందుగా ఎందుకుబందోబస్తు ఇవ్వలేదని"

"మాకు ముందుగా ఎవ్వరూ ఇంత మంది వస్తారనీ చెప్పలేదు చెప్పి ఉంటె ఏర్పాటు చేసే వాళ్ళం , అయ్తినా ఇంతమంది రావటానికి కారణం మాగంటి రామేశ్వరరావు గారి ప్రవచానాలే ' అంటూ జవాబిచ్చారు

మాగంటి రామేశ్వర రావా ..ఆయనేవారు ..ఈ దుర్ఘటనకు ఆయనకు ఏమి సంబంధం .." అంటూ ప్రశ్నించారు కమిటీ వాళ్ళు

"ఆయన తన ప్రవచనాలలో ఈ గుడి గొప్పతనం గురించి ఊదరగొట్ట కుండా ఉంటె అంతమంది వచ్చే వాళ్ళు కాదు అంటూ జవాబిచ్చారు పొలిసు వాళ్ళు

'ఆయితే మాగంటి వారిని మా ముందు ప్రవేశ పెట్టండి " అంటూ హుకుం జారి చేసారు కమిటీ వారు

తక్షణం ఆయన్ని తీసుకొచ్చి కమిటీ వారి ముందు నిలబెట్టారు పోలీసులు

" మీ ప్రవచనల వల్లే గుడికి తండోప తండాలుగా భక్తులు వచ్చి ప్రమాదం జరిగింది ..దీనికి మీ సమాధానం " అంటూ ప్రశ్నించారు

" అయ్యా , నేను ప్రతి గుడి గురించి ఉన్నవి లేనివి కల్పించి చెపుతాను ..కాని ఈ గుడికి ఇంత మంది రాలేదు ..అందుకనే నా ధోరణి లో నేను చెప్పుకు పోయాను . కాని దీనికి అసలు రానం వేరే ఉంది ..' అన్నారు

" ఏమిటా కారణం .." అంటూ అడిగారు


" చిత్తం ఈ మధ్య ప్రభుత్వం వారు ఉచిత బస్సు పధకం ప్రవేశ పెట్టారు , అందువల్ల ఉచితంగా వస్తోంది కదా అని బస్సుల్లో తండోప తండాలుగా జనం వస్తున్నారు గుళ్ళు గోపురాలకు " అంటూ అసలు నిజం చెప్పుకొచ్చారు

ఆ మాటలు విన్న కమిటీ వాళ్ళు ఇప్పుడు ఎవర్ని ప్రస్నిన్చాలో అర్ధం కాకాక్ తలలు పట్టుకుని ఒకరి మొఖం ఒకరు చుసుకున్నార్ .

ఇప్పుడ అర్ధం అయ్యింది అనుకుంటా , ఏడూ చేపల కదా ఎందుకు చెప్పాల్సి వచ్చిందో .

★★★★

.



# భృగుడి కథ



**ఆచార్య ఇరపని మాధవి**

ధర్మరాజు భీష్ముడిని రాజనీతి మొదలుకొని అన్ని ధర్మాలు చెప్పావు, వీటిలో ఉత్తమ ధర్మమేదో చెప్పు అని అడుగగా దానికి భీష్ముడు ధర్మశాస్త్రాలలో అన్నీ పనికివచ్చేవే, పనికిరానిదంటూ లేదు, ఎవరికి నచ్చిన ధర్మశాస్త్రాన్ని వారు అనుసరిస్తారు, అదే వారి కోరికలు తీరటానికి దోహదపడుతుందని చెపుతూ ఇంద్రుడికి నారదుడు చెప్పిన ఈ భృగుడి చరిత్రను చెప్పాడు.

గంగానది దక్షిణ తీరంలో మహాపద్మమనే మహానగరంలో భృగుడు అనే బ్రాహ్మణుడున్నాడు. అతడు ధర్మనిత్యుడు, సత్యవ్రత పరాయణుడు, అహింసాపరుడు, ఇంద్రియ నిగ్రహం కలవాడు, తన కర్మాచరణ పట్ల తృప్తి కలవాడు, న్యాయంగా లభించిన ధనంతో దేవకార్యాలు, పితృకార్యాలు, అతిథి. సత్క్రియలు, మిత్ర కార్యాలు నిర్వర్తిస్తూ ఉంటాడు. అతడి కుమారులు వినయవంతులు. అతడు లోకంలో అందరి మన్ననలు పొందాడు. అతడు ఎప్పుడూ ఏవి మంచి పనులు, వేటిని ఆచరిస్తే మంచిది, ధార్మికుడను ఎలా అవుతాను, ఆత్మ నిష్ఠ ఎలా అలవాటవుతుందని ఆలోచించేవాడు.

ఒకరోజు ఒక ఉత్తమ బ్రాహ్మణుడు భృగుడి ఇంటికి అతిథిగా రాగా తగినరీతిలో అతిథి మర్యాదలు చేసి " నేను నియమనిష్ఠలతో ఆత్మావలోకానికి కూర్చుంటాను, కానీ అది నాకు సిద్ధించటం లేదు.లోకసాధారణమైన సత్త్వరజస్తమో గుణాలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆత్మ సందర్శనం పొంది అఖండమైన ఆనందాన్ని పొందుతూ అలా ఉండిపోవాలంటే దానికి మార్గమేమిటో దయచేసి ఉపదేశించండి" అని వేడాడు. దానికి ఆ బ్రాహ్మణుడు " ఓ భృగూ!

# మన పురాణాలు

నేనూ నీలాగే ఆత్మదర్శనం కొరకు ప్రయత్నించి సఫలం కాలేక జారిపోతున్నాను. మోహం అడ్డు వస్తుంది. బ్రహ్మచర్యం ద్వారా కొందరు, గృహస్థ ధర్మాచరణ ద్వారా కొందరు, తపస్సుతో కొందరు, నిష్కర్మత్వంతో కొందరు, యజ్ఞాల ద్వారా కొందరు, దానధర్మాల ద్వారా కొందరు ఆత్మసందర్శనం పొందుతుంటారు. తల్లిదండ్రులను సేవించి కొందరు, భక్తితో కొందరు, మంచి శీలంతో కొందరు, శాంతస్వభావంతో కొందరు, ఇంద్రియ నిగ్రహంతో కొందరు, సత్యవాక్య నియమంతో కొందరు, అహింసావ్రతంతో కొందరు వేరే వేరే మార్గాలలో ముక్తిపదం పొందుతారు. ఆ విధంగా ధర్మ ద్వారాలు అనేకమున్నాయి. మోక్షం కావాలి అనుకోగానే అందరికీ వెంటనే అది లభిస్తుందా? నైమిశారణ్యంలో మహాపద్మమనే తటాకముంది. ఆ తటాక ప్రాంతంలో గొప్ప గొప్ప తపస్సులు చేసి మాంధాతృడు మొదలుగా చాలామంది పూర్వం ఇహపర శ్రేయస్సులు పొందారు. ఆ పుణ్య క్షేత్రంలో ఉత్తముడు, ధర్మజ్ఞుడు, అతిథి సత్కార ప్రియుడు, దయకలిగినవాడు అయిన పద్మడు అనే సర్పరాజు నివసిస్తున్నాడు. ఆ పద్మడిని సందర్శించు " అని చెప్పాడు. భృగువు ఆ రాత్రి ఆ బ్రాహ్మణుడిని అక్కడే విశ్రమించమని వేడి అతడికి అతిథి సత్కారం చేశాడు. ఆ రాత్రంతా వారిరువురి మధుర సంభాషణలతో గడిచింది. తెల్లవారిన తర్వాత భృగుడు అతిథికి వీడ్కోలిచ్చాడు.

భృగుడు బంధుమిత్రుల అనుమతితో తన ప్రయాణానికి కావలసిన ఏర్పాట్లు చేసుకొని మధ్య మధ్య పుణ్య తీర్థాలను సేవిస్తూ నైమిశారణ్యంలోని గోమతీనదీ తీరంలోని మహాపద్మమనే సరస్సు గట్టు మీదనున్న పద్మడనే నాగేంద్ర మందిరాన్ని చేరాడు. ఆ నాగేంద్రుడి భార్య ఎదురువచ్చి –భృగువును భక్తితో ఇంటికి తీసుకువెళ్లి అతిథి పూజలు చేసింది. మీరు ఏ పని మీద వచ్చారో తెలిపితే ఆ పని చేస్తానని చెప్పింది. దానికి భృగుడు నీ భర్తను చూడాలని వచ్చాననగా ఆమె తన భర్త నెలవారీ వంతు రావటంతో సూర్య రథాన్ని మోయటానికి వెళ్లాడని, ఏడెనిమిది రోజులలో వస్తాడని, తన భర్త ఉద్యోగమదేనని అతడి కోరిక తెలిపితే ఆ కోరిక తాను తీరుస్తానని చెప్పింది. దానికా భృగువు "అమ్మా! నీ భర్తను దర్శించటం కంటే నాకు వేరే కోరిక లేదు. నాగరాజు వచ్చే వరకు ఆ వనంలో ఉంటాను, అతను రాగానే నా సంగతి తెలుపండి" అని గోమతీ పుణ్యారణ్యంలో జపం చేస్తూ నిరాహారుడై ఉన్నాడు. ఆ నాగరాజు బంధువులు అతడి దగ్గరకు వచ్చి అనునయంగా "నీవు ఆహారం తినక ఆరు రోజులైంది. మేము అతిథిప్రియులం. మాకు ధర్మలోపం జరుగకుండా మా ఆతిథ్యం స్వీకరించు" అన్నారు. దానికా భృగువు " అయ్యా! ఇంతంత మాటలెందుకు, సర్పరాజు రాకకోసం ఎదురు చూస్తున్నాను. అతడిని చూసే వరకు నాకు ఆకలిదప్పులుండవు. నేనేమి అలిగి రాలేదు కదా, ఒక నియమంతో ఉన్నాను, నన్ను బాధ పెట్టడం ఎందుకు చెప్పండి. మీకు ధర్మ విరోధం జరుగకుండా ఉండటానికి నాదీ పూచీ. ఎనిమిదవ రోజుకు ఆ సర్పరాజు రాకపోతే ఆ మర్నాడు మీరు కోరినట్లే భోజనం చేస్తాను, మీరు దీనికి అంగీకరించాలి" అని వేడుకొనగా వారు సరేనని తమ నివాసాలకు వెళ్లిపోయారు.

సర్పరాజు సూర్య రథాన్ని మోయవలసిన తనవంతు రోజులు గడవగానే సూర్యుడి అనుమతితో ఇంటికి వచ్చాడు. అతడి భార్య అతడికి ఎదురువెళ్లి ఆదరంగా అతడి కాళ్లకు నీరిచ్చింది. ఆమె ఆదరానికి అతడి మనసు సంతోషించింది. అతడు భార్యని "" నీవు క్షేమమే కదా! దేవతా పూజలు, అతిథి పూజలూ యథావిధిగా జరుగుతున్నాయి కదా, నేను లేనప్పుడు మునుపటి పద్ధతి తప్పి ఏమైనా మార్పులు, పొరపాట్లూ జరిగాయా? చెప్పు " అని ఎంతో ప్రేమగా అడిగాడు. దానికి ఆమె " ఓ సర్పరాజా! నేనేమీ ఆమాత్రం ఎరుగనిదానిని కాదు. ఇంతకాలం మీరిచ్చిన శిక్షణ ఉంది కదా. దేవతాపూజలూ, అతిథి సత్కారాలు అన్నీ సమగ్రంగా యథావిధిగా జరిగాయి. స్నేహితులను అంతకుపూర్వం లాగానే గౌరవించాను. గురువు పట్ల భక్తి శిష్యులకు వ్రతం. వేదతత్పరత బ్రాహ్మణులకు వ్రతం. లోకరక్షణ రాజులకు వ్రతం. న్యాయంగా ధనం

సంపాదించటం వైశ్యులకు వ్రతం. సేవించటం శూద్రుల వ్రతం. రాజాజ్ఞను శిరసావహించటం భటులకు వ్రతం. సర్వాశ్రమాల వారికీ ఉపకారం అందించే గృహస్థాశ్రమం మీద ప్రేమ అందరికీ వ్రతం. ఇవన్నీ నాకెందుకని ఏకాంతంలో తపస్సు చేసుకుంటూ ఇంద్రియాలను జయిస్తాను, కోరికలను జయిస్తాను అనే బుద్ధి కలిగి ఉండటం యోగికి వ్రతం. పాతివ్రత్యం భార్యకు వ్రతం, ధర్మరహస్యం తెలిసిన నీ ఇంటిలో ఏ మాత్రం భేదం కలుగుతుందా?" అని సమాధానం చెప్పింది. ఆ తర్వాత ఆమె భృగుడు వచ్చిన సంగతులన్నీ చెప్పి " ఆ పవిత్రుడైన బ్రాహ్మణోత్తముడు ఏడెనిమిది రోజుల నుంచి జపంలో ఉండి నిరాహారుడై ఉన్నాడు. నీవు అక్కడికి వెళ్లి అతడిని పలుకరించాలి" అని చెప్పింది. దానికా నాగరాజు కోపించినవాడై " నేనా! ఇంకొక చోటికి ఎక్కడికో వెళ్లి ఎవరినో దర్శించటమా! అసంభవం. దేవతలు, రాక్షసులు, మిగిలినవారు నా పట్ల ఎలా ఉంటారో, నన్నెంత గౌరవిస్తారో నీకు తెలియదా! వాడెవడి దర్శనానికో నన్ను వెళ్లమంటావేమిటి?" అన్నాడు. దానికి ఆమె ఎంతో శాంతంగా" నీ రాక కోసం ఆశతో ఎదురు చూస్తున్న ఒక బ్రాహ్మణుడి కోరికను తీర్చకపోవటం నీవంటి ధర్మవేత్తకు న్యాయమా? ఒక బ్రాహ్మణుడిని నిరాశపరచి ఆ పాపాగ్నిలో నీ ముక్తినీ, నీ ఔచిత్యాన్ని, నీ దయను, నీ ధార్మిక పాండిత్యాన్ని తగులబెట్టుకుంటావా? బ్రాహ్మణుడి ఆశను ఖండిస్తే బ్రాహ్మణుడినే సంహరించినంతటి పాపం చుట్టుకొంటుంది. నీవు ధర్మపరుడవు. అలాంటి విప్రుల కోరిక తీర్చటం నీవు కోరుకొనవలసింది కాదంటావా! మౌనం వలన ధృడ జ్ఞానం, దానం వలన అభ్యుదయం, ఆశలు తీర్చినందు వలన నరకాలు తప్పిపోయిన సుఖం లభిస్తాయని పెద్దలు చెబుతారు. నీ రాక కోసం ఎదురు చూస్తూ ఆ బ్రాహ్మణుడు ఇక్కడే ఈ అడవిలోనే ఉన్నాడు. నీ కోపం చాలించు" అని బోధించగా భార్య చేసిన ఉపదేశంతో నాగరాజు తేరుకొన్నాడు. " మూక్కు మొగం తెలియనివాడిని దర్శించి రమ్మని నీవు అనటంతోనే నాకు రోషం వచ్చి, గర్వంతో అనరాని మాటలన్నాను. అయినా నీవు భయపడకుండా నాకు చేయవలసిన ధర్మాన్ని తెలిపి అప్రతిష్ఠ పాలు కాకుండా రక్షించావు. కోపం కారణంగానే కార్తవీర్యార్జునుడు పరశురాముడి చేతిలో, రావణుడు రాముడి చేతిలో మరణించారు. చాలా మంది కోపం వలన దెబ్బతిన్నవారున్నారు. కాబట్టి కోపాన్ని వదులుకోవటం ఎవరికైనా ఎప్పటికైనా మేలు. నీవంటి భార్య దొరకటం వలన మహాపాపకూపంలో పడకుండా రక్షించబడ్డాను. ఆ విప్రుడిని ఇప్పుడే దర్శిస్తాను" అని భార్యను మెచ్చుకొని భృగువును దర్శించాడు.

సంతోషంగా భృగువు ఎదురెళ్లాడు. ఆ సర్పరాజు " ఓ బ్రాహ్మణోత్తమా! నా రాక కోసం ఎదురుచూస్తూ నిరాహార దీక్షతో నీవు ఉండటానికి కారణమేమిటి? అది ఎలాంటిదైనా తీరుస్తాను, చెప్పు" అని అడిగాడు. దానికి భృగువు " నా కోరిక తర్వాత చెబుతాను కాని ముందుగా నీవు సూర్యరథాన్ని మోయటానికి వెళ్లినపుడు నీవు చూసిన, విన్న అద్భుతాలు ఏమైనా ఉంటే నాకు చెప్పు, తెలుసుకోవాలని ఉంది" అని కోరాడు. దానికి " ఆశ్చర్యాలన్నిటికీ నిలయం సూర్యుడే. అతడినుండే సకల ప్రాణికోటి జన్మిస్తున్నదంటే ఇంతకంటే ఆశ్చర్యం ఏముంటుంది? ఋషులు, సిద్ధులు, దేవతలు అందరూ సూర్యుడి కిరణాలలోనే చెట్టుకొమ్మల మీది పిట్టలున్నట్లు నివసించటం అద్భుతం. సూర్య గోళం నుండి వెలువడే వాయువు గోళం మధ్యలో ఉండే దట్టమైన కాంతితో కలిసి వర్షం కురుస్తుంది. ప్రపంచంలో ఇలాంటి అద్భుతాలు ఎక్కడైనా ఉన్నాయా? సూర్యుడే వర్షాలు కురిపిస్తాడు. మరలా అతడే తన కిరణాలతో నీటినంతటినీ వెనుకకు లాగుకుంటాడు. ఇంతకన్నా ఆశ్చర్య కరమైన సంగతి ఈ సృష్టిలో మరొకటి ఉంటుందా? సూర్యుడి వేడిమి తగ్గితే ప్రజలలో ఆత్మనిష్ఠ శాశ్వతంగా ప్రకాశిస్తుంది. ఇంతకంటే ఆశ్చర్యకరమైన అంశం ఏముంది చెప్పు. సూర్యుడి వలనే విత్తనాలు భూమిలో మొలకెత్తుతాయి. ఇంతకంటే అద్భుతాలక్కడుంటాయి? పరాత్పరుడైన

శ్రీమన్నారాయణుడు సూర్యమండలంలోనే ప్రకాశిస్తుంటాడు. అత్యాశ్చర్యకరమైన విషయం ఒకటి చెబుతాను, శ్రద్ధగా విను. ఒకరోజు మధ్యాహ్నం ఆకాశంలో ఒక పురుషుడు ఎదురయ్యాడు. ఆయన తేజస్సు సూర్యుడి తేజస్సుతో పోటీ పడుతున్నట్లనిపించింది. ఆకాశాన్ని పగులగొట్టేస్తాడా అన్నంతటి తేజస్సుతో వస్తున్న అతడికి సూర్యుడు చేయి చాపాడు. ఆ దివ్యతేజస్వి తనకు ఎదురుగా వేగంగా వచ్చేసరికి సూర్యుడి ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. సాదరంగా చేయి చాపాడు. అతడు దానిని అందుకున్నాడు. ఇద్దరి ఆకారాలుక్రమక్రమంగా ఏకమైపోయాయి. ఇంటిలోకి ప్రవేశించినంత విలాసంగా ఆ తేజస్వి సూర్యబింబంలోకి ప్రవేశించాడు. ఆ సమయంలో ఇప్పటిదాకా రథం మీదఉన్నవాడా, లేకపోతే ఇప్పుడు వచ్చినవాడా ఎవరు సూర్యుడనే సందేహం రథం లాగుతున్న మా సర్పరాజులందరికీ కలిగింది. అప్పుడు వినయంగా, నిశ్చలంగా నేనే సూర్యుడిని అడిగాను అతనెవరని.

దానికి సూర్యుడు దయతో " ఓ పద్ముడా!

అతడు దేవతలలో, యక్షులలో,గంధర్వులలో, సర్పజాతులలో, ఇంకామిగిలిన జాతులలో ఎవ్వడూ కాదు. నిశ్చలమైన మనస్సు కలవాడు, భిక్షాటనతోజీవించే బ్రాహ్మణుడు, నిశ్చలమైననియమాలు కలవాడు, ఏ కోరికలూ లేనివాడు, సర్వ జీవుల హితాన్ని కోరుకునేవాడు, మునీశ్వరుడు అయిన ఒక మహానుభావుడు. ఇలా సిద్ధి పొందాడు" అని సూర్యుడు చెప్పాడు. ఓ భృగూ! ఇలాంటి అద్భుతం చూడగలిగాను, వినగలిగాను" అంటూ పద్ముడు చెప్పాడు.

అది విన్న భృగువు పరమానందభరితుడై " ఓ పద్ముడా! నీవు ఇంత వరకూ చెప్పినవన్నీ అద్భుతాలే. వీటిని చెపుతూ నాకు మార్గం కూడా చూపావు. నువ్వు ఉత్తమ గురువువి. నేనింక వెళ్లివస్తాను. నన్ను మర్చిపోవద్దు. ఆజ్ఞాపించదగినవన్నీ నాకు ఆజ్ఞాపించు. నీకు శిష్యుడననే భావం నాకేర్పడింది. నీకన్ని వేళలా శుభాలు కలగాలి" అని అన్నాడు. దానికి పద్ముడు "నీవు వచ్చిన పనేదో చెప్పకుండానే పోవటం సమంజసమా, నీ కోరిక తీరుస్తాను, నాలో నీవున్నావు, నీలో నేనున్నాను, నీకీ ప్రపంచమంతా ఉంది, దిగులుపడక నిశ్చింతగా ఉండు" అనగా దానికి భృగుడు " నీవన్నది నిజమే, నీవూ,నేనూ,ఈ ప్రాణికోటి, పంచభూతాలు అంతటా వ్యాపించి ఏ భేదమూ లేనివాళ్లం. అభిన్నులం, సమానులం. తెలిసికోవలసింది ఏదో తెలిసిపోయింది. ఇదే తత్త్వ దర్శనం. సర్వసమతా దృష్టి ఇకపై నాకు వ్రతం. నీ దయవల్ల, నీ మాటల వల్ల నాకీ పరిణతి వచ్చింది. నీవు చరితార్థుడవు. నీకు నమస్కరించి శెలవు తీసికొంటున్నాను" అని చెప్పి నాగరాజును విడిచి విశేషదీక్ష కొరకు చ్యవన మహర్షిని దర్శించి, తన కథ చెప్పుకొని అతడు చేసిన సంస్కారంతో ధన్యుడయ్యాడు.

ఈ పుణ్యకథ జనకుడి ఇంటిలో భార్గవుడు నారదుడికి వివరించాడు. నారదుడు ఇంద్రుడికి చెప్పాడు. ఇంద్రుడు వసువులకు చెప్పాడు. పరశురాముడితో యుద్ధం కలిగిన సందర్భంలో కలత చెందిన తనను ఓదార్చటానికి వసువులు సకలభూత సమభావాన్ని పొందాలని ఈ కథ తనకు చెప్పారని భీష్ముడు ధర్మరాజుకి చెప్పాడు. " సమస్త భూతాలపట్ల సమదృష్టితో కూడిన నిష్కామత్వం ఉత్తమధర్మం, ఉత్తమమైన ఆనందానికి అది నిలయం" అని భీష్ముడు ధర్మరాజుకి చెప్పాడు. సమస్త జీవాలను సమానంగా చూడటం అనేది సర్వ కాలాలలో అందరూ పాటించదగిన ధర్మం.

★★★



## కొత్త సినిమా –కధా కమీషు




# "గర్ల్ ఫ్రెండ్ "

'భూమా దేవి (రష్మిక ) పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఇంగ్లీష్ లిటరేచర్ సబ్జెక్టు తీసుకుంటుంది.. మొదటి క్లాసులో అధ్యాపకుడు (Rahul Ravin-dran )"లిటరేచర్ సబ్జెక్టు ఎందుకు తీసుకున్నారు.. సైన్స్,టెక్నాలజీ అయితే మంచి ఉద్యోగాలు వస్తాయి కదా?" అడుగుతాడు స్టూడెంట్స్ ను.. " Reading of Books and stories lead me to another world.. I want to write for younger readers to encounter inner life " అని సమాధానం ఇస్తుంది.. ఈ సన్నివేశంలోనే సినిమాలో డైరెక్టర్ ఏం చెప్పబోతున్నాడో అర్థమవుతుంది..

భూమి energetic and handsome కుర్రాడి ప్రేమలో పడుతుంది. ముద్దులతో మొదలై ఇద్దరూ హాస్టల్ రూంలో చేరి,తలుపులు బిగించుకుని ప్రేమ సరాగాలు సాగించేదాకా సాగుతుంది..

ఆ అబ్బాయి (దీక్షిత్ శెట్టి )బాగా possessiveness లక్షణాలు ఉన్న కుర్రాడు.. భూమి తన గురించి ఆలోచించాలి.. తననే ప్రేమించాలి! మరొకరితో మాట్లాడకూడదు.. అమ్మాయిని అమాయకంగా ప్రేమించే కుర్రాడుతోనైనా మాట్లాడకూడదు.. తను మాత్రం

# వాల్ పోస్టర్

తనను ప్రేమించే అమ్మాయిలతో మాట్లాడొచ్చు! భూమిని వెర్రిగా ప్రేమిస్తాడు.. తమ చేష్టలకు ఎవరన్నా అడ్డు చెపితే rude గా ప్రవర్తిస్తాడు..

ఆ అమ్మాయి తండ్రి(రావురమేష్ )'తన కూతురు కుదురుగా, సలక్షణంగా ఉండాలి... తన మాటే వినాలి!ఆడపిల్ల యుక్త వయసుకు వచ్చినా తన చెప్పు చేతల్లోనే ఉండాలి!" అనుకునే తత్వం.. ఆడపిల్లలకి కొన్ని స్వతంత్ర భావాలు ఉంటాయి . వాటిని గౌరవించాలి!" అని ఆలోచన ఉండదు..

ఒకరోజు హీరో హీరోయిన్ ను తన ఇంటికి తీసుకువెళ్తాడు.. వంట ఇంటి కుందేలుగా మారిపోయిన హీరో తల్లిని చూసి "ఆ అబ్బాయిని చేసుకుంటే తన పరిస్థితి కూడా ఆమెలాగే అవుతుందనే భావన వస్తుంది హీరోయిన్ కు.. డైరెక్టర్ ఆ భావనను అద్దంలో చూపించడం గొప్పగా వుంది..

ప్రేమించిన అబ్బాయి,కన్నతండ్రి ఆ అమ్మాయి మీదే ఒత్తిడి తీసుకొస్తారు.. ఆ సంఘర్షణలో నలిగిపోతుంది.. తనను పెళ్లి చేసుకోకపోతే "భూమి తనతో రిలేషన్షిప్ లో ఉన్నదనీ, రాత్రుళ్ళు ఇద్దరూ ఒకే బెడ్ పంచుకున్నామని నలుగురికి చెప్పేస్తానని, చదువు సాగనివ్వనని " బెదిరిస్తాడు.. అతన్ని వదిలి ఇంటికి రాకపోతే ఇంటి గడప తొక్కనివ్వనని తండ్రి బెదిరింపు..

ఆ ఒత్తిడి అన్నింటినీ తట్టుకొని ఆ అమ్మాయి ధైర్యంగా ముందడుగు వేస్తుంది.. చదువు పూర్తి చేసుకుని మంచి ఉద్యోగం సంపాదించి తన కాళ్ళ తను నిలబడుతుంది..

ప్రేమికులకు emotional maturity ఉండాలి..

ప్రేమ పట్ల సరైన అవగాహన లేకపోతే, ఒకరిని మరొకరు గౌరవించుకోకపోతే వారిద్దరి మధ్య అగాధం ఏర్పడి దూరమైపోతారు..

వరల్డ్ ఫేమస్ ఇంగ్లీష్ రైటర్ "వర్జీనీయా ఉల్ఫ్ " రచనల ప్రస్తావన ఈ సినిమాలో వస్తుంది.. ఆమె స్త్రీలకు మేధో స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్రం ఉండాలని తన రచనలలో విశదీకరించింది..Virgeniya Wolf రచించిన "A room of one's own " నవల లోని భావవ్యక్తీకరణలు ఈ సినిమాలో ఉన్నాయి....

తన నటన కౌశల్యాన్ని చూపించే అవకాశం రష్మికకు ఈ సినిమా ద్వారా లభించింది.. అద్భుతమైన నటనను ప్రదర్శించింది.. హీరో దీక్షిత్ శెట్టి రష్మికకు ఏమాత్రం తీసుకోకుండా చక్కటి ప్రదర్శించాడు..' దుర్గ 'పాత్ర కూడా ఉదాత్తంగా ఉంది...

ముఖ్యంగా చెప్పుకోవాల్సిందే డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ గురించి.. ప్రతి ఫ్రేమ్ లో అతని ప్రతిభ కనిపిస్తుంది..

## వెబ్ పోస్టర్

# “అవిహితం “



సినిమా పూర్తి చేశాక కూడా మనసు ఇంకా కరిగి పోతూనే ఉన్నది.మలయాళం సినిమా అవిహితం ..తెలుగులో #Hotstar లో ఉన్నది.ఈ మధ్యకాలంలో ఇంత మంచి సినిమా చూడలేదు.నిస్సందేహంగా మలయాళీలు మాత్రమే ఇలాటి ఎవరికీ పట్టని,సమాజహితం కోరే సినిమాలు ఎంచుకో గలరు. కథ చిన్న లైన్ అంతే.

.ఒకరాత్రి వేళ నలుగురు కలిసి ఉరి బయట తాగి ఇంటికి వస్తూ అందులో ప్రకాశన్ అనేవాడు ఒక మిల్లు ఓనర్ వినోద్,ఇంకో యువతి తో కలిసి ఉండటం చూస్తాడు.ఆమె ఆ ఊరి కార్పెంటర్ భార్య అని ఇంకో మిషన్ కుట్టేవాడికి చెప్పి,మళ్ళా ఆ రాత్రి వెళ్లి చూస్తారు.ఆ సంగతి ఆ వడ్రంగి అతని ఇంట్లో చెపుతారు. ఆ ఊరి వడ్రంగి ముసలాయన,ఆయన కొడుకులు పక్క ఊర్లో పనిచేస్తున్నారు.ఆయన పెద్ద కొడుకు భార్య పార్వతి ఫలానా వాడితో సంబంధం పెట్టుకున్నది అని చెప్పారు.ఇక అందరూ కలిసి ఆ పార్వతీ,మిల్లు వాడిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు వచ్చారు.అసలు జరిగింది వేరు.సినిమా చూడండి లే కానీ నా గుండె తరుక్కు పోయింది.ఒక ఆడ మనిషిని ఒక్క నిముషంలో అంచనా వేసే మగవాళ్ళ మాటలు ఎట్లా ఉంటాయో వింటూ.

# వెబ్ పోస్టర్

ఆ టైలర్ నాకు తెలుసు
జాకెట్లు కుడతాను కదా
చీకట్లో కూడా ఆవిడ
ఎవరో చెప్పగలను
అంటాడు..ఇంతకీ
పార్వతి అత్తగారు మాత్రం
కొడుకుని ఒక లెంపకాయ
కొట్టి కొంపలోకి రావద్దు
నువ్వు మీ నాన్న కూడా
అంటుంది ఎవరేం
చెప్పినా నేను ఎప్పటికీ నా
కోడలిని అనుమానించి
అవమానించ ను
అంటుంది. మొగుడిని
మొహం పగిలేలా
కొట్టమని కోడలికి
చెప్పేస్తుంది.ఆడవాళ్ళ
పాతివ్రత్యాల పైన
మగవాళ్ళకు ఎంత గ్రిప్
ఉంటుందో ఈ కథ
చెపుతోంది.ఊరు మొత్తం
వస్తారు ఈ సంబంధం
అంతు చూసేందుకు.
ఎంత సహజంగా ఉన్నదో
సినిమా .

ఒక చిన్న పల్లెలో తీసిన
సినిమా.దానికి ఎంతో
ప్రమోషన్ కూడా లేదు.
అక్కర్లేదు కూడా.
మన వాళ్ళు అందరూ
చూసేసి సంతోషిస్తారని
చెపుతున్నా.ఆడవాళ్ళ శీలం
మగవాళ్ళ ఆస్తి లాగా చూసే
లక్షణం ఎప్పటికీ అంతం
కాదుకాబోలు.ఆడవాళ్ళు
చెపుతూనే ఉంటారు.
మమ్మల్ని మనుషులుగా
చూస్తే మేం బాగానే ఉంటాం.
అట్లా వాతావరణం లేకపోతే
మాక్కూడా గడప దాటిపోయే
అవకాశం శుభ్రంగా ఉన్నది
అని.వినిపించుకోక పోతే
మగవాళ్ళ ఖర్మ. అంతే
సినిమా అందరూ చూడండి

★★★

సీరియల్

# పడిలేచిన కెరటం



యశోదా కైలాష్

మహీ రెండుసార్లు వచ్చి వెళ్లింది. ఢిల్లీ లో చదువుకోవడం వలన తనలో చాలా మార్పు వచ్చినట్లనిపిస్తోంది. హిందీ అనర్గళంగా మాట్లాడేస్తోంది. మాడ్రన్ డ్రస్సులో ఏమిటో కొత్తగా కనిపిస్తోంది. ఇంటి దగ్గరే ఉండి చదువుకుంటున్న పిల్లలకు, బయట ఎక్కడో హాస్టల్లో ఉండి చదువుకుంటున్న పిల్లలకు చాలా తేడా కనిపిస్తుంది. మహిమ వచ్చినపుడు సరస్వతమ్మ కూతురు హరిణి వచ్చింది. తపస్వి ఇరువురినీ ఒకరినొకరికి పరిచయం చేసింది. మహిమకు, హరిణి చాలా నచ్చింది, అలాగే హరిణికి కూడా మహిమ మీద ఆత్మీయతా భావం కలిగింది. ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ ని అవ్వాలన్న మహిమ ఆశయానికి హరిణి అబ్బురపడుతూ అభినందనలు తెలియచేసింది. మరో కొన్ని నెలల్లో డిగ్రీ పూర్తిచేసి పి.జి లో చేరాలన్న హడావిడిలో ఉంది.

ఆరోజు ఆదివారం మూలాన కాస్త ఆలస్యంగానే లేచింది. తనులేచి బ్రష్ చేసుకుని వచ్చేసరికి డైనింగ్ టేబిల్ మీద పొగలు కమ్ముతున్న ఫిల్టర్ కాఫీని కప్పులోపోసి, తపస్వి గురించి ఎదురుచూస్తోంది శాంతమ్మ. “అమ్మా మీకు టిఫిన్ చేసి హాట్ పేక్ లో సర్దాను. వంటకూడా అయిపోయింది. మా సరస్వతి రమ్మంది ఈరోజు. ఇద్దరం కలసి చిలుకూరు బాలాజీ గుడికి వెడుతున్నాం. అందుకే ఉదయాన్నే లేచి మీకు అన్నీ తయారు చేసేసాను. సాయంత్రానికి వచ్చేస్తానమ్మా.”

"అయ్యో శాంతమ్మగారూ, ఈరోజు ఇవన్నీ నాకు చేయాలా, ఒక్క రోజు అడజస్ట్ చేసుకోలేనా?" నిన్న రాత్రే నాకు చెప్పి ఉంటే డ్రైవర్ ని తొందరగా రమ్మనేదాన్ని కదా!"

"లేదమ్మా, నేను ఆటోలో వెళ్లిపోతాను, బాగానే అలవాటైంది. సరస్వతి ఇంటినుండి మెహదీపట్నం వెడితే, చిలుకూరు కి వెళ్లే డైరక్ట్ బస్లుంటాయిట." అలా వెళ్లి వస్తామమ్మా. మీరు జాగ్రత్త, మరి నేను వెళ్లి రానా అనగానే సరే నంటూ తలూపింది. జాగ్రత్తగా వెళ్లిరండంటూ బోల్డన్ని జాగ్రత్తలు చెప్పి పంపించింది.

ఆవిడ వెళ్లిగానే, కాఫీ చల్లారిపోయిందని వేడి చేసుకుని టీపాయ్ మీదనున్న న్యూస్ పేపర్ తీసుకుని కాఫీ తాగుతూ తిరగవేసింది. అక్కడ కొంచెం పెద్ద అక్షరాలతోనున్న ఒక వార్త దగ్గర ఆమె కళ్లు అతుక్కుపోయాయి. భయంతో వెడల్పయ్యాయి. "ఆవార్త సారాంశం, హైద్రాబాద్ చిట్ట చివరున్న ఒక రెస్టారెంట్ లో మాదకద్రవ్యాల ముఠాను హైద్రాబాద్ పోలీసులు ఛేదించారు. రూ.వంద కోట్ల విలువ చేసే 800కిలోలకు పైగా కొకైన్ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురిని అరెస్టు చేశారు. ఉత్తర్ ప్రదేష్ నుండి తెలంగాణాకు కొరియర్ ద్వారా రవాణాచేస్తున్న కొకైన్ ను వెంటనే సీజ్ చేసారు. హైద్రాబాద్ నివాసి శ్రీకాంత్ అట్లూరి సహకారంతో ఈ డ్రగ్ సప్లై జరుగుతోందని పోలీసులు గుర్తించారు. ఆపరేషన్ విజయవంతమైతే శ్రీకాంత్ కి పది కోట్లు, మిగతా ముగ్గురికీ తలో రెండు కోట్ల రూపాయల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. గత రెండు సంవత్సరాలనుండి శ్రీకాంత్ అనే వ్యక్తి ఈ ఆపరేషన్ లో ముఖ్య వ్యక్తి అని పరిశోధనల ద్వారా వెల్లడి అయింది. శ్రీకాంత్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. మిగతా ముగ్గరూ దొరికిపోయారు. ఇప్పుడు ఈ కింద ఫొటోలోని వ్యక్తే శ్రీకాంత్. అతని జాడ పట్టుకున్నవారికి ప్రభుత్వం తగిన పారితోషికం ఇస్తుందని ఆ వార్త సారాంశం. శ్రీకాంత్ ఫొటో ని వేసారు పత్రికలో.

తపస్వి నిశ్చేష్టితురాలైంది. భయంతో వణికిపోయింది. డబ్బుకోసం అతను ఎంచుకున్న మార్గాన్ని అసహ్యించుకుంది. "ఇటువంటి వాడినా తను ప్రేమించి, పెళ్లిచేసుకుని కూతుర్ని కన్నది!" అతను పోలీసులకు చిక్కితే యావజ్జీవ కారాగార శిక్ష ఖాయం. అంతలోనే ఉలిక్కిపడి భయంతో వణికిపోయింది. తన ఇంటికి తలదాచుకోడానికి వస్తాడేమో!" ఆ ఊహకే వళ్లు జలదరించింది. ప్రస్తుతం తనొక్కర్తి ఇంట్లో. ఈ లోగా తన మొబైల్ రింగైంది. త్రుళ్లి పడింది. బావనుండి ఫోన్.

"అమ్మా తపస్వీ, ఇప్పుడే వార్త చూసాను. నీవు చూసావో లేదోనని ఫోన్ చేసాను."

"చూసాను బావా!"

మీ అక్క ఒకటే కంగారు పడుతోంది. మేమిద్దరం ఫ్లైట్ లో బయలదేరి సాయంకాలం లోపు నీదగ్గరకు వస్తాం. ఈ లోపుల జాగ్రత్త తల్లీ. ఆ త్రాష్టుడు పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడుట. కీడెంచి మేలెంచమన్నట్లు, నీ దగ్గరకు తలదాచుకోడానికి వస్తాడేమోనని మీ అక్కకు కంగారు. మేమిద్దరం నీదగ్గర కొంతకాలముంటాం.

"హమ్మయ్య అనుకుంది. అక్కా, బావా వస్తున్నారు. తనకు వేయి యేనుగుల బలమొచ్చినట్లు అనిపించింది."

"అక్కా, బావా తనని ఎల్లవేళలా నీడలా కాపాడుతున్నారు. ఏమిచ్చి వారి రుణం తీర్చుకుంటుంది!"

ఎంతో హాయిగా దర్జాగా బ్రతకాల్సిన ఒకప్పటి తన భర్త ఇలా అడ్డదారిపట్టి చెడిపోయినందుకు తన మనస్సు ఎంతగానో ఖేదపడుతోంది. ఒకానొకప్పుడు తను అతనికి ఎన్నోసార్లు చెప్పి భంగపడింది. అతను తనని ఎంత హేళన చేసినా సరిపెట్టుకుంది. నీవు ఉద్యోగం చేయకపోయినా ఫరవాలేదు, ఇంటి పట్టున ఉండు, మన దగ్గర ఉన్న డబ్బుతో బ్రతుకుదాం అంది. ఊహూ, తన మాట అతనికి నచ్చలేదు. తనేదో అహంతో, గర్వంతో చెపుతోందనుకున్నాడు. ఆ మధ్య డబ్బుకోసం వచ్చినపుడు కనీసం తన కూతురు ఎలాగుందీ అని కూడా అడగలేదు. పైగా తన కూతురు కాదని అక్రమ సంబంధాన్ని అంటకట్టాడు.

ఎందుకో కళ్లమ్మట నీళ్లు ధారాపాతంగా కారిపోతున్నాయి.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. ఉలిక్కి పడుతూ టైమ్ చూసింది. పనిమనిషి ఒక గంటపోతే గానీ రాదు. అదే కాంప్లెక్స్ లో చాలా మంది ఇళ్లల్లో పనిచేస్తుంది. పైగా ఆదివారం. చాలా పనులుంటాయి ఆమెకు. అయితే వచ్చిందెవరనుకుంటూ సంశయిస్తూనే మెయిన్ డోర్ హోల్ నుండి చూసింది. ఎవరూ కనపడలేదు. మరోసారి బెల్ మోగితే ఉలిక్కిపడింది. అయినా సెక్యూరిటీ ఉండగా తన భయానికి అర్థం లేదు. తలుపు తెరిచింది. ఎదురుగా నవ్వుతూ హరిణి, సరస్వతిగారమ్మాయి.

"ఏమిటి తపస్విగారూ, ఎంతసేపటికీ డోర్ తెరవకపోతే పడుకున్నారేమో, ఆదివారం కదా అనుకున్నాను. నేను వచ్చి మిమ్మలని డిస్టర్బ్ చేయడం లేదుకదా అని నవ్వుతూ అడిగింది."

"లేదమ్మా, నీవు రావడం నాకు హేపీనే. బోర్ గా ఉందనుకుంటున్నాను, ఈలోగా నీవొచ్చావు. తలుపేసి లోపలకు వచ్చి కూర్చో" అంటూ ఆహ్వానించింది. ఆ రోజు సరస్వతమ్మ గారింటికి వెళ్లినప్పటినుండి హరిణి తనకు ఎంతో ఆత్మీయురాలైపోయింది. తరచుగా వస్తూ ఉంటుంది.

"అమ్మా, శాంత ఆంటీ కలిసి చిలుకూరు వెళ్లారు కదా, నేను రాలేనన్నాను. ఏమి చేద్దాం అనుకుంటుండగా మీరు గుర్తుకొచ్చారు ఆంటీ!"

"ఓ... థాంక్యూ హరిణీ!"

"మహీ నుండి ఫోన్లు వస్తున్నాయా ఆంటీ?" నాకు రెండు రోజుల క్రితమే చేసింది. వచ్చేనెలతో డిగ్రీ అయిపోతుందని. హైద్రాబాద్ శెలవలకు వచ్చినా ఎక్కువ రోజులు ఉండనని కోచింగ్ క్లాస్ లు మిస్ అవుతానని అంది."

"అవును హరిణీ, నాతోనూ అలానే చెప్పింది." ఈవిడ ఐ.ఏ.ఎస్ అవుతుందో లేదో గానీ అందరినీ మాత్రం తెగ హడావుడి పెట్టేస్తోంది."

తపస్వి మాటలకు హరిణి ఫక్కున నవ్వింది. "అబ్బ, ఎంతందమైన నవ్వు ఈ అమ్మాయిదని అనుకోకుండా ఉండలేకపోయింది.

"హా హరిణీ, షాపింగ్ పని ఉంది కొంచెం, నాతో వస్తావా, డ్రైవర్ ఒక అరగంటలో వస్తున్నాడు. ఈలోపల నేను తయారవుతాను."

"ష్యూర్ ఆంటీ!"

ఎందుకో తపస్వికి ఇంట్లో ఉండాలని లేదు. మనసంతా చేదుగా అయిపోయింది పొద్దుటే వార్త చదివి. గత జ్ఞాపకాలు కందిరీగల్లా తనను కుడుతూ బాధిస్తున్నాయి. అక్కా, బావ వచ్చేలోపుల తను ఇంటికి వచ్చేస్తుంది.

కాస్సేపట్లో ఇద్దరూ కలసి షాపింగ్ కి వెళ్లారు. చీరలు కొనుక్కుంది. అక్కకొక చీర తో బాటూ హరిణికి కూడా కొంది ఫాన్సీ చీర. హరిణికి బాగా సూట్ అవుతుంది. వద్దని మొహమాటపడుతుంటే "ఏమిటి పిల్లా, నేనేమైనా పరాయిదాన్నా, తీసుకో అంటూ బలవంతంగా పేకెట్ చేతిలో పెట్టింది.

షాపింగ్ తరువాత బయట హొటల్లోనే భోజనం చేసారు. సాయంత్రం నాలుగింటికి హరిణిని ఇంట్లో డ్రాప్ చేసింది. అప్పటికి శాంతమ్మగారు, సరస్వతి గారు గుడికి వెళ్లి వచ్చేసున్నారు. ఒక అరగంట కూర్చుని కాఫీ తాగి శాంతమ్మను తీసుకుని ఇంటికొచ్చేసింది.

ఇంటి కొచ్చిన ఒక రెండు గంటల తరువాత అక్కా, బావ వచ్చేసారు. అక్కను చూసి ఎందుకో ఏడ్చేస్తూ అక్కను చుట్టేసింది. "ఏయ్ ఊరుకో తల్లీ, అంతా మన మంచికే జరిగిందనుకోవాలంటూ"ఃఊరడించింది.

అక్కా బావ వచ్చి నాలుగురోజులు గడచిపోయాయి. ఆ రోజు టి.వి వార్తల్లో "గత కొద్దిరోజులుగా సంచలనం సృష్టిస్తున్న డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడైన శ్రీకాంత్ అట్లూరి కోర్టులో లొంగిపోయాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చాటున ఈ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు ఆధారాలు నిరూపింపబడినాయి. డ్రగ్స్ సప్లై చేయడమే కాదు,

అతను డ్రగ్స్ కు కూడా బానిస అయ్యాడని తెలుస్తోంది. అతనిని బెదిరిస్తే అనేక కీలక విషయాలు బయటపడ్డాయి. ఈ ఆపరేషన్ లో ఇంకా ఎందరో ప్రముఖులు ఉన్నట్లు దాఖలాలు ఉన్నాయి. వాటిని బయటకు లాగాలని పోలీసులు తీవ్రమైన కృషిచేస్తున్నారు. నిందితుడిని కొంతకాలం రిహేబిలిటేషన్ కేంద్రానికి పంపించి చికిత్స పూర్తి అయిన తరువాత అతనికి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను కోర్టు అమలుచేసిందంటూ చెపుతున్నారు.

కొంతమంది తాము నేరం చేయకపోయినా శిక్షను అనుభవిస్తారు. మనకు తెలుసు వాళ్లు ఎలాంటి వారో, ఎంతటి నిజాయతీ పరులో. అటువంటి వారు జైలు శిక్ష అనుభవిస్తుంటే అయ్యో పాపం, అంత మంచి వ్యక్తిపైనా, నిందారోపణలు, భగవంతుడేమైనాడు, లేక న్యాయవ్యవస్థకి కళ్లు మూసుకుపోయాయా అని మనసారా బాధపడతాం. కానీ శ్రీకాంత్ లాంటి వ్యక్తుల పట్ల జాలీ, కరుణా కలగవు ఎవరికైనా గానీ. అమాయకురాలైన ఒక స్త్రీని నమ్మించి, ప్రేమించి పెళ్లి చేసుకుని, తల్లిని చేసాడు. కానీ ఆ ప్రేమ వెనుక స్వార్థం ఉందని తెలియదు. తడి గుడ్డతో గొంతుకోసాడు. ఆమెను మానసికంగానూ, శారీరకంగానూ హింసించి, ఆమె అవిటతనాన్ని కించపరిచి మరీ మాట్లాడాడు. ప్రేమించినపుడు నీ అవిటితనం నాకు ముఖ్యంకాదు, నీ మనసు చూసి ప్రేమించానన్నాడు. ఆమెనుండి ఆస్తి రాబట్టాలని చాలా అబద్ధాలాడాడు, మాయమాటలు చెప్పాడు. ఆస్తి ఇవ్వననేసరికి ఆమెను విడిచి వెళ్లిపోయాడు. తాగుడూ, జూదం, డ్రగ్స్, మోసాలకూ బానిస అయ్యాడు. ఇటువంటి వ్యక్తి పైన ఎవరికి సానుభూతి ఉంటుంది? ఏ ఒక్కరైనా అతనిపట్ల సానుభూతి చూపిస్తారా? ఎవ్వరూ కూడా చూపరు.

ప్రస్తుత పరిస్తితి అలాగే ఉంది. అతనిగురించి బాధపడేవారే లేరు. హమ్మయ్య, పీడా విరిగిందంటూ ఆనందపడుతున్నారు అతని స్వంతవారే.

---

తపస్వి అక్కా,బావ వచ్చారని, మర్యాదగా వాళ్లను పలుకరించాలని వచ్చారు సరస్వతిగారు, హరిణి. భర్త లేకపోయినా ఉన్న ఒక్క కూతురినీ బాగా చదివించి, ప్రయోజకురాలిని చేసినందుకు సరస్వతమ్మగారిపట్ల ఆ దంపతులకు గౌరవ భావం కలిగింది. అందరితోనూ నవ్వుతూ, కలివిడిగా తిరుగుతున్న హరిణి పట్ల ఏదో తెలియని అభిమానం కలుగుతోంది మానసకు. ఈ అమ్మాయి ఎంత చక్కగా, ఒద్దికగా ఉందనుకుంటూ మురిసిపోయింది. అదే విషయం పదే పదే చెల్లెలికి చెపుతుంటే "ఏమిటీ మానసగారు హరిణిని చూసి ఒకటే ఇదైపోతున్నారు?" కొంపతీసి వారి చిన్నబ్బాయికి చేసుకోవాలని అనుకోవడం లేదు కదా అని కొంచెం నాటకీయతతో అభినయిస్తూ మాట్లాడుతున్న తపస్వి మాటలకు ఫక్కున నవ్వేస్తూ, "కొంటెపిల్లా, గమనించావన్నమాట!" అయినా తపసూ, మనం అనుకున్నవన్నీ జరుగుతాయిటే?" వినయ్ ఒప్పుకోవద్దూ?"

"నిజమే అనుకో. వాడు డిశెంబర్ లో వస్తున్నాడేమో కదా. చదువైపోయింది, ఉద్యోగం వచ్చింది. వాడు వచ్చినపుడు నెమ్మదిగా కదుపు పెళ్లి విషయం. ఒప్పుకోడానికి సిద్ధంగా ఉంటే అప్పుడు ఈలోచించవచ్చు."

"అయినా అక్కా, సరస్వతమ్మగారికి ఆస్తిపాస్తులేమీ లేవు. కాకినాడలో చిన్న ఇల్లు మాత్రమే ఉంది. దాన్ని అమ్మేసి, కొంచెం లోన్ తీసుకుని వాళ్లమ్మకోసం ఇక్కడే టూ బెడ్ రూమ్ ఫ్లాట్ కొనాలని ఉందంటూ, మీ సలహా ఏమిటంటూ ఆ మధ్య హరిణి నన్ను అడిగింది. ఆ అమ్మాయి ఆలోచనలూ, చేసే పనులు, తల్లిపట్ల తన బాధ్య ఎంతో పరిణితితో కూడుకున్నట్లుగా అన్పిస్తాయి. ఒకవేళ బేంక్ నుండి హౌసింగ్ లోన్ తీసుకుంటే, పెళ్లాయ్యాకా ఆ వచ్చే అబ్బాయి ఈ.ఎమ్.ఐ కట్టడానికి ఒప్పుకుంటాడంటావా ఆంటీ అంటుంది. ఇల్లమ్మిని డబ్బులో కొంత డబ్బు తల్లి పేరు మీద ఫిక్డ్ చేయాలని అనుకుంటోందిట. ఎంత చక్కగా, తెలివిగా

ఆలోచిస్తోందో కదా!"

"అవునే అటువంటమ్మాయే కోడలిగా వస్తే ఇంటిని నేర్పుగా చక్కదిద్దుకుంటుంది. కట్నాలూ, ఆస్థిపాస్తులూ కంటే ఇప్పటిరోజుల్లో హరిణి లాంటి అమ్మాయి కోడలిగా రావడం అన్నది చాలా గొప్ప విషయం."

"అయితే, మధ్యవర్తిత్వం నడపమంటావా అక్కా!" ఒకవేళ నేను వాడిని ఒప్పిస్తే నాకేమిటట లాభం?" నడుము మీద రెండుచేతులూ వేసుకుని గంభీరంగా మాట్లాడుతున్న చెల్లెలి వైపు చూస్తూ, " మహీ పెళ్లి బాధ్యత అంతా మాదే, కట్నకానుకలు దగ్గరనుండి మొత్తం బాధ్యతని మా భుజాలపైన వేసుకుంటాం." ఇంతకంటే ఏమికావాలమ్మా?"

"అక్కా, దాని పెళ్లి అంటేనే భయం వేస్తోందే!" ఎలాంటి వ్యక్తి వస్తాడోనని. దాని జీవితం నాలా కాకూడదు. అయినా ముందు అది అనుకున్నట్లుగా ఐ.ఏ.ఎస్ అవుతేగానీ పెళ్లి టాపిక్ దాని దగ్గర తేకూడదు."

"నిజమే ముందు దాని చదువు అవనీ!" అయినా తపసూ, నీవు ప్రతీదానికి టెన్షన్ పడి బి.పి తెచ్చుకుంటున్నావు. అది మంచి పద్ధతి కాదు. మనస్సుని ప్రశాంతంగా ఉంచుకోవే తల్లీ." అన్నీ బాగానే అవుతాయిలే.

ఈలోగా రిజిస్టర్ పోస్ట్ వచ్చిందంటూ పోస్ట్ మేన్ వచ్చాడు. సంతకం చేసి తీసుకుంది.

"ఎక్కటినుంచి వచ్చిందోననుకుంటూ" ఆత్రంగా కవర్ చింపింది.

ఎవరో వ్రాసిన ఉత్తరం. ఎవరో ఏమిటి? శ్రీకాంత్. ఆ తరువాత కవర్ మీద ఫ్రమ్ అడ్రస్ చూసింది. శ్రీకాంత్ పేరు, అడ్రస్ ఉంది. ఉలిక్కి పడింది. జైలులో ఉన్న శ్రీకాంత్ తనకు లెటర్ వ్రాయడం ఏమిటి? ఉత్తరంలో డేట్ చూసింది. అరెస్ట్ కు సరిగా ఒకరోజు ముందు వ్రాసిన లెటర్. తనకు చేరేసరికి సరిగ్గా వారం అయిందన్నమాట.

ఉత్తరం చదవడం మొదలుపెట్టింది.

డియర్ తపస్వీ,

"నిన్ను ఇలా పేరుతో పిలవడానికి కూడా నాకు గిల్టీ గా ఉంది. ఇంకా నేను ఎందుకు బ్రతికి ఉన్నానా అని అనుకుంటున్నాను . నీవు వార్తలు చూసే ఉంటావు. డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నందుకు నన్ను పోలీసులు వెతుకుతున్నారు. ఎన్నాళ్లు దాక్కోగలను. వాళ్లకి పట్టుబడేలోపుల, నా మనస్సుని నీ ముందు ఉంచాలనే తలంపులో ఉత్తరం వ్రాసి పోస్ట్ చేయాలనుకుంటున్నాను. నిన్ను క్షమించమని మనసారా కోరుకుంటున్నాను. ఇప్పటికే నా మీద అసహ్యంతో నన్ను తిట్టుకుంటూ ఉంటావని తెలుసు. ఎవరు చేసుకున్న ఖర్మ వాళ్లనుభవిస్తారన్నది అక్షరాలా నిజం!"

నాది చిన్నతనం నుండి కష్టపడే స్వభావం కాదు. అన్నీ అలా తేలికగా దొరికిపోవాలనుకునేవాడ్ని. ఇంజనీరింగ్ చచ్చీచెడి పూర్తి చేసేసరికి ఆరుసంవత్సరాలు పట్టింది. ఏదో ఉద్యోగం వచ్చింది. అందులోనైనా కష్టపడి పైకి వచ్చానా అనుకుంటే అదీలేదు. కానీ డబ్బుమీద విపరీతమైన మోహం. ఎలాగైనా కోట్లు సంపాదించాలి. ఏదో కాస్తో కూస్తో సాహిత్యం మీద అభిమానంతో నీ కవితలు చదివి, స్పందించి, నీతో స్నేహం చేసాను. నిన్ను ప్రేమగా తీయని మాటల్లో పెట్టి నీ గురించి అంతా తెలుసుకున్నాను. ఆస్తిపరురాలివని, బేంక్ ఉద్యోగం అని తెలిసాకా నిన్ను విడిచిపెట్టకూడదని, ప్రేమించానని చెప్పి నిన్ను పెళ్లి చేసుకున్నాను. నీ పొలాలూ, ఇళ్లూ, డబ్బూ అంతా నాపేరు మీద మార్చుకోవాలనుకున్నాను. కానీ నేను అనుకున్నట్లు జరగలేదు. నీవు ఇవ్వనన్నావు. ఫలితంగా నిన్ను ఎన్నో విధాల హింసించాను, బాధపెట్టాను. నీమీద కసి పెరిగింది. కోట్లు సంపాదించి నీ ముందు సగర్వంగా నిలబడి "చూసావా నా తడాఖా, అంటూ సవాలు చేద్దామనుకున్నాను. కానీ "ఇదిగో ఇలా దోషిగా నీ ముందు నిలబడ్డాను.

ఏవేవో వ్యాపారాలు చేద్దామనుకున్నాను. ఎవరెవరితోనో చేతులు కలిపాను. కలసిరాలేదు. లక్షల అప్పులు చేసి తీర్చలేక దాక్కునే వాడ్ని. కోటి రూపాయల అప్పుచేసాను వడ్డీ వ్యాపారి వద్ద. అతను నన్ను పట్టుకునే ఉద్దేశంలో కొంతమంది దుండగులను ఏర్పాటుచేసాడు. కొట్టించాడు

కూడా. పరారీలో ఉన్నాను కొన్నాళ్లు. ఎలాగైనా కోటి రూపాయలు సంపాదించి అతని అప్పు తీర్చేయాలనుకున్నాను. పక్కదారులు తొక్కడానికైనా వెనుకాడలేదు. అప్పుడే ఒక డ్రగ్స్ ముఠా సంస్థ తో చేతులు కలిపాను. నన్ను మధ్యవర్తిగా పెట్టుకున్నారు. కోట్లు సంపాదించచ్చు అంటూ ఆశచూపారు. నాకు అన్ని దారులూ మూసుకుపోయాయి. అదొకటే ఆశాకిరణంలా కనిపించింది. డ్రగ్స్ ఎవరికంటా పడకుండా అనేక రాష్ట్రాలకు సప్లై చేయాలి. అదే ప్రాసెస్ లో ఒకరకమైన డిప్రెషన్, టెన్షన్ లో ఉన్న నేను డ్రగ్స్ తీసుకోవడం అలవాటు చేసుకున్నాను. ఆ అలవాటు తీవ్రస్థాయి రెండోదశకు చేరుకుంది. ఒకానొక చిన్నపొరపాటు కారణంగా పోలీసులకు మా ముఠా ఆచూకీ తెలియడంతో నేను భయపడి పారిపోయాను. నాకు తెలుసు, పోలీసులు నన్ను ఎలాగూ పట్టుకుంటారని. దాని బదులు, నాకు నేనే గిల్టీగా లొంగిపోతే జైలు శిక్ష అయినా తగ్గుతుంది కదా!"

ఇదిగో ఈ లెటర్ నెమ్మదిగా పోస్ట్ చేసిన తరువాత నేను పోలీసులకు లొంగిపోయి నా నేరాన్ని ఒప్పుకుంటాను.

ఇలా నీకు లెటర్ వ్రాసి గతాన్ని గుర్తు చేస్తున్నానని దయచేసి అసహ్యించుకోకు!" నన్ను మంచిగా ఉండమని, వ్యాపారాల జోలికి పోవద్దని ఎన్నోసార్లు నచ్చ చెప్పావు. బ్రతిమాలావు. "శ్రీ, నా మాట వినవూ," అంటూ ఒక చిన్న పిల్లవాడికి చెప్పినట్లు బుజ్జగించావు." నీ మాట ఎందుకు వినాలన్న అహం. నీవు డబ్బు ఇవ్వలేదన్న కసి. ఆ కసితో నా మనస్సు కలుషితం అయిపోయింది. మన ప్రేమకు చిహ్నంగా మన బిడ్డ నీ కదుపులో రూపు దిద్దుకుంటోందని, నీవు ఆనందంతో చెప్పినప్పుడు, నేను సంతోషించలేదు సరికదా సూటిపోటిమాటలతో అనరాని మాటలన్నాను. ఏభర్తైనా ఆ సంధర్భంలో తన భార్యను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటాడు. కానీ...ఛ... నేను ఏం చేసాను? ఎంత పశువులా ప్రవర్తించాను!" ఆ బిడ్డ నా ద్వారా పుట్టలేదని, నీకూ, దేవుడిలాంటి మీ బావకు అక్రమ సంబంధాన్ని అంటగట్టిన నీచుడ్ని. నాలాంటి వాడు బ్రతికుండకూడదు. నావల్ల ఎవరికీ ఉపయోగముండదు. నా రక్తాన్ని పంచుకుని పుట్టిన బిడ్డను ఏనాడూ నా ఒడిలోకి తీసుకుని ముద్దాడలేదు. ఎంత నికృష్టుడిని. ఇప్పుడు నా చిన్నారి తల్లి మహిమ కి యుక్తవయస్సు వచ్చి ఉంటుంది. నీలాంటి గొప్ప సంస్కారం కలిగిన ఒక మాతృమూర్తి పెంపకంలో, అది చాలా గొప్ప చదువులు చదివి ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. "ఫలానా వ్యక్తి మా నాన్నా!" అని అసహ్యించుకునే తండ్రిని నేను.

నేను జీవితంలో పూర్తిగా ఓడిపోయాను తపస్వీ. ఎన్నో నేరాలు చేసి తప్పుకు తిరుగుతున్నాను. ఫోర్జరీ కేసు కూడా ఉంది నాపైన. నాకు ఈ శిక్ష న్యాయమైనదే. ఇంకా పెద్ద శిక్ష విధించినా నేను దానికి అర్హుడినే. పది సంవత్సరాలో ఇంకా ఎన్ని సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఉంటుందో తెలియదు. తరువాత నేను ఎలా ఉంటానో తెలియదు. నేను బ్రతికి ఉండి, శిక్ష పూర్తి చేసుకుని వస్తే, ఒకే ఒక సారి నిన్నూ, అమ్మాయిని చూసి వెళ్లిపోతాను. మరల తిరిగి నీకు కనిపించను. మరల ఇటువంటి తప్పులు చేయకూడదని, ఒక మనిషిగా బ్రతకాలన్న కోరిక కలుగుతోంది. నా కోరిక తీరుతుందా?" ఇంత దుర్మార్గుడినైనా ఇంకా బ్రతకాలన్న కోరికా?" అనుకుంటూ అసహ్యించుకుంటున్నావు కదూ!"

(ఇంకా ఉంది )



# కుక్క

ఈదర శ్రీనివాస రెడ్డి

కలికాలం చలికాలం కావడంతో మొత్తం మంచు పొరలతో నిండిపోయి చీకటి తెరలు ఇంకా తొలగిపోలేదు. కారుమబ్బుల దుప్పట్లు కప్పుకుని సూరీడు కూడా వెచ్చగా నిద్రపోతున్నాడు ఏమో మరి, నునులేత కాంతి కిరణాలు సైతం ఇంకా పుడమి తల్లి ఒడిలోకి చేరుకోలేదు

వీధి దీపాలు కూడా మంచు తెరల మాటున మిణుగురు పురుగులా మెరుస్తూ ఉన్నాయి తప్ప చీకటి వలలను తమ వెలుగు ఖడ్గలతో చీల్చి చెండాడలేక పోతున్నాయి

ఆ చీకట్లోనే కనబడీ కనబడని రోడ్లమీద ఓ బక్కపలచని ఆకారం ఆయాసపడుతూ సైకిల్ తొక్కుకుంటూ పోతోంది. చైర్మన్ గారి ఇంటికి చేరుకునే సరికి సూరీడు ముసుగు తీశాడు ఏమో,కాస్తంత వెలుతురు ఆకాశంలో వేలాడుతోంది చీకటి ఇంటిలో లాంతరు లా

చైర్మన్ గారి ఇల్లు కూడా ఆయనలాగే చాలా పెద్దగా రాజమహల్ లా ఉంది. గుళ్ళూ గోపురాలు మింగి అంత పెద్ద ఇల్లు కట్టారు అని గిట్టని వాళ్ళు అంటుంటారు. తమ తాత ముత్తాతల నుండి సంక్రమించిన ఆస్తి అని చైర్మన్ గారు పదే పదే వల్లెవేయడం విన్నది ఆ ఆకారం. ఇంటి ముందు పెద్ద గేటు తెలుసుకునే ఉంది తాళం లేకుండా, చైర్మన్ గారి నోటి లాగానే.

“ పొద్దున లేచిన దగ్గరనుండి చైర్మన్ గారికి ఎవరినో ఒకరిని తిట్టడం తోనే సరిపోదు ఉంటుంది. ఒక క్షణం కూడా ఆ నోటికి తాళం పడదు” అనుకుంటూ ఇంటి పక్కనే సైకిల్ స్టాండ్ వేసి ఓ నిమిషం అక్కడే నిలబడింది ఆ ఆ ఆకారం తటపటాయిస్తూ వాచ్మెన్ ఏమైనా కనపడతాడు ఏమోనని.

వాచ్మెన్ ఉన్నట్టు ఏమి కనపడక పోవటంతో ధైర్యం చేసి రెండు అడుగులు ముందుకు వేశాడు, దగ్గరకు వేసిఉన్న గేటు తోసుకుంటూ

" భౌ భౌ.." మంటూ ఒక్కసారిగా పెద్ద అరుపులు విన్న పడడంతో భయంతో పరిగెత్తుకుంటూ పది అడుగులు వెనక్కి వచ్చేసింది ఆ ఆకారం

కుక్క అరుపులు ఆగిపోవడంతో నెమ్మదిగా సైకిల్ దగ్గరికి వచ్చి నిలబడింది ఆ ఆకారం

" ఆ అరుపులు వింటుంటే అది కుక్కల లేదు, ఏదో పెద్ద సింహమే ఉన్నట్టుంది. ఇప్పుడు ఏమిటీ చేయడం? అప్పటికీ చెబుతూనే ఉంది, మనకు ఎందుకండీ అలవాటు లేని పనులను. వినకొండ వచ్చాడు. ఇప్పుడు పులి నోట్లో తలపెట్టక తప్పట్లేదు అనుకుంటూ ఆలోచనలో పడింది ఆకారం.

చేసేదేమీలేక ఓ అరగంట పాటు ఆ చలిలోనే సైకిల్ దగ్గర నిలువు కాళ్ళమీద నిలబడ్డాడు. సైకిల్ తొక్కుకుంటూ రావడం వల్ల వచ్చిన అలసటతో కళ్ళు నెమ్మదిగా మూతలు పడుతుంటే

" ఎవరు నువ్వు?" అంటూ ఓ పెద్దావిడ బయటకు వచ్చింది చైర్మన్ గారి ఇంట్లో నుండి

ఆ పిలుపుతో నిద్రాదేవి ఒడిలోకి జారిపోయే వాడు కాస్త తేరుకుని కళ్ళు తెరుస్తూ, కాస్త కంగారుగా

" అవధానులు అంటారండి నన్ను, అయ్యగారి దర్శనం కోసం వచ్చాను" సమాధానం ఇచ్చింది ఆకారం

సన్నగా ఎలా ఉన్నా అవధానులు వంక ఎగాదిగా చూస్తూ," నువ్వేనా రేపటి నుండి టైగర్ ను చూసుకునేది" అని అనుమానం గా

" చిత్తం" అంటూ అవధానులు సమాధానం చెప్పే లోపే లోపలికి వెళ్ళి పోయింది పెద్దావిడ

ఓ రెండు నిమిషాలు తర్వాత మళ్లీ బయటకు వచ్చి ఆ పెద్దావిడ" లోపలికి రా" అంటూ అవధాని లోపలికి పిలిచింది

అవధాని లోపలికి అడుగు పెట్టాడో లేదో మళ్లీ బౌ బౌ అంటూ ఇంతెత్తున పెద్దగా అరవటం మొదలు పెట్టింది టైగర్ అనబడే ఆ పెద్దింటి కుక్క. అది నిజానికి కుక్క అయినా, చైర్మన్ గారి ఇంటి కూడు తిని తెగ బలిసి మనిషి అంత లా తయారయింది. బహుశా హైబ్రిడ్ జాతి దేమో వళ్ళంతా బొచ్చు తో సింహం లా ఉంది చూడటానికి.

ఇంటి బయట ఒక మూల ఇనుప గొలుసు కు కట్టేసి ఉంది కాబట్టి అవధానులు బతికిపోయాడు, లేకపోతే అదే కనుక గొలుసు వేసి ఉంటే ఈ పాటికి అవధాని మీద పడి ఏ ఖండ కు ఆ కండ పీకేసిఉండేది

" టైగర్ అరవకు" అని పెద్దావిడ ఇస్తున్న ఏ మాత్రం అది ఊరుకోకుండా అరుస్తూనే ఉంది అవధానిని చూస్తూ, ఇంట్లోకి ఒక కొత్త మనిషి వచ్చాడు అనుకొని

ఆ అరుపులకు నిద్ర పాడైన వాడిలా చిరాకు పడుతూ,: ఏంటి ఆ యమ్మ, చెవి తెగిన మేకల అరుస్తుంటే చూస్తూ ఊరుకుంటా వు" అంటూ తలుపులు తీసుకుని బయటకు వచ్చాడు చైర్మన్ అనబడే ఓ నల్లని తుమ్మ మొద్దు కళ్ళు నులుముకుంటూ

"అయ్యగారు, కొత్త మనిషి కనబడటంతో అది ఆగట్లేదు" సమాధానం చెప్పింది ఆయమ్మ

" కొత్త మనీషా-----" అంటూ తలతిప్పి దాని వంక చూశాడు చైర్మన్

చైర్మన్ తన వంక చూడటమే మహాభాగ్యం అన్నట్లు చేతులు కట్టుకుని కాస్త వంగి" అయ్యా నేనండీ అవధాని నీ" అన్నాడు అవధాని

అవధాని గుర్తు పట్టిన వాడిలా" నువ్వా పంతులు ఏంటి విషయం పొద్దున్నే పడ్డావు" అన్నాడు చైర్మన్ కాస్తంత వెటకారం తో కూడిన చిరాకుతో

" అదేనయ్యా నిన్న మీరు మీ కుక్క గారిని చూసుకోవడానికి ఓ మనిషి కావాలి అన్నారు కదా" అంటూ నసిగాడు అవధాని

" అన్నానా అనే ఉంటాను, అయినా నా నిండు రమ్మన లేదు కదా, ఎవరన్నా ఓ మనిషి ఉంటే చూడమన్నాను. ఎవరినన్నా తీసుకొచ్చావా?" విసుగుతో కూడిన స్వరం చైర్మన్ గొంతులో నుండి తొంగి చూసింది

" చిత్తం ఆ మనిషి ఎవరో కాదండి, నేనండీ" వినయంగా విన్నవించుకున్నాడు అవధాని

" నువ్వా? ఏం పంతులు పొద్దున్నే నాతో పరాచికాలు? మా టైగర్ ని చూసావా ఎలా ఉందో" కాస్తంత కోపంగా చైర్మన్

" అమ్మమ్మ ఎంత మాట అయ్యా, మీతో పరాచకాలు ఆడే స్థాయి నాదా, శ్రీవారు నన్ను అపార్థం చేసుకున్నారు" తన స్థాయి తనకు తెలుసు అన్నట్లు చైర్మన్ విన్నవించుకున్నాడు అవధాని

" మరి నువ్వు ఎందుకు వచ్చావు? కుక్క అంటే రోడ్డుమీద తిరిగే అనుకున్నావా? చూశావుగా మా టైగర్ ని" చైర్మన్ నోటి నుంచి మాటలు కాస్త కటువుగా వచ్చాయి

" చిత్తం..." ఏమి సమాధానం చెప్పాలో తెలియక మౌనంగా నిలబడ్డాడు అవధాని

" చిత్తం ఏమిటయ్యా చిత్తం, పొద్దున్నే బంగారం లాంటి నిద్ర పాడు చేసావు" అంటూ విసుగ్గా మళ్లీ ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు చైర్మన్

" చైర్మన్ లోపలికి వెళ్ళి పోవడం తో బయటకు వెళితే వేసుకుంటాను అన్నట్లు చూసింది ఆయమ్మ

చేసేదేమీలేక ఇంట్లో నుండి బయటకు వచ్చి సైకిల్ దగ్గరికి వెళ్లి నిలబడ్డాడు

ఆయన అవధాని వంక జాలిగా చూస్తూ తలుపు దగ్గరకు వేసి లోపలికి వెళ్ళిపోయింది

మూసుకుపోతున్న తలుపులు వంక చూస్తూ ఆలోచనలో పడ్డాడు

★★★★

" ఏమోయ్ నా శాలువా ఏమన్నా చూసావా?" అవధానికి ఇది రెండోసారి అరవడం భార్యకేసి

వంటగదిలో ఉన్న అవధాని భార్య నుండి ఎటువంటి సమాధానం రాలేదు

" నిన్నే ఓయ్, నేను ఒకపక్క అరుస్తుంటే ఉలుకూ పలుకూ లేకుండా ఉన్నావు ఏమంత రాచకార్యం వ వెలగబెడుతున్నవు వంటగదిలో"వంటగది గుమ్మం దగ్గరకు వెళ్లి సమాధానం ఇవ్వకుండా భార్య ఏమి చేస్తుందో అని తొంగి చూసాడు అవధాని

" చెవి తెగిన మేకలా ఏమీటా అరుపులు" రెట్టించిన స్వరంతో ఎదురొచ్చింది అవధాని శ్రీమతి

భార్యను చూడగానే అప్పటిదాకా అవధాని ముఖంలో కనబడిన అంత చిరాకు తో కూడిన కోపం మాయమై భయం తాలూకు ఛాయలు గోచరించాయి

" అదే నా ఎర్ర శాలువా కనపడట్లేదు నువ్వు ఏమన్నా చూసావా అని" నసిగాడుఅవధాని

" ఏమో ఎవరికి తెలుసు మీ బంగారు వ్యవసాయం గురించి, అయినా ఇప్పుడు తమరు ఏ రాచకార్యం వెలగ పెట్టబోతున్నారని శాలువాలు తలపాగాలు అవసరం" జవాబు చెప్పకపోగా అవధాని అసమర్ధతను ఎత్తిచూపింది అతని భార్య

" అది కాదుఆ శాలువా కప్పుకుంటే చూసేవాళ్ళకు నామీద కాస్తంత గౌరవం భక్తి భావం కలుగుతుందని.." అవధాని note లో మాటలు నోట్లోనే ఉండగానే

" శాలువాలు అంతమాత్రాన అడుక్కునే వాళ్ళు కు గౌరవం ఎవరు ఇస్తారు" అంది ఈసడింపుగా

" నేను నీకు వంద సార్లు చెప్పాను, నేను ఎవరిని అడుక్కోవడం లేదని. గుడి బయట భక్తులకు తీర్థ నిచ్చి ప్రతిఫలంగా ఏదైనా ఇవ్వమంటున్నా" తనని తాను సమర్థించుకున్నాడు అవధాని

" దాన్నియాచన అనిఅంటారు, అని పేరు ఏదైతేనేమి, ఎంత కాలం అలా గుడి బయట నిలువు కాళ్ళమీద నిలబడి అడుక్కుంటారు. ఆ చైర్మన్ గారి చేతులు కాళ్లు పట్టుకుని కనీసం గుడిలో చెటారం పెట్టే పని అన్నాసంపాదించ రాదు, అడక్కుండానే నాలుగు డబ్బులు వస్తాయి కదా" వసారాలో ఉతికి ఆరేసిన శాలువా తీసుకువచ్చి భర్త ముఖాన పడేసి మళ్ళీ వంటింట్లో దూరింది ఆవిడ

తనకు కావలసింది దొరకటంతో ఇంకా ఆవిడ నోట్లో నోరు పెట్టడం అనవసరమని శాలువా ఒంటిమీద కప్పుకుని ఇంట్లో నుండి బయట పడ్డాడు అవధాని

రోడ్డు మీద నడుస్తున్న డే గాని అవధాని మెదడు నిండా వాళ్ళ ఆవిడ మాటలు అరిగిపోయిన గ్రామ్ ఫోన్ రికార్డు లా మారుమోగుతున్నాయి. భార్య చెప్పిన దానిలో కూడా ఎంతో కొంత నిజం ఉందని పించింది

" ఎన్నాళ్ళని గుడి బయట తీర్థం ఇస్తూ నిలువు కాళ్ళమీద నిలబడి అడుక్కోవాలి. గుడి బయట గోపురందగ్గర అడుక్కునే వాళ్లే నయం నాకన్నా, కనీసం కూర్చుని అడుకుంటున్నారు నింపాదిగా. వాళ్ళకు తనకు ఏమీ తేడా కనపడలేదు ఒక వేసుకునే బట్టలు తప్ప. ఇవాళ ఎలాగైనా చైర్మన్ గారిని పట్టుకుని గర్భగుడిలో పనికి వేయించుకోవాలి" అని తనలో తానే గొణుక్కుంటూ గుడి వైపు వేగంగా నడవసాగాడు అవధాని

దేవాలయాలు ఒకరూ ఇద్దరూ ప్రధాన పూజారులకె ప్రభుత్వాలు జీత.భత్యాలు ఇస్తున్నాయి. ప్రధాన పూజారులు ఎప్పుడూ స్వామి వార్ల సేవలు కైంకర్యాల లో క్షణం తీరిక లేకుండా ఉంటారు. రంపెట్టడం,తీర్థప్రసాదాలు ఇవ్వటం, ఉపాలయాల లో పూజలు వంటి అనేక పనులు జీత.భత్యాలు లేకుండా తాత్కాలిక పూజారులు నిర్వహిస్తూ ఉంటారు. ప్రధాన పూజారులు దేవాలయ పాలక మండలి సభ్యులు, చైర్మన్ ను లెక్క చేయక పోయినా, తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసే పూజారుల జీవితాలు మాత్రం పూర్తిగా ఆలయ చైర్మన్ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటాయి

గుడి మెట్ల మీద అడుక్కునే వాళ్ళకు కూడా యూనియన్లు ఉన్నాయి కానీ, ఇటువంటి పూజారులకు మాత్రం యూనియన్ లేదు. ఎవరు ఎక్కడ అడుక్కోవాలి అనేది వాళ్ళ యూనియన్ నిర్ణయిస్తుంది. కానీ ఏ పూజారి ఎక్కడ పని చేయాలి అనేది చెప్పడానికి వాళ్లకు యూనియన్ లేవు, ఒకవేళ పోటీ ఎక్కువ అయితే వేలం పాట పాడి కోరుకున్న చోట పని చేయడానికి వాళ్ల దగ్గర డబ్బులు లేవు. కేవలం దేవాలయాల పాలకమండలి సభ్యులు వాటి చైర్మన్ ఆధారపడి ఉంటాయి. అందుకనే వాళ్ళ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతుంటారు సిఫార్సుల కోసం. వాళ్లు చెయ్యమన పనులన్నీ చేస్తారు వీళ్లు వారి కరుణాకటాక్షాల కోసం.

అందుకనే అవధాని కూడా ఎలాగైనా చైర్మన్ గారి ప్రాపకం సంపాదించాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు

చైర్మన్ పైకి చేసేది వక్కపొడి వ్యాపారమైనా లోపల చేసేది గుట్కా వ్యాపారం. తను చేసేది పాపం అని తెలిసి ఆ పాపని కడుక్కోవటానికి అధికార పార్టీ అవసరాలు తీర్చి దేవాలయ చైర్మన్ పదవి సంపాదించాడు. ఆ రోజు నుండి రోజు ఉదయాన్నే సుప్రభాత సేవలో స్వామివారికి తను చేసే పాపాలను విన్నవించుకో సాగాడు

దర్శనానంతరం తీర్థం తీసుకోవడానికి తప్పనిసరిగా తన దగ్గరికి వస్తాడు. తన ఆవేదన మొత్తాన్ని చైర్మన్ ముందు పరచటానికి అదే సరైన సమయం అని నిశ్చయించుకున్నాడు అవధాని

అనుకున్నట్లే దైవ దర్శనం తర్వాత తీర్థ ప్రసాదం కోసం అవధాని దగ్గరకు వస్తున్న చైర్మన్ నీ దేవాలయ ఈవో ఎదురుపడి పలకరించడంతో తీర్థం తీసుకోవటం మర్చిపోయి ఈ ఓ తోకలసి దేవాలయం ఆఫీసుకు వెళ్ళిపోయాడు చైర్మన్.

అదృష్టం తన ఇంటి గుమ్మం వరకూ వచ్చినట్టే వచ్చి వెనుతిరిగి పోయినట్లు అయింది అవధానికి. తన దురదృష్టానికి తనని తానే తిట్టుకున్నాడు దేవాలయం ఆఫీసుకు పరిగెత్తాడు అవధాని చైర్మన్ వెనకాలే

వెళ్ళటం అయితే వెళ్ళాడు కానీ ఈలోపే చైర్మన్, ఈవో ఒ ఇద్దరూ కలిసి ఇ ఆఫీసు లోపలికెళ్ళి తల్లి వేసుకోవడంతో ఆఫీసు బయట ఉండిపోవాల్సివచ్చింది అవధానికి

మరోసారి తన అదృష్టాన్ని తిట్టుకుంటూ అక్కడే ఆఫీసు బయట బయట అవధాని, గోతి కాడ నక్కలా చైర్మన్ కోసం

రెండు గంటల తర్వాత ఆఫీసు గదిలోనుండి బయటకు వచ్చాడు చైర్మన్. ఈ లోపు పాపం అవధాని ఏ నడి జామున లేచాడు ఏమో గాని చిన్నగా ఓ ఓ కునుకు తీయటం మొదలు పెట్టాడు.

వచ్చిన పని అయిపోవడంతో చైర్మన్ ఇంటిదారి పట్టడానికి కారెక్కుతూ ఈవో ని అక్కడున్న మందీ మార్బలం చూస్తూ

' మా ఇంట్లో కుక్కను చూసుకోవడానికి ఓ మనిషి కావాలండి ఎవరన్నా దొరుకుతారా"

అడిగాడు చైర్మన్

" పూజారులు కావాలంటే మనకి ఇబ్బడిముబ్బడిగా దొరుకుతారు సార్, మీ కుక్క గారిని చూసుకోవడానికి మనిషి కావాలంటే కష్టమే నండి" జవాబిచ్చాడు ఈవో వినయంగా

వాళ్ల మాటలకు మెలుకువ వచ్చిన అవధాని ఏం జరుగుతోంది అన్నట్లు వాళ్ల దగ్గరకు చేరుకున్నాడు

" అలాగంటే ఎలాగండీ మన గుళ్ళు కాకపోతే బయట ఎవరన్నా ఉంటే చూడండి" కారులో కూర్చుంటూ అన్నాడు చైర్మన్

విషయం అర్థమైన అవధాని అందర్నీ తోసుకుంటూ చైర్మన్ ని సమీపించి

" అయ్యా తమరి కుక్క గారిని చూసుకోవడానికి మనిషిని నేను తీసుకు వస్తాను" అన్నాడు కాస్తంత గర్వంగా

" అయితే రేపు వచ్చి కనపడు పంతులు" అంటూ కారు డోర్ వేసుకున్నాడు చైర్మన్ కారుని ముందుకు పోయే మన్నట్లు

" ఏదో సాధించిన వాడిలా విజయగర్వంతో చూశాడు అవధాని కారు వెళుతున్న వైపు

అవధాని వాలకం అక్కడ ఉన్న వాళ్ళకి ఎవరికీ ఏమాత్రం అంతుపట్ట ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు

★★★

ఓ గంట తర్వాత ఆయమ్మ కళ్లాపి చల్లడం కోసం బకెట్ నీళ్లతో బయటకు వచ్చింది

సైకిల్ పక్కనే నిలువు కాళ్ళమీద నిలబడి వస్తున్న నిద్రను ఆపుకుంటూ అవస్థలు పడుతున్న దానిని చూసి జాలి పడింది ఆయమ్మ

కళ్లాపి చల్లుతూ ఉంటే ఆ శబ్దానికి కళ్ళు తెరిచిన అవధాని ఆవిడ వంక బతిమిలాడుతున్నట్లు చూశాడు, తన గోడు చైర్మన్ గారికి చెప్పమన్నట్లు

కళ్లాపి చల్లడం పూర్తి చేసి ఇ లోపలికివెల్తూ అవధాని వంక చూస్తూ చైర్మన్ ని పిలుస్తాను అన్నట్లు కళ్ళతో సైగ చేసింది ఆయమ్మ

ఆవిడ లోపలికి వెళ్ళిన ఓ అరగంట కు ఒళ్ళు విరుచుకుంటూ బయటకు వచ్చాడు నల్ల తుమ్మ మొద్దు

చైర్మన్ బయటకు రావడంతో ఆయన కళ్లెదురుగా కనపడాలి అన్నట్లు గేటు ఎదురుగా వచ్చి నిలబడ్డాడు అవధాని

అవధానిని చూసిన వాడిలా చైర్మన్' ఏంటి పంతులు నువ్వు ఇంకా వెళ్లలేదా? అప్పుడే పొమ్మన్న కదా? అన్నాడు విసుగ్గా

చైర్మన్ నోట్లోనుండి మాట రావటమే తరువాయి, చిన్న గేటు తీసుకుని లోపలికి వస్తూ

" ఒక్క అవకాశం ఇవ్వండి, తమరి కుక్క గారిని కళ్లల్లో పెట్టి చూసుకుంటాను" దీనంగా బతిమిలాడు అవధాని

" పంతులు నీకు చెబితే అర్థం కాదా? అది ఎలా ఉంది? ఇది నువ్వు ఎలా ఉన్నావు? అద్దంలో ఎప్పుడైనా చూసుకున్నావా? కోరి కష్టాలు తెచ్చుకుంటున్నా వు" అన్నాడు కాస్తంత జాలిగా చైర్మన్

నిజమే చైర్మన్ అన్నట్లు టైగర్ ని చూస్తుంటే అది కుక్కల లేదు ఓ పెద్ద సైజు సింహంలా ఉంది. కానీ తప్పదు తన భార్య కోరిక నెరవేరాలంటే ఆ మాత్రం సాహసం చేయక తప్పదు" అని మనసులోనే తనకి తాను సర్ది చెప్పుకుంటూ

" చిత్తం తమరి కుక్క గారిని చూశానండి,తమరు కాస్తా కనికరిస్తే నా ప్రయత్నం నేను చేస్తాను" వినయంగా బదులిచ్చాడు అవధాని

" నేను ఇంతగా చెప్తున్నా నువ్వు వినట్లేదు అంటే, నిన్ను ఏమనాలో నాకు అర్థం కావట్లేదు. నెత్తిమీద శని ఉంటే నేను మాత్రం ఏమి చేయను, నీ ఇష్టం" కుక్కను చూపిస్తూ అన్నాడు చైర్మన్

చైర్మన్ ఒప్పుకోవడంతో ఎగిరిగంతేసినంత ఆనందంతో టైగర్ వైపు కదిలాడు అవధాని

అవధాని తన వైపు రావడం చూసి ఎవరో శత్రువు వస్తున్నారు అనే భావనతో తనను కట్టివేసి ఇనుప గొలుసులులాక్కుంటూ రెండు కాళ్ళు పైకెత్తి అవధాని మీదకు ఎగబడటం మొదలు పెట్టింది టైగర్ పెద్దగా అరుస్తూ

" టైగర్ నో అరవ కూడదు పంతులు మనవాడే" అంటూ చైర్మన్ టైగర్

దగ్గరకు వచ్చి దాని సముదాయించే ప్రయత్నం చేస్తూ కిటికీకి తగిలించిన దాని గొలుసును విప్పి అవధానికి అందించాడు కాలకృత్యాలకు బయటకు తీసుకెళ్లి తిప్ప మన్నట్లు

భయం భయంగానే చైర్మన్ చేతిలోనుండి గొలుసు తీసుకున్నాడు అవధాని. ఓ అడుగు ముందుకేశాడు లేదో, టైగర్ ఒక్కసారిగా తన మెడలోని గొలుసు గుంజుకోవటం, ఆ ఊపుకు చేతిలోని గొలుసు వదిలేసి ముందుకు పడ్డాడు అవధాని

కింద పడ్డ అవధాని పరిస్థితి ఏమీ పట్టించుకోకుండా" పంతులు అది పారిపోతుంది పట్టుకో" అంటూ అరవసాగాడు చైర్మన్

డబ్బున్న వాళ్ళ ఇళ్ళల్లో మనుషుల కన్నా కుక్కలకు ఎక్కువ విలువ ఉంటుందని మరోసారి రుజువయింది

చైర్మన్ అరుపులకు భయపడిన అవధాని తనకు తగిలిన దెబ్బలు కూడా పట్టించుకోకుండా ఒక్క ఉదుటున లేచి టైగర్ వెనకాలే రోడ్డు మీద పడ్డాడు

" పంతు టైగర్ లేకుండా తిరిగి వచ్చావో___." చైర్మన్ అరుపులు మెయిన్ రోడ్ ఎక్కేదాకా వినపడుతూనే ఉన్నాయి

మెయిన్ రోడ్డు మీద వాహనాలు అంగుళం కూడా ఖాళీ లేకుండా ఒకదానితో ఒకటి రాసుకుంటూ దూసుకుపోతున్నాయి. ఇంత ట్రాఫిక్ లో ఆ టైగర్ ముండ ఎటు వెళ్లి ఉంటుంది అని ఆలోచిస్తూ పక్కనే ఉన్నా బస్టాప్ లోని బెంచీ మీద కూలబడ్డాడు అవధాని

ఆయాసపడుతూ

" ఈ కుక్క ఎటు పోయిందో ఏమో, ఇప్పుడు ఆ కుక్క లేకుండా వెళితే ఉన్న ఉద్యోగం కూడా ఓడిపోవడం ఖాయం. ఇప్పుడు ఏమిటి చేయడం?" అనుకుంటూ కళ్ళు మూసుకున్నాడు అవధాని

తగ్గిన తరువాత చిన్నగా కళ్ళు తెరిచాడు అవధాని. ఎదురుగా రోడ్డు మధ్యలో డివైడర్ మీద టైగర్ టీవీ గా నిలబడి కనపడుతోంది

ఎలాగైనా దాన్ని పట్టుకోవాలి, తన ఉద్యోగాన్ని నిలబెట్టుకోవాలి అని నిర్ణయించుకున్న వాడిలా లేచి నిలబడ్డాడు అవధాని

నిలబడటం అయితే నిలబడ్డాడు కానీ రోడ్డుమీద ట్రాఫిక్ చూసి అడుగు ముందుకు వేయలేక పోయాడు

పరిగెత్తి పరిగెత్తి టైగర్ కూడా అలుపు వచ్చిందో ఏమో అక్కడే కాళ్లు చాపుకుని పడుకుంది తోక ఊపుకుంటూ

ఇంతకంటే మంచి అవకాశం రాదని అవధాని కష్టపడి చాకచక్యంగా ట్రాఫిక్ ను దాటుకుని డివైడర్ను చేరుకున్నాడు. దానిని చూడగానే లేచి నిలబడింది. అందివచ్చిన అవకాశం చేజారిపోయిందని దిగులుగా పడుతూ అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్లి కట్టిన గొలుసు మీద కాలు పెట్టి నిలబడ్డాడు ఏమీ తెలియనట్టు. ఇదంతా టైగర్ గమనించి ఉందో లేదో కానీ ట్రాఫిక్ లోని జనాన్ని చూస్తూ అక్కడే నిలబడింది. ఇదే అదునుగా భావించి

కాలికింద తొక్కిపెట్టిన గొలుసు ను చేతిలోకి తీసుకుందామని ముందుకు వంగాడు అవధాని

ఇంతలో ఎక్కడి నుంచి వచ్చిందో మృత్యు శకటం ఓ పెద్ద లారీ రూపంలో హారన్ మ్రోగించు కుంటూ వాళ్లను సమీపించింది

చెవులు చిల్లులు పడే ఆ హారన్ శబ్దానికి భయపడి ముందుకు ఉరికింది టైగర్ తన మెడలోని

గొలుసును బలంగా లాగుతూ. ఊహించని ఆ పరిణామానికి నిలకడ కోల్పోయాడు అవధాని. పైపెచ్చు కాలికింద గొలుసు బలంగా టైగర్ లాగడంతో బ్యాలెన్స్ తప్పి డివైడర్ మీదనుండి రోడ్డుపైన పడటం అతని తలపై నుండి లారీ ముందు చక్రాలు వెళ్ళటం ఏకకాలంలో జరిగిపోయాయి. అవధాని ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి

★★★

మర్నాడు పేపర్లో "నిర్లక్ష్యంగా రోడ్డు దాటుతుండగా లారీ కింద పడి పూజారి మరణం" అని తాటికాయంత అక్షరాలతో ప్రచురించారు పేపర్లలో అసలు విషయం తెలియని వాళ్ళు

అవధాని బతికే ఉన్నాడా లేదు తెలియని టైగర్ మాత్రం తన యజమాని ఇంటికి చేరుకుంది ఉదయానికల్లా.అవధాన ఇంకా వస్తాడని చైర్మన్ ఇంటి ముందు నిలబెట్టిన సైకిల్ మాత్రం ఎదురుచూస్తోంది. ★★★

# ధర్మ సందేశాలు



జీవితం:జీవితం అనేది అనేక పునర్జన్మల క్రమంలో ఆత్మ అనుభవించే ప్రయాణం. గరుడ పురాణం ప్రకారం, జీవితంలో ధర్మాన్ని పాటించడం, సత్యాన్ని అనుసరించడం, మరియు కర్మా పరిణామాలను మెరుగుపరచడం చాలా ముఖ్యం.

ధర్మం:ధర్మం అనేది మంచి పనులు చేయడం, సత్యాన్ని పాటించడం, మరియు ఆధ్యాత్మికతను అనుసరించడం.ధర్మాన్ని పాటించడం ద్వారా జీవితం అర్థవంతం అవుతుంది.


కర్మా తత్వం:కర్మా తత్వం అనేది మనిషి చేసిన పనుల ఫలితాలను ప్రతిబింబిస్తుంది.మంచి పనులు పుణ్యాన్ని పెంచుతాయి, చెడు పనులు పాపాన్ని పెంచుతాయి.

ఆధ్యాత్మికత:ఆధ్యాత్మికత అనేది ధ్యానం, పూజలు, మరియు భక్తితో జీవించడం. ఆధ్యాత్మికతను పెంచడం ద్వారా జీవితం శాంతి మరియు సంతోషం పొందుతుంది.

జీవితంలో ధర్మ పద్ధతులు:గరుడ పురాణం ప్రకారం, ధర్మపద్ధతులను పాటించడం ద్వారా జీవితం మహత్త్వంగా మారుతుంది. సత్యం, అహింస, మరియు దానాలను అనుసరించడం ద్వారా మనం ధర్మాన్ని పాటించవచ్చు.

సత్యం:సత్యాన్ని పాటించడం అనేది జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైన ధర్మం.సత్యం అనుసరించడం ద్వారా జీవితం అర్థవంతంగా మారుతుంది.

అహింస:అహింస అనేది ఇతరులకు హాని చేయకుండా జీవించడం.అహింసను అనుసరించడం ద్వారా మనం పాపాలను తగ్గించి, పుణ్యాలను పెంచవచ్చు.దానం:దానం అనేది ఇతరులకు సాయం చేయడం.దానం అనుసరించడం ద్వారా మనం పుణ్యాలను పెంచవచ్చు.మోక్షం:మోక్షం అనేది సంసార చక్రం నుండి విముక్తి పొందడం. గరుడ పురాణం ప్రకారం, మోక్షం సాధించడానికి ధర్మపద్ధతులను పాటించడం, సత్యం మరియు కర్మా పరిణామాలను సరిచేయడం ముఖ్యం.



# నికోలస్ కోపర్నికస్

నేడు మనం, విజ్ఞాన శాస్త్రపు వెలుగులో అనేక నమ్మకాలను ప్రశ్నించి, చర్చించి, వాటిలోని నిజాలను నిగ్గుదేలుస్తున్నాం. కాని మధ్య యుగాలలోని ప్రజల జీవన విధానాలను మతాధికారులు శాసించేవారు. ఆనాటి మత గ్రంథాలకు వ్యతిరేకంగా నోరు విప్పే స్వేచ్ఛ ఏ ఒక్కరికీ లేదు.

భూమి కేంద్రంగా సూర్యుడు, ఇతర గ్రహాలు తిరుగుతున్నాయనే, భూకేంద్ర సిద్ధాంతాన్ని టాలెమి అనే గ్రీకు పండితుడు ప్రతిపాదిస్తే 1400 సంవత్సరాల పాటు ప్రజలు దాన్ని నమ్మారు. నిజానికి ఈ సిద్ధాంతం తప్పు. విజ్ఞానులు తప్పును ఎలా అంగీకరిస్తారు? అలాంటి తప్పుని ధైర్యంగా ప్రశ్నించి, పరిశీలించి, నిరూపించి సఫలుడైన విజ్ఞాని ధీశాలి నికోలస్ కోపర్నికస్.

పోలండ్ దేశంలోని తాడ్ని పట్టణంలో 1473 ఫిబ్రవరి 19వ నికోలస్ కొపర్నికస్ జన్మించాడు. గణితం న్యాయ వేద్య శాస్త్రాలకు పోలండ్, ఇటలీలలో అభ్యసించాడు. రోమ్ విశ్వ విద్యాలయంలో గణిత శాస్త్రాచార్యుడిగా కొన్నాళ్ళు పనిచేశారు.ఫ్రోయన్ బర్గ్ అనే చోట క్రైస్తవ పీఠానికి అధిపతిగా నియమించబడి జీవిత పర్యంతం అక్కడే వున్నాడు.

# పిల్లల సైన్స్ కథలు ..

గణిత న్యాయవైద్య శాస్త్రాలు చదివినా, ఖగోళ విజ్ఞానంపై దృష్టి మళ్ళించాడు. ప్రాచీనులు రాసిన ఖగోళ శాస్త్ర విషయాలను, చదివి ఆకళింపు చేసుకున్నాడు.

తన గది గోడలకు రంధ్రాలు చేసి ఖగోళాన్ని పరిశీలించేవాడు. ఒకరోజు కుజగ్రహాన్ని పరిశీలిస్తుండగా దాని కాంతిలో త్యాసాలున్నట్లనిపించింది. కారణాన్ని అన్వేషించి తనకున్న అపార గణితశాస్త్ర పరిజ్ఞానంతో భూకేంద్ర సిద్ధాంతం తప్పని నిశ్చయించుకున్నాడు.

కొపర్నికస్ ఎన్నో సంవత్సరాలు శ్రమపడి తన సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విశ్వానికి కేంద్ర స్థానంలో సూర్యుడు స్థిరంగా వున్నాడనేది కోపర్నికస్ సిద్ధాంతపు కీలకాంశం. సూర్యుని చుట్టూ నియమిత వర్తులమార్గాలలో బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు, గురుడు, శని క్రమంగా తిరుగుతాయన్నాడు.


అప్పటి పరిస్థితులు రీత్యా తన సిద్ధాంతాన్ని ప్రచురించడానికి కోపర్నికస్ భయపడ్డాడు. చివరికి 1543 లో కోపర్నికస్ అవసాన దశలో ఆయన శిష్యుడు ఆ సిద్ధాంతాన్ని ప్రచురించాడు. 1609 లో గెలీలియో దూరదర్శిని కనిపెట్టాక కోపర్నకస్ సిద్ధాంతం జనబాహుళ్యంలో విస్తారంగా వ్యాపించింది.



గది బెంగళూరు బ్యాంక్ కాలనిలో దినపత్రిక ఏజెంట్లు తమ పత్రికల బండల్లను విడదీస్తారు.. ఈ విధంగా విడదీసే టప్పుడు కట్ట మీద పలుచటి తెల్లని రంగు పేపర్లను తీసి పక్కన పడేసి పత్రికలను అమర్చుతారు.

అక్కడకు వయోవృద్ధుడైన ఒక వ్యక్తి వచ్చి క్రింద పడేసిన అన్ని తెల్లని రంగుల పేపర్లనూ సేకరించి తీసుకువెళతారు ప్రతిరోజూ ఈ విధంగా వేస్ట్ అని పడేసిన ఈ పేపర్లను తీసుకు వెళ్లి వాటిని నోటు పుస్తకాల కొలతలకు సరిపోయేలాగ కత్తిరించి వాటి నుండి వ్రాసే నోట్ బుక్ లను తయారు చేస్తారు, అనేక నోట్ బుక్ లను తయారు చేసి వీరు మైసూరు రోడ్డులో ఉన్న ప్రభుత్వపాఠశాలలలో పిల్లలకు ఉచితంగా పంచుతుంటారు. ఈయన కనపడితే చాలు పిల్లలు పరుగులు తీసుకుంటూ వచ్చి,, నోట్ బుక్ తాత అంటూ ముద్దాడతారు. ఈ పెద్దాయన పేరు మోహన్. ఐ.టి.ఐ కంపెనీ ఉద్యోగి . పాఠశాల పిల్లలకు విశిష్టమైన మంచిపని చేస్తున్న ఇతడు నిజంగానే అందరికి ఆదర్శం.

# తాతయ్య కథలు ..



## అమూల్యమైన బహుమతి

ఒక ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉపన్యాసం ప్రారంభిస్తూ జేబులో నుంచి ఒక వెయ్యి రూపాయల నోటు బయటకు తీశాడు. ఆ గదిలో కనీసం 200 మంది వరకు ఉన్నారు. ఆయన అందరిని ఇలా అడిగాడు – “ఈ వెయ్యి రూపాయల నోటు ఎవరెవరికి కావాలి?” అంతే చేతులు ఒక్కటొక్కటిగా పైకి లేచాయి. దాదాపు అందరూ చేతులెత్తారు.

“నేను మీలో ఒకరికి ఈ వెయ్యి రూపాయల నోటు ఇస్తాను. కాని దానికి ముందు నేనొకటి చేస్తాను” అంటూ ఆ నోటును చేతితో నలపటం మొదలెట్టాడు. రెండు నిమిషాల తరువాత మళ్ళీ అడిగాడు. ఇప్పుడు ఈ నోటు ఎవరిక్కావాలి?”. అయినా చేతులు లేపడం ఆగలేదు.

“సరే!” అంటూ ఆయన తన చేతిలోని ముడతలు పడి నలిగిన వెయ్యిరూపాయల నోటును కింద పడేసి బూటు కాలితో నలపడం మొదలెట్టాడు. కొద్ది సేపటి తరువాత దాన్ని చేతిలోకి తీసుకుని “ఇప్పటికీ ఇది ఎవరిక్కావాలి?” అని అడిగాడు. నలిగిపోయి, మాసిపోయినా ఆ నోటు కోసం చేతులు లేపడం ఆపలేదు సభికులు.


“ప్రియ మిత్రులారా? మనం ఇప్పటి వరకు ఒక విలువైన పాఠం నేర్చుకున్నాం. డబ్బుకు ఎంత చిరుగులు పడినా, నలుగులు పడినా, దాన్ని అందరూ కోరుకుంటారు. ఎందుకంటే అది దాని విలువను ఎంత మాత్రం కోల్పోలేదు కాబట్టి ఈ నోటు ఇప్పటికీ వెయ్యిరూపాయల నోటే. ఈ నోటులాగే మన జీవితంలో మనం ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలను ఎదుర్కొంటాం. కొన్నిసార్లు మనం ఎందుకూ పనికిరాని వారమని,

మన బ్రతుకులు వ్యర్థమని అనుకుంటాం. కానీ ఏం జరిగినా, ఏం జరగబోతున్నా మన విలువను మాత్రం కోల్పోం. మనల్ని ప్రేమించే వారికి మనం ఎల్లప్పుడూ అమూల్యమైన బహుమతులమే” అని వివరించాడు ఉపన్యాసకుడు.

మరుక్షణం ఆ హాలు చప్పట్లతో మారుమోగి పోయింది.


★★★

# సృజన







## దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



## బొమ్మకు రంగులు వెయ్యండి




## తప్పులు కనిపెట్టండి




# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....




ఈ నెల ప్రారంభం దీర్ఘకాలిక కెరీర్ ప్రణాళిక మరియు అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా మీ స్థితిని బలోపేతం చేసుకోవడానికి మంచి సమయం కావచ్చు. మీకు అంగారక గ్రహం యొక్క ఆశీర్వాదాలు ఉంటాయి కాబట్టి, ఈ కాలంలో మీకు మరిన్ని శక్తి మరియు వనరులు అందుబాటులో ఉంటాయి, ఇది మీరు సురక్షితమైన స్థితిని ఏర్పరచుకోవడానికి సహాయపడుతుంది. కానీ పెద్ద ఆర్థిక సంబంధమైన ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ఉండండి. మీరు ప్రేమించే వ్యక్తికి మీ భావోద్వేగాలను వ్యక్తపరచడానికి మరియు మీ సంబంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి శుక్రుడు అనుకూలంగా ఉంటాడు.ఈ నెలలో మీరు మీ చదువులో విజయం సాధించే అవకాశం ఉంది, ఎందుకంటే ఈ నెలలో మీ కార్యకలాపాలకు సరైన షెడ్యూల్ కలిగి ఉండటం వల్ల ఒత్తిడి తగ్గుతుంది




ఈ నెల ప్రారంభంలో, మీ కెరీర్‌లో మీ స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి బృహస్పతి మద్దతు తగినంతగా ఉండవచ్చు. అయితే, శని ప్రభావం వల్ల కొన్ని ఆలస్యాలు మరియు ఇబ్బందులు ఉండవచ్చు.కొన్ని ముఖ్యమైన ఆర్థిక విషయాలపై కొంత అనిశ్చితి ఉండవచ్చు. కొన్ని ముఖ్యమైన సంబంధాలపై విరుద్ధమైన అభిప్రాయాలు ఉండవచ్చు కానీ అర్థవంతమైన సంభాషణ సంబంధంలోని కొన్ని విభేదాలను తొలగించడంలో మీకు సహాయపడుతుందని బుధుడు సూచిస్తున్నాడు.మీ చదువులో పురోగతి సాధించడానికి మీకు తగినంత గ్రహ మద్దతు ఉండవచ్చు. కానీ, మీ నిర్లక్ష్యం, అతి విశ్వాసం లేదా సోమరితనం సమస్యలను కలిగించవచ్చు.కొంత ఒత్తిడి మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. కాబట్టి మీ జీవనశైలిలో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా దానిని నిర్వహించుకోండి.




. ఈ నెల ప్రారంభం మీ కెరీర్ పురోగతికి చాలా మెరుగ్గా ఉంది. బుధుడు మీకు బయటి పని అప్పగించబడుతుందని సూచిస్తుంది. మీరు దీన్ని విజయవంతంగా నిర్వహిస్తే, మీ బాస్ నుండి ప్రశంసలు పొందడమే కాకుండా మీ సంస్థలో మంచి స్థానంలో ఉంటారు. వ్యాపారవేత్త చేసే స్వల్పకాలిక ప్రయాణం కూడా ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇస్తుంది.మీ వద్ద తగినంత నిధులు ఉండవచ్చు. మీరు ఎవరికైనా ఆకర్షితులయ్యే అవకాశం ఉంది.మీ పాత స్నేహితుడు మిమ్మల్ని ఆశ్చర్యపరచవచ్చు మరియు మీ జీవితంలోకి పాత ప్రేమ తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇది మీ విద్యలో కొన్ని సానుకూల మార్పులను తీసుకురావచ్చు కానీ మీ ఆరోగ్యం మరియు శక్తి స్థాయిలతో మీకు కొంత అసౌకర్యంగా అనిపించవచ్చు.ఈ నెల ముందుకు సాగే కొద్దీ కుజుడు మీ కెరీర్ పురోగతిని మందగించేలా చేసే కొన్ని మొండి సవాళ్లను కలిగించవచ్చు. కానీ బుధుడు మీ ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో మీకు సహాయపడవచ్చు మరియు మీ ఆర్థిక స్థితిని బలంగా మరియు స్థిరంగా ఉంచుకోవచ్చు.




ఈ నెల ప్రారంభం కాగానే, పని ప్రదేశంలో మీ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి మీరు గతంలో తీసుకున్న నిర్ణయం ఆధారంగా ముందుకు సాగాలని శని మిమ్మల్ని కోరవచ్చు. వ్యాపారవేత్తలకు, కొత్త ప్రాంతాలను అన్వేషించడం లేదా కొత్త ఉత్పత్తిని ప్రారంభించడం సహాయకరంగా ఉంటుంది.దక్షిణ నోడ్ కొన్ని సంక్లిష్టమైన డబ్బు విషయాల వల్ల మీకు ఒత్తిడి ఉండవచ్చని సూచిస్తుంది. మీరు మీ జీవితం మరియు సంబంధం గురించి చాలా సానుకూలంగా భావించే అవకాశం ఉంది.మీ సీనియర్లు మరియు సలహాదారుల మార్గదర్శకత్వం మీ చదువులో మంచి స్కోరు సాధించడానికి మరియు మీ భవిష్యత్ కెరీర్ పురోగతికి సహాయం అందించడానికి సహాయపడుతుంది. మీరు మీ ఆరోగ్యంతో సుఖంగా ఉండే అవకాశం ఉంది.ఈ నెల ముందుకు సాగుతున్న కొద్దీ, మీ వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి అంగారక గ్రహం రెట్టింపు కష్టపడి పనిచేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తుంది.

# రాశి ఫలాలు


## ఈ నెల మీ అదృష్టం....




ఈ నెల ప్రారంభంలో బృహస్పతి మీ పని ప్రదేశంలో మీ స్థానాన్ని బలోపేతం చేసే అవకాశం ఉంది. వ్యాపారవేత్తలకు కూడా ఇది ప్రగతిశీలంగా ఉండవచ్చు. శని వల్ల కొన్ని ఆలస్యాలు మరియు ఇబ్బందులు ఉండవచ్చు కానీ, చివరికి మీరు పొందవలసిన ఫలితాలను పొందగలుగుతారు. ఉత్తర నోడ్ సృష్టించే కొన్ని అవాంతరాలు మీ సంబంధం గురించి మిమ్మల్ని ఆందోళనకు గురిచేస్తాయి.కొంత అర్థవంతమైన సంభాషణ మీ పరిస్థితిని క్రమంగా మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇతర కార్యకలాపాలలో మరింత సమర్థవంతంగా ఉండటానికి కుజుడు కూడా మీకు సహాయపడవచ్చు.మీ ఓర్పు మరియు ఫిట్‌నెస్ గణనీయంగా మెరుగుపడతాయి. ఈ నెల ముందుకు సాగే కొద్దీ శుక్రుడు మీ కెరీర్‌లో పురోగతికి కొన్ని ప్రోత్సాహకరమైన అవకాశాలను తీసుకురావచ్చు.




ఈ నెల ప్రారంభం నాటికి, శుక్రుడు మరియు శని యొక్క మిశ్రమ ప్రభావం సంబంధాలలో సామరస్యాన్ని, ఆర్థిక పరిస్థితులకు మద్దతునిస్తుంది, కొత్త కెరీర్ సవాళ్లు, విద్యాపరమైన అడ్డంకులు మరియు ఆరోగ్య అవగాహనను తెస్తుంది. శని సంబంధ సవాళ్లు, ఆర్థిక అవకాశాలు, కెరీర్ అంతరాయాలు, విద్యాపరమైన అడ్డంకులు మరియు ఆరోగ్యపరమైన హెచ్చుతగ్గులను తెస్తుంది.శుక్రుడు ప్రేమ జీవితాన్ని ఆశీర్వదిస్తాడు, ఆర్థిక పరిస్థితులు విస్తరిస్తాయి, నగదు ప్రవాహం పెరుగుతుంది, సంపాదనా సామర్థ్యం పెరుగుతుంది, కమ్యూనికేషన్ అంతరాలను పూడ్చడంతో కెరీర్ అవకాశాలు మెరుగుపడతాయి, అప్రయత్నంగా నేర్చుకోవడంతో విద్య రాణిస్తుంది మరియు ఆరోగ్యం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. బుధుడు మరియు గురు గ్రహాల మిశ్రమ ప్రభావం ఈ నెల చివరి భాగంలో భావోద్వేగ వృద్ధి, ఆర్థిక అన్వేషణ, కెరీర్ ప్రతిబింబం, సవాలుతో కూడిన విద్య మరియు ఆరోగ్యాన్ని పెంపొందించే అవకాశాలను తెస్తుంది.




ఈ నెల ప్రారంభంలో, శుక్రుడు మరియు కుజుడు ప్రేమ జీవితాన్ని పునరుజ్జీవింపజేస్తారు, కానీ ఆధిపత్య విధానం ప్రారంభంలో సమస్యలను కలిగిస్తుంది. ఆర్థికంగా, మంచి ఆదాయం ఉన్నప్పటికీ శని ఒత్తిడిని సూచిస్తుంది మరియు ఆలస్యం జరగవచ్చు.ప్రణాళికలను అమలు చేయడానికి మరియు కెరీర్‌లో వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి బుధుడు సహాయం చేస్తాడు మరియు బృహస్పతి విద్యా కార్యకలాపాలకు మద్దతు ఇస్తాడు. నెల మధ్యలో, బుధుడు వ్యక్తిగత సమీకరణాలపై తన అభిప్రాయాన్ని మార్చుకుంటాడు, ఉత్తేజకరమైన క్షణాలను తెస్తాడు. ఆర్థికంగా ఈ కాలం బాగుంది, కానీ శని కఠినమైన క్రమశిక్షణను కోరుతుంది. వృత్తి జీవితంలో, బుధుడు విలువైన అంతర్దృష్టులను పొందడానికి సహాయపడుతుంది




ఈ నెలలో, ఒంటరి వ్యక్తులు కొత్త సంబంధాలను ప్రారంభించడానికి గొప్ప అవకాశాలను పొందవచ్చు, అయితే వివాహిత జంటలు వారి సంబంధాలలో ఆటంకాలు మరియు గందరగోళాలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆర్థిక విషయాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం, ఎందుకంటే తొందరపాటు కట్టుబాట్లను నివారించాలి, కానీ కార్యాలయంలో వృద్ధి మరియు లాభ అవకాశాలు తలెత్తవచ్చు మరియు వ్యాపార యజమానులు చివరికి విజయం సాధించవచ్చు.విద్యార్థులు ఏకాగ్రత పెట్టడంలో ఆటంకాలు మరియు ఇబ్బందులను ఎదుర్కొంటారు, కానీ వారం చివరి నాటికి పనితీరు మెరుగుపడుతుంది. పాత సమస్యలపై దృష్టి మరల్చడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది.నెల మధ్యలో, వ్యక్తిగత జీవితం మరియు సంబంధాలు సగటుగా ఉండవచ్చు, చిన్న చిన్న సమస్యలు ప్రతిష్ట సమస్యలుగా మారవచ్చు, కానీ ప్రేమ పక్షులు ఆహ్లాదకరమైన సమయాన్ని గడుపుతాయి మరియు ఆర్థిక ప్రణాళికకు జాగ్రత్తగా ప్రాధాన్యత ఇవ్వాలి.

# రాశి ఫలాలు


## ఈ నెల మీ అదృష్టం....




ఈ నెలలో, బృహస్పతి ప్రభావం కెరీర్ అవకాశాలను తెస్తుంది, కానీ దక్షిణ నోడ్ నుండి ప్రారంభ ఒత్తిడి మరియు అడ్డంకులు తలెత్తవచ్చు. వ్యాపార యజమానులు తొందరపాటు ఒప్పందాలను నివారించాలి మరియు శత్రువులు లేదా పోటీదారుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.తప్పుడు తీర్పులు మరియు అనవసరమైన భారాలను నివారించడానికి ఆర్థిక నిర్ణయాలు జాగ్రత్తగా తీసుకోవాలి. నెల ముందుకు సాగుతున్న కొద్దీ, పెండింగ్‌లో ఉన్న విషయాలు పరిష్కారమవుతాయి, ఇది ఆర్థిక వృద్ధికి దారితీస్తుంది. ఇటీవలి వివాదాల కారణంగా సంబంధాలు అశాంతితో ప్రారంభమవుతాయి, కానీ శుక్రుడి ప్రభావం మృదుహృదయాన్ని ప్రేరేపిస్తుంది, నెల చివరిలో ఉత్తేజకరమైన శృంగార అనుభవాలను తెస్తుంది. సానుకూల మార్పులు చేయాలనే దృఢ సంకల్పంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది.




గ్రహాల మద్దతు మరియు శుక్రుని అనుగ్రహం ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడానికి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపట్టడానికి ఇప్పుడు సమయం. అధ్యయనాలలో కొత్త ఆలోచనలు ఉత్తేజకరమైన ఆవిష్కరణలకు దారితీస్తాయి.నెల మధ్యలో ఉద్యోగం మరియు వ్యాపారానికి ఆశాజనకంగా ఉంటుంది, కొత్త క్లయింట్లు మరియు ముఖ్యమైన పదవులు లభిస్తాయి. అయితే, కుజుడు కఠినమైన పోటీ గురించి హెచ్చరిస్తాడు, కాబట్టి అప్రమత్తంగా ఉండండి మరియు ఆర్థిక బలాన్ని పెంచుకోవడానికి అవకాశాలను పొందండి.ప్రేమ అవకాశాలు ఉత్సాహంగా ఉంటాయి, శుక్రుని అనుగ్రహం ఒంటరి వారికి ఆహ్లాదకరమైన భాగస్వామిని కనుగొనడంలో మరియు సాన్నిహిత్యాన్ని అనుభవించడంలో సహాయపడుతుంది. రెండవ భాగంలో, శని రాజీని కోరుతుంది మరియు పని లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక చాలా అవసరం.




ఈ నెల ప్రారంభం నాటికి, బృహస్పతి మీకు బలమైన వృద్ధి ప్రయాణాన్ని ప్రారంభించడానికి సహాయపడుతుంది. వ్యాపారం మీ వృత్తిపరమైన కలలను నిజం చేస్తుంది మరియు ఆర్థిక లాభాలు కూడా వస్తాయి.మీ ప్రేమ జీవితంలో శుక్రుడు ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తాడు, దీనిని అన్వేషించడం విలువైనది. పదోన్నతి మరియు జీతం పెరుగుదలను ఆశించండి, వ్యాపారం సమృద్ధి మరియు శ్రేయస్సును తెస్తుంది.నెల మధ్యలో, ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు, కాబట్టి మీ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి. శని మిమ్మల్ని తాత్కాలికంగా ఇరుక్కుపోయేలా చేయవచ్చు, కానీ మీరు ముందుకు సాగుతారు.వ్యాపారం బలమైన సానుకూల వృద్ధిని తెస్తుంది మరియు మీరు పెండింగ్‌లో ఉన్న బకాయిలను తిరిగి పొందుతారు. శుక్రుడు మరియు కుజుడు కలిసిన ప్రభావం అధిక ఆకర్షణ శక్తులను సూచిస్తుంది.




ఈ నెల ప్రారంభం కావడంతో శని గ్రహం కెరీర్ లక్ష్యాల కోసం ఎక్కువ కృషి చేయాల్సి ఉంటుంది, కానీ సరైన సమయం వచ్చే వరకు కొత్త ప్రయత్నాలను ఆలస్యం చేస్తుంది. నెల మధ్యలో, బుధుడు సహజ ప్రతిభను పెంచుతాడు, పోటీతత్వాన్ని ఇస్తాడు, అయితే స్థిరమైన ఆదాయం ఉన్నప్పటికీ శని ఆర్థిక వృద్ధిని తగ్గిస్తుంది.శుక్రుడు హృదయపూర్వక సంజ్ఞల ద్వారా ప్రేమ జీవితంలో వెచ్చదనం మరియు సామరస్యాన్ని పెంపొందిస్తాడు. గ్రహ ప్రభావాలు విద్యా వృద్ధికి వినూత్న ఆలోచనలను ప్రేరేపిస్తాయి మరియు లక్ష్యాలపై ప్రతిబింబం పరిస్థితుల విశ్లేషణకు సహాయపడుతుంది.కుజుడు సంభావ్య కెరీర్ పురోగతులను, విప్లవాత్మక వ్యాపార దృక్పథాలను మరియు అనుకూలమైన ఆర్థిక పరిస్థితులను తెస్తాడు. శని కొత్త విద్యా సవాళ్లకు సిద్ధం కావాలని కోరుతుంది మరియు సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం వల్ల ఆరోగ్య ప్రమాదాలు తగ్గుతాయి.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక 2026 నుండి

ప్రతి వెల. **రూ. 50 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 500/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 2500/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును





చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

